# గొల్లపూడి కాలమ్ 2010

– గొల్లపూడి మారుతీరావు



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ వెన్నెల
www.koumudi.net
ప్రచురణ సంఖ్య: 93

# Index

(Jan 04,2010) Corruption At It's Height అవినీతికి పట్టాభిషేకం ........ 4

(Jan 11,2010) Shouting కేక ........ 6

(Jan 18, 2010) Ideology ఆదర్శం ఆచరణ ........ 9

(Jan 25,2010) A Demand ఒక డిమాండ్ ........ 11

(Feb 1, 2010) Literary Friend Gummadi సాహితీ బంధువు గుమ్మడి ........ 14

(Feb 8,2010)Political Eggplant రాజకీయ వంకాయ ........ 19

(Feb 22,2010) Tiger And Cat పులి పిల్లి పెళ్ళి కథ ........ 23

(March 01, 2010) Tragedy Of A Comedian విదూషకుడి విషాదం ........ 26

(March 08,2010) I Need To Understand This బాబోయ్! నాకర్థమయేలా చెప్పండి..! ........ 29

(March 15,2010) Poor Students సద్గురువులు లేని నిరుపేదలు ........ 32

(March 22,2010) Wow..! These ladies..! ఆడవారి మాటలకు..! ........ 35

(March 29,2010) Moral, Justice And Law నీతి..న్యాయం..చట్టం !........ 38

(April 05,2010) New Era Of A Game! పెంటపాటి బైరాగి క్రీడ ........ 41

(April 12, 2010) Bharago భరాగో అనే ఉద్యమం ........ 44

(April 19,2010) A Good Cinema Story మంచి సినిమా కథ ........ 48

(April 26, 2010) Bharata Ratna భారత రత్న ........ 53

(May 03, 2010) Guruji గురూజీ జిందాబాద్..! ........ 56

(May 10,2010) Gandhis' Country గాంధీలు పుట్టిన దేశం ........ 58

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

(May 17, 2010) Corruption and Health అవినీతి – ఆరోగ్యం ........ 61

(May 24, 2010) New Calculations కొత్తలెక్కలు ........ 64

(May 31, 2010) Veturi As Known To Me నేనెరిగిన వేటూరి ........ 67

(June 7,2010) Famous Infamous అపకీర్తి 'కీర్తి ' ........ 71

(June 14,2010) Story Of 70 Fishes డెబ్భై చేపల కథ ........ 74

(June 21, 2010) World War ప్రపంచ సమరం ........ 77

(June 28,2010) Poverty As Investment పేదరికం పెట్టుబడి ........ 80

(July 05,2010) Rhythm లయ ........ 83

(July 12, 2010) Ayyo..! Aahaa! అయ్యో!ఆహా..! ........ 86

(July 19,2010) Matam..Hitam..మతం..హితం.. ........ 88

(July 26,2010) Country In Coma కోమాలో మన దేశం ........ 90

(August 02, 2010) State Of Our Law చట్టం బలవంతుడి తొత్తు ........ 92

(Aug 09, 2010) Story Of Keys తాళం చెవుల కథ ........ 94

(Aug 16,2010) Being Good Is Contagious మంచితనం కూడా అంటువ్యాధే ........ 96

(Aug 23, 2010) Missed Target గురితప్పిన నిరసన ........ 98

(Aug 30,2010)(100th Column) Porno Game బూతు క్రీడ ........ 100

(Sept 06, 2010)Co Existence సహజీవనం ........ 103

(Sept 13,2010) Satyagraham సత్యగ్రహం ........ 106

(Sept 20,2010)Sahityamlo Jeevahimsa సాహిత్యంలో జీవహింస ........ 109

(Sept 27, 2010) Atalo Aratipandu ఆటలో అరటి పండు ........ 112

(Oct 4, 2010) Samasyaki Sashtipurti సమస్యకి షష్టిపూర్తి ........ 115





(Oct 11, 2010) Fame కీర్తి ..... 117

(Oct 18, 2010) Book Of Love ప్రేమపుస్తకం ..... 119

(Oct 25, 2010) Pativratala Desam పతివ్రతల దేశం ..... 121

(Nov 1, 2010) Telugodu తెలుగోడు ..... 123

(Nov 8, 2010) O Cheema Katha ఓ చీమ కథ ..... 126

(Nov 15,2010) Chinna Chepa చిన్నచేప ..... 128

(Nov 22, 2010) Jateeya Avineethi జాతీయ అవినీతి ..... 130

(Nov 29,2010) Sunnee Manuvulu సున్నీ మనువులు ..... 132

(Dec 06, 2010) Ram Teri Ganga Mailee రామ్ తెరీ గంగా మైల ..... 134

(Dec 13,2010) Cheemalu..Cheemalu..చీమలు..చీమలు.. ..... 136

(Dec 20,2010) Dharmarajula Kaalam ధర్మరాజుల కాలం ..... 138

(Dec 27,2010) Paki Ulli పాకీ ఉల్లి ..... 140

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Jan 04,2010) Corruption At It's Height అవినీతికి పట్టాభిషేకం

మన దేశంలో అవినీతి అద్భుతమైన పరిణామం చెంది అపూర్వమయిన కళగా స్థిరపడినట్టు మరే దేశంలోనూ లేదు. నిజానికి దొంగతనం కూడా మన పెద్దలు అంగీకరించిన 64 కళలలో ఒకటి అది పాతకాలం మాట

.ఈ రోజుల్లో అవినీతి అనలేని, అనకుండా ఉండనూలేని ఎన్నో రకాలయిన కొత్త కొత్త అవినీతులు వచ్చాయి. వాటికిశిక్షలు ఉండవు. జవాబుదారీ ఉండదు. చెల్లుబాటవుతుంది. అవినీతి పరుడికి మేలు జరుగుంది. నీతినిద్రపోతుంది. కాని ఎవరూ ఏమీ చెయ్యలేరు.

ఆ మధ్య ఓ ఆస్థి రిజిస్ట్రేషన్ కి 30 లక్షలు కార్పొరేషన్ కి కట్టవలసి వుంది. కట్టకుండా తప్పించుకొనే మార్గాలు ఓ"పెద్దమనిషి" సూచించాడు. శాశ్వతంగా కట్టకుండా తప్పించుకోవాలని వుందా? కొన్నాళ్ళ వరకూ విసులుబాటు కలిగితే చాలా? లేక కార్పొరేషనే దీనిని మాఫీ చేసే ఏర్పాటు కావాలా? ఆయా పనులకి వేర్వేరు రేట్లున్నాయి. నేను ఆశ్చర్యపోయాను.ఎలా? తాత్కాలికంగా మీకు విసులుబాటు కావాలంటే కొన్నాళ్ళపాటు ఆ ఫైలుమరో కేసు ఫైలులో కలిసిపోతుంది.మళ్ళీ మనకి అవసరమైనప్పుడే బయటపడుతుంది.అలాక్కాక శాశ్వతంగా సమస్య పరిష్కారం కావాలంటే డిపార్టుమెంటులోంచి ఫైలు మాయమయిపోతుంది శాశ్వతంగా. బహుశా ఆ గుమాస్తాగారి వంట గదిలోకి. భగవంతుడు కూడా దాన్ని కనిపెట్టలేడు. ఫైలు ఏమయింది? కనిపించడం లేదు సార్! అంతే. దానికి అప్పీలు లేదు. దీనికి ఎవరిని శిక్షించాలి? చస్తే ఎవరూ నిర్ణయించలేరు.ఓ పని జరగకుండా చూడడానికి వంద రకాల సాకులు గుమాస్తాల వద్ద ఉంటాయి. ఫైలు మీద ఇంకు వొలికిపోతుంది. ఎవరు ఒంపారు? తెలీదు.అక్షరాలు కనిపించడంలేదు. అంతే. కింద వాడు పంపిన వివరణలో ఒక పేజీ లేదు. ఆరునెలలు ఆ ఫైలు నిలిచిపోతుంది.

రుచిక కేసు 19 సంవత్సరాలు సాగడానికి, సజ్జన్ కుమార్ మీద కేసు పెట్టడానికి సీబీఐకి ఇంతవరకూ అనుమతి లభించకపోవడానికీ– మీ యిష్టం – ఈ కేసులకి కోర్టులకి కూడా అందని అవినీతి వేళ్ళు చాచుకుని ఉంది. రాథోడ్ గారు రుచికని మానభంగం చేశాడనడానికి సాక్ష్యం వుంది. ఆమె ఆత్మహత్య చేసుకుందనడానికి ఆమె శవమే వుంది. కాని ఆయన ఫలానా వ్యక్తిని రెచ్చగొట్టడం వల్ల ఫలానా పని జరిగిందని, అది పరోక్షమయిన కారణంగా రుచిక ఆత్మహ్యా చేసుకుందని దేవుడు కూడా నిరూపించలేరు. రుచిక తండ్రి చెప్పేవి వెయ్యి నిజాలు. రాథోడ్ లాయరు చెప్పేవి వెయ్యి లొసుగులు. అవి కోర్టులకి కనిపిస్తాయి. రుచిక తండ్రి దుఃఖమే కన్పిస్తుంది. రాథోడ్ దుర్మార్గం ఎటు లాగినా ముడిపడదు. కనుక ఎప్పుడూ రాథోడ్ గారు బెయిల్ ని అనుభవిస్తూనే వుంటారు. రుచిక తండ్రి ఎప్పుడూ నిస్సహాయంగా కుమిలిపోతూనే వుంటాడు. ఇది లోక ధర్మం కాకపోవచ్చు. కాని భారతదేశ ధర్మం. మనం మనుషుల్లాగ సమస్యల్ని చూసి స్పందిస్తాం. కాని న్యాయస్థానం సాక్ష్యాల్ని మాత్రమే చూడ గలుగుతుంది.

ఇప్పుడో సరదా అయిన కథ. నేనొకసారి ఓ స్మగ్లర్ దగ్గర ఓ టీవీని కొన్నాను.కొన్ని వారాల తర్వాత నేను హైదరాబాదులో షూటింగ్ లో వుండగా మా ఆవిడ హడావుడిగా ఫోన్ చేసింది. కస్టంస్ అధికారులు మా యింటి మీద దాడి చేసి ఆ టీవీని పట్టుకున్నారు. వారికెలాతెలిసింది? అదే సరదా అయిన విషయం. మాకు టీవీని అమ్మిన స్మగ్లరే వారికి సమాచారం యిచ్చి వారి దగ్గర పారితోషికం తీసుకున్నాడట. నేను




నివ్వెరపోయాను. మా మిత్రుల ద్వారా కస్టంస్ కలెక్టరుగారిని కలిశాను. ఆయన తెలుగాయన. నా కథ విని పగలబడి నవ్వాడు. "మిమ్మల్ని పట్టించినందుకు మేమే ఆ స్మగ్లర్ కి బహుమతి యిచ్చాం అన్నారాయన.ఇది అన్యాయం కదా అని మొత్తుకున్నాను. అప్పుడాయన ఓ లోక ధర్మాన్ని నాకు భోధించాడు. "బాబూ! మేమేనాడూ అవినీతి వ్యాపారిని పట్టుకోలేం. కాని ఆ వ్యాపారాన్ని ప్రోత్సహించే మిమ్మల్ని పట్టుకోగలం. మీకు అడ్రసు ఉంది. కాని స్మగ్లర్ కి అడ్రసు లేదు. మిమ్మల్ని శిక్షించడం ద్వారా అతని మార్కెట్ ని మాయం చేసి తద్వారా నేరాన్ని అరికట్టగలం" ఇదీ ఆ అధికారి నాకు చెప్పినవిషయం. "అంతకంటే ఆ దౌర్భాగ్యుడిని అరెస్టు చెయ్యవచ్చుకదా?"అన్నాను కోపంగా.

చెన్నైలోకస్టమ్స్ ఆఫీసు ఎదురుగానే బర్మా బజారు దొంగ రవాణా షాపులన్నీ ఉన్నాయి. ఆయన కిటికీలోంచి బయట షాపుల్ని చూపిస్తూ "అక్కడ మా కళ్ళముందే అవినీతి జరుగుతోందని మాకు తెలుసు.మీకు నలుగురు మనుషుల్ని యిస్తాను.ఫలానా వ్యక్తి నేరం చేశాడని పట్టి తీసుకురండి. సాధ్యం కాదు.ఎందుకో తెలుసా? ఆ వస్తువు ఎవరిదో నిరూపించలేరు. ఇతను కొన్నాడని రుజువు చెయ్యలేరు. దొంగతనంగా అమ్ముతున్నాదని రుజువు చెయ్యలేరు. అసలు అతని పేరు "అసిఫ్"అనడానికి మీ దగ్గర రుజువులేమైనా ఉన్నాయా? అందుకురుజువు అతని పుట్టిన సర్టిఫికేటా? ఏ స్కూల్లోనయినా చదివాడా? అతని పాస్ పోర్ట్ లో ఏం పేరు వుందో- అనలితనికి పాస్ పోర్టు వుందో లేదో మీకు తెలుసా? వీటిలో ఏ ఒక్కటి నిరూపించ లేకపోయినా ఈ కేసు నిలవదు. నిలపలేమని అతనికి తెలుసు .ఒక్కో సరుకుకి కొనుగోలుదారునికి ఒక్కో పేరు చెప్తాడు. చెప్పాడని మాకు తెలిసేటట్టు చేస్తాడు. మేమేమీ చెయ్యలేమని, ఈ ఒక్క టీవీ కేసుతో మేం కోర్టుకి వెళ్తే కొన్ని సంవత్సరాలునడుస్తుందనీ, ఇలా కొన్ని వందల సరకుల మీద కొన్ని వందల కేసులు నడిపే శక్తి మాకు లేదని వాళ్ళకి తెలుసు. ఈ వలలో దొరికే చేప, నిజాయితీగా బతికే కొనుగోలుదారుడు. క్షమించాలి. ఇది కారడివిలో క్రూరమృగం నీతి. మీమీద జరిమానా వెయ్యక తప్పదు. ఈమాటు టీవీ కావాలంటే నాకు చెప్పండి. మేం పట్టుకున్న సరకుల్ని మీకు అమ్ముతాం" అన్నాడు ఆ అధికారి.

నేను నిస్సహాయంగా –రుచిక తండ్రిలాగ– దొంగ సరుకు కొన్నందుకు వ్రాతపూర్వకంగా క్షమాపణ చెప్పి ఇంకెప్పుడూ ఇలాంటి పని చెయ్యనని చెంపలు వేసుకుని,జరిమానా కట్టి బయటికి వచ్చాను. నాకు సరుకుని అమ్మిన డబ్బును, నన్ను పట్టించినందుకుబహుమతినీ సంపాదించిన ఫలానా స్మగ్లర్ నేను కస్టమ్స్ ఆఫీసు మెట్లు దిగడాన్ని జాలిగా చూసి నవ్వుకుంటూంటాడు. ఈ దేశంలో చెల్లిపోయే అవినీతి, చెల్లించుకునే అవినీతి, నిరూపించలేని అవినీతి, నిస్సహాయంగా తలవొంచాల్సిన అవినీతి, నిలదొక్కుకున్న అవినీతి, నిలదీసే అవినీతి, పబ్బం గడుపుకునే అవినీతి–ఇలా కోకొల్లలు ఉన్నాయి. నిజానికి ఒకే ముఖం. అబద్దానికి అరవై ముఖాలు.

వ్యవస్థ శీలం మంట గలిశాక మనకి ఫైళ్ళు మాయం చేసే గుమాస్థాలూ, మానభంగాలు చేసి చెల్లుబాటు చేసుకునే అధికారులు, నిజం తెలిసినా నిస్సహాయంగా పెదవి విరిచే అధికార యంత్రాంగం– యివే మిగులుతాయి.

శిక్షలు అందరూ అనుభవిస్తున్నారు. కాని చికిత్స మరెక్కడో ప్రారంభం కావాలి.

(ఆంధ్ర ప్రభ సౌజన్యంతో) **జనవరి 04,2010**




# (Jan 11,2010) Shouting కేక

ప్రస్థుతం ఆంధ్రదేశంలో జరుగుతున్న ఉద్యమ లక్ష్యాలకీ ఈ కాలమ్ కీ ఏ విధమయిన సంబంధం లేదు.

పత్రికల్లో వార్త: ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారు. అందరిమాటా అలావుంచి ముందు రాజకీయ నాయకులు ఆంధోళన వ్యక్తం చేశారు. సామాన్యుడి నడ్డివిరిగిందని తెలుగు దేశం నాయకులు చంద్రబాబు నాయుడుగారు వాపోయారు. వారి పార్టీ అన్ని ఆర్టీసీ డిపోల ముందూ ధర్నా చేస్తోంది, బీజేపీనాయకులు బండారు దత్తాత్రేయగారూ, కిషన్ రెడ్డిగారూ తదితర నాయకులూ ధర్నాలు చేస్తున్నారు. సిపియం నాయకులు రాఘవులుగారు ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఇవన్నీ ఆయా నాయకుల ప్రజా సంక్షేమ ధృక్పధానికీ, వారి అకుంఠిత దేశ సేవానిరతికీ ప్రత్యక్ష సాక్ష్యాలు. ఆంధ్రదేశానికి ఇలాంటి నాయకత్వం ఉండడం ప్రజలు చేసుకున్న పుణ్యం. సందేహం లేదు.

ఈ మధ్య రాష్ట్రమంతటా జరిగిన ఉద్యమాలలో దాదాపు 690 ఆర్టీసీ బస్సులు తగలడ్డాయి. మతాబాల్లాగ, చిచ్చుబుడ్లలాగ బస్సుల్లోంచి అగ్ని జ్వాలలు ఆకాశానికి ఎగస్తూంటే కుర్రవాళ్ళు హాహాకారాలు చేసే దృశ్యాలు మనం చూసి ఆనందించాం. 250 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని ఎవరో నిస్సహాయంగా మూలిగిన మూలుగు మనం విన్నాం. న్యాయంగా చాలామంది ప్రయాణీకుల ప్రయాణాలు నిలిచిపోయివుంటాయి. కొందరికి ప్రాణాంతకమైన సమస్యలు వచ్చి వుంటాయి. కొందరి కష్టాలేమిటో మనకు తెలీవు. తెలుసుకోవాలనే ఆలోచన, వ్యవధీ ఎవరికీ లేదు. పార్టీలకీ, ఘనత వహించిన నాయకులకీ అస్సలు లేదు.

ఆర్టీసీ సిబ్బందికి తమ ఉపాధి కష్టాలు ఉండేవుంటాయి. కాని ఒకపక్క రోమ్ మండుతూంటే నీరో చక్రవర్తి వయొలిన్ వాయించినట్టు– అసలే సమస్యలు తెగక అయిదో తారీఖున అందరూ ఢిల్లీలో జుత్తులు పీక్కొంటూంటే –ఆరవ తేదీనుంచి కొన్ని లక్షల మంది సిబ్బంది బస్సుల్ని నడపరని సమ్మెకు దిగారు. ఇది వీరి సమాజ హితానికీ, దేశభక్తికీ నిదర్శనం. ఎవరో కిట్టనివాళ్ళు దీన్ని బ్లాక్ మెయిల్ అన్నారు. అసలే దిక్కుతోచని ప్రభుత్వం తప్పనిసరిగా తలవొంచింది. ఇది మూలిగే నక్కమీద తాటిపండు కనుక,.

వెరసి– ఆర్టీసీ ధరలు పెరిగాయి. కాలిపోయిన బస్సుల్ని బాగుచెయ్యడానికో, కొత్త బస్సుల్ని నిలపడానికో ఎవరింట్లోనో కన్నం వేసి తీసుకురారు కదా? ఇప్పుడు సామాన్య మానవుడికి "పెనుభారం" అని అరుపులు. సామాన్య మానవుడి నడ్డివిరిగిందని నాయకుల ఆక్రోశం వల్ల ఒరిగేదేమిటి?. అయ్యా! ఆనాడు బస్సులు ఒక్కొక్కటీ కాలుతున్నప్పుడే సామన్యమానవుడి నడ్డి మీద క్రమంగా భారం పడనుందని ఘనత వహించిన నాయకులెవరూ ఎందుకు భావించలేదు?. ఈ రోజు వీరి ధర్నాలకీ నిన్నటి ఆర్టీసీ బ్లాక్ మెయిల్ కీ పెద్ద తేడాలేదు.

నేను 40 ఏళ్ళ కిందట "నీలయ్యగారిదయ్యం" అనే నాటిక రాశాను. అందులో బాలగంగాధర తిలక్ అనే కుర్రాడి పాత్ర.. చాలా ఆలోచించే ఈ కుర్రాడికి ఆ పేరు పెట్టాను. ఈ కుర్రాడు హుషారుగా ఇంట్లోకి వస్తాడు.పినతండ్రి అడుగుతాడు"ఏమిట్రా నీశక్తి?" అని. కుర్రాడు చిందులు వేస్తూ సమాధానం చెప్తాడు: "నీకేం తెలుసు బాబాయ్! ఏ క్షణాన బడితే ఆ క్షణాన– ఏ కారణానికి బడితే ఆ కారణానికి సిటీ బస్సులు తగలెట్టడానికి




60 మంది మిత్రులున్నారు. ఏ రకమయిన సత్యాగ్రహం– నిరాహార దీక్ష, హర్తాళ్, ఘెరావ్ వగైరా వగైరా జరపడానికి పాతికమంది నిగ్గుల్లాంటి వీరులున్నారు. మందీ మార్బలాన్ని పోగుజెయ్యడానికి మాకు లారీలు ఉచితంగా సప్లై చేసే కంట్రాక్టర్లు ఉన్నారు. బస్సులు తగలెట్టడానికి ఉచితంగా పెట్రోల్ సరఫరా చేసే సర్వీసు స్టేషన్ వుంది. నాశనం చేయడానికి కావలసినంత దేశం వుంది. ఇంతకంటె మాకు కావలసినదేముంది?"

(గమనించాలి. ఇది 40 ఏళ్ళ కిందటి నా రచన. నా సమగ్ర సాహిత్యంలో ఈ నాటిక వుంది)

ఏ వస్తువునయినా ధ్వంసం చేయడం మనిషికి అతి ప్రాధమికమయిన సరదా. పసివాడికి బెలూన్ ఆనందాన్నిస్తుంది. అయిదు నిముషాల తర్వాత ఆ బెలూన్ పేలిపోతే ఆనందంతో కేరింతాలు కొడతాడు. చేతిలో వున్న ఆట బొమ్మ ఆరుముక్కలయి కిందపడడం ఆ పసివాడి ఆనందానికి పరాకాష్ట.. తనని, తనవాళ్ళని, తనదయిన వస్తువుల్ని కాపాడుకోవడం ఆటవికమైన ప్రవృత్తి (tribal instinct). ఇంకా జంతు ప్రవృత్తి.. దీనికీ మనిషికీ ఏం సంబధం లేదు. దీన్ని మాత్రమే పోషించే మనిషికీ జంతువుకీ తేడా లేదు. చీమ నుంచి ఏనుగుదాకా ఈ పనే చేస్తుంది. తన జాతి, మానవ సంతతి, సమస్త ప్రజానీకం శాంతి సంతోషాలతో ఉండాలనుకోవడం రుషిత్వం. దీని అర్ధం, వివరణ– యింకా 2009 నాటికి– భారత దేశానికి వివరించనక్కరలేని అదృష్టం వుంది. ఒక మహాత్ముడు, ఒక మదర్ థెరిస్సా– యిలాంటి పేర్లు రుషిత్వానికి పరాకాష్టలు కావు. మానవునికి నైతిక స్థాయిలో అందే నమూనాలు. పరాకాష్టలు చూడాలని వుందా? ఓ రెండు ఉదాహరణలు చాలు– కంచి పరమాచార్య, భగవాన్ రమణ మహర్షి. సరే. ఇవన్నీ అనవసరమైన platitudes– ఈ తరానికి. ఉద్యమాలు జరిపే నాయకులంతా తమ తమ కోరికలను బల్లగుద్ది వినిపిస్తున్నా– తగలబడే ప్రతీ బస్సూ నేలమీద నిలబడిన మామూలు పౌరుడి జేబులోంచి వచ్చిన పైసాని దోచుకుంటుందని తెలియదా? గాంధీనీ, పొట్టి శ్రీరాములునీ, ప్రశాంతతనీ బోధించే వీరంతా ఇన్ని రోజులుగా ఇన్ని బస్సులు తగలడుతూంటే– ఒక్కరు– ఒక్కరు– ఒక్కరు– ఒక్క విధ్వంసం గురించి (నేను చెప్పేది బస్సుల మాట) మాట్లాడలేదేం? యువత ఆవేశపడుతోంది. భేష్. ఆవేశం, విచక్షణ చాలని ఉద్రిక్తత వారి సొత్తు. కాని బస్సుల్ని తగల పెట్టడం మన ఆర్ధిక వ్యవస్థని, కడుపు కట్టుకుని రూపాయలు కూడగట్టుకుని బిడ్డల్ని చదివించుకునే తల్లిదండ్రుల పొట్టల్నికొట్టడం అని– నాకు గుర్తు కొచ్చిన పేర్ల జాబితాని ఇక్కడ రాస్తున్నాను–చంద్రబాబునాయుడు, బండారు దత్తాత్రేయ, జానారెడ్డి, కె.చంద్రశేఖరరావు, కోదండరామ్, హరీష్ రావు, జయప్రకాష్ నారాయణ, చిరంజీవి, టి.సుబ్బరామిరెడ్డి, యనమల రామచంద్రుడు, నాగం జనార్ధన రెడ్డి– ఈ జాబితా అసంపూర్ణం– ఒక్కరు– ఒక్కరు– ఒక్కరు– మాట్లడరేం? ఆవేశానికి ఆటవస్తువుల్లాగ బస్సులు తగలడుతూంటే – ఉన్న బస్సులు నడపడానికి , కాలిన బస్సుల రిపేర్ కి, సిబ్బంది జీతాల పెంపుకి, జారిన ఆర్ధిక మాంద్యం నుంచి బయట పడడానికి ఏ మంత్రీ వారింటినించి సొమ్ము తీసుకురాడుకదా? ఉద్యమాలకు ఆహుతయిన ఆస్తుల భర్తీ ప్రజలమీదే పడుతుంది కదా? బస్సులని తగలెట్ట వద్దని చెప్పడం మరిచిపోయిన ఈ నాయకులు బస్సు చార్జీలు పెంచారని ఏ మొహం పెట్టుకుని సమ్మెలు చేస్తున్నారు? భక్త రామదాసు మాటల్లో "ఎవడబ్బ సొమ్మని బస్సుల్ని తగలెట్టనిచ్చారు?"

ఈ ఉద్యమాలు చేసే నాయకులు– తమ లక్ష్యాలు ఏమయినా– బసుల్ని తగలెట్టడం మన ఇంటికి నిప్పెట్టుకోవడం లాంటిదని–అంతా ఏకమయి– ఒక్క ఊరేగింపు చేస్తే– ఒక్కటి– ఒక్కటి– ఒక్క బస్సుకి– యువత నిప్పంటించేదా? ఈ సందేశం ఎంత అపూర్వంగా, అద్భుతంగా ప్రజల్ని

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

సముదాయించేది? అలాంటి ఆలోచన నాయకత్వంలో లేదు. 40 ఏళ్ళ కిందటి నా పాత్ర"బాలగంగాధర తిలక్" కి ఈ విషయం తెలుసు. బస్సులు తగలబడడం వారికి అవసరం. అలాగే సామాన్యుడి నడ్డివిరిగిందని ధర్నాలు చెయ్యడమూ వారి అవసరానికే. ఇదీ మరొక రకమయిన బ్లాక్ మెయిల్. యువత ఇందులో సమిధలు. ఇప్పుడిప్పుడు నా తిలక్ పాత్ర విశ్వరూపం దరించింది. ఎక్కడ చూసినా తిలక్ లు దొరుకుతారు– నాయకుల దర్మమా అని.

ఇక్కడ ఒకటి రెండు నిజాలు. నేను 38 సంవత్సరాలుగా పొరుగు రాష్ట్రం తమిళనాడులో ఉంటున్నాను. ఇన్నేళ్ళుగా ఏ ఒక్క కారణానికయినా– ఒక్కటి– ఒక్కటి– ఒక్క బస్సు తగలబడడం చూడలేదు. మహారాష్ట్రలో– నిన్నకాక మొన్న– రాజ్ ధాకరే మరాఠా స్వదేశీయులకోసం ఉద్యమం జరిపారు. పరాయివారి ఆస్తులు ధ్వంసం చేశారుగాని ఒక్క బస్సుని తగలెట్టలేదు. జపాన్ లో ఎవరయినా పాలక వ్యవస్థ మీద తమ అసంతృప్తిని తెలపాలంటే మన ఆర్టీసీ సోదరులలాగ తెల్లారితే మీ ఏడుపు మీరేడవండని ధర్నా చెయ్యరు. తమ పనిని చెడగొట్టరు. చెడి వీధిన పడతామని శాపనార్థాలు పెట్టరు. నిర్ణీత వేళల్లో తమ విధులు నిర్వహించి విరామ సమయంలో అందరూ కలిసి ఎక్కువ పని చేసి చూపి– యిందుకు మాకు వేతనాలు పెంచాలని నిరూపిస్తారు.

కాలమ్ ముగించే ముందు మరొకసారి– విధ్వంసం అతి ప్రాథమికమైన వినోదం. ఆత్మరక్షణ ఆటవిక, పాశవికం. జాతి సంక్షేమం మహనీయత.

1996 లో నిలోఫర్ ఆసుపత్రిలో డాక్టర్ల సమ్మె కారణంగా బలయిపోయిన పసిపిల్లల వార్త పత్రికలో చదివి– ఓ కథానిక రాశాను. ఆ కథలో ఆఖరి వాక్యాలతో ఈ కాలమ్ ని ముగిస్తాను.

సరైన టైమ్ చూసుకుని పుట్టని కారణంగా భట్టోకి ఈ ప్రపంచం స్వాగతం పలకలేదు.

"మన హక్కుల పరిరక్షణకి ఎన్నాళ్ళయినా సమ్మె"

మాటలు వినిపించలేదు సంజీవరావుకి ( బిడ్డని బతికించుకోలేని పాత్ర పేరు సంజీవరావు!)

ఎదురుగ్గా రోడ్డు మీద వెలిసిపోయిన గాంధీ. దక్షతతో వాడుకోవడం తెలీని జాతికి ఎంత పదునైన ఆయుధాన్ని యిచ్చావయ్యా!

"బాస్టర్డ్!" అని ఆసుపత్రి దద్దరిల్లేలాగ కేక పెట్టాడు సంజీవరావు.

<u>(ఈ కథ *1996* ఆంధ్రప్రభ దీపావళి సంచికలో ప్రచురితమయింది. ఇలాంటి ఆలోచన యిప్పటిదని అవకాశవాదులు సరిపెట్టుకుని మరిచిపోతారేమోనని ఈ వివరాన్ని ఉటంకిస్తున్నాను.)</u>

<u>(జనవరి *11*,2010)</u>




# (Jan 18, 2010) Ideology ఆదర్శం ఆచరణ

19 సంవత్సరాల కిందట ఓ పధ్నాలుగేళ్ళ అమ్మాయిని మానభంగం చేసి. ఆమె కుటుంబానికి మనశ్శాంతి లేకుండా చేసి ఆమె ఆత్మహత్య చేసుకోడానికి కారణమైన హర్యానా పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ రాథోడ్ గారు – మనకి ఓ గొప్ప జీవిత సత్యాన్ని నిన్ననే కోర్ట్ నుంచి బయటికి వస్తూ వివరించారు.

"నేను లక్నో విశ్వవిద్యాలయంలో చదువుకునే రోజుల్లో – నెహ్రూ గారిని చూడాలని ఆ తరం కుర్రకారుతో పరుగులు తీసేవాడిని. ఇప్పటికీ ఆయన బొమ్మ నా గదిలో బల్లమీద ఉంది. కష్టాల్లో చిరునవ్వు నవ్వడం ఆయన నేర్పారు" అంటూ పత్రికా విలేఖరుల వేపు తిరిగి "మీరు నాకు కీడు తలపెడుతున్న కొద్దీ నేనింకా నవ్వుతూనే ఉంటాను" అని వాక్రుచ్చారు.

నెహ్రూ గారిని నేనూ చూశాను. నేనూ విశ్వవిద్యాలయంలో చదువుకునే రోజుల్లో ఆయన్ని చూడడానికి మా విశ్వవిద్యాలయం తరపున ఢిల్లీ తీన్ మూర్తి హౌస్ కి వెళ్ళాను. ఆయనతో ఫోటో తీయించుకున్నాను. ఆయన వందలాది ఉపన్యాసాలను పత్రికలో పాత్రికేయుడిగా రాసాను. కాని ఆయన నవ్వుగురించి యింతగా ప్రభావితుడైన వ్యక్తి కథ నేనెప్పుడూ చదవలేదు. కాగా, గాంధీగారు బోసినవ్వుతో ఉన్న ఫోటోలు కనిపించినన్ని నెహ్రూ గారి ఫోటోలు కనిపించవు. ఎందుచేతనో.

అయితే మానభంగాలు, హత్యలు చేయించిన పాత పోలీసాఫీసర్లకి ఆ నవ్వు బాగా వంటబడుతుందేమో! ఏదో బెర్నార్డ్ షా నాటకంలో ఓ పాత్ర "ఒరే కుక్కా!" అని తిడుతుంది ఎదుటి పాత్రని. పక్కనే ఉన్న కుక్క బాధపడుతుంది "నన్ను అతనితో పోల్చి నన్ను అవమానించ వద్దు సార్!" అని.

రాథోర్ కథని చెప్తూ న్యూస్ రీడర్ ప్రణయ్ రాయ్ దాదాపు ఇదే మాట టీవీ ప్రసారంలో అన్నాడు. పాపం, నెహ్రూగారు తన సమాధిలో కలవరపడుతో ఉంటారు అని. నెహ్రూగారి జీవితంలో అపకీర్తుల జాబితా తయారు చేస్తే, యిక ముందు వారు నవ్వుతున్న ఫోటో కన్పిస్తే తప్పని సరిగా నీచమయిన నేరానికి పాల్పడిన రాథోడ్ నవ్వు – ఓ తీరని మచ్చలాగా మనకి గుర్తొస్తుంది.

కాగా హిట్లర్ మీసం, నెహ్రూ నవ్వు, పటేల్ గారి గుండూ, లాల్ బహదూర్ టోపీ, వినోభా గోచీ – యివి ఆదర్శాలు కావు. ఇలాంటి వాటిని ఆదర్శాలుగా తీసుకున్న వారు తప్పని సరిగా రాథోడ్ లాంటి వారే అయిఉంటారు.

అకుంఠితమైన దేశభక్తికి, మతాతీతమైన సమాజ స్థాపనకీ, పంచవర్ష ప్రణాళికలకీ, ఈ దేశంలో అణు పరిశోధనకూ, నాగార్జునసాగర్, హీరాకుడ్, భాక్రానంగల్ వంటి అపూర్వమైన ప్రోజెక్టులకీ నెహ్రూ ఆదర్శం. ఆయన లోపాల్ని, తప్పుల్ని ఎరిగిన ఆనాటి నాయకులు కూడా ఆయన లక్ష్యాల్ని, ఆదర్శాలనూ ఏనాడూ ప్రశ్నించలేదు.

ఈ 60 ఏళ్ళలో గాంధీని వాడుకున్నట్టు మరెవరూ దుర్వినియోగం చెయ్యలేదు. నగరం నడిబొడ్డులో శిలావిగ్రహాల దగ్గర్నుంచి, రోడ్ల మీద గళ్ళీల పేర్ల దగ్గర్నుంచి, క్షవర శాలల వరకూ గాంధీగారిని రోడ్లకి ఈడ్చారు. అయితే ప్రస్తుతం ఆయన సంవత్సరానికి రెండు రోజులే మనకి గుర్తొస్తాడు.




జనవరి ముప్పైన, అక్టోబర్ రెండున. ప్రస్తుత రాజకీయ నాయకుల్ని గాంధీ గురించి పదిలైన్ల కాంపోజిషన్ వ్రాయమని పోటీ పెడితే – ఇదొక్కటే వారు నాయకులుగా ఉండడానికి అర్హతగా షరతు పెడితే – తొంభై అయిదు శాతం పరీక్షలో ఫెయిలవుతారని నా ధృఢ విశ్వాసం.

ఈ మధ్య కాలంలో గాంధీని బొత్తిగా మూలనున్న చీపురు కట్టని వాడినట్టు వాడిన ఉదాహరణలు కోకొల్లలు. ముఖ్యంగా ఆయన నిరాహార దీక్షలు. ఆలోచించండి. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో గాంధీగారొక్కరే నిరాహార దీక్ష చేశారేం? నెహ్రూగారెందుకు చెయ్యలేదు? పటేల్ గారెందుకు చెయ్యలేదు? రాజేంద్రప్రసాద్ గారెందుకు చెయ్యలేదు? ఆ వ్యక్తిత్వానికి, ఆయన ఆస్థిత్వానికి, తనని తాను శిక్షించుకునే నైతిక స్థాయికీ అంత గొప్ప విలువ వున్నప్పుడే ఆ దీక్షకి విలువ. ఆ దీక్ష హెచ్చరిక హెచ్చరిక కాదు. ఆయుధం కాదు. తనపై తాను విధించుకున్న శిక్ష.1922 లో మహాత్ముడు సహాయనిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. దేశం అట్టుడికి పోయింది. ఆయన్ని ఏనాడూ చూడని వ్యక్తులు ఆవేశపడ్డారు. చౌరా చౌరీ అనే గ్రామంలో కాగడాలతో మలుపు తిరిగారు. దూరంగా లాఠీలతో పోలీసులు. వాళ్ళూ భారతీయులే. కానీ ఆ క్షణంలో వారు అధికారం లో ఉన్నారు. ఐనా ఉద్యమకారుల్ని చూసి పోలీసులు హడలిపోయారు. పోలీసు స్టేషన్లోకి పరుగెత్తి తలుపులు మూసుకున్నారు. ఉద్యమకారులు ఆవేశంతో పిచ్చెత్తిపోయారు. పోలీస్ స్టేషన్ తలుపులు మూసి నిప్పటించారు. పోలీసులు సజీవదహనమయ్యారు. అప్పుడు – అప్పుడు మహాత్ముడు నిరాహార దీక్షకి కూర్చున్నారు. వెంటనే ఉద్యమాన్ని ఆపెయ్యాలన్నారు.." ఈ దేశం శాంతి యుతంగా ఉద్యమం జరిపే అర్హతని సంపాదించుకోలేదు. బహుశా నేను తొందరపడ్డానేమో!" అన్నారు. దేశం వణికిపోయింది. నాయకులు ప్రాధేయపడ్డారు. పటేల్ ఆయన్ని సముదాయించబోయారు. "దేశమంతా శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు బాపూజీ. కానీ..కానీ..ఒక్కచోటే.ఒక్కచోటే..."

నీళ్ళు నిండిన కళ్ళతో " ఆ మాట చచ్చిపోయిన ఆ పోలీసుల కుటుంబాలకు చెప్పండి. వాళ్ళని ఒప్పించగలరేమో చూడండి.." అన్నారు బాపూ.

గాంధీజీ శాంతికాముకత్వం ఆయుధం కాదు. గాంధీజీ వ్యక్తిత్వం ఆయుధం. దేశాన్ని రెండుగా చీల్చిన 1947 నాటి మారణహోమంలో పశ్చిమాన భారతదేశంలో వున్న బలగాలన్నీ తంటాలు పడుతుంటే తూర్పున బెంగాలులో – ఒక్కరే ఆ పని చేస్తున్నారు – నిరాహారదీక్షతో. ఆయన మహాత్ముడు. ఆయన  నా one man army అన్నారు మౌంట్ బాటెన్. పొట్టి శ్రీరాములు వ్యక్తిత్వం ఆయుధం కాలేదు. ఆయన దీక్ష పర్యవసానం ఆయుధమయింది. ఒక జీవుని వేదన చిరంతనమైన ఆదర్శంగా నిలిచింది. శ్రీకృష్ణుడు మార్గదర్శకం కాదు. ఆయన ఆచార్యుడు. ఆయన ఉవాచ మార్గదర్శకం. రాముడు ఆచార్యుడు కాదు. ఆయన జీవితం మార్గదర్శకం. శ్రీకృష్ణుడు తత్వం. శ్రీరాముడు పాఠం.

మండేలా వ్యక్తిత్వానికి 25 సంవత్సరాల జైలు శిక్ష పదునుపెట్టింది. తనని హింసించిన వారిమీద ఒక్క క్షణం కూడా ద్వేషం చూపని అతని ఔదార్యం అతన్ని మహాత్ముడ్ని చేసింది. రాబెన్ ఐలాండ్ జైలునుంచి సరాసరి ఆయన మానవాళి గుండెల్లోకి, రాష్ట్రపతి భవనంలోకి అడుగుపెట్టారు.

ఈ మధ్యనే టెన్నిస్ ఆటగాడు ఆంద్రీ అగాస్సీ ఆత్మకథ చదువుతున్నాను. ఆయనకి మండేలాని కలుసుకునే అవకాశం లభించింది. ఆయన రెండే వాక్యాలు రాశారు. **He seems saintly to me. Gandhi like – void of all bitterness**(దేవదూతలాగా కనిపించారు. గాంధీలాగ. ఏ మత్సరమూ లేకుండా). అగాసీ దేవదూతలని చూసి ఉండరు. గాంధీని చూడలేదు. కాని ఆ స్థాయి ఊహించనంత ఉన్నతమయిందని అతని మనస్సులో నిలిచింది. గాంధీని బూతుమాటలాగ, నెహ్రూని చిరునవ్వుని ఆట వస్తువులాగ వాడుకునే చిల్లర రోజులు వచ్చేశాయి.

(*జనవరి 18,*2010)




# (Jan 25,2010) A Demand ఒక డిమాండ్

ఆ మధ్య మా తమ్ముడు అన్నాడు. "నువ్వు అన్ని రంగాలలో పనిచేశావు. ఒక్క రాజకీయ రంగమే మిగిలిపోయింది"అని. చాలా సంవత్సరాలుగా చాలామంది పెద్దలు నన్ను ఎన్నికలలో పోటీ చెయ్యమని రెచ్చగొడుతూ వచ్చారు. పార్టీల్లో చేరడానికి ప్రోత్సాహకాలు, తాయిలాలు చూపుతూ వచ్చారు. అయితే ఓపికలేని కారణాన, ఇంత ఆలశ్యంగా పోటీల్లో దిగే శ్రమకి భయపడి ఆగిపోయాను.

కాని నిన్న నేను చేసిన పోరపాటు నాకర్ధమయింది. శ్రమనుంచి విశ్రాంతికి బోలెడన్ని అవకాశాలు ఆ రంగంలోనూ లేకపోలేదని నిన్న తెలిసివచ్చింది. నాకు నిద్రపట్టని జబ్బు ఒకటి వుంది. రచయితని కావడం చేత– ఏ చక్కని ఆలోచన మనస్సులో కదిలినా అది నిద్రని ఏ మూడో ఝాముకో ఎగరేసుకుపోతుంది. ఇది తప్పనిసరిగా అనారోగ్యహేతువు. కాని నిన్న కలెక్టర్ల సమావేశంలో ఘనత వహించిన 8 మంది మంత్రి శేఖరులు హాయిగా నిద్రపోతున్న దృశ్యాన్ని టీవీల్లో, పత్రికల్లో చూశాక నా పొరపాటు తెలిసివచ్చింది. హాయిగా నిద్రపోయే అదృష్టాన్ని సంపాదించుకునే ఒక్క కారణానికే నాకిప్పుడు మంత్రి కావాలనే కోరిక పెరుగుతోంది. ఇప్పుడు పత్రికా ముఖంగా ప్రకటన చేస్తున్నాను. ఏ పార్టీ అయినా నాకు టిక్కెట్టు ఇచ్చి, నన్ను మంత్రిని చేసి– వారానికి రెండు రోజులయినా కలెక్టర్ల సమావేశాలు ఏర్పాటు చేస్తామని హామీ యిస్తే– నేను రాజకీయ ప్రవేశం చెయ్యడానికి సిద్ధంగా వున్నాను.



బుధవారం జూబ్లీహాలులో జరిగిన కలెక్టర్ల సమావేశంలో కునుకు తీస్తున్న మంత్రులు శిల్పామోహన్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, శత్రుచర్ల విజయరామరాజు, శ్రీధర్‌బాబు, వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య




నా స్ఫూర్తి మహారాజరాజశ్రీ శిల్పా మోహన రెడ్డి, ధర్మన ప్రసాదరావు, శత్రుచర్ల విజయరామరాజు, శ్రీధర్ బాబు, వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య అని మనవి చేస్తున్నాను. వీరు ఎంత ఖర్చు చేసి, ఎంత కృషి చేసి ఈ సుఖాన్ని సాధించుకోగలిగారో నేనూహించగలను. వీరిని చూసి నేను ఈర్ష్య పడుతున్నాను.

రేడియోలో పనిచేసే రోజుల్లో సినీమాలు ముమ్మరంగా రాస్తూ ఆఫీసులో విశ్రాంతిగా వుండేవాడిని. నన్నెవరయినా "ఎప్పుడు మిమ్మల్ని కలుసుకోవచ్చు?" అని అడిగితే ఏరోజయినా ఆఫీసులో పదినుంచి అయిదువరకూ తీరికగా వుంటాను అని చెప్పేవాడిని. అసలే ఉద్యమాలతో ఢిల్లీ ప్రయాణాలతో, చిదంబరంగారి ప్రకటనలను అన్వయించుకోలేక, జీర్ణించుకోలేక, విద్యార్ధులను రెచ్చగొట్టే ఉపన్యాసాలతో, సెక్రటేరియట్ కి రావడానికే తీరికలేని ప్రజాహిత కార్యక్రమాలతో సతమతమవుతున్న మంత్రివర్యులు– మూక వుమ్మడిగా కలెక్టర్ల సమావేశాల్లోనయినా నిద్రించగలగడం మనం హర్షించదగ్గ విషయం. మరో గొప్ప ఔషధం యిందుకు కారణమని నా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి రోశయ్యగారు ఏ విషయం మాట్లాడినా అరిటిపండు వొలిచి చేతిలో పెట్టినట్టు స్పష్టంగా, పెద్దబాలశిక్షలాగ సూటిగా, హాయిగా వుంటుంది. ఆయన ఉపన్యాసాల్లో మధ్య మధ్య పిట్ట కథలు చెప్తారు. ఈ సమావేశంలో రోశయ్యగారు ఇద్దరు తోడికోడళ్ళ కథని చెప్పారు. ఈ సుఖం కూడా మన మంత్రుల్ని జోకొట్టి నిద్రపుచ్చిందని నాకు తోస్తుంది.

ఈ సౌకర్యం దృష్ట్యా– ఆరోగ్యశ్రీ పథకం కింద వారానికి రెండు మూడు రోజులయినా నిద్రరాని నాలాంటి అభాగ్యులని సమావేశపరిచి రోశయ్యగారి ఉపన్యాసాలు ఏర్పాటు చెయ్యాలని నాకు తోస్తుంది. కాగా, మిగతా మంత్రులు–బొత్సా సత్యనారాయణ, గీతారెడ్డి, సునీతా రెడ్డి, మాణిక్య వరప్రసాద్ వంటి మహనీయులు ఈ సభకి ఆలశ్యంగా వచ్చారట. బయట ఏవో రాచకార్యాలు, ఉద్యమాల కృషి జరుపుకు వచ్చివుంటారు.ముఖ్యమంత్రి అధ్యక్షత వహించే రాష్ట్ర కలెక్టర్ల సమావేశానికే వీరు ఆలశ్యమయారంటే బయట ఏ రాచకార్యాలు చేస్తున్నారో మనం ప్రయత్నించినా ఊహించలేని విషయం. కాగా, వీరు నిద్రపుచ్చే రోశయ్యగారి చిట్కాను నష్టపోయారని, ముందు ముందు మంత్రులందరికీ ఈ సౌకర్యం అందేటట్లుగా కలెక్టర్ల సమావేశాలు కనీసం 8 గంటలు జరపాలని నా మనవి. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు పెద్దలు. మనల్ని పాలించే నాయకుల ఆరోగ్యం మన భాగ్యం. ఇళ్ళల్లో, ఉద్యమాల్లో– సాధకభాధకాలను అనుభవించి వున్న వీరు కనీసం ఇలాంటి సమావేశాల్లో కంటినిండా నిద్రపోగలగడం ప్రజలు చేసుకున్న అదృష్టం. రేపు వీరే మరింత ఆరోగ్యంగా, మరింత ఉధృతంగా, మరింత ఉత్సాహంగ ఉపన్యాసాలు యివ్వగలరు. ప్రజాహితాన్ని సమకూర్చగలరు.

నిద్ర అలసటనుంచి ఆటవిడుపు. శ్రమ జీవుల హక్కు. నిద్రపోయే ప్రతీవ్యక్తీ– పరోక్షంగా తను నిరంతరం పడే శ్రమని చెప్పక చెప్తున్నట్టు లెక్క. గొప్పవాళ్ళ కృషి మనకు రెండు విధాలుగా తెలుస్తుంది. 1.వారు శ్రమ పడుతున్నప్పుడు. 2. శ్రమకారణంగా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు. ప్రస్థుతం మన మంత్రులు ఆ రెండో విషయాన్నిసమావేశంలో నిద్రించి మనకు నిరూపిస్తున్నారు. ఇది కూడా మన భాగ్యం. ఇలాంటి మంత్రివర్యుల్ని ఎన్నుకోవడం తెలుగు దేశపు వోటర్లు చేసుకున్న పుణ్యం.

ముందు ముందు మిగతా మంత్రులుకూడా తమ శ్రమ మనకి తెలిసివచ్చేలాగ మూక వుమ్మడిగా నిద్రించే కలెక్టర్ల సమావేశాలు ఏర్పాటు చేసి, మన ముఖ్య మంత్రి రోశయ్యగారు పిట్ట కథలతో సుదీర్ఘంగా ఉపన్యాసాలను ఏర్పాటు చెయ్యాలని నేను డిమాండ్ చేస్తున్నాను.(ప్రతీదానికీ డిమాండ్ చెయ్యడం ఈనాటి ఫేషన్ కనుక)

(జనవరి *25*,2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






# (Feb 1, 2010) Literary Friend Gummadi సాహితీ బంధువు గుమ్మడి

అయిదారు దశాబ్దాలు సినీరంగాన్ని దీప్తిమంతం చేసిన గుమ్మడిగారితో నా బంధుత్వం– ముఖ్యంగా సాహితీ పరమైనదీ, మైత్రీ పరమైనదీ.

విజయవాడ రేడియోకి వచ్చిన తొలిరోజుల్లో(1968 ప్రాంతాలలో) నాదికాని యితివృత్తాన్ని తీసుకుని (న్యాయంగా అమరేంద్ర రాయాల్సినది) రాత్రికి రాత్రి బందాగారి ప్రోత్సాహంతో రాసి, అర్ధాంతరంగా నేనే నిర్వహించాను. ఆ నాటకం పేరు "కళ్యాణి". దానికి ప్రశంసల వర్షం కురిసింది. వాటిలో ఏరి ఇంతవరకూ మనస్సులో దాచుకున్న ఉత్తరం గుమ్మడిగారిది. నా ఆడ్రసునీ, నన్నూ వెదుక్కుంటూ వచ్చింది. అది మా బంధుత్వానికి ప్రారంభం.

గుమ్మడి తన చుట్టూ వున్న నాటకరంగంలోంచి, సాహిత్యం లోంచి, విదేశీ చిత్రసంపదలోంచి ఎప్పటికప్పుడు ఉదాత్తతని క్రోడీకరించుకునే గడుసు నటుడు. 50 సంవత్సరాల పై చిలుకు నట జీవితం "మాసి" పోకుండా,stale అవకుండా వుంచుకోగలగడానికి ఇదీ ముఖ్యకారణం.

ఆయన ముఖతః ఎన్నోసార్లు విన్న సంఘటనల సమ్మేళనం– ఆయన పుస్తకం "తీపి గురుతులు–చేదు జ్ఞాపకాలు" ఎవరిద్వారానో నాకు పంపారు. ఆ పుస్తకం మీద "నా అభిమాన రచయిత" అని సంతకం చేశారు. ఆ మధ్య ఆయన 80 వ జన్మదినం సందర్భంగా వారి కుటుంబం ఆహ్వానం మీద సినీ పరిశ్రమలోని హితులంతా స్మావేశమయినప్పుడు నేను నా సమగ్రసాహిత్యాన్ని ఆయన చేతుల్లో పెట్టాను–"నా అభిమాన నటుడికి– మీ అభిమాన రచయిత" అంటూ.మరునాడు ఫోన్ చేసి మురిసిపోయారాయన. అది మా బంధుత్వానికి పరాకాష్ట.





ఆయన దాదాపు రెండున్నర దశాబ్దాలు నా "జీవనకాలమ్" కి ఫాన్. తప్పనిసరిగా ముగ్గురు అనునిత్యం నా కాలమ్ కి స్పందించేవారు. నవతా కృష్ణంరాజు, గుమ్మడి, పేకేటి శివరాం. చెన్నైలో గుమ్మడిగారింటికీ మా ఇంటికీ మధ్య ఒక రోడ్డు మాత్రమే ఉంది. కూతవేటుదూరం. కాలమ్ చదివి ఒక్కోవారం ఆనందం పట్టలేక ఇంటికి వచ్చేసేవారు. కొన్ని సాయంకాలాలు ఆయనే స్వయంగా వచ్చి నన్ను ఇంటికి తోడ్కొని పోయేవారు. మారెండిళ్ళకీ మధ్య పేకేటిగారిల్లు. ఆగి ఆప్యాయంగా "శివా" అని పిలిస్తే ఆయనా చేరేవారు. అప్పుడప్పుడు గిరిబాబు వచ్చేవారు. ఇక ఆ రాత్రిళ్ళన్నీ ఫక్తు సాహితీ సమావేశాలే. చదివిన నవలో, కథో, చూసిన సినీమా, టీవీ నాటకమో– ఏదయినా ఆ సాయంకాలాన్ని ఆక్రమించుకునేది.

గుమ్మడిగారు విపరీతమైన ఆవేశి, కోపిష్ఠి. ఆయనకి నచ్చిన విషయాన్ని నెత్తిన వేసుకుని పదిమందికీ ఎలా పంచుతారో,నచ్చని విషయాన్ని కుండ బద్దలుకొట్టేవరకూ నిద్రపోరు. ఈటీవీ ఛానల్ కో, దినపత్రికకో సంబంధించిన ఏదో విషయానికి క్రుద్ధులయి ఫోనెత్తి సరాసరి

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

రామోజీరావుగారితోనే చెప్పారట. నచ్చని విషయంలో దాపరికం లేదు, నిజాయితీ లోపం లేదు. ఓ గొప్ప నటుడి ఆవేశం, కోపం అతని నటనలో తప్పక తర్జుమా అవుతుంది ద్రోణుడూ, బలరాముడూ ఇందుకు ఉదాహరణలు. ఆ కోపం గుమ్మడిగారి నటన కాదు. ఆయన ఆస్తి.

ఏటేటా అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు వెళ్ళడం ఆయనకి వ్యసనం. నటుడిగా ఉక్కిరి బిక్కిరి చేసే షూటింగుల్లో ఉన్న రోజుల్లో ఎప్పుడు కనిపించినా "సంపాదనేకాదు. కాస్త exposure ఉండాలి. ఫెస్టివల్స్ కి రండి" అని నన్ను రెచ్చగొట్టిన వ్యక్తి గుమ్మడి. తదాదిగా దాదాపు పాతికేళ్ళు మానకుండా చిత్రోత్సవాలు దేశంలో ఎక్కడ జరిగినా వెళ్ళాను– అంత ముమ్మరమైన షూటింగుల్లోనూ. ఆ పదిరోజుల్లో– కలకత్తానుంచి, బెంగుళూరు నుంచి, త్రివేండ్రం నుంచి మధ్య మధ్య షూటింగ్ లకు హాజరయి మళ్ళీ వెళ్ళిన సందర్భాలు బోలెడు. తర్వాత అనారోగ్యం కారణంగా ఆయన ఆగిపోయారు. బెంగుళూరు చిత్రోత్సవంలో ఓసారి మేమిద్దరం ఒకే గదిలో వున్నాం. రాత్రి సినీమాల మీద చర్చ తప్పనిసరి. నటులు ప్రభాకర రెడ్డి, దర్శకులు తిలక్, గుమ్మడీ, నేనూ తప్పనిసరిగా చిత్రోత్సవాలలో జతకట్టేవాళ్ళం.

ఢిల్లీ సిరిఫోర్ట్ ఆడిటోరియంలో ఇరాన్ దర్శకుడు మాజిద్ మాజిదీ "చిల్డ్రన్ ఆఫ్ హెవెన్" చూసి యిద్దరం బయటికి వచ్చాం. ఆయన కళ్ళు ఎర్రగా పత్తికాయల్లాగ వున్నాయి. నా పరిస్థితీ అదే. ఆ కళాఖండాన్ని గురించి ఆ తర్వాత ఎంతమందితో చెప్పానో! ఎన్నిసార్లు చూశానో!

మంచి ఆలోచనకి పులకరించిపోయేవారాయన. మూడేళ్ళ కిందట ఆస్ట్రేలియా మెల్బోర్న్ తెలుగు సంఘం వారు– ముఖ్యంగా సాహితీ మిత్రులు శ్రీనివాసరావుగారు– ఆయన్ని ఆహ్వానించారు. నేను వస్తే వస్తానన్నారట. నన్నూ పిలిచారు. ఆయనతో గడపడం కారణానికే నేనూ సరేనన్నాను. తీరా అనారోగ్యం కారణంగా ఆయన రాలేకపోయారు. మెల్బోర్న్ లో ఆయన లేకుండానే సత్కారాన్ని కొనసాగించారు. నేను వక్తని. కొన్ని నెలల తర్వాత– 2008 భోగి పండగనాడు శ్రీనివాసరావు దంపతులు స్వయంగా ఆ సత్కారాన్ని జరపడానికి హైదరాబాదు వచ్చారు. అక్కినేని, సి.నారాయణ రెడ్డి, కైకాల సత్యనారాయణ, నేనూ– ఇంకా చాలామంది పరిశ్రమ పెద్దలు వచ్చారు. ముందు రోజు రాత్రి గుమ్మడి ఫోన్. "సభన్ మీరే నర్వహించాలి"అంటూ. లోగడ రెండు సభల్నే నేను నిర్వహించాను. ఒకసారి కళాసాగర్ నిర్వహించిన బాలసుబ్రహ్మణ్యం కచ్చేరీ. చెన్నై విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన "అంధాకానూన్" రజితోత్సవానికి ఇంగ్లీషులో చేశాను. అమితాబ్ బచ్చన్, హృషీకేశ్ ముఖర్జీ ప్రభృతులు ఆ రోజు వేదిక మీదున్నారు. మూడోది తప్పనిసరిగా, గుమ్మడిగారి మీద అభిమానానికి ఆనాటి సభ.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!




మెల్బోర్న్ లో నా ఉపన్యాసం పదే పదే వేసుకు వింటూ ఎంత పొంగిపోయేవారో. ఒకసారి నాకు హైదరాబాదునుంచి ఫోన్. "అయ్యా, హైదరాబాదులో మాకూ ఓ ఇల్లు ఉందండీ. నేనూ ఇక్కడే ఉంటున్నాను"అని. రాజధానిలో ఏ సభలోనయినా కలిస్తే– ఆ సాయంకాలం వారింటికి రానిదే విడిచిపెట్టేవారు కాదు. నేనూ, కైకాల సత్యనారాయణ, గిరిబాబు తప్పనిసరి. అప్పటికి ఆయన గొంతు, ఆరోగ్యం క్షీణించింది. తనకి నచ్చిన కథనో, ప్రసంగాన్నో తెప్పించి నా చేత చదివించేవారు.

ఓ రాత్రి 10 గంటల సమయంలో విశాఖపట్నంలో నా ఫోన్ మోగింది. "ఇన్ని సంవత్సరాలు మా అందరికీ దూరంగా ఎలా వుండగలుగుతున్నారు మారుతీరావుగారూ!" అంటూ ఎంతో సేపు ప్రసంగించారు. నా షష్టిపూర్తి సభకి– ఆరోగ్యం సహకరించకపోయినా – అక్కినేని, సి.నారాయణ రెడ్డి, బాలూలతో వచ్చి పాల్గొన్నారు.

ఆయన చేసే పాత్రల్లో రాజీ లేదు. మధ్యేమార్గం లేదు. ద్రోణుడయినా, భానోజీ అయినా ఆయన కళ్ళముందు రూపుకట్టాలి. తర్వాతనే మన కళ్ళముందుకు ఆయన తెచ్చేది. నేను రాసిన ఒకానొక సినీమాలో నాకిష్టమయిన ఒక పాత్రకి ఆయన్ని అనుకున్నాం. నాకు ముందు రోజు పొల్లాచిలో షూటింగ్. వేషం వేసుకుని లొకేషన్ కి వచ్చారట. బడిపంతులు వేషం. తన అవగాహనని అర్థం చేసుకోని డైరెక్టర్ ని ఒప్పించాలని ప్రయత్నించి, సాధ్యంకాక, విసిగి– విగ్గుతీసేసి వెళ్ళిపోయారు. మరునాడు నాకు చెప్పారు. ఆయన్ని ఆ పాత్రకి నష్టపోయినందుకు బాధపడినా, నటుడిగా, రచయితగా ఆయన నిజాయితీకి గర్వపడ్డాను.




ఉత్తమమయిన కళకి ఆయన తలవొంచే గొప్ప సందర్భాన్ని నేను మరిచిపోలేన్. ఓ విదేశీయానంలో నేనూ, మా శ్రీమతి, గుమ్మడిగారూ వస్తున్నాం. ఆ విమానంలో ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి గారున్నారు. విమానం గాలిలో తేలేదాకా విలవిలలాడిపోయారు గుమ్మడి. తర్వాత మా ఆవిడా, ఆయనా లేచి వెళ్ళారు ఆమె దగ్గరికి. మా ఆవిడ తన చిన్నాయన శ్రీపాద పినాకపాణిగారి పరపతిని చెప్పుకొంది. కాని ఆ గాన సరస్వతికి గుమ్మడిగారిని తెలియదు. మా ఆవిడ పరిచయం చేసింది. ఆవిడ పవిత్రమైన గంగానది. అందులో ఎందరు భక్తులో మునకలు వేస్తారు. వారి ఉనికి నదికి తెలియనక్కరలేదు. ఇద్దరూ సభక్తికంగా ఆమెకి పాదాభివందనం చేసి వచ్చారు గర్వంగా.

జీవితాన్ని తన షరతులతోనే నడిపారు.తెరమీద కన్నీళ్ళు ఆయన బాంక్ అకౌంట్. జీవితంలో వాటిని స్వయంగా రెండుసార్లే చూశాను. వారి శ్రీమతి కన్నుమూసినప్పుడు. ప్రాణప్రదమయిన కొతురు వెళ్ళిపోయినప్పుడు. దేనితోనూ రాజీపడని నిరంకుశుడు, గర్విష్టి, కోపిష్టిని అనారోగ్యం ఆఖరి రోజుల్లో లొంగదీసింది. అద్భుతమైన వాచకంతోనే అశేష ప్రజానీకాన్ని అలరించిన ఆయన గొంతు సహకరించకపోవడం ఆయన్ని కృంగదీసింది. ఓ గొప్ప నటుడిక్ విధి చేసిన భయంకరమైన దోపిడీ అది. మొదటిసారిగా గుండె కలుక్కుమంది.

ముందు ముందు కంప్యూటర్ యుగం వినోదాన్ని వింతగా అలంకరిస్తుంది. నేటితరం సంప్రదాయానికి అప్పుడే దూరంగా జరిగిపోతోంది. హారీపోటర్ చదివే పసివాడికి హరిశ్చంద్రుడి వైభవం తెలుసుకునే ఆస్కారం పోతోంది. డిజిటల్ ధర్మమాంటూ ఒక గొప్ప ఇతివృత్తం ఈ దేశంలో చచ్చిపోయి చాలారోజులయింది.

ఆ యితివృత్తాన్ని ఒక జీవితకాలం తన సొత్తుగా, మాధవపెద్ది, అద్దంకి, పులిపాటివారికి వారసుడుగా ఓ తరాన్ని ప్రభావితం చేసిన ఆఖరి యోధుడి నిష్క్రమణాన్ని తలపండిన అభిమానులే తలచుకుని కంటతడిపెట్టే రోజులొచ్చేశాయి.

అయితే గుమ్మడివంటి మహానటుల చరిత్రని పంచరంగుల కలగా భద్రపరిచే ప్రయత్నాలు అదృష్టవశాత్తూ ఈ దేశంలో ప్రారంభమయాయి. నిన్నటి "మాయాబజార్" అందుకు మంచి శకునం.

ముందు తరాలకి తెర అంతా పరుచుకున్న యిలాంటి మహానటుల విశ్వరూపం– ఆనందాన్నీ, ఆశ్చర్యాన్నీ, గర్వాన్నీ, ఈ కళని అపురూపమయిన వారసత్వ వైభవాన్నీ సంతరించక మానదు.

(ఫిబ్రవరి 1, 2010)







gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# (Feb 8,2010)Political Eggplant రాజకీయ వంకాయ

మాయాబజార్ లో పింగళిగారు శాకంబరీ వరప్రసాదంగా గోంగూరని అభివర్ణించారుగాని– నా దృష్టిలో ఆ గౌరవం– ఇంకా చెప్పాలంటే మహా శాకంబరీ దేవి పూర్ణావతారంగా వంకాయని నేను పేర్కొంటాను.

పురుషులందు పుణ్యపురుషులలాగ కూరగాయలలో తలమానికం వంకాయ.వంకాయని విశ్వామిత్ర సృష్టి అంటారు. ఆ ఒక్క కారణానికే విశ్వామిత్రుడిని జగన్మిత్రుడిగా మనం కొలుచుకోవాలి. ఓ కవిగారు వంకాయ కూర తిని తిని, పరవశించి, తలకిందులై, కవితావేశంతో ఆశువు చెప్పాడు.

వంకాయ వంటి కూరయు

లంకాపతి వైరివంటి రాజును ఇలలో

శంకరునివంటి దైవము

పంకజముఖి సీతవంటి భార్యామణియున్

అంటూ క్రియముక్కని వదిలేశాడు. "లేరు లేరు లేరు" అని ఎవరికి వారు చెప్పుకోవాలని ఆయన ఉద్దేశం. మనదేశంలో ఉల్లిపాయకి కొరత వచ్చింది. బంగాళాదుంపకి కొరత వచ్చింది. చక్కెరకి కొరత వచ్చింది. కిరసనాయిలుకి కొరత వచ్చింది. పెట్రోలు కొరత ఉండనే ఉంది. కాని– ఏనాడయినా, ఏ రాష్ట్రం వారయినా వంకాయ కొరత వచ్చిందన్నారా? దీనిని బట్టి ఈ దేశంలో దేశభక్తిలాగే వంకాయ భక్తి సర్వవ్యాప్తమని గ్రహించాలి.

మనదేశంలో 200 పై చిలుకు వంకాయ రకాలున్నాయట. ఈ మాట వినగానే నా గుండె పగిలిపోయింది. నా జీవితంలో ఏ పది రకాల వంకాయనో తిన్న వాడిని. మిగతా రకాలు ఎప్పుడు తింటానా అని ఉవ్విళ్ళూరుతున్నాను. ఈ లోగా బీటీ వంకాయ విపత్తు వచ్చిపడింది. బీటీ వంకాయ అంటే కృత్రిమ గర్భోత్పత్తిలాగ, జన్యు బీజాలలోనే ప్రయోగశాలలో వంగ వంగడాలను తయారు చేసి అమ్ముతారట. నాకర్థంకాని విషయం– ఈ దేశంలో రైతులకీ అర్థంకాని విషయం– ఉన్న మొగుడొకడుండగా బావ మొగుడెందుకని?

అయ్యా, ఈ దేశంలో గొప్ప వస్తువులన్నీ– విచిత్రంగా "మనవి" అని చెప్పుకోవాలన్న ఆలోచన మనకి లేదు. ఆ ప్రయత్నం అవసరమని కూడా మనకి తెలీదు. శతాబ్దాలుగా బస్మతీ బియ్యాన్ని మనం సాగుచేస్తున్నా– ఆవుల్నీ, మేకల్నీ, ఆఖరికి మనుషుల్నీ కాల్చుకు తినే అమెరికా వారు బస్మతీ బియ్యాన్ని పేటెంటు చేశారు.

మనలో చాలామందికి తెలీదు. గర్వపడడం అసలు తెలీదు. మనకి పొరుగింటి పుల్లకూర– అది మురిగినా, కుళ్ళినా మనకి రుచి. వేద కాలం నుంచే నిలదొక్కుకుని ఉన్న జ్యోతిష శాస్త్రం మన దేశంలో ఉండగా జాతకాలు వేసే సాఫ్టు వేర్ ఒక అమెరికా సంస్థ కంప్యూటర్ల లోకి ఎక్కించగా








ఒక జైపూర్ సంస్థ దాన్ని వితరణ చేసి కోట్లు సంపాదిస్తోంది. మన దరిద్రం ఏమిటంటే మనకి జ్యోతిషం మీద నమ్మకం లేదు. అమెరికా వారికి వ్యాపారం మీద నమ్మకం ఉంది. ముందు ముందు భగవద్గీత, బాదం పప్పు, ఖద్దరు లుంగీ, ఆవుపేడ పిడకలు అమెరికావారు పేటెంటు చేస్తే మనం ఆనందంగా దిగుమతి చేసుకుంటాం. ఘనత వహించిన మన నాయకమ్మన్యులు– ముఖ్యంగా జయరాం రమేష్ వంటి కేంద్ర మంత్రి వరేణ్యులు అమెరికాలో మొన్సానో అనే సంస్థ కొన్ని మిలియన్ల పెట్టుబడితో దిక్కుమాలిన వంకాయ వంగడం తయారు చేస్తే దాన్ని ఈ దేశంలో ప్రవేశ పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఇందువల్ల ఎన్ని వందల కోట్లు ఎన్ని జేబులు మారుతాయో భగవంతుడికెరుక.

ఒక్కటి మాత్రం తెలుసు. చాటు కవుల దగ్గర్నుంచి, నేటి కవుల దాకా ఆసేతు హిమాచలం ఏమీ ఇబ్బంది పడకుండా అనవరతం తిని ఆనందించే 200 రకాల వంకాయ పంటకి చీడ పట్టే అదృష్టం ఇప్పటికి కలిగింది– జయరాంగారి ధర్మమాంటూ.

రైతులంతా బెంబేలెత్తిపోతున్నారు. తర తరాలుగా మేం వంగపంట పండించుకుంటూ ఉండగా ఆ దిక్కుమాలిన బి.టి. వంకాయఎందుకండీ బాబూ అని ఈ మధ్య రమేష్ గారి హైదరాబాదులో రైతుల్ని కలిసినపుడు వాళ్ళంతా ఆయన్ని నిలదీశారు. ఆయనకి నోరు తిరగలేదు. నన్నడిగితే అరిగేదాకా వారిని కూర్చోబెట్టి వారికి గుత్తివంకాయ కూర తినిపించాలని నా ఉద్దేశం. కోపెన్ హేగన్ లో పర్యావరణంలో జరిగే మానవదౌష్ట్యానికి ఎలాగూ పరిష్కారం దొరకలేదు. ఓ పక్క ఒబామా గారు తెల్లభవనం చేరాక అందరూ చంకలు గుద్దుకున్నారు. కానీ ఇండియా సాఫ్ ట్ వేర్ కంపెనీల నోటిదగ్గర అన్నాన్ని పడగొడుతున్నాడు. వీటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండగా కేంద్రమంత్రి జయరాం గారు వంకాయని పట్టుకుని వీధినపడడం కేవలం డబ్బు సంపాదించడానికే అనే ఆలోచనగానే తోస్తోంది. నాదొక మనవి. ఇంటగెలిచి రచ్చగెలవాలణేది సామెత. నేనంటాను ' వంట ఇంట గెలిచి రచ్చగెలవాల ' ని.!

ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమాల్లో కొత్త పద్ధతి ఒకటి బయలుదేరింది. అందరూ రోడ్లమీదే వంటలు చేసుకుని అక్కడికక్కడే భోజనాలు చేస్తున్నారు. తిండీ తిప్పలూ లేకుండా ఉద్యమాల్లో పడ్డారనే అపప్రధ లేకుండా భోజనాలే ఉద్యమాలు చేయడం చాలా తెలివైన ధీరణి. మరి ఈ వంటకాల్లో వంకాయ ఉందో లేదో ఛానెల్స్ సరిగా చూపలేకపోతున్నాయి. ఈ వంటల్లో వంకాయకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నా మనవి. మనదేశం చెడింది, మన ఐకమత్యం చెడింది, మన కుర్రాళ్ళ శ్రేయస్సు ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో చెడింది. అందుకని వారి వారి ఉద్యమ లక్ష్యాలు ఎలా వున్నా తెలంగాణ, సీమ సర్కారు నేతలు వంకాయ విషయంలో ఏకమై ఈ దేశంలో భారతవంకాయని కాపాడ్డం దేశభక్తి అనిపించుకుంటుందని నా ఉద్దేశమ్. భారతదేశంలో ఈ ఉద్యమానికి నా ప్రియతమనాయకుడు శిబు సోరేన్ ని అధ్యక్షుడిగా ఉంచాలని నా అభిప్రాయం. జైలు కెళ్తేనే పోటీ చేయడానికి వీల్లేదన్న ఈ ప్రభుత్వం ముక్కుమీద గుద్ది మరీ ముఖ్యమంత్రి కాగలిగిన మొనగాడు. మాయావతిని ఉపాధ్యక్షురాలిగా ఉంచాలని, పనిలో పనిగా ఆవిడ, కనీసం ఉత్తరప్రదేశ్ లోనైనా, తన విగ్రహాల పక్కనే రకరకాల వంకాయల విగ్రహాలు నిర్మించగలదనీ తద్వారా మనదేశ వంగడానికి మనమిచ్చే గౌరవాన్ని చాటగలదనీ నా ఆశ. ఇంకా రాజ్ ఠాకరే, బాల్ ఠాకరే, నరేంద్రమోడి..అలాగే మన రాష్ట్ర నాయకులంతా ఏకం కావాలని మనవి చేస్తున్నాను. రాజకీయాలవల్ల దేశం గబ్బు పట్టవచ్చు కాక, కానీ రోడ్లమీద తిన్నా, ఇంట్లో తిన్నా, చెట్టుకింద తిన్నా వంకాయకూర చేసే పులకింత దేనికీ సాటిరాదని నామనవి. వెనకటికి ఒకాయన హిందూ ముస్లిం సంస్కృతికి చిహ్నంగా బీడీ కాల్చేవాడని ఒక రచయిత పేర్కొన్నాడు. నేనంటాను ఈ దేశ ఐక్యతకి చిహ్నంగా వంకాయని ఉపయోగించమని కోరుతున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను..ఆ(.. అన్నట్లు డిమాండ్ చేస్తున్నాను..!!

(ఫిబ్రవరి *8,* 2010)








# (Feb 15,2010) Siva..Sivaa..! శివ..శివా..

మహాశివరాత్రినాడు ఖాన్ గారి సినీమా రిలీజవుతోంది. ఆయన పాకిస్థాన్ ఆటగాళ్ళను వెనకేసుకొచ్చాడు.శివసేన అనే దేశభక్తుల పార్టీ ఆయన సినీమాను, ఆయన పరపతినీ, ఆ సినీమా తీసినవారి వ్యాపారాన్ని- అన్నిటినీ ధ్వంసం చేయడానికి పూనుకుంది. ఎందుకు? ఖాన్ గారికి దేశభక్తి లేదు. కాగా పొరుగున వున్న తన మతంవారంటే భక్తి. ఎదిరించే వీరికి(?) బోలెడంత దేశభక్తి. ఎవరు చెప్పారు? ఎవరు ఒప్పుకున్నారు? ఈ మధ్య ఈ పార్టీని ఓటర్లు కూడా "ఛీ, అవతలికి పొమ్మన్నారుకదా?"

అయ్యా, అక్కడే ఉంది మతలబు. ముఖం చెల్లని ఉద్యమానికి ప్రజల్లో పేరున్నవాడిని కొడితేనే పరపతి. ఒకసారి నాతో అల్లు రామలింగయ్యగారన్నారు. "పదిమందిలో అల్లు మీద రాయివేస్తే వందమంది మీద వేసినట్టు" అని. మహారాష్ట్రలో ఇంకా బోలెడు సినీమాలు రిలీజవుతున్నాయికదా? మహారాష్ట్రలో పాపం, ఖాన్ గారొక్కరేనా పాకిస్థాన్ ఆటగాళ్ళమీద సానుభూతిని చూపింది? ఎంతమందో వారికి జరిగిన అన్యాయానికి గర్హించడం నేను టీవీల్లో చూశాను. అక్కడ ఢిల్లీలో హోం మంత్రి చిదంబరంగారు కూడా అలాంటి అభిప్రాయమే వెల్లడించారు. ఖాన్ గారి అభిప్రాయం కన్న ఈ దేశపు హోం మంత్రి అభిప్రాయానికి ఎక్కువ విలువకదా? కాని ఖాన్ గారు ముస్లిం. ఎదిరించింది శివసేన. ఇక్కడ విసిరిన రాయి దేశభక్తికి దగ్గరతోవ.

బెదిరింపులతో, బుకాయింపులతో జరిగే ఉద్యమాలన్నీ ఇలాగే ఉంటాయి. ఖాన్ గారి సినీమా పోస్టర్లు చింపారు. ఎంతమంది? వందమంది. పేటకి వందమందేనా దేశభక్తులు? ఆయనకి దేశభక్తి లేదని ఎదిరించారు. ఎవరు? ఒక పార్టీ. మిగతా కోట్లాదిమంది ప్రజలు ఏమంటున్నారు? ఎవరికి తెలుసు? పత్రికలు,రేడియోలు, టీవీలు ఈ ముఖాల్నే దేశానికి సంధిస్తున్నాయి. నేలబారు మనిషిని ఎవడడిగారు? అడిగినా కెమెరాముందు అతని సజావయిన సమాధానం చెప్పి ఎలాబతకగలుగుతాడు? రాళ్ళు వేస్తామని బెదిరించిన సినీమాకి లక్షల మంది రాకపోవడానికి కారణం వీరి దేశభక్తికి మెచ్చికాదు. వీరిలాంటి దేశభక్తితోనే పులకిస్తున్నందుకు కాదు. బుర్ర బద్దలవుతుందేమోనన్న భయానికి.తీరా వెళ్ళి రాయిని నెత్తిని వేసుకోవడం ఎందుకన్న అలసత్వానికి. తప్పనిసరిగా వీరి ముష్కరత్వం మీద అపారమైన నమ్మకం ఉన్నందుకు! ఓ వర్గపు గూండాయిజం నుంచి తమని తాము కాపాడుకోవాలనే అప్రమత్తతకి. వారి మానాన వారిని వదిలేస్తే- ఎన్నిలక్షలమంది వారి కారణాలకి సినీమాను చూసేవారో. ఎన్ని కారణాలకి చూడడం మానుకునేవారో.

సరే. ఖాన్ గారికి దేశభక్తిలేదు. అలాగే వారి అభిప్రాయం వంటి అభిప్రాయమే వున్న హోం మంత్రిగారివంటి లక్షల మందికి దేశభక్తి లేదు. అందుకు ఏమిటి శిక్ష? ఖాన్ గారు వెళ్ళి బాలధాకరేగారికి ఎందుకు క్షమాపణ చెప్పాలి? ఆయనెవరు? మహారాష్ట్ర ముఖ్యమంత్రా? మాహారాష్ట్ర నీతి సూత్రాలను నిర్దేశించే నైతిక ప్రతినిధా?హిందూ మతానికి పీఠాధిపతా? మత ప్రవక్తా? ముల్లావా? ఓడిపోయి తలబొప్పికట్టిన ఓ మైనారిటీ పార్టీకి- ఓ ముసలి నాయకుడు.

"మాన్ ఫ్రైడే" అనే సినీమాలో రాబిన్సన్ అనే నావికుడు ఓడ కూలి ఒక ద్వీపంలో నెలల తరబడి ఏకాకిగా ఉండిపోతాడు. ఓసారి ఉన్నట్టుండి మరో పడవ మునిగి ఓ నల్లవాడు ఆ ద్వాపానికి కొట్టుకు వస్తాడు. అతనిమెద తుపాకీ ఎక్కుపెట్టి "నేను నీ యజమానిని"అంటాడు.



అర్ధంకాక "ఎందుకని?" అనడుగుతాడు నల్లవాడు.

"నా దగ్గర తుపాకీ ఉందికనుక" అంటాడు రాబిన్సన్.

బాలాసాహెబ్ గారు దగ్గర బోలెడు రాళ్ళున్నాయి.విసిరే ముష్కరత్వం వుంది. దాన్ని పోషించే బలగం వుంది. దానికి పాపులారిటీ అనే దొంగ పేరు పెట్టి వోట్లు నొల్లుకోవాలనే దుర్మార్గపు పథకం వుంది. విసరడానికి సిద్ధంగా వున్న "రేపటి" నాయకులున్నారు. కొన్ని కోట్లమంది ఆ రాళ్ళకి దూరంగా వుండాలనుకొంటారు. కొన్ని లక్షల మంది కావాలనే ఆ ముష్కరత్వాన్ని ఎదుర్కోరు. కొన్ని వందలమంది ప్రయత్నిస్తారు. కొన్ని పదులమంది బలయిపోతారు. ఎందుకు? వాళ్ళు ఈ దేశంలో పాపులర్ మనుషులు కనుక. వీరిలో ఖాన్ గారు ఒకరు.

షారూక్ ఖాన్ మీద రాయి వేస్తే దేశమంతా ప్రతిధ్వని స్తుంది. దాన్ని వోట్లుగా తర్జుమా చేసుకోవడం వారికి వెన్నతో పెట్టిన విద్య. అలాకాక ఎక్కడో మూలనున్న ముసిలి నటుడిమీద రాయి వేస్తే ఏమొస్తుంది?

దౌర్జన్యానికీ, మైనారిటీ బ్లాక్ మెయిల్ కీ "భయం" పెట్టుబడి. దీన్ని మూల సూత్రంగానే నేటి రాజకీయ వ్యవస్థ చాలా చోట్ల బతికి బట్టకడుతోంది. చాలా ఘెరావ్ లూ, ఉద్యమాలూ– అలనాటి ఉప్పు సత్యాగ్రహమో, బార్డోలీ సత్యాగ్రహాన్నోపోలదు. అంత moral forceమన నాయకత్వానికి ఎక్కడిది? తలవొంచకపోతే చావగొడతారు కనుక– తలవొంచుకుని తప్పుకుంటుంది మధ్యతరగతి ప్రజ. దీనికి విజయమనే దొంగపేరు పెట్టుకుంటుంది నాయకత్వం. ఏకాంతంగా, వ్యక్తిగతంగా నేలబారు మనిషిని తన అభిప్రాయాన్ని అడగమనండి. ఈ శివసేన నోరు మూసి ఖాన్ గారి సినీమా టిక్కెట్లు అమ్మమనండి.మామూలుగా సినీమా చూడనివారుకూడా "కసి"గా విరగబడి చూస్తారు.

భయంతో నొక్కే నోరు ప్రజాభిప్రాయానికి "గంత". ఆ ఉద్యమం వాస్తవానికి దర్పణం కాదు. సామాన్య మానవుడి vulnerability కి, తన గొంతు వినిపించలేని నిస్సహాయతకీ, ముఖ్యంగా తమ శ్రేయస్సు గురించిన భయానికీ నిదర్శనం. పోస్టర్లు చించడం, థియేటర్ల మీద రాళ్ళు వేయడం– ఓ పార్టీదో, ఓ నాయకుడిదో దేశభక్తి అనిపించుకోదు. రహస్యంగా ఆ దౌర్జన్యం పట్ల విముఖతనీ, తమ వ్యక్తిగత శ్రేయస్సుమీద "భయా"న్నీ రెచ్చగొడతాయి. దీన్ని "ప్రజామోదమని" వాడుకుంటాయి రాజకీయ పార్టీలు– మరో ఎన్నికల్లో మాడు పగిలే వరకూ.

నోరులేని, నోరు మెదపలేని సామన్య వోటరు అదృష్టవశాత్తూ తన చేతిలో ఉన్న శక్తిని గుర్తుపట్టాడు. దాన్ని అవకాశం వచ్చినప్పుడల్లా నిరూపిస్తూనే వున్నాడు. ఇది ఈ వ్యవస్థ resiliance కీ, durability కీ నిదర్శనం.

(ఫిబ్రవరి *15*, 2010)




# (Feb 22,2010) Tiger And Cat పులి పిల్లి పెళ్ళి కథ

టైగర్ వుడ్స్ ప్రపంచం విస్తుపోయి చూసేంత గొప్ప ఆటగాడు. ఇంతవరకూ ఎవరూ సాధించలేనన్ని విజయాలూ, ఎవరూ సాధించలేనంత డబ్బూ, కీర్తీ సంపాదించాడు. స్టాన్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటూ ఆటకోసం చదువుని మధ్యలో మానుకున్నాడు. ఆయనకి స్విస్ పెళ్ళాం వుంది. పిల్లలున్నారు. డబ్బు, కీర్తి ఒకప్పుడు మనిషిని తల్లకిందులు చేస్తుంది. చదువూ, సంస్కారం ఆ వికారాన్ని ఏ కాస్తో ఆపగలుగుతుంది. అయితే– అన్నీ ఉన్న టైగర్ అందరూ ఊహించలేనన్ని "అందమయిన" నేరాలు చేశాడు. కనీసం పది మంది అందకత్తెలతో శృంగారం నెరపాడు.

మనదేశంలో ప్రతీ రెండో వ్యక్తికీ వేపకాయంత వెర్రి ఉంటుంది. కాని విదేశాలలో –ముఖ్యంగా అమెరికాలో– ఏ చిన్న మానసికమయిన యిబ్బంది వచ్చినా రోగం కుదర్చడానికి బోలెడు "పిచ్చి" డాక్టర్లున్నారు. వారు "థెరపీ" నెలల తరబడి జరుపుతారు.

ఆ మధ్య ఫ్లోరిడాలో టైగర్ కారు చెట్టుకి గుద్దుకుని తుక్కు తుక్కు అయింది. అప్పటికి ఆయన శృంగార లీలలు ఒక్కొక్కటీ బయటికి వచ్చాయి. రకరకాల అందమయిన అమ్మాయిల ఫొటోలు పత్రికలకెక్కాయి. మనదేశంలోలాగ కాక టైగర్ వంటి మహానుభావుడితో సంబంధం వున్నందుకు బహిరంగంగా గర్వపడే అమ్మాయిలు అక్కడ వున్నారు. వారంతా టైగర్ తో తమ లీలలు చెప్పుకుని గర్వపడ్డారు. గడుసైన అందకత్తెలు డబ్బుకూడా చేసుకున్నారు.

ఈ రాస లీలలు పత్రికలకెక్కాయి. చిన్నవాడు చేస్తే అది రంకు. పెద్దవాడు చేస్తే అదిశృంగారం. టైగర్ శృంగారం పత్రికలకీ, ఛానళ్ళకీ, వెబ్లకీ కావలసినంత మేత. ఆ దేశాల్లో గొప్ప గొప్పవాళ్ళ వంటవాళ్ళూ, గుర్రాల సైసులూ వారి రహస్య కథలు చెప్పి లక్షలు సంపాదిస్తారు. ఇప్పుడు టైగర్ రంకు బయటపడితే ఆయన పరపతి చెడుతుంది. గొప్పవాడి అపకీర్తికీ, అవినీతికీ గిరాకీ ఎక్కువ. అయితే ఆయన పరపతిని వాడుకుని వ్యాపారాలు చేసే ప్రకటనకర్తలకు నష్టం వస్తుంది.ఆయనకి పెళ్ళాం, పిల్లలు, తల్లి, బంధువులూ,స్నేహితులూ ఉన్నారు(వీళ్ళు అప్పుడూ ఉన్నారుకదా!) ఆరువారాల కిందటే టైగర్ తన ప్రవర్తనకి బహిరంగంగా క్షమాపణ చెప్పాడు.తరువాత ఆనవాయితీ ప్రకారం "థెరపీ"కి వెళ్ళాడు. ఇప్పుడు– ఆరు వారాల తర్వాత– నిన్న ప్రపంచమంతా చూస్తూండగా– కళ్ళనీళ్ళ పర్యంతం అయి చక్కటి భాషలో క్షమాపణ చెప్పాడు. తన భార్యకంటే తనకి విలువైన వ్యక్తి లేదని, తన పిల్లలకంటే మరో ప్రపంచం లేదని– తను అందరినీ మోసం చేశాననీ, అనుచితమైన పనులెన్నో చేశాననీ వాపోయాడు. కాగా, నేను నాపెళ్ళానికి చెప్పుకోవలసిన సంజాయిషీ మాయిద్దరి స్వవిషయం– అని నొక్కి వక్కాణించాడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మరి ఈ పత్రికా సమావేశం ఎందుకు? ఛానళ్ళ ముందు ప్రదర్శన ఎందుకు? ఓ గొప్పవాడి అవినీతిని అర్ధంచేసుకుని, ఆయన పశ్చాత్తాపాన్ని గౌరవిస్తుందనా? ఆ విధంగా భార్యపట్ల, కుటుంబం పట్ల, తన సమీప సమాజం పట్ల అతని భాధ్యతని పునరుద్దరిస్తుందనా? లేక ఆయనకి భార్యపట్లా, బిడ్డల పట్లా వున్న ఆత్మీయతలను ఎరిగి వివాహ వ్యవస్థని పునః ప్రతిష్ఠ చేస్తుందనా?

చివరలో ఆయన తల్లి ఆయన్ని కావలించుకుని ఓదార్చింది. ఇప్పుడు టైగర్ మళ్ళీ "థెరపీ"కి వెళ్తారట. శుభం.

గర్ల్ ఫ్రెండ్స్, ఫ్రీ సెక్స్, స్వేఛ్ఛా జీవనం, పెళ్ళిళ్ళ ప్రమేయంలేకుండా కలిసిబతికే వ్యవస్థ నిలదొక్కుకున్న దేశంలో టైగర్ గారు ప్రముఖుడు కావడం వల్ల వీధిన పెట్టారుగాని అలాంటి పనులు ఎందరో, ఎక్కడో చేయడాన్ని ఎవరు గమనిస్తున్నారు?

అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ గారి శృంగారం కనుక మోనికా అపూర్వ సౌందర్యాన్ని మనం దర్శించుకున్నాం గాని ఎన్నో కార్పొరేట్ సంస్థల్లో ఎంతమంది అలా సుఖపడుతున్నారో ఎవరికి పట్టింది? ఇంత ముక్కు మీద వేలేసుకుని, యింత అద్భుతంగా, యింత ఉదారంగా, యింత స్పష్టంగా, యింత గొప్పగా టైగర్ అవినీతిని చీల్చి చెండాడిన మాధ్యమాలు "చీల్చి చెండాడడాన్ని"ఆనందిస్తున్నంతగా, వైవాహిక వ్యవస్థని కాపాడడానికి ఆతృతపడడం లేదని మనకందరికీ అర్ధమవుతూనే వుంది.

"యద్యదాచరతి శ్రేష్ట తత్తదేవేతరోజనః" (పెద్దలు ఏం చేస్తే యితరులూ అదే చేస్తారు)అన్న గీతాకారుడిలాంటి మహానుభావుల నీతిని ఆ దేశం అపూర్వంగా తలకెత్తుతోందని గర్వపడాలా?ఇటువంటి క్షమాపణ అవినీతి పరులకు చెంపదెబ్బ, కుటుంబ వ్యవస్థ సుస్థిరతకు మద్దతు, అగ్నిసాక్షిగా( అలాంటి గొడవలేవీ ఆ దేశాల్లో లేవుకనుక) పోనీ, చర్చి సాక్షిగా ఉంగరం తొడిగిన భర్తకి యిచ్చే moral support అని మనం చంకలు గుద్దుకోవాలా? లేక పత్రికల వ్యాపారానికీ, పెద్దల శృంగార సరదా కధల ఆకలిని పాఠకులకి తీర్చడానికి, ప్రకటన వ్యాపారస్థుల పెట్టుబడులు కాపాడడానికి– టైగర్ ని ఇలా బోనెక్కించారని అర్ధం చేసుకోవాలా? – యివన్నీ సమాధానం దొరకని ప్రశ్నలు.

మనమూ ఆలోచించాల్సిన అవసరం ఎందుకు వస్తోందంటే– అదృష్టవశాత్తూ– మనమూ స్టాన్ ఫోర్డ్ చదువులు చదివిన మేధావుల్ని తయారు చేసుకుంటున్నాం. వాలెంటీన్లూ, గర్ల ఫ్రెండ్ ల సంస్కృతి, పబ్బుల్లో పబ్బాలు గడుపుకొనే సరదాలూ, కలిసి గదుల్లో జీవించే కంబైన్డ్ జీవికలూ– కనీసం నగరాల్లో వచ్చేశాయి. టైగర్ సంస్కృతికి మనం ఎంతో దూరంలో లేము. ఎక్కడో మంగుళూరులో బారుల్లో ప్రమోదాన్ని సంపాదించుకునే ఆడపిల్లల మీద చెయ్యి చేసుకునే ప్రమోద్ ముతాలిక్ ల మీద మనం ఆగ్రహం వ్యక్తం చేస్తాం. అది న్యాయమే.

మనమూ టైగర్ లు వీధిన పడి పిల్లులయితే ఆనందిస్తాం– అచిరకాలంలో వివాహ వ్యవస్థని కాపాడడానికి ఇంకా అది బలహీనపు పొలికేక కనుక.

కాని మన నాయకత్వం– అది యెద్యూరప్పలుగాని, రాతిచిప్పలుగానీ–వీటిని పట్టించుకోదు. సామాజిక జీవనంలో నైతిక విలువల "రాజీ"ఎవరికి అంత యిబ్బంది పెట్టే విషయం కాదు కనుక. తమ నాయకత్వానికి ఆ వికారాలు అడ్డం కావుకనుక. ఎవరూ జుత్తు పీక్కోవడం

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

లేదుకనుక. కందకు లేని దురద బచ్చలికి ఎందుకు? కాని నైతిక పతనం చాపకింద నీరు. వేరుని కొరికి తినే చీడ. ఆకుదాకా పాకేదాకా బయటపడదు. అప్పటికి వేళ మించిపోతుంది. ఈలోగా నాయకులకి 5 ఏళ్ళు గడిచిపోతాయి.

అన్నగారు (ఎన్టీరామారావుగారు) మళ్ళీ పెళ్ళి చేసుకున్నప్పుడు "అన్న- అన్నన్న" అని కాలమ్ రాశాను. నాయకత్వం సమాజం వారికిచ్చిన బాధ్యత కనుక. ఎంతో కొంత – అవసరమయితే త్యాగాన్ని వారినుంచి సమాజం ఆశిస్తుంది కనుక. పురాణ పాత్రల్ని గబ్బు పట్టించి దానికి "సృజన" అని దొంగ పేరు పెట్టుకునే ఈనాటి తరానికి రాముడిని ఉదహరించాలంటే కలం వొణుకుతోంది- ఆయనకెంతమంది ప్రేయసులున్నారని కథలొస్తాయేమోనని.

ఏతా వాతా,ఇలాంటివి మనం అతి ఉదారంగా అనుకరించే దేశాలలో బొత్తిగా పట్టవని మనం గ్రహించాలి. మనకి తెలిసేలోపల ఆయన సరదా తీరింది. తెలుసుకొనే "దురద" ప్రస్థుతం అందరికీ తీరింది.

నిన్నటి వారి "పశ్చాత్తాపాన్ని" ఎన్ని లక్షల డాలర్లతో ఎంత అద్భుతంగా ప్రపంచానికి పంచారో పత్రికలు, ఇంటర్నెట్ లూ, ఛానళ్ళూ, వెబ్ లూ చూస్తే తెలుస్తుంది. ఆయన మళ్ళీ ధెరపీకి వెళ్ళారు. మళ్ళీ ఆట ఆడతారు. మన అదృష్టం కలిసొస్తే మళ్ళీ ప్రేమలో పడతారు. చరిత్ర పునరావృతమౌతుంది.

బోడి వివాహ వ్యవస్థ అమెరికాలో ఎలాగూ అక్కరలేదు. ఇప్పుడిప్పుడు మనకీ అక్కరలేకుండా పోతోంది. అదొక సాకు. ఇంకా రుచిచావని తంతు. కొందరికయినా తప్పని తతంగం. చాలామందికి అక్కరలేని అలసట. అందుకే ఇప్పుడు మంత్రాలు అక్కరలేని నడిమంత్రపు పెళ్ళిళ్ళు వచ్చేశాయి.

(ఫిబ్రవరి *22,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (March 01, 2010) Tragedy Of A Comedian విదూషకుడి విషాదం

చచ్చినవాడి కళ్ళు చేరడేసి అన్నది సామెత. పద్మనాభం అనే నటుడు నిన్న ఉన్నాడు. మొన్న ఉన్నాడు. అప్పుడు ఆయన కళ్ళు మామూలుగానే ఉన్నాయి. పోయాక ఆయన కళ్ళు సైజు పెరిగింది. సామెత వీధిన పడింది.

అది లోక ధర్మం. సమాజం, సమీప సన్నిహిత ప్రపంచ క్రూరత్వానికి నిదర్శనం. మరొక్కసారి– యిది లోక ధర్మం.

సినీమా నటుడు కావాలని ఏమాత్రం కలలు గనని, అసలు కలలు గనాలని తెలియని ఓ కుర్రాడి కొత్త ప్రపంచం అప్పటిది. కేవలం తనకు వంటబట్టిన పద్యాలు చదివి, మెప్పించి సైకిలు కొన్నుక్కోవాలని మద్రాసులో అడుగు పెట్టిన ఓ కుర్రాడు రావడమే సరాసరి కన్నాంబ సమక్షానికి వచ్చాడు. ఆమె ఆ కుర్రాడి పద్యాలు విని మురిసి– మొదట కడుపు నిండా అన్నం పెట్టించింది. కడారు నాగభూషణంగారికీ, తదితర యూనిట్ సభ్యులకీ పద్యాలు చదివింపించింది. ఆ విధంగా– అనుకోకుండా, ఆశించకుండా సినీమాల్లో పద్మనాభం ఆరంగేట్రం జరిగింది.

దేశాన్ని నవ్వించాలని ఆయన మద్రాసు చేరలేదు. మహానటుడు కావాలని కలలుగనలేదు. ఆ బంగారు కలల కోసం అర్రులు జాచలేదు. తనమానాన తనని వదిలేస్తే– కడప దగ్గర సింహాద్రిపురంలో ఎవరికీ తారసపడని సాదాసీదా జీవితాన్ని పద్మనాభం గడిపేవారేమో! విధి నడిపించే దారిని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు.

తన స్నేహితుడి కూతురు పేరుని తన సంస్థకి పెట్టుకున్న అతి ఉదారమైన ఘనత ప్రపంచంలో ఒక్క పద్మనాభంకే దక్కుతుందనుకుంటాను.వల్లం నరసింహారావు కూతురు రేఖ. తన కొడుకు మురళి. తన నాటక సంస్థ పేరు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్. సినీనటుడయి మద్రాసులో స్థిరపడ్డాక తనతో ప్రయాణాన్ని సాగించిన మిత్రులందరికీ తన కృషిలో భాగస్వాముల్ని చేశారు. అదే బానర్ మీద చిత్రాలు తీశారు. అలా నాటక సంస్థకి దూరంకాని మరో నటుడు నాగభూషణం.

రాగయుక్తంగా పద్యాలు చాలామంది చదవగలరుకాని– నాటకీయంగా చదవడం ప్రత్యేకమైన సొగసు. నాకు తెలిసి– ఆ సొగసుని బాగా వంటబట్టించుకున్న ముగ్గురు–మాధవపెద్ది సత్యం, పద్మనాభం, ఎస్.వరలక్ష్మి.

ఆ రోజుల్లో పద్మనాభం లేని సినీమా లేదు. ఆయన కోసం నేనూ వేషాలు రాశాను. నా తొలి చిత్రం– డాక్టర్ చక్రవర్తిలో పద్మనాభం చక్కని పాత్రను పోషించారు.

పద్మనాభంలో చాలా లోపాలున్నాయి. ఒకటి: గతాన్ని మరిచిపోని కృతజ్ఞతా భావం. రెండు: తనతో ప్రయాణం చేసిన స్నేహితుల్ని ఆద్యంతమూ తనతో నిలుపుకునే ఆప్యాయత. మూడు: తన విజయాన్ని తోటివారితో పంచుకునే సౌజన్యం. మనిషిని మనిషి తినే వ్యాపార ప్రపంచంలో ఇన్ని లోపాలు చాలా ప్రమాదకరమైనవి.









ఆయన చక్కని వ్యాపారి అయివుంటే "దేవత" వంటి హిట్ తర్వాత వరసగా వ్యాపారం చేసి డబ్బు కొల్లగొట్టగలిగేవాడు. "కధానాయిక మొల్ల" వంటి కళాత్మకమైన చిత్రానికి– అదిన్నీ అప్పటికి పెద్ద పేరు సంపాదించని వాణీశ్రీతో తీసేవాడుకాదు. ఆ తర్వాత వ్యాపారాన్ని మరిచి వ్యక్తిని ప్రమోట్ చేసే చిత్రాలు తీసేవారుకాదు. లారల్ హార్డీ,నార్మన్ విజ్డమ్, డానీ కేయీ వంటి హాస్యనటులు హీరోలుగా చేస్తే చెల్లుబడి అయే దశ ఇంకా అప్పటికి మన దేశంలో రాలేదు. అది చిన్న తప్పటడుగని నేననుకుంటాను. బూతులు, నాటు శృంగారాన్ని వినోదంగా సరిపెట్టుకునే దశలో పద్మనాభం వంటి నికార్సయిన స్లాప్ స్టిక్ హాస్యం వెనుకబడింది. కాగా, హాస్యం అనునిత్యం పారే సెలయేరు. జాతి లక్షణాన్ని పుణికిపుచ్చుకుంటూ మారుతూ పోతూంటుంది. ఒక సమాజం అభ్యున్నతి తెలియాలంటే ఆ సమాజం నవ్వుకుంటున్న హాస్యం తెలియాలి. అందులో ఔచిత్యం ఉందా, అభిరుచి దారిద్ర్యం ఉందా, లేకితనం ఉందా, చవకబారుతనం ఉందా, వ్యంగ్యం ఉందా? సమాజపు పురోగతికి "హాస్యం" కొలబద్ద. ఈ స్కేల్ తో కొలిచినప్పుడు పద్మనాభం బాక్ నంబర్ కావడం ఆయన తప్పు కాదు.

పద్మనాభంగారిని మొదటిసారి, ఒకే ఒక్కసారి అమెరికా తెసుకువెళ్ళిన అవకాశం నాది. శ్రీలంక మీదుగా వెళ్ళాం. శ్రీలంక విమానాశ్రయంలో ఆనందంతో ఉద్రూతలూగిపోయారు. "మా మారుతి నన్ను లంకకి తెసుకువచ్చాడు" అని. అమెరికాలో 18 చోట్ల – సుబ్బిశెట్టి పాత్రతో తన పద్యాలతో ప్రవాసాంధ్రులను తేలికగా పాతికేళ్ళు వెనక్కి తీసుకుపోయారు. అక్కడివారికి నాకంటే పద్మనాభం తరం హాస్యానికి మక్కువ ఎక్కువ. నేనూ, జె.వి.సోమయాజులు, పద్మనాభం, తులసి– నా నాటికలు "దొంగగారొస్తున్నారు స్వాగతం చెప్పండి", "మనిషి గోతిలో పడ్డాడు" ప్రదర్శించాం. ఆయన స్టేజిమీదా, తెరమీదా కనిపిస్తే చాలు ప్రేక్షకులకి మృష్టాన్న భోజనం. ఆయనకి పోర్షన్ కంఠస్థం చేయడం రాదు. ఇంప్రొవైజ్ చేసుకుంటారు. పాత్రని అన్వయించుకుంటారు. అదొక కళ. నా రేడియో నాటిక "అడ్డుగోడలు" లో అద్భుతమైన పాత్రని చేశారు.

తెలుగు చలన చిత్ర పరిశ్రమ వజ్రోత్సవాలలో 75 సంవత్సరాలు నిండిన పద్మనాభంగారికి సన్మానం జరిగింది. అదే సందర్భాన్ని పురస్కరించుకుని– మద్రాసులో మరొక సంస్థ మరికొంతమందిని సత్కరించినప్పుడు నా చేతులమీదుగా పద్మనాభంగారిని సత్కరించే అవకాశం నాకు దక్కింది. తీసిన చిత్రాలు దూరమై, వయస్సు మీద పడినప్పుడు– పద్మనాభంగారు అంతర్ముఖులయారు. విదూషకుడి కన్నీరుకూడా ప్రేక్షకులకి ఆటవిడుపే. హాస్యనటుల జీవితాల్లో విషాదం– చాలామందికి సామాన్యధర్మం. చాప్లిన్ దగ్గర్నుంచి పద్మనాభం వరకూ అది సామన్య నైజమయిపోయింది. దానిని కళగా మలిచిన ఒకే ఒక శిల్పి –చాప్లిన్. ఆర్ధిక విజయం చేదోడయితే పద్మనాభం నూరేళ్ళు జీవించేవారు. హాస్యం జీవిత వాస్తవాల మీద కళాకారుడు పరిచే పల్చటి తెర. అదిచిరిగిపోతే కళాకారుడి కళ్ళు వర్షిస్తాయి. అయినా ప్రేక్షకులు నవ్వుతూనే వుంటారు. అది "హాస్యం" కాదని కళాకారుడికి తెలుస్తూనే ఉంటుంది. కాని ప్రేక్కకులకి వినోదం ఒక అలవాటు. ఆ అలవాటుని కొనసాగిస్తారు. ఇదే రాజకపూర్ కళాఖండం "మేరా నామ్ జోకర్".

హాస్యనటుడి కన్నీరు వస్తూంటుంది. దాన్ని ఉదారంగా, కృతజ్ఞతతో, అలవాటుగా ప్రపంచం దాన్ని ఆనందంగా తర్జుమా చేసుకుంటూనే వుంటుంది. పద్మనాభం అనే ఓ గొప్ప కళాకారుడూ, ఓ గొప్ప మనిషి, గొప్ప మిత్రుడు చెల్లించిన మూల్యం అది.

*(మార్చి 01,* 2010)




అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (March 08,2010) I Need To Understand This బాబోయ్! నాకర్థమయేలా చెప్పండి..!

నేను మతఛాందసుడిని కాను.మసీదులు కూల్చడం, పబ్బుల్లో అమ్మాయిల్ని చావగొట్టడం వంటి పనులమీద నాకు బొత్తిగా నమ్మకం లేదు. అలాగే ప్రాంతీయ దురభిమానిని కాదు. పై ప్రాంతాలవారి వస్తువుల్ని బహిష్కరించడం, విభేధించేవారి నాలుకలు చీల్చడం మీద అసలు నమ్మకం లేదు.

నాకు చిత్రలేఖనం గురించి బొత్తిగా తెలీదు–మంచి చిత్రాన్ని చూసి ఆనందించడం తప్ప. అయితే ఏది మంచి చిత్రమో, అది ఎందుకు మంచి చిత్రమో తెలీదు.

ఈ దేశం ఎమ్.ఎఫ్.హుస్సేన్ గారి సేవలను ,ప్రతిభను గౌరవించిందనడానికి నిదర్శనం–వారిని పద్మశ్రీగా, పద్మభూషణ్ గా, పద్మవిభూషణ్ గా సత్కరించడం. ఇంతకన్న ఏ దేశమూ ఏ కళాకారుడినీ నెత్తిన పెట్టుకోలేదు.

ఆయన ఆ మధ్య బట్టలిప్పిన సరస్వతినీ, బట్టల్లేని భారతమాతనీ, చక్కగా బట్టలు కట్టుకుని, పరువుగా నిలబడిన తన తల్లినీ చిత్రించారు. ఈ మూడు చిత్రాల గురించే నేను మాట్లాడదలుచుకున్నాను.

తల్లిని గౌరవంగా, పవిత్రంగా చూడాలని భావించిన పద్మవిభూషణులు దేశమంతా తల్లిగా కొలిచే దేశమాతని బట్టలిప్పిచిత్రించే అభిరుచిని ఎలా పెంపొందించుకున్నారు? శతాబ్దాలుగా ఈ దేశ ప్రజలు చదువుల తల్లిగా కొలిచే సరస్వతిని బట్టలిప్పి ఎందుకు నిలబెట్టారు?– పండరీపూర్ వంటి పవిత్ర పుణ్య క్షేత్రంలో జన్మించిన ఈ పద్మవిభూషణులు!

మరొక్కసారి– నేను ప్రమోద్ ముతాలిక్ రామసేననీ, ప్రవీణ్ తొగాడియా ఆవేశాన్నీ సమర్ధించను.

కాని తన తల్లిపట్ల పవిత్రతని చూపించాలని ఎరిగిన 94 ఏళ్ళ వృద్ధ కళాకారుడు తను పుట్టిన దేశమంతా ఆరాధించే దేశమాత, సరస్వతి పట్ల జాతి గౌరవాన్ని అర్ధంచేసుకోలేకపోయారా? లేదా ఈ సంస్కృతిపట్ల ఏ మూలనో వారికి చులకన భావం ఉన్నదా?

చాలామంది మేధావులు, గొప్పమతాతీత దృక్పధం గల విచక్షణాపరులు, అపూర్వమయిన కళాకారులు, రాజకీయనాయకులు– ఎందరో కళాకారుని స్వేఛ్ఛనీ, వారి దృక్పధాన్నీ మనం గౌరవించాలని వాపోయారు. వారి కళాదృష్టిని మనం కించపరచకూడదని నొక్కి వక్కాణించారు.

తన తల్లిని గౌరవించిన చిత్రకారుడు పొరుగువాడి తల్లిని 'లంజ'గా చూపడం ఏ స్వేఛ్ఛ కిందకి వస్తుందో కాస్త తెలియజేస్తారా? మొన్న హోం మంత్రి చిదంబరంగారు హుస్సేన్ గారు భారతదేశం వస్తే వారికి రక్షణ కల్పిస్తామని అన్నారు. భేష్! అది మన విచక్షణకీ, ఆరోగ్యకరమైన

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

దృక్పథానికీ ప్రతీక. కాని చిదంబరంగారూ భారతీయులేకదా? వారు చంద్రమండలం నుంచి రాలేదుకదా? వారిని ఈ అనౌచిత్యం బాధించలేదా? బాధించినా మంత్రిత్వం వారిమీద ఏదైనా "బురఖా"ను కప్పిందా?

ఇప్పుడో బురఖా కథ. ఎప్పుడో 2007 లో మహమ్మదు ప్రవక్త బురఖాకు వ్యతిరేకమని ఏదో పత్రికలో తస్లీమా నస్రీం రాయగా ఆ వ్యాసం అనువాదాన్ని కర్ణాటకలో కన్నడప్రభ దినపత్రిక ప్రచురించినందుకు నిన్న చెలరేగిన విధ్వంసకాండలో– పోలీసులు షిమాగోలో కాల్పులు జరుపగా ఇద్దరు మరణించారు. ఎందరో గాయపడ్డారు. తమ మతాన్ని వీధిన పెట్టినందుకు చెలరేగిన దుమారమిది. తీరా నేనే కర్ణాటక పత్రికకూ రాయలేదు మొర్రో అని తస్లీమా నస్రీం వాపోయారు. ఇదీ మతం కారణంగా మనస్సు గాయపరిచినప్పుడు ఆ మతం వారు చేసే ప్రయత్నం.

మరొక్కసారి– నేను ప్రమోద్ ముతాలిక్ చర్యని ఏ మాత్రం సమర్థించను.

ఎక్కడో డేనిష్ పత్రికలలో తమ మతాన్ని ఎవరో కార్టూన్లలో అపహాస్యం చేశారని– కొన్ని వందల కార్లు,ఆస్తులూ ప్రపంచమంతటా తగలడ్డాయి. నేనా కార్టూన్లు చూశాను. తగలెట్టిన వాళ్ళెవరూ ఆ కార్టూన్లు చూసివుండరు.

ఖతార్ వారసత్వం దక్కిన హుస్సేన్ అనే మేధావి కళాకారునికి తన స్వేఛ్ఛనీ, తన artistic expression నీ ఈ దేశం పద్మభూషణ్ ని చేసి అందలమెక్కించగా– ఈ జాతి చదువుల తల్లిని, దేశమాతని బట్టలిప్పి అవమానించారని వారికి తెలీదా? అందుకు ఆయన భేషరతుగా జాతికి క్షమాపణ చెప్పవలసిన అవసరం లేదా? 90 ఏళ్ళు బతికిన జన్మస్థలానికి విలువనివ్వడం తెలీని కళాకారుడు మరో దేశం పౌరసత్వాన్ని ఆలంబన చేసుకోవడం ఆయన అభిరుచి దారిద్ర్యాన్నే ఎక్కువగా చెప్తోంది.

స్వేఛ్ఛ గురించి మాట్లాడే, హుస్సేన్ గారి కళా వైదగ్ధ్యాన్ని తలకెత్తుకునే , భారతదేశం వారికి జరిపిన అన్యాయానికి వాపోయే పెద్దలకు ఈ చిత్రాలు ఆక్షపణగా అనిపించలేదా? Artistic expression, artistic freedom అని జుత్తు పీక్కొనే వీరికి ఈ పనిలో artistic vulgarity, artistic decadence కనిపించడం లేదా?

మళ్ళీ మరొక్కసారి–నేను ప్రవీణ్ తొగాడియా భక్తుడిని కాను.

కాని గుర్రాల మీదా, గాడిదల మీదా బొమ్మలు వేసే హుస్సేన్ గారి చిత్రకళా నైపుణ్యాన్ని నేనీమధ్య టీవీలో చూశాను. నేను భారతీయుడినని వారు వాపోవడాన్ని పేపర్లో చదివాను. కాని ఏ ఒక్కసారీ ఆయనకానీ, ఆయన్ని వెనకెసుకొచ్చే అద్భుతమైన విచక్షణ గల పెద్దలు గానీ బట్టలిప్పిన బొమ్మల గురించి మాట్లాడకపోవడం– నాలాంటి నేలబారు భారతీయుడిని ఆశ్చర్యపరుస్తుంది. గాయపరుస్తుంది.

నా సెన్సిటివిటీ హర్ట్ అవుతోంది. మేధావులకు అలాంటి ప్రమాదం లేదేమో. ఈ మధ్య ఓ జ్యోతిష శాస్త్ర నిపుణుడు నాతో అన్నాడు. మనిషికి 80 ఏళ్ళు దాటాక ఇక ఏ శాస్త్రంతోనూ పనిలేదని.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

బహుశా 94 ఏళ్ళు దాటిన హుస్సేన్ గారు ప్రస్థుతం ఆ పరిస్థితిలోనే ఉన్నరేమో. ఇది సెనిలిటీ నిలదొక్కుకునే వయస్సు కనుక.

క్షమించండి. నేను నేలబారు పామరుడిని. భారతీయుడిని. "సరస్వతీ నమస్థుభ్యం" అని అయ్యవారు అక్షరాలు రాయించగా అక్షరాభ్యాసాన్ని ప్రారంభించినవాడిని. నాకు తెలిసిన "స్వేఛ్ఛ'ల జాబితాలో పద్మవిభూషణ్ గారి బట్టలిప్పిన సరస్వతి, దేశమాతల బొమ్మలు లేవు.

రాళ్ళు రువ్వడం నా స్వభావానికి విరుద్ధం. కాని ఈ విషయంలో ప్రమోద్ ముతాలిక్ నీ, ప్రవీణ్ తొగాడియానీ నేనర్ధం చేసుకోగలను. ఈ దేశంలో "ఛాందసత్వం' తిరగబడడానికి కారణం– అర్ధంలేని, అవసరంలేని, అసందర్భమైన మేధావి వర్గం 'ఆత్మవంచన' అని నాకనిపిస్తుంది.

ఒక బింద్రన్ వాలేనీ, ఒక ఒసామా బిన లాడెన్ నీ ఆయా వ్యవస్థలే తయారు చేశాయని మనం మరిచిపోకూడదు.

*(మార్చి 08,* 2010)



# (March 15,2010) Poor Students సద్గురువులు లేని నిరుపేదలు

పత్రికలో ఒక వార్త. విద్యార్థులు తమ సమాధాన పత్రాల్లో ఉద్యమ నినాదాలను రాస్తే తప్పుగా పరిగణిస్తామని ఇంటర్ బోర్డ్ ప్రకటించిందట. సరే. ఉపాధ్యాయులు ఈ నిబంధనకి ఎలా స్పందించాలి?

"బాబూ! ఉద్యమానికీ, మీ చదువుకీ, మీ ఆవేశాలకీ, మీ విజ్ఞతకీ, మీ అభిప్రాయాలకీ, మీ అభినివేశానికీ ఏమీ సంబంధం లేదు. చదువు వేరు. సభ్యత వేరు. చదువు వేరు. మన జీవన సరళి వేరు. చదువు వేరు. మీ విశ్వాసాలు వేరు. కనుక– పరీక్షల్లో– నినాదాలను రాయడం మీ ఆవేశానికి అక్షరరూపం అనిపించుకోదు. మీ అనౌచిత్యం అనిపించుకుంటుంది. అక్కరలేని చోట, అనవసరమైన చోట– మీ అభిప్రాయాలను ప్రకటించినట్టవుతుంది. మొదట మీ సామర్ధ్యాన్ని నిరూపించుకుని పట్టాలు పుచ్చుకోండి. పట్టాభిషిక్తులయిన యువకులుగా జీవితాల్లో అడుగుపెట్టండి"–లాంటి మాటలేవో చెప్పాలి కదా?

పైగా ఈ ఉద్యమానికి ప్రాతినిధ్యం వహించేది ఓ ప్రొఫెసర్ గారు. మన సంస్కృతిలో అమ్మా, నాన్నా తర్వత గురువుకే అగ్రస్థానం. "గురులేక యెటువంటి గుణికి తెలియకబోదు" అన్నారు త్యాగరాజ స్వామి. ఇంకా విచిత్రమేమిటంటే ఇలా సమాధాన పత్రాలలో నినాదాలు రాయడం తప్పుకాదని, రాసినా తప్పుగా పరిగణించ వీలులేదని ఇంటర్ బోర్డ్ కార్యాలయం ముందు ఈ గురువులంతా ధర్నా చేశారట.

ఈ రెండు పేరాలలో మన సంస్కృతి ఎంత అభ్యుదయాన్ని సాధించిందో అర్ధమౌతుంది.ఉద్యమంలో తాముగా ఏమీ సాధించలేక, సాధించే బలం లేక, ప్రజాభిమానాన్నో, ప్రజల స్పందననో సంపాదించుకోలేని నాయకత్వం– విద్యార్థులను రెచ్చగొట్టింది. ఇప్పుడు విద్యార్థులు ఆ అడుసులో ఇరుక్కున్నారు. నాయకులు వారిని పరామర్శించి చోద్యం చూస్తున్నారు.

A teacher moulds the intellectual and moral personality of his offspring అన్నారు. గురువు తన బిడ్డ(విద్యార్థి అనలేదు– గమనించాలి) వైజ్ఞానిక, నైతిక వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుతాడట.

ఈ తరం పిల్లల మేధస్సు– ఏ విధంగా చూసినా ముందు తరం వారికంటే ఎన్నోరెట్లు ఎక్కువ. అది వారి జీవితంలో ఎదురయ్యే బృహత్తరమయిన సవాళ్ళను ఎదుర్కోడానికి అవసరం. ఇది ప్రకృతి చేసే సహజమయిన సవరణ. కనుకనే తమ చుట్టూ ఉన్న సమాజంలో అవినీతి, అవ్యవస్థ పట్ల over sensitivie అయే అవకాశాలూ ఎక్కువే. మనతరంలో మనకు దక్కినట్టుగా వాళ్ళ 'రేపు' భద్రంగా, ఆనందదాయకంగా, ఆశాజనకంగా కనిపించకపోవడం వల్ల వచ్చే restlessness ఎక్కువ. ఉద్యమంలో పాల్గొనే కుర్రాళ్ళు ఏవిధంగా చూసినా 80 లక్షల విద్యార్థులకు ప్రతినిధులు కారు. వారిలో నోరు కట్టుకుని, పైసా కూడబెట్టుకుని– ఒక్క బిడ్డ చేతికందొస్తే– కుటుంబం బాగుపడుతుందని ఎదురుచూసే బడుగు పిల్లలున్నారు. చదువు తప్ప తమ ఉపాధికి మరో ఆస్కారం లేని మధ్యతరగతి వర్గపు పిల్లలున్నారు. ఒక్క వ్యక్తి– ఒకతరం అదృష్టాన్ని మార్చివేయగల స్థితి నాకు తెలుసు.




పిల్లల ఆవేశాన్ని రెచ్చగొట్టి, అడ్డుకట్ట వేయడం ఎలాగో తెలియక, అవ్యవధానంగా రాలిపోతున్న మీగడ సాయికుమారుల్ని చూసి– అతని కుటుంబంతో పాటు ఎంతమంది వేదన అనుభవిస్తున్నారో నేనూహించగలను– నేనూ ఓ కుర్రాడిని నష్టపోయిన తండ్రిని కనుక. ఆ విషాదం నుంచి ఇంకా మా కుటుంబం తేరుకోలేదు కనుక, ఈ జీవితంలో తేరుకోగలమన్న ఆశ లేదు కనుక.

చౌరీ చౌరా అనే గ్రామంలో (1922, ఫిబ్రవరి 5న) మహాత్ముడు ప్రకటించిన సహాయనిరాకరణ ఉద్యమం వికటించింది. 3000 మంది సత్యాగ్రహుల మీద పోలీసులు కాల్పులు జరిపారు. ఆవేశంతో సత్యాగ్రహులు ఆ పోలీసుల్ని స్టేషన్ లో బంధించి నిప్పెట్టారు. ఇది వినగానే మహాత్ముడు ఉద్యమాన్ని వెంటనే నిలిపివేశారు. దేశం ఇలాంటి అహింసాయుతమైన ఉద్యమానికి అర్హతని ఇంకా సంపాదించుకోలేదన్నారు.

"అంతా సవ్యంగా జరిగింది బాపూ..... ఒక్క చోట––– ఒకే ఒక్కచోట.. "అనబోయారు నెహ్రూ.

నీళ్ళు నిండిన కళ్ళతో "ఆ మాటల్ని ఆ చచ్చిపోయిన పోలీసుల కుటుంబాలకి చెప్పి ఒప్పించండి– చూదాం" అన్నారు బాపూ.

ఇది ఎనిమిదో తరగతి సోషల్ స్టడీస్ విద్యార్థుల క్లాసు పుస్తకంలో పాఠం. ప్రస్థుతం ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులూ ఈ పాఠాన్ని చదివే వుంటారు. ఏ ఉద్యమమూ వ్యక్తిహానిని క్షమించదన్న సత్యాన్ని ఆ దశనుంచే పిల్లలు తెలుసుకోవాలన్నది మన పెద్దల సదుద్దేశం.

మహాత్ముని పేరు బూతుమాటలాగ చాలామంది నోళ్ళలో వినిపిస్తోంది. సత్యాగ్రహం అన్నమాట కూడా. ఈ ఉద్యమంలో మొదటి కుర్రాడు ఆత్మహత్య చేసుకున్నప్పుడు న్యాయంగా ఈ ఉద్యమం నిలిచిపోవాలికదా? అదే కదా మహాత్ముని "సత్యా'నికి అర్థం?

శవాన్ని చూపించి కాసులు దండుకున్నట్టు పిల్లల శవాల్ని గుర్తుచేసి వ్యవస్థ తలవొంచే రాజకీయ వ్యూహంలో "మహాత్ముడు" ఏనాడో దిక్కుమాలిన చావు చచ్చాడు. This is a mean and cruel exploitation of playing to the galleries.

నాయకులకు సమీప భవిష్యత్తులో ప్రయోజనాల మీద దృష్టి. బిడ్డల తల్లిదండ్రులకు తమ తరం కూడూ గుడ్డా మీదా దృష్టి. పిల్లలకు రేపటి జీవితాల మీద లక్ష్యం. ఈ ఉద్యమ సాఫల్యం ఈ నాయకుల వారసుల పొట్టలు నిండుతాయి. కాని ఈ కుర్రాళ్ళ చావులు తల్లిదండ్రుల గుండెల్లో శాశ్వతంగా ఆరని చిచ్చుని పెడతాయి.

ఈ తరం కుర్రాళ్ళు అన్ని విధాలా దురదృష్టవంతులు. మాతరం అదృష్టం వారికి లేదు. మాకు నిలువెత్తు ఆదర్శాలుగా నిలిచిన అద్భుతమైన గురువుల శ్రేణి మాకు దక్కింది. ఈ తరం గురువులు మరుగుజ్జులు. మా గురువులు– డాక్టర్ జకీర్ హుస్సేన్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, తాతా సుబ్బారాయ శాస్త్రి, రఘుపతి వెంకట రత్నం నాయుడు, మామిడిపూడి వెంకట రంగయ్య, రాయప్రోలు, సురవరం ప్రతాపరెడ్డి, పెద్దాడ రామస్వామి, మల్లంపల్లి సోమశేఖర శర్మ ప్రభృతులు.




నూరేళ్ళ జీవితానికి పునాదులు వేసుకుంటున్న బంగారు దశ యువతది. అందులోంచి ఒక్క మేధావి, ఒక్క జిజ్ఞాసి, ఒక్క పరిశోధకుడు, ఒక్క కవి, ఒక్క మానవతావాది వచ్చినా ఈ తరం ప్రభావితమౌతుంది. ఈ సమాజం సుసంపన్నం అవుతుంది. ఓ జాతికి మేలు జరుగుతుంది. ఒకతరానికి ఒక మగ్దుం మొహుద్దిన్, ఒక గురజాడ, ఒక శ్రీశ్రీ, ఒక మార్టిన్ లూథర్ కింగ్ చాలు.

అర్థం లేని ఉద్యమాలకు జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న యువతనీ– వాళ్ళ చావుల్నీ, వాళ్ళ ఆవేశాల్నీ సొమ్ము చేసుకునే "కుహనా" గురువుల నుంచి– చేతనయితే మా బిడ్డల్ని ఎవరయినా కాపాడండి బాబూ అన్న ఆర్తిగా  గుండె బాదుకుని తన బిడ్డని – మీగడ సాయికుమార్ ని– చూసి ఏడ్చే– రెండు మాటలయినా కలిపి చెప్పలేని–తల్లి ఆక్రోశాన్ని నేను మాటల్లో తర్జుమా చేసి చెప్తున్నాను.

(*మార్చి 15,* 2010)




# (March 22,2010) Wow..! These ladies..! ఆడవారి మాటలకు..!

ఈ కాలమ్ చదివాక నాకు నా యింట్లోనే తిండి దొరుకుతుందనే నమ్మకం లేదు.. ఈ కాలమ్ ని మీరు మెచ్చుకున్నా, మెచ్చుకున్నట్టు కనిపించినా మీ పరిస్థితీ అదేనని హెచ్చరిస్తున్నాను. మందుల డబ్బాలమీద ఒక హెచ్చరిక ఉంటుంది. “ఇది షెడ్యూలు L మందు. డాక్టరు చెప్పినట్టు మాత్రమే వాడాలి” అని. కనుక నాదొక హెచ్చరిక. ఈ కాలమ్ మీకు నచ్చితే– నోరుమూసుకోండి. నచ్చకపోతే నోరుమూసుకోండి. నాతో ఏకీభవిస్తే నోరుమూసుకోండి. నాతో విభేదిస్తే నోరుమూసుకోండి. ఇది మీ శ్రేయస్సుని దృష్టిలో వుంచుకున్న ఓ హితుడి సలహాగా భావించండి.

పార్లమెంటులో ఆడవారి ప్రాతినిధ్యానికి నాది ముందు వోటు. చేతులెత్తే ప్రక్రియే వుంటే నేను రెండు చేతులూ ఎత్తి నా సమ్మతిని ప్రకటించేవాడిని. ఇప్పుడు మన దేశంలో చరిత్రని సృష్టించిన నలుగురు నమూనా మహిళల్ని స్మరించుకుందాం.

మొదటి మహిళ– ఇందిరా గాంధీ. ఆమె ఎన్నిక చెల్లదని భేషరతుగా న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పుడు భారతదేశ చరిత్రలో మొదటిసారిగా ఎమర్జన్సీని విధించి– నిద్రలో వున్న జయప్రకాష్ నారాయణ, మొరార్జీ దేశాయి వంటి పెద్దల్ని అరెస్టు చేసిన ఘనత ఆమెది. భారతదేశంలో అంతకు ముందుకానీ, ఆ తర్వాత కానీ ఈ విజయాన్ని ఎవరూ సాధించలేకపోయారు.

రెండవ మహిళ–సోనియాగాంధీ. పరాయిదేశపు మహిళ మన దేశ ప్రధాని కావడాన్ని నిరసిస్తూ శరద్ పవార్, సంగ్మా వంటి దేశభక్తులు పార్టీలోంచి విడిపోగా– నిస్సందేహంగా, ఏక కంఠంతో ఆమెని ప్రధాని పీఠాన్ని కూర్చోపెట్టడానికి పార్టీ సిద్ధమవగా– చివరిక్షణంలో కూర్చోడానికి తిరస్కరించిన ఏకైక మహిళ సోనియాగాంధీ. ఇది కూడా ఈ దేశంలో చరిత్ర.

మూడవ మహిళ– జయలలిత. కొడుకు కాని కొడుకుకి కోట్ల ఖర్చుతో ప్రపంచం తెల్లబోయి చూసేలాగ వివాహాన్ని జరిపించి, ఇప్పటికీ ఆమె ఆస్తుల విషయంలో ఒక నిర్ణయానికి రాలేక న్యాయమూర్తులు “కర్ణాటక జుత్తు” పీక్కోవడం ఒక ఎత్తు. దాదాపు 2000 ఏళ్ళ చరిత్రగల ఓ పీఠాధిపతిని రాత్రికి రాత్రి అరెస్ట్ చేసి– చార్టర్డ్ విమానంలో జైలుకి తరలించిన భారతదేశంలో ఒక స్వామిని జైలుకి పంపిన తొలి భారతీయ నాయకురాలు జయలలిత. ఇదీ ఒక చరిత్రే.

ఇక నాలుగో మహిళ– నా అభిమాన నాయకురాలు– మాయావతి. ప్రపంచ అద్భుతాలలో ఒకటైన తాజ్ మహల్ ని వ్యాపార కూడలిగా చేసే విషయంలో గబ్బుపట్టించి కోర్టుకెక్కి– అధికారానికి వచ్చి కేసుల్ని పక్కకి తోసి, కోట్లాది ఖర్చుతో తన విగ్రహాల్ని తానే ప్రతిష్టించుకుని– ఈ మధ్య జరిగిన దుర్ఘటనలో గాయపడిన 63 మందికి నష్టపరిహారం ఇవ్వడానికి తమ వద్ద డబ్బులేదంటూనే, రోజుకి కోట్ల ఖరీదయిన వెయ్యిరూపాయల దండలను ధరించే– ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో ఏకైక నియంతగా జీవించే ఏకైక స్త్రీమూర్తి మాయాదేవి.




వీరందరినీ తలుచుకుని ఈ దేశంలో మహిళలు ప్రతిదినం గర్వపడతారనడంలో నాకెటువంటి సందేహమూ లేదు. ఇలాంటి నమూనాలు పార్లమెటులో మనకి మూడో వంతు ప్రాతినిధ్యం వహించడం ఈ జాతి పురోగతికి నిదర్శనంగా మనమంతా గర్వించబోతున్నాం.

ఇక ముందు సభల్లో కూడా ఈ విధంగానే మాయావతిగారికి డబ్బుల దండలు వేస్తామని బహుజన సమాజ్ వాదీ పార్టీ కార్యదర్శి నసీముద్దీన్ సిద్దికీగారు నొక్కి వక్కాణించారు. ఇది ఎంతమాత్రం అనౌచిత్యం కాదని మిగతా పార్టీలవారు తమ నాయకురాలిని చూసి కన్నుకుట్టి చస్తున్నారని తమిళనాడులో పార్లమెటుకి 2009 లో పోటీ చేసి ఓడిపోయిన  బహుజన పార్టీ నాయకురాలు పి.శివగామి వాక్రుచ్చారు.  రేపు పార్లమెంటులో మహిళలకు మూడొంతుల ప్రాతినిధ్యం వస్తే ఈ మహిళ తప్పని సరిగా పార్లమెంటులో తమకు దర్శనమిస్తుందని నేను హామీ యిస్తున్నాను. ఇప్పటికే తమిళనాడులోఇలాంటి నమూనా దండలు సిద్ధమవుతున్నా నేను ఆశ్చర్యపడను.

నేను చాలాకాలం కిందట "దొంగగారుస్తున్నారు, స్వాగతం చెప్పండి" అనే దిక్కుమాలిన నాటకాన్ని రాశాను. ఆ నాటకాన్ని ఇవాళ రాస్తే "ముఖ్యమంత్రిగారొస్తున్నారు, స్వాగతం చెప్పండి" అనేవాడినేమో! అందులో బంగారం గొలుసు దొంగతనం చేసిన దొంగ పట్టుబడ్డాడు. తాగుబోతులాయరు అతని తరపున వాదిస్తూ కక్షిదారుడిని నిలదీస్తాడు:" మా దొంగగారు నిజాయితీ పరుడు. తన భార్యకి అలాంటి నగ చేయించుకోవాలనే కోరికతో ఫలానా వ్యక్తిని యిబ్బంది పెట్టకుండా అర్ధరాత్రి వచ్చి  ఆమె మెడలో నమూనా చూసి వెళ్తున్నాడని నేనంటాను. కాదనగలరా?" అంటాడు.

డిఫెన్స్ లాయరు ఎదిరిస్తే, దొంగ లాయరు ప్రశ్న:

"ఆ గొలుసుని ఆ ముద్దాయి ఆ క్షణంలో చూస్తున్నాడా తీస్తున్నాడా చెప్పగలవా?'

తెల్లమొహం వేశాడు లాయరు.

సరిగా యిదే ఇరకాటంలో పడ్డారు రాబడి పన్ను శాఖవారు. నలుగురితో చావు పెళ్ళితో సమానం. పబ్లిగ్గా లక్షలాది ముందు తమ నాయకురాలికి వేసిన వెయ్యిరూపాయల దండలో ఏ వెయ్యి ఎవరిదని ఎలా తేలుస్తారు అధికారులు? వరసగా– జనగాం, అమలాపురం, ఆముదాలవలస, ముదినేపల్లి, వీరవాసరం, ముమ్మిడివరం– యిలా ప్రతిరోజూ వచ్చి పడే కోట్లాది రూపాయల లెక్కలు ఏ అధికారి తీయగలడు? అయ్యా, ఇలాంటి "పబ్లిక్ దండల ఖాతాలు" కొత్త లెక్కల్లోకి వచ్చేటట్టు రేపు పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టినా మెజారిటీ మహిళలదే కనుక చస్తే ఆ బిల్లు పాసుకాదు. అసలు ఇటువంటి ఆలోచనలూ, భయాలే లల్లూగారినీ, ములాయంగారినీ భయపెడుతూ ఉండాలని భావిస్తూ– నాకు పార్లమెటులో ఓటు హక్కు లేకపోయినా– వారి అసమ్మతిని అర్థం చేసుకోగలనని సవినయంగా మనవి చేస్తున్నాను.




మీరు అచిరకాలంలోఇలా చరిత్రలు సృష్టించే ఎందరో మహిళల్ని దర్శనం చేసుకోబోతున్నారని ఆనందించండి. పులకించండి. ఎదురుచూడండి. ఇలాంటు సాహసాలు 63 ఏళ్ళ భారత చరిత్రలో ఏ మగాడూ సాధించలేదు. సాధించలేదని నేను సాటి మగవాడిగా బల్లగుద్ది చెప్పగలను. ఇది ఇంటిగుట్టు బయటపెట్టడమని తమరు భావించినా నేను సిగ్గుపడను.

కాలమ్ ముగించే ముందు మరొొక్కసారి– సాధికారికమైన హెచ్చరిక: మీకు ఈ కాలమ్ నచ్చినా, నచ్చకపోయినా, అంగీకరించినా, విభేధించినా– నోరుమూసుకోవడం శ్రేయస్కరం. ఈ కాలమ్ ని చదివి స్పందించేవారు తమ తమ వ్యక్తిగత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకోవాలని నా మనవి. వారిని చూసి నేను జాలిపడతాను. భయపడతాను. అన్నిటికీ మించి వారి శ్రేయస్సుని తలుచుకుని సానుభూతిని తెలియజేస్తాను.

*(మార్చి 22,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (March 29,2010) Moral, Justice And Law నీతి..న్యాయం..చట్టం !

శబ్దార్థ చంద్రికనీ, శబ్దరత్నాకరాన్నీ ఆశ్రయించినా– నా ఆలోచనకి సరైన న్యాయం జరగలేదు. నీతికీ, న్యాయానికీ కావలసినంత దూరం వున్నదని నా మతం. నీతి అంటేనే న్యాయమని నిఘంటుకారుడు చెప్పి చేతులు కడుగుకున్నాడు. ఇక నా తాపత్రయం నేను పడతాను.

అర్థం చెప్పడానికి– నా తెలివితేటలకి ఇంగ్లీషుని సాక్ష్యం తెచ్చుకుంటాను. నీతి అంటే moral. న్యాయం అంటే justice. చట్టం అంటే law. ఇప్పుడు నాకు సుఖంగా వుంది.

నీతి నైతికమైన జీవన సరళికి ఆ సంస్కృతి ఏర్పరిచిన మర్యాద. పెద్దలకి నమస్కారం చెయ్యి.తండ్రి ముందు సిగరెట్టు కాల్చకు. పరాయి స్త్రీని తల్లిగా భావించు.– యివన్నీ నీతులు. వీటిని పాటించడం ఆ జాతి సంస్కారం. వీటిని పాటించకపోతే ఏమవుతుంది? ఎవరూ మిమ్మల్ని అరెస్టు చెయ్యరు. జైల్లో పెట్టరు. ఓ విలువ చచ్చిపోతుంది. అంతే. ఆ జాతి సంస్కారం భ్రష్టుపడుతుంది.

న్యాయం సమాజపరమైనది. దీనికి రాజీలు లేవు. నాదయిన ఇంటిని నేను అనుభవిస్తాను. పరాయి ఇంటి మీద నాకు హక్కు లేదు. పరాయి ఇంటిని దోచుకున్నాను. అది అన్యాయం. నాది కాని పైకాన్ని వాడుకున్నాను. అది అన్యాయం.

చట్టం ఈ అన్యాయాన్ని అరికట్టే వ్యవస్థ. అదిసమాజ పరమైనది. న్యాయ వ్యవస్థ ఆయా దేశాలలో, ఆయా సమాజాలలో, ఆయా సంస్కృతుల ననుసరించి ఏర్పాటు చేసుకున్నది. అబూదాబీలో ఒకాయన ఎందరినయినా పెళ్ళి చేసుకోవచ్చు. భారతదేశంలో బహుభార్యాత్వం నేరం.మాస్కోలో చలికాలంలో పగలు వోడ్కా తాగుతారు. తాగకపోతే చచ్చిపోతారు. వాళ్ళకి వోడ్కా అవసరం. మనదేశంలో పట్టపగలు తాగుడు వ్యసనం.

నీతి విలువలకి సంబంధించినది. న్యాయం విచక్షణకి సంబంధించినది. చట్టం న్యాయాన్ని నియంత్రించేది. నీతిని తప్పేవాళ్ళు ప్రతిదేశంలోనూ ఉన్నారు. ఉంటారు. వాళ్ళందరూ జైళ్ళకి వెళ్ళరు. (మనదేశంలో అయితే ఎక్కువగా పార్లమెంటుకి వెళ్తారు) కలికాలంలో మనమంతా నీతి బాహ్యులమే. పక్కవాడిని హింసించకూడదనే నీతిని తప్పి కులం, మతం పేరిట శతాబ్దాలుగా పెద్దరికాన్ని చలాయించిన పై కులాల వారిని ఏ చట్టం శిక్షించింది?

కాని అన్యాయం వీధిన పడుతుంది. కాని అది చట్టానికి దొరుకుతుందా? చట్టం శిక్షిస్తుందా? అదిగో, మీ అందరి ముఖాల్లో చిన్న చిరునవ్వు కనిపిస్తోంది. అదీ మన దరిద్రం.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇంతవరకూ చెప్పాక– అందాల తార కుష్బూ కధని కాస్సేపు ముచ్చటించుకుందాం. చాలా నెలల క్రితం– కుష్బూ ఎక్కడో మాట్లాడుతూ ఈ కాలం పిల్లల పవిత్రత అంటున్నారుగాని ఎందరో పెళ్ళికి ముందే ఎంగిలి పడుతున్నారు–అంది. నాకు గుర్తుంటే– ఎంగిలి పడడం తప్పులేదు– అనలేదు. "పడుతున్నారు" అంది. మడికట్టుకున్న పెద్దలకు కోపం వచ్చింది. అందులో నిజం గుర్తించిన చాలా మంది భుజాలు తడువుకున్నారు. తాగేవాడిని తాగుబోతు అంటే కోపం వస్తుంది. తాగని వాడికి నవ్వు వస్తుంది. "నిజం" అతని ఊతం. ఆ తప్పు తను చెయ్యలేదుకదా? మరెందుకూ కోపం?

కుష్బూ మీద తమిళనాడులో ఎడాపెడా 22 కేసులు బనాయించారు. ఈ సందర్భంలో ఓ సాయంకాలం కమల్ హాసన్ యింట్లో పార్టీలో ఓ మూల కూర్చుని ఉన్నాను. కుష్బూ "గురుశిష్యులు" సినీమాలో నా కూతురుగా నటించిందనుకుంటాను. మసకవెలుగులో నా ముఖంలో ముఖం పెట్టి "నేను గుర్తున్నానా సార్?" అంది. రెండు బుగ్గలూ పట్టుకుని "ప్రస్థుతం నువ్వు దేశానికంతటికీ గుర్తున్నావు. మేమంతా నీవెనుక ఉన్నాం" అన్నాను.

ఆమె మీద బనాయించిన నీతిపరులయిన 22 మంది కేసులు ప్రస్థుతం సుప్రీం కోర్టుదాకా ప్రయాణం చేశాయి.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం– కుష్బూ వెలిబుచ్చిన అభిప్రాయం వ్యక్తి నీతిని గురించి. కేసులు సమాజంలో అన్యాయాన్ని గురించి. నిన్న సుప్రీ కోర్టులో న్యాయమూర్తులు ప్రకటించిన అభిప్రాయాలు ఈ దేశంలో చట్టాల గురించి.

ఒక న్యాయమూర్తి అడిగారు: "కుష్బూ అభిప్రాయాన్ని చెప్పడం వల్ల ఈ సమాజానికి కాని, మీకు కాని ఏం అన్యాయం జరిగింది? ఏ ఒక్క కుటుంబమయినా ఛిద్రమయిందా?"

బాబూ, అదే ఇందులో కీలకం.నీతి బాహ్యులవడం సంస్కృతీపరమైన నేరం. చట్టపరమైన నేరం కాదు. కుష్బూ సమీక్ష నీతిని గురించి. న్యాయాన్ని గురించికాదు.

ప్రస్థుతం చదువుకుంటున్న చాలామంది పెళ్ళీపెటాకులూ లేకుండా బతుకుతున్నారు. అది వారి నీతికి సంబంధించిన విషయం. ఒకవేళ పక్కవాడి పెళ్ళాంతోనో, ఎదుటివ్యక్తి మొగుడితోనో బతికితే అది సామాజిక న్యాయానికి ఉల్లంఘన. అప్పుడూ చట్ట ప్రమేయం. పెళ్ళికి ముందే సుఖపడుతున్నారు. అంటే నీతిమాలినవారవుతున్నారు. అంటే సుప్రీ కోర్టు న్యాయస్థానం పరిధిలోకి ఆ చర్య రాదు. ఆ సంస్కృతి నీతి మంట గలుస్తోంది కనుక వ్యక్తి విలువలను పరిరక్షించే ఆ మత గురువో, కామకోటి పీఠాధిపతో, శృంగేరీస్వాములో, సంస్కృతి విశ్వాసాలో, భగవద్గీతో– మరేదో మరేదో ఊతం కావాలి.

పార్కుల్లో పెళ్ళికాని ఇద్దరు నీతిమాలిన పని చేస్తున్నారు. అప్పుడు సమాజ మర్యాద దెబ్బతింటుంది. వాళ్ళు సరాసరి న్యాయస్థానం ముందు నిలుస్తారు. మరొక్కసారి– విలువల్ని పరిరక్షించేది నీతి. మర్యాదల్ని పరిరక్షించేది న్యాయం. న్యాయరహితుల్ని శిక్షించేది న్యాయస్థానం.




న్యాయమూర్తుల మేధస్సునీ, విచక్షణనీ గౌరవిస్తూనే– రాధా కృష్ణులు కలిసి బతికేది, కుష్బూ చెప్పేది, పెళ్ళి కాని సెక్స్ కథ కాదని ఎలా విన్నవిస్తాం? రాధాకృష్ణుల సంగతి– వారు ఏ ప్లేన్ లో అనుబంధాన్ని పెంచుకున్నారో మనకి చెప్పగలిగేవారు ఏ భక్తి వేదాంత స్వామి ప్రభుపాద, ఏ శ్రీభాష్యం అప్పలాచార్యులవారో విశ్లేషించాలి.

అబ్బాయిలూ, అమ్మాయిలూ కలిసి బతుకుతున్నారు కదా? అందువల్ల మీకేం అపకారం జరిగింది? అని ఓ న్యాయమూర్తి ప్రశ్న– నీతికీ, న్యాయానికీ ఉన్న తెరని చించేసిన సందర్భం. అయ్యా, వాళ్ళిద్దరూ ఒకరినొకరు చావగొట్టుకుని, ఉంటున్న ఇంటికి నిప్పంటిస్తే– ఆ ఇంటి యజమాని కేసు పెడితే– అప్పుడు వారి నీతికాక, వారి సామాజిక భాధ్యతారాహిత్యం శిక్షార్హమౌతుంది.

మొదటి అవినీతిలో కేవలం సంస్కృతి వాటాయే వుంది. రెండో అవినీతిలో వ్యక్తి అరాచకం వుంది.

అయితే చట్టాల్ని చేసే చట్ట సభలు హంతకులు, గూండాలతో నిండి ఉన్న నేపథ్యంలో, ఈ దేశపు ప్రధాన న్యాయస్థానం మీద ఉన్న గౌరవనీయమైన న్యాయమూర్తులు రాధాకృష్ణుల బాంధవ్యం ఈ సమాజంలో అవినీతికి మద్దతుగా భావించడంలో, పాపం, బొత్తిగా సినీ గ్లామర్ వున్న కుష్బూ అనే అందమయిన హీరోయిన్– అందరికీ తెలిసిన "అవినీతి"నే బహిరంగంగా చెప్పిన కారణంగా కోర్టు పాలవడంలో– అంతటా విలువలు కలగా పులగమై, ఆత్మవంచన అద్భుతంగా నిలదొక్కుకుని, వ్యవస్థలో నీతి మాలినతనానికి చక్కని ముసుగు కప్పడానికి ఆధునిక సంస్కారం పడుతున్న యావగా కనిపిస్తుంది.

"సత్తలేని దినములు వచ్చెనా, కలిలోన ప్రథమ పాదములో తలిదండ్రి గురు భక్తియులేక దుష్కృత్యం బొనర్ప వలెనా"అని దాదాపు 200 ఏళ్ళ కిందటే త్యాగరాజ స్వామి వాపోయాడు.

*(మార్చి 29,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (April 05,2010) New Era Of A Game! పెంటపాటి బైరాగి క్రీడ

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అవధానిని పెంటపాటి బైరాగి అన్నారు–కచ్చితంగా. ఇది వినడానికి క్రూరమయిన మాటగానే కనిపిస్తుంది. అవధానంలో బోలెడన్ని పద్యాలుంటాయి. కాని కవిత్వం ఉండదు. అవన్నీ కాగితం పువ్వులన్నారు.

ఈమాటతో పూర్తిగా ఏకీభవించడం కష్టం. దానికి ఉదాహరణ వారే. తమ గురువులు రామకృష్ణశాస్త్రిగారు క్షేమేంద్రుడి గ్రంధానువాదంలో ఉత్పలమాలలో రెండు పంక్తులు చెప్పగా–

ఆరును నేడు పాదమున కక్షరముల్ గల వృత్తమందు న
వ్వారిజ సంభవాస్యముల వాసమొనర్చెడి వాణి నిల్వగా
నేరదు....

అనగానే సుబ్రహ్మణ్య శాస్త్రిగారు–

పుల్ల పంకజ వని న్విహరించెడి తేటి మల్లికా
కోరక కోటిపై బదము గూర్పగ జాలునొకో యొకప్పుడున్

అని ఆశువుగా పూరించారు.

భాషమీద ప్రభుత్వాన్ని క్రీడగా విహరించి, ఆనందించిన సందర్భాలు– నాకు తెలిసి– సంస్కృతం, కన్నడం, మరీ ఎక్కువగా తెలుగులో కనిపిస్తాయి. దీనిని బట్టి ఆనాటి సామాజికుల అభిరుచి, అవగాహన, విజ్ఞత స్థాయి అర్ధమౌతుంది. ఈ మధ్య వెలువడిన కొప్పరపు కవుల అవధానాల ప్రచురణల్లో– ఆనాటి సామాజికులెందరో వారిని ప్రశంసిస్తూ ఆశువుగా, అలవోకగా చెప్పిన పద్యాలు చదువుతున్నప్పుడు దిగ్భ్రమ కలుగుతుంది. అవధానుల స్థాయిలో చెప్పగలిగే వారి ఉద్దతి మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది.

ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పుడిప్పుడు తెలుగు భాషకే ఆదరణ,అభ్యాసం తగ్గిపోతోంది. ఇప్పటి అవధానాల రాణింపుకి ఎక్కువ కారణం– ఆ అవధానాల "వాసి" పట్ల అవగాహన కాక, వారి "ప్రతిభ" సామాజికుల్ని అబ్బురపరచడం.

ఒకాయన కొండమీదనుంచి బంగీజంప్ చేశాడు. ఆశ్వర్యకరం. మరొకాయన 600 కిలోల బరువు ఎత్తాడు. అనూహ్యం. ఇంకొకాయన 12 సెకెన్లలో 200 మీటర్లు పరిగెత్తాడు. అద్భుతం. మరొకాయన– ఆలోచన చెప్పీ చెప్పగానే– అలవోకగా పద్యం చెప్పాడు. అది ఆ సద్యస్ఫూర్తి కలిగించే నివ్వెరపాటు. కాగా, మేధస్సుకి సంబంధించిన ఈ క్రీడ– ఎంతో కొంత మేధావులకు ఆటవిడుపు. మిగతావారికి కితకితలు పెట్టే literary exercise. కూర్చుని, పరిశ్రమించి, మదనపడి, మెరుగులు దిద్ది– రాసే రచన సంగతి వేరు. విశ్వనాధ రామాయణ కల్పవృక్షం వ్రాయడానికి 30 సంవత్సరాలు పట్టింది. ప్రతీక్షణం కూర్చుని రాశారని కాదు. ఆలోచననీ, మేధస్సునీ, మౌలిక ప్రతిభనీ సానబెట్టిన ప్రక్రియ అది.




ఈ క్రీడని దృష్టిలో పెట్టుకునే మరో క్రీడకి వస్తాను. క్రికెట్. నేను 1963లో రేడియోలో చేరేనాటికి క్రికెట్ అంటే తెలీదు. కాని ఫతే మైదాన్ లో గారీ సోబర్స్ జట్టు(ఆ జట్టులో అందరిలోకీ చిన్నవాడు– ఆనాడు క్లైవ్ లాయడ్) పటౌడీ జట్టుతో ఆడుతున్నప్పుడు నేను కామెంటరీ బాక్స్ లో వున్నాను. నారాయణ స్వామి అనే ఓ పోలీసాఫీసరు కామెంటరీ చెప్పిన గుర్తు. ఏళ్ళ తర్వాత మా అబ్బాయి 11 ఏటినుంచీ చెన్నై చేపాక్ గ్రౌండుకి వెళ్ళడం ప్రారంభించాక ఆట మీద ఆసక్తి పెరిగి, పిచ్చి ముదిరింది. గవాస్కర్, చేతన్ చౌహాన్ లతో పార్టీలో గడిపాను. లండన్ లో వెంకటపతిరాజుకోసం హొటల్ కి మా అబ్బాయితో వెళ్ళిఅజయ్ జడేజాని, సంజయ్ మంజ్రేకర్ నీ కలిశాను. సౌరవ్ గంగూళీ, రాహుల్ ద్రావిడ్ ల మొదటి మాచ్ ని లండన్ లార్డ్స్ లో కూర్చొని చూశాను. రాత్రికి రాత్రి వెంకటపతిరాజుని నార్త్ వుడ్ తీసుకువచ్చి విందు చేసుకున్న సందర్భం గుర్తుంది. తర్వాత నేను హైదరాబాదులో ఉండగా మా యింటికి వచ్చాడు.

ఈ 30 సంవత్సరాలలో వివ్ రిచర్డ్స్, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, గార్డెన్ గ్రీనిడ్జ్, డెస్మండ్ హేన్స్, బ్రియాన్ లారా, మురళీధరన్, సచిన్ తెండూల్కర్ వంటి ఎందరో గొప్ప క్రీడాకారులు తమ నైపుణ్యంతో ఈ క్రీడకి ఓ ఉద్ధతినీ, చరిత్రనీ సృష్టించడం చూశాం. అయిదు రోజుల టెస్ట్ మాచ్ వారి ఉద్ధతికీ, నైపుణ్యానికీ మెరుగులు దిద్దే వేదిక. ఎన్నో మరుపురాని అనుభూతులు! ఎన్నో మరిచిపోలేని మాచ్ లు..

తరువాత కెర్రీ పాకర్ ధర్మమాంటూ 50 ఓవర్ల కుదింపు ఆట నిలదొక్కుకుంది. ఆటలో సుఖం, చూసేవాడి ఆనందంలో క్లుప్తత పెరిగి– ప్రపంచ కప్పు స్థాయికి ఎదిగి– గొప్ప క్రీడాకారుల ఆట– ప్రతిభకి కాక, ప్రదర్శనకి పరిమితమయింది. అయితే ఇందులోనూ రాణింపు ఉంది. సామర్ధ్యం ఉంది. దక్షత ఉంది.

ఆ మధ్య సింగపూర్ లో 20 ఓవర్ల క్రికెట్ ప్రారంభమయింది. మొదట విని, చూసి మరీ కుర్ర తరహాగా, ఆకతాయితనంగా ఉన్నదనుకొని నవ్వుకున్నాను. ఇది ఆటలో అవధానం. ఇక్కడ ప్రతిభకి కాస్త స్థానమున్నా సద్యస్ఫూర్తికీ, అవధానంలాగానే reflexes కీ ప్రథమ స్థానం. 140 కిలోమీటర్ల వేగంతో వచ్చే బంతి 22 గజాలు ప్రయాణం చేసి సెకెనులో చిన్న వ్యవధిలో బాట్ కి చేరుతుంది. దక్షిణాఫ్రికా ఆటగాడు బారీ రిచర్డ్స్ మెదడు ఈ వ్యవధిలోనే అయిదు రకాలయిన షాట్ లను ఊహిస్తుందట!

ఏమయినా ఆటలో నైపుణ్యానికి రెండో స్థానం దక్కి ఆడడంలో చాకచక్యానికి మొదటి స్థానందక్కే"ప్రదర్శన"ఇప్పటి ఐపిఎల్. ఇందులో సినీతారల గ్లామర్, చీర్ లీడర్స్ అనే ఆడపిల్లల అర్ధనగ్నపు గెంతులు, 1700 కోట్ల డబ్బు, కోట్ల రూపాయల జూదం, కొన్ని వందల గంటల టీవీ ప్రసారాలు– అన్నిటికీ మించి కొన్ని కోట్లమంది కోట్ల విలువైన man hoursని ఒక వినోదానికి వెచ్చించే వ్యాపారంగా స్థిరపడింది.

నానాటికీ మోజు పెరుగుతున్న– మరో విధంగా –మోజు పెంచుతున్న ఈ ఆటలో– ఈ సంవత్సరం ఐపిఎల్ నే ఉదాహరణగా తీసుకుంటే– సగం నడిచిన ఈ కసరత్తులో– ఆనాటికి అద్దుపడి నెగ్గుకొచ్చిన "సైంధవు"లే (మనీష్ తివారీ, సౌరభ్ తివారీ, రాబిన్ ఊతప్ప– వీళ్ళందరూ ఐసిసికి భారత్ జట్టుకి ఎంపిక కాలేదు!, డేవిడ్ వార్నర్) ఎక్కువగా కనిపిస్తున్నారు కాని–ధోని, రాహుల్ ద్రావిడ్, క్రిస్ గేల్, మాథ్యూ హేడెన్,




హర్షల్ గిబ్స్, కైరాన్ పొలార్డ్ (ఈ వేలంలో అందరికంటే ఎక్కువ సొమ్ము మూటకట్టుకున్న యోధుడు), సంగక్కార, మహిలా జయవర్ధనే, యువరాజ్ – వీరెవరూ ఇంకా రాణించలేదు. రాణించే ఆస్కారం కేవలం వారి ప్రతిభ మీదకాక, ఆనాటి అవకాశం మీద ఆధారపడివుంది.

వ్యాపారంలో ప్రతిభ కన్న రాణింపుకే పెద్ద పీట. నమ్మించడం కన్న అమ్మించడం ముఖ్యావసరం. ఐపిఎల్ సర్వాంగ సుందరంగా అన్ని హంగులూ కూడగట్టుకున్న సమగ్రమైన వ్యాపారం. ఇందులో డాన్ బ్రాడ్ మెన్ లూ, సచిన్ తెందూల్కర్ లూ తయారుకారు. వినియోగపడతారు. సమెధలవుతారు. బాగా డబ్బు సంపాదించుకుంటారు. సైంధవులు రాణిస్తారు. అందరూ కలిసి సమష్టిగా వ్యాపారం చేస్తారు. ప్రపంచంలో కొన్ని కోట్ల man hours మానవ శక్తి కేవలం ఆటకి ఖర్చవుతుంది.

క్రికెట్ అంటే తెలియని వాళ్ళు కూడా ఈ రోజుల్లో దీపావళి బాణాసంచాని వెలిగించి ఆనందించినట్టుగా గాలిలోకి ఎగిరే బంతుల్ని చూసి, మురిసి చప్పట్లు కొట్టి ఆనందించడం ఈ రోజుల్లో ఫాషన్. "ఇవాళయినా సిమ్మండ్స్ నాలుగు బాదులు బాదుతాడంటావా?" అని మాట్లాడుకోవడం క్లబ్బు మర్యాద. వెరసి– బారులో బంతాటకి పెద్ద తెరలు వెలిశాయి. ఉత్తర హిందూదేశంలో సినీమా కాంప్లెక్సుల్లో సినీమాలు  ఆపేసి క్రికెట్ ని టిక్కెట్లు పెట్టి చూపిస్తున్నారు. వెర్రి తలకెక్కింది, ఇంక రోకలి చుట్టుకోవడమే ఆలశ్యం.

మనకి ప్రస్థుతం రామాయణ కల్పవృక్షం అక్కరలేదు. అర్జంటు కవిత్వం చాలు. విశ్వనాధ అక్కరలేదు. పెంటపాడు బైరాగి చాలు.

ఈ మాట అవధానం పట్లనో, క్రికెట్ ఆట పట్లనో తక్కువ చేసి మాట్లాడడం ఉద్దేశం కాదు.

సుబ్రహ్మణ్య శాస్త్రిగారి మాటని క్రికెట్ వ్యాపారాన్ని వివరించడానికి కేవలం ఎరువు తెచ్చుకుంటున్నాను. నిజానికి నాకెందరో సహృదయులైన అవధాన మిత్రులున్నారు. వారంతా ఈ క్రీడని సాగిస్తూనే తమ దక్షతనీ,కవితా వైభవాన్నీ చాటుతున్న సాహితీపరులు, సరస్వతీ పుత్రులు.

ఒక పక్క అవధానాలు చేస్తూనే చక్కటి కావ్యాలు వ్రాస్తున్నారు. అవధాన ప్రయోజనం సాహిత్యం మీద జన బాహుళ్యానికి అభిరుచిని కలిగించడం. ఇంకా అసలైన రుచులు కావాలంటే కావ్యాలని చదువుకోవాలి. ప్రతి కళ లోను ఇలాంటి తాత్కాలికం, శాశ్వతం అయిన విభాగాలు ఉంటాయి. అయితే క్రికెట్ విషయంలో తాత్కాలికమే శాశ్వతమైపోయే ఛాయలు కనిపిస్తున్నాయి.

*(ఏప్రిల్ 05,* 2010)


అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (April 12, 2010) Bharago భరాగో అనే ఉద్యమం

1968లో నేను విజయవాడ ఆలిండియా రేడియోకి బదిలీ మీద వచ్చేనాటికి పురాణంగారికి సహాయకులుగా భరాగో "ఆంధ్రజ్యోతి" వారపత్రికలో చేరారు.

"మీ చేసిన సాహితీ వ్యవసాయం చూసి మీరెంత పెద్దవారోననుకున్నాను" అన్నారు నన్ను చూసి.

"మీ కథలు చదివి మీరెంత చిన్నవారోననుకున్నాను" అన్నాను నేను. అలా ప్రారంభమయిన మా స్నేహం, ఆత్మీయమయి మొన్నటిదాకా సాగింది. ఆ రోజుల్లోనే నేను రాసిన "వెన్నెల కాటేసింది" నవలకి తన ముత్యాలలాంటి తన చేతిరాతతో ముస్తాబు చేసి, బంగీ కట్టి ఎమ్.ఎన్.రావు(ఎమెస్కో)కి పంపేదాకా పూనుకున్నది భరాగోయే. ఈ పనిని ఒక ఉదాత్తమయిన సేవగా చివరిదాకా నడిపిన ఓ ఉద్యమం భమిడిపాటి రామగోపాలం.



Illustraion: Sankara Narayana

ఆయన శరీరానికున్నన్ని సమస్యలు ఎవరూ ఊహించలేనివి. వేళ్ళు కదలవు. కాళ్ళు కదలవు. శరీరం కదలదు. గుండె చెప్పినమాట వినదు. ఇంకా ఎన్నెన్నో సమస్యలు. వాటిలో ఏ ఒక్కటి ఉన్నా నాలాంటి వాళ్ళకి బుర్ర పనిచేయదు. కాని– మనస్సుని, మెదడుని తన చెప్పుచేతల్లో

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పొల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పెట్టుకుని, సహకరించని అన్ని అవయవాలతో రాజీపడి,లొంగదీసుకుని పోరాటం సాగించిన యోధుడు భరాగో. ఒక్క మెదడు పాదరసంలాగ పనిచేస్తూంటే– పని చెయ్యనిస్తే– ఎన్ని రుగ్మతలనయినా జయించవచ్చని నిరూపించి చూపిన వ్యక్తి ఆయన. ఒక్కగానొక్క కూతురు కుటుంబంతో యాత్రకి వెళ్తూండగా దేవుడులాంటి అల్లుడు ఆక్సిడెంటులో పోయాడు. చేతిలో కొడుకు –భరాగో మనుమడు– పోయాడు.అలా మంచం మీద కూర్చునే ఆమె జీవితాన్ని తన శక్తి మేరకి సవరించి తీర్చిదిద్దాడు.

మా అమ్మ పోయినప్పుడు ఆయన గొంతులో దుఃఖాన్ని చూశాను.వచ్చి ఓదార్చాడు. ఆయన భార్య వెళ్ళిపోయినప్పుడు గొంతు వణికింది. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తికావలసిన పాఠం.ఒక అద్భుతమైన resilience తో ఎన్నో గొప్ప పనులు చేశాడు.తనకు నచ్చిన ఎందరో రచయితలు, గాయనీమణుల ప్రత్యేక సంచికలను రూపొందించి ప్రచురించాడు. అందులో కొత్తపల్లి వీరభద్రరావు, రావిశాస్త్రివారితో పాటు నా షష్టిపూర్తి సత్కార్య సంచిక కూడా వుంది. ఆ ఫొటోలు, ఆ వ్యాసాల సేకరణ, ఆ పేజీల కూర్పూ, పునరుక్తిని పరిష్కరించడం అనితరసాధ్యం. నా నవల "సాయంకాల మైంది"ప్రచురించే మేస్త్రీ పని చేశారు.నా "ప్రొఫైల్" వేయించి ఇచ్చారు. నా "ఆత్మకథ" ని ఎన్నో సార్లు చదివి, శీర్షిక దగ్గర్నుంచి, అక్షర స్కాలిత్యాల దాకా పరిష్కరించారు.

విశాఖపట్నం వెళ్తే– పని వున్నా లేకపోయినా ఆయన దగ్గరికి ఒకటి రెండుసార్లయినా వెళ్ళకపోతే తోచదు.నాకే కాదు– తెలుగు దేశంలో వున్న ఎందరో సాహితీబంధువులకి ఆయన యిల్లు ఒక యాత్రాస్థలం. అందరి అభిమానాన్ని, ఆదరాన్ని, గౌరవాన్ని, స్నేహాన్నీ పొందిన సంపన్నుడు.

ఒకరోజు డబ్బు విషయంలో మరీ కూడ బలుకుతున్నాడని నిష్టూరంగా మాట్లాడితే "నాకు డబ్బంటే భయమయ్యా .ఏమయినా ఇవ్వగలను. డబ్బు మాత్రం ఇవ్వలేను" అన్నాడు. అల్పసంతోషి. ఆయన్ని వ్యక్తిగా మెప్పించడం సులువు. రచయితగా ఒప్పించడం చాలా కష్టం. తన తూకపురాళ్ళతోనే రచనల్ని బేరీజు వేసుకుని రావిశాస్త్రి దగ్గర్నుంచి, సైగల్ దగ్గర్నుంచి, పాలువాయి భానుమతిదాకా– మనస్సులో నిలుపుకుంటాడు. భానుమతి, పి.సుశీల లకి వేసిన ప్రత్యేక సంచికలు వారి పట్ల ఆయన అభిమానానికి ప్రతీకలు. సుశీల పుస్తకాన్ని వేస్తూ "మనవూరి అమ్మాయికదా? మనం చెయ్యకపోతే ఎవరు చేస్తారు?" అన్నాడు నాతో. ఆయన "నూటపదహార్లు" తెలుగు సినీసంగీతానికి వెయ్యినూటపదహార్ల కట్నం. ఏ ఎం.ఫిల్ పట్టాకో ఏ కమిటెడ్ విద్యార్థో చెయ్యవలసిన పరిశోధన. కాని ఆయన సినీ సంగీతానికి కమిటెడ్ అభిమాని. అందుకని రెండు సార్లు కృషి చేసి తన రుణం తీర్చుకున్నాడు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఎప్పుడు ఫోన్ చేసినా నామొదటి ప్రశ్న:"ఎలా వున్నారు?"

ఆయన పడికట్టు సమాధానం:"బాగులేనయ్యా"

ఆ మాట కేవలం అంతవరకే. ఆయన ధారణ అపూర్వం. మంచం మీద కూర్చునే ఖంగుమనే కంఠంతో తన అసిస్టెంటుకి చెప్తాడు: "ఆ రెండో వరుసలో కిందనుంచి ఎర్రట్ట వున్న మూడో బైండు తియ్యి. అందులో 121 పేజీలో "మనుషులు" అనదానికి బదులు "మదుషులు "అని పడింది చూడు అంటారు. పక్కగదిలో ఏ బుట్టలో ఏ పుస్తకం వుందో ఈ గదిలో మంచం మీద కూర్చుని చెప్తారు.

నన్నామధ్య ఎవరో నా రచన "సెక్సీ కథ"కి టీవీ రూపకం రాయమని ఫోన్ చేసారు. అలాంటి కథ నేను రాసిన విషయమే మరిచిపోయాను. మా తమ్ముడు భరాగోకి ఫోన్ చేస్తే "మీ అన్నయ్య వదిలిపోయిన బుట్టలో వుందయ్యా" అన్నారట. వెళ్తే నా "కదంబం" స్క్రిప్టుల డబ్బాలోంచి తీసియిచ్చారు.

ఆయన సెన్సాఫ్ హ్యూమర్ అనన్య సాధ్యం. ఈ మధ్య రెండు నెలలు మంచం పట్టారు. జ్వరం ఎంతకూ తగ్గలేదు. గెడ్డం పెరిగింది. తెల్లటి బుల్లిగెడ్డం. "గెడ్డం పెంచారేమిటి?" అన్నాడట మా తమ్ముడు.

"మొన్న కలలో చంద్రబాబు నాయుడు కనిపించాడయ్యా. అలా గెడ్డం పెంచాలనిపించింది" అన్నారట.

ఇలాంటి వ్యక్తి మీదకి మృత్యువు దూకడానికి ఎన్ని గుండెలు!

ఆయన దగ్గర పని చేసిన అమ్మాయికి డబ్బు ఖర్చుచెసి పెళ్ళి చేసి, సారెపెట్టి కాపురం పెట్టించాడు. Underdog ని వెనకేసుకురావడంలో ఆయనకి ఆయనేసాటి.

ఆ మధ్య అపరకర్మల మీద ఎవరో పుస్తకం రాస్తే దాన్ని పరిష్కరించి ఇచ్చాడు. ఉత్తరాంధ్రలోని బ్రాహ్మణాగ్రహారాలు అనే పేరిట ఆ ప్రాంతాల్లో పనిచేసిన ఓ పోలీసాయన సయ్యద్ మీర్ మహమ్మద్ రాస్తే దానికి సహకారం చేసి పరిష్కరించి ప్రచురించారు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆచంట జానకిరామ్ "సాగుతున్న యాత్ర", "నా స్మృతిపథంలో" మళ్ళీ ప్రచురించి ఈ తరానికి ఉపకారం చేశారు. అంగర వెంకట కృష్ణారావుగారి "విరామం" నవలను పునర్ముద్రించి వారి కుటుంబానికి అందజేశారు. మిత్రుడు జ్యేష్ఠ పేరిట ఆయన చేసిన సభలు, ప్రచురించిన పుస్తకాలు, చేసిన ఉపకారాలు ఎన్నో.

తెలుగు సాహితీ ప్రపంచంలో ఆయన చాలామందికి పెద్దదిక్కు. ఓ పెద్ద సంస్థ ఈ మధ్య ఒక మాసపత్రికని ప్రారంభించనున్నారని చెప్తే నాకు ఎన్నో సలహాలను ఇచ్చారు. "భరాగో పేజీ" అంటూ ఒక పేజీని కేవలం హాస్యం కోసం కేటాయిస్తానన్నాను. మొన్నకూడా ఆ పేజీగురించి ఆయనతో ప్రస్తావించి ప్లేన్ ఎక్కాను. ఇప్పుడా పేజీ ఉండే అవకాశం లేదు. పాఠకులు ఎన్ని నవ్వుల్ని నష్టపోయారో!

దుఃఖం నా జీవితంలో "గ్రేడ్"ల తేడాయేకాని పరిచయం లేనిసరుకు కాదు. భరాగో లేరని తెలిసి ఫోన్ లో వారబ్బాయిని పలకరిస్తూంటే మాటల మధ్య దుఃఖం తొసుకొచ్చింది.

భరాగో అనే రచయితగురించి– నవ్వించే రచయిత గురించి, సరదా రచయిత గురించి, వంటొచ్చిన మొగాడి గురించి, "తడిసి మోపెడు" రచనలు చేసి కేంద్ర సాహిత్య అకాడమీని మెప్పించిన మొనగాడి గురించి నేనింతవరకూ ఏమీ రాయలేదు. కారణం– రాయనవసరం లేదని. ఇవన్నీ రేపయినా ఆయన పుస్తకాలు చెప్పగలవు.

కాని జీవితాన్ని ఎదిరించి, బెల్లించి, శాసించి, కష్టానికీ, నష్టానికీ లొంగక– తన షరతులమీదే జీవికని నడిపించి– హఠాత్తుగా, ఠీవిగా, గర్వంగా వెళ్ళిపోయిన ఓ "ఉద్యమం" గురించి రేపట్నుంచీ ఎవరూ చెప్పలేరు. ఆయన్నీ, ఆయన జీవికనీ చూడలేరు కనుక.

భరాగో ఒక వ్యవస్థ. సంవత్సరాల రాపిడితో అలసిపోయిన, అనారోగ్యం వత్తిడిలో వొడిలిపోయిన, మనస్తాపాల మనస్సులో సడిలిపోయిన ఓ నిస్సహాయపు శరీరాన్నిమభ్యపెట్టి, నిప్పురవ్వలాగ పూరించిన ఏకైక యోధుడు భరాగో. ఆయన గుప్పెడు ప్రాణం ఆయన్ని మోసం చేసి తప్పింకుపోయివుంటుంది. తెలిస్తే లొంగేవాడు కాదు.

*(ఏప్రిల్ 12,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (April 19,2010) A Good Cinema Story మాంచి సినిమా కథ

లాభసాటి అయిన స్క్రీన్ ప్లేకి మూల సూత్రం– ఎప్పటికప్పుడు ప్రేక్షకుల్ని మభ్యపెట్టడం, మోసం చేయడం. తలుపు తీసుకుని హీరోయిన్ వస్తుందని ఆశిస్తాడా? ఎలుగుబంటి వస్తుంది. ఇద్దరికీ పెళ్ళి అయిపోయిందని ఊపిరి పీలుస్తాడా? ఓబులేసు వస్తాడు. ఇది సర్వకాల సర్వావస్థల్లోనూ చెల్లే పడికట్టురాయి.

ఇప్పుడు అసలు కథ. జామపండులాగ పిటపిటలాడే ఆడపిల్ల. పేరు సానియా మీర్జా. వొంట్లో అన్నిభాగాలూ ఎగిరిపడేటట్టుగా, తొడలు కనిపించే చిన్న నిక్కరుతో టెన్నిస్ ఆట ఆడే సౌందర్యరాశి. ఆమె ఆటకంటే ఆమెనే ప్రపంచం అబ్బురపాటుతో చూసి ఆనందించింది. ఇలాంటి సౌందర్యరాశులు ఎక్కువగా టెన్నిస్ లోనే కనిపిస్తారు.ఆ ఆకర్షణ పొట్టి నిక్కర్లలో, బిగించిన బ్లౌజుల్లో ఉందేమో. అలనాడు అన్నా కోర్నికోవా అనే గుంట ఇలాగే చాలామంది మతులు చెడగొట్టింది. తరవాత్తరవాత– ఆటకంటే వొళ్ళు రాణిస్తోందని కనిపెట్టి– మోడలయి వొంటినే నమ్ముకుంది. ఏమాటకామాటే చెప్పుకోవాలి– నేటి మారియా షారాపోవా –గిరీశం భాషలో చెప్పాలంటే–మన సానియా కాలిగోటికి సరిపోదు.

ఏతావాతా, డబుల్స్ గేమ్ లో ప్రతీ బంతికీ తన సహ ఆటగాడితో భుజాలు గుద్దుకున్నప్పుడల్లా ప్రేక్షకుల గుండె ఝుళ్ళుమనేది. ఆట చివర ఒకరినొకరు కరుచుకున్నప్పుడల్లా ప్రేక్షకులు తామే ఆ కౌగిట్లో ఉన్నట్లు మురిసిపోయేవారు. ప్రతీ బంతికీ అలా "కరుచుకోవచ్చు" కదా అని కొందరు మనస్సుల్లో భావించకపోలేదు.

అలా బొత్తిగా బట్టల్లేకుండా ముస్లిం ఆడపిల్ల ఆడకూడదని ముస్లిం మతగురువులు కళ్ళురిమారు. ఏం చెయ్యాలని వారి ఉద్దేశం? ఒక నల్ల బురఖా తొడుక్కుని ఆడాలనా? అంతకంటే టీవీలకు ఒక బురఖాని తొడిగితే సరిపోతుందికదా? ఎందుకనో తర్వాత మతగురువులు ఆ విషయాన్ని పట్టించుకోలేదు. వారూ ఆ దృశ్యాల రుచి మరిగారేమో మనకు తెలియదు.

ఇది స్క్రీన్ ప్లేలో తొలి రీళ్ళు.

ఇప్పుడు పిల్లకి పెళ్ళీడు వచ్చింది. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ కథలోలాగ బుగ్గలు డొక్కుపోయి, సానియా పినతండ్రిలాగ కనిపించే మహమ్మద్ షొరాబ్ మీర్జా తో పెళ్ళి అన్నారు. సావిత్రికి ప్రియుడుగా అక్కినేని రాణిస్తాడుగాని రేలంగి రాణిస్తాడా?– (అది మాయాబజార్" లాగ రసాబాస




అయితేతప్ప? )ప్రపంచం చాలా భాధపడిపోయింది. వాళ్ళకి నిక్కా జరిగిపోయింది. ఇక సానియా ఎల్లకాలం పడకగదుల్లో కంటే టెన్నిస్ కోర్టుల్లోనే గడుపుతుందని అంతా భావించారు.

ముందే చెప్పిన స్క్రీన్ ప్లే "మెలిక" మరిచిపోకండి.ఉన్నట్టుండి ఇద్దరూ విడిపోవడానికి అంగీకరించారన్నారు. అదేమిటి? ఒకరికొకరు జోడీ కాదని ఇద్దరూ భావించారట.మరి ముందెందుకు భావించలేదు? కథలో అదే "మెలిక".

ఇప్పుడు హీరో కథ. ఆయన షోయబ్ మాలిక్. భారత దేశానికి శత్రుదేశంలో పేరొందిన క్రికెట్ ఆటగాడు.ఆటలో ఓడిపోయినందుకు– ప్రపంచంలో వున్న ముస్లింమతస్థులందరికీ క్షమాపణ చెప్పిన పరమ భక్తుడు. దైవచింతనలో పండిముదిరినవాడు. ఆయన జెడ్డాలో ఇద్దరు అమ్మాయిల్ని చూశాడు. ఒకమ్మాయిపేరు మహా. మహా అందంగా వుంది. మరో అమ్మాయి పేరు ఆయేషా. మహా లావుగా వుంది. మహాని వెంటనే ప్రేమించాడు..తీరా ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళాక మహాతో కంప్యూటర్ ప్రేమని కొనసాగించాడు. మహా గొంతునీ, మహా ప్రేమలేఖల్నీ, మహా ఫొటోనీ ప్రేమించాడు. కలలుగన్నాడు. తనివితీరక ఆమెని కలుసుకోవాలని హైదరాబాదు వస్తే ఆమె ఊళ్ళో లేనని చెప్పించింది. ఎందుకు? ఇదీ సినీమాలో పెద్ద మలుపు. జెడ్డాలో చూసిన "మహా" నిజానికి పరోక్షంగా అతనితో ప్రేమాయనాన్ని నిర్వహించిన ఆయేషా కావడం. ఇది ఫక్తు నా "దేవుడు చేసిన పెళ్ళి"లో మెలిక!

సినీమాలో అటుపక్క కథనీ చూపించాలి కనుక వొళ్ళున్న ఆయేషా షోయబ్ మీద మనస్సు పారేసుకుంది. ఇప్పుడు మెలిక ఏమిటంటే షోయబ్ సాహెబ్ గారు మహాని పెళ్ళాడుతున్నాననుకుంటూ ఫోన్ లో ఆయేషాని పెళ్ళాడేశాడు. అదెలా అని ఆశ్చర్యపడనక్కరలేదు. అలాంటి పెళ్ళిళ్ళు సంప్రదాయంలో సాధ్యమట! పోస్టులో వచ్చిన ఖరారు పత్రం మీద సంతకం చేశాడట. మరి ఇద్దరూ కలిసిన ఫొటోలు? ఆమెకి కడుపయి, అబార్షన్ అయిన కథ? ఇది టెలిఫోన్ లో సాధ్యం కాదే!– ఇవన్నీ ఫ్లాష్ బాక్ లో చెప్పాల్సిన కథలు.

ఇప్పుడు షోయబ్ మాలిక్ సానియా మీర్జా ప్రేమలో పడ్డారు. ఇది గుమ్ నామ్ సినీమా. ఇద్దరూ రెండురకాల పెళ్ళిళ్ళను దాటి వచ్చారు. రెండు గొప్ప క్రీడల ప్రతినిధులు– రెండు శత్రుదేశాల వారు.



శివసేన ఇందుకు ససేమిరా ఒప్పుకోలేదు. ఎవరయినా ఇండియా సాయిబుగారిని పెళ్ళి చేసుకోమని హితవు చెప్పింది. అయినా సానియా వినలేదు. ఇప్పుడేం జరుగుతుంది? అసలు పెళ్ళి జరుగుతుందా లేదా? బాల ధాకరే, రాజ ధాకరేలు త్రిశూలాలు పట్టుకుని రంగంలో దిగుతారా? అంతా సస్పెన్స్. ఇంటర్వెల్ కి ఇది మంచి తరుణం.

మరమరాలు తిని, కాఫీ తాగి మళ్ళీ మనం థియేటర్ లోకి వచ్చి కూచున్నాక– రెండు కొత్త పాత్రలు రంగంలోకి దిగాయి. వారు ఆయేషా తల్లిదండ్రులు–మహమ్మద్ అహమ్మద్ సిద్దికీ,ఫరిస్తా సిద్దికీ. మా అమ్మాయికి షోయబ్ తో పెళ్ళయిపోయింది బాబోయ్ అన్నారు వారు. ఆయేషా తల్లి నోరున్న మనిషి. ఆవిడ ఇద్దరితోనే మాట్లాడింది–అడిగినవాడితో, అడగనివాడితో. టీవీ ఛానళ్ళు పండగ చేసుకున్నాయి. పొరుగింటి పుల్లకూరని అమ్ముకునే చవకబారు దుకాణాలు టీవీ ఛానళ్ళు.ఈ గొడవలో ఆయేషా ఎక్కడ? ఆవిడ ఎవరికీ కనిపించదు. ఫోనుల్లో వినిపిస్తూంటుంది. ఎందుకని? ఆవిడ లావుగా ఉన్నానని సిగ్గుట. అంత ఆత్మజ్ఞానం ఉన్న మనిషి షోయబ్ ని ఎలా ప్రేమించింది? కనిపిస్తేకదా అడగడానికి? ఇంతకీ తాను పొరపాటుపడి ప్రేమించిన ఆ మహా ఎవరు? ఎలావుంటుంది? ఇప్పుడెక్కడ వుంది? ఎవరికీ తెలీదు.

ఇంతకీ ఆయేషా తల్లిదండ్రులు కోరేదేమిటి? మాకు డబ్బొద్దు. ఈ పెళ్ళీ వద్దు.షోయబ్ మాలిక్ మా అమ్మాయిని పెళ్ళాడాదని ఒప్పుకుని విడాకులిస్తే మా అమ్మాయి జీవితాంతం గౌరవంగా, మనశ్శాంతితో జీవిస్తుంది. అదేమిటి? జెడ్డాలో పరిచయం పెరిగి, టెలిఫోన్ లో పెళ్ళయి, కడుపయిన అమ్మాయి ఎంత చెడ్డా మాలిక్ సాహెబ్ గారి పెళ్ళామేకదా? కాపరం చెయ్యాలని ఎందుకనుకోదు? కాని ఆయేషా కనిపించేపిల్ల కాదు. వినిపించేపిల్ల.

షోయబ్ దైవభక్తుడు. మతం అంటే క్రికెట్ అంత ప్రాణం.అబద్ధం చెప్పడు. తను ఆయేషాని చూడలేదన్నాడు. ఆవిడెవరో తనకు తెలీదన్నాడు. అది పిల్ల పేరో, పిల్లి పేరో తెలీదన్నాడు. ఇవన్నీ లోకం నమ్మింది. అందుకే సంభాషణలు చెయ్యితిరిగిన రచయితచేత రాయించుకోవాలి. అడ్డమయిన రచయితా రాస్తే షోయబ్ మాలిక్ పత్రికా సమావేశాల్లాగ వుంటాయి.

ఆయేషా తల్లిదండ్రులు కేసులు పెట్టారు. పోలీసులు రంగంలోకి దిగారు. షోయబ్ గారి పాస్ పోర్ట్ లాక్కొన్నారు. ఏ క్షణాన్నయినా అరెస్ట్ కావచ్చునన్న కథనాలు బయలుదేరాయి. ఇప్పుడు షోయబ్ గారి బావమరిది రంగంలోకి దిగాడు. మా వాడు పెళ్ళి కాగితాలమీద సంతకం

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

చేయడమే పీకల మీదకి వచ్చిందని పబ్లిగ్గా వాపోయాడు. ఇద్దరిలో ఎవరు నిజం చెప్తున్నారు? సంతకం పెట్టలేదని షోయబ్. పెట్టి పప్పులో కాలేశాడని బావమర్ది. ఈలోగా రెండో పెళ్ళి(?) ముహూర్తం దగ్గర పడుతోంది.

అప్పుడు రెండు వర్గాల పెద్దలు కలిశారు. ఇప్పుడు కథలో మరో అసలు మెలిక. తను ఆయేషాను పెళ్ళి చేసుకొన్నట్టు ఒప్పేసుకున్నాడు షోయబ్. అయ్యో మతాన్ని నమ్మిన భక్తుడా? నీకిది తగునా? ఆయేషాకు విడాకులివ్వడానికి అంగీకరించాడు. ఆయేషా తల్లి ఆనందించి, నాకూ, నా కూతురుకీ ఇప్పుడు మనశ్శాంతి దక్కిందని వెలుగురాసిన గొంతుతో చెప్పి రంగంలోంచి నిష్క్రమించింది. అయితే మొదటి మూడు రీళ్ళలో ప్రేమ, కడుపు అన్నీ నిజమేనన్నమాట! ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు. ఈ దశలో "నిజం'కు పెద్ద విలువలేదు. పబ్బం గడవాలి. విడాకులమీద హడావుడి సంతకాలు జరిగాయి. ఇక్కడ మరో చిన్న యాంటీ క్లైమాక్స్. విడాకుల పత్రం చెల్లదని మత గురువులు ఘోషించారు. ఏం? షోయబ్ తండ్రి పేరు మాలిక్ ఫకీర్ హుస్సేన్ అని వుండాలి. కాని మాలిక్ సలీమ్ హుస్సేన్ అని ఉంది. ఇదేమిటి? షోయబ్ గారే తన తండ్రిపేరే అబద్ధం చెప్పారా? రెండో అబద్ధాన్ని ముస్లిం పెద్దలు సరిపెట్టుకుంటారు.

ఇప్పుడు క్లైమాక్స్ మెలిక. విడాకులు, కడుపులు,అబద్ధాలు, నామ దోషాలు- అన్నీ అలావుండగా పెళ్ళికాకుండా మాలిక్, సానియాలు కలిసి తిరగడం మత విరుద్ధమని హైదరాబాదు సున్నీ ఉలేమా బోర్డ్ ఒక ఫత్వా జారీ చేసింది. వారేయే దేశాల్లో ఎక్కడెక్కడ తిరిగారో ఎవరికి తెలుసు?

ఇక ఆఖరి మెలిక. ఇది సినీమా అని తమరు మరిచిపోకూడదు. ఏప్రిల్ 15 న పెళ్ళి. ఏర్పాట్లు ముమ్మరంగా జరిగిపోతున్నాయి. కాబోయే భార్యాభర్తలు షాపులకు కాకుల్లాగ తిరుగుతున్నారు. ఈలోగా ఈ ఫత్వా. ఇప్పుడేంజరుగుతుంది? అదీ సస్పెన్స్. న్యాయంగా 15న పెళ్ళి జరగాలి. కాని గప్ చుప్ గా 12 న వందమంది సమక్షంలో మూడురోజుల ముందుగా శత్రుదేశాల క్రీడాకారులిద్దరూ పెళ్ళిచేసేసుకున్నారు.

"తాంబూలాలిచ్చేశాను. తన్నుకు చావండి" అని అగ్నిహోత్రావధాన్లు అన్నట్టు తమధోరణిలో ముల్లాలకు, యావత్ ప్రపంచానికీ "తన్నుకుచావమని" బుద్ధి చెప్పారు.

ఇప్పుడు- శుభం కార్డు.

<u>*(ఏప్రిల్ 19,* 2010)</u>





అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (April 26, 2010) Bharata Ratna భారత రత్న


అందరిమాటా ఏమోగానీ– నేను మాత్రం ఈ సంవత్సరం లలిత మోడీకి భారతరత్న గౌరవం లభిస్తుందని ఆశించాను. లభించనందుకు నిరుత్సాహ పడ్డాను.అడ్డమయిన వాళ్ళకీ అన్నీ పంచుతూండగా లలిత మోడీకి కనీసం పద్మవిభూషణ్ యివ్వవలసింది.

ప్రపంచమంతటా యిన్ని కోట్లమంది చూసే, ప్రపంచంలో వున్న అని దేశాల గొప్ప ఆటగాళ్ళను కేంద్రీకృతం చేసి 1700 కోట్ల ఆదాయంతో– దప్పులు వాయించేవాళ్ళ దగ్గర్నుంచి, క్షవరం చేసే వాళ్ళ దగ్గర్నుంచి (ఉదా:సిమ్మండ్స్ ప్రతీ ఆటకీ నున్నటి గుండుతో కనిపిస్తాడు), వొళ్ళు అమ్ముకునేవాళ్ళదాకా (చీర్ లేడర్స్ కి నా అనువాదం తప్పయితే పాఠకులు క్షమించమనవి) అందరికీ అందులో వాటా కల్పించడం సామాన్యమయిన విషయం కాదు. ఇందులో క్రికెట్ ఉంది, వ్యాపారం వుంది, ఉపాధి ఉంది, సినీమా గ్లామర్ వుంది, సెక్స్ వుంది, కీర్తి వుంది, వినోదం వుంది, రాబడివుంది. అన్నిరకాల ఆనందానికీ ఆస్కారం వుంది. పిచ్చివాళ్ళ ఆటని నాలిక చప్పరించిన బెర్నార్డ్ షా ఇప్పుడు బతికి వస్తే ఇంతమందిని ఆకర్షించే ఈ వింత సర్కస్సుని చూసి ముక్కుమీద వేలువేసుకుంటాడు. ఇలా అందరికీ వ్యాపారవాటాల్ని పంచిన లలిత్ మోడీకి – మరొక్కసారి అంటాను– పద్మవిభూషణ్ అయినా ఇవ్వకపోవడం అన్యాయమని. నిజానికి ఇలాంటి గౌరవాలు పొందినవారు మోడీకన్న "పీకింది" ఏమీ లేదంటాను.

ఇక ప్రస్థుత కుంభకోణం మాట. అవినీతి, రొచ్చు, దోపిడీ అంటూ ఈ దేశంలో నీతిపరులు జుత్తులు పీక్కొంటున్నమాట.

రష్యాలో కమ్యూనిస్ట్ పార్టీ కూలిపోయినప్పుడు– ఓ పత్రికలో వ్యాసం వచ్చింది. ఒక వ్యక్తి సాధించిన లబ్దిని– వ్యవస్థలో అందరితో సమానంగా పంచుకోవాలన్న సూత్రం– మానవాతీతమైన గుణం. ఇది గొప్ప ఆదర్శం. కాని ఆచరణకు గొప్ప అవరోధం. అది వ్యవస్థలో అందరూ అన్నికాలాలలో చెయ్యడం, చెయ్యాలని ఆశించడం, చేసేటట్టు చూడడం– అసంభవం. ఇలాంటిదేదో రాసారు. ఇది ఒక వ్యక్తి సంపాదించే ఆదాయమో, ఆహారమో మరేదో మాట.

నేను హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నప్పుడు అద్దెఇంటికోసం గగన్ మహల్ రోడ్డులో ఒక ఇంటికి వెళ్ళాను. సుందరరాజన్ అనే ఓ ముసిలి అయ్యంగార్ ఆ ఇంటి యజమాని. నా భార్య తప్ప వయస్సొచ్చిన ఏ ఆడపిల్లా– నీ చెల్లెలయినా సరే– ఒంటరిగా నీ సరసన ఉండరాదు అని



షరతు పెట్టి ఇల్లిచ్చాడు. ఇది సెక్స్ మాట. పెళ్ళిళ్ళి కాకుండా,బారుల్లో రాత్రిళ్ళు మగాళ్ళతో సరదాగా జల్సా చేసే చాలామందికి– ముఖ్యంగా "వుమెన్స్ లిబ్" వారికి– ఈ అయ్యంగార్ బొత్తిగా గిరిజన సంస్కృతికి ప్రతీకగా కనిపిస్తాడు.

బెల్లం వున్న చోటికి చీమలు వస్తాయి అన్నది సామెత. ఈ ఐపిఎల్ లో 1700 కోట్ల విలువైన బెల్లం వుంది. రోజూ ఆట ముగిశాక– తెల్లవారు ఝామువరకూ తాగితందనాలాడే అందాల ముద్దుగుమ్మలున్నారు. బారెల్స్ తో పారే బ్రాందీ విస్కీలున్నాయి. అన్నిటికీ మించి ఈ సర్కస్ ని ఏకఛ్ఛత్రాధిపత్యంగా నడిపే లలిత్ మోడీ వున్నారు. ఏనాడయినా పదిమందితో అవినీతి చావుతో సమానం. ఒక్కడితో అవినీతి పెళ్ళితో సమానం.

ఈ మూడేళ్ళూ 5000 కోట్ల బెల్లాన్ని దేవుడి నైవేద్యంలాగ కళ్ళకద్దుకుని నోట్లో వేసుకునే భక్తులూ, పరాయి స్త్రీని సీతామహాసాధ్విలాగ భావించే రంగరాజన్ లూ ఉంటారని – యిన్ని లక్షల డాలర్లు జేబులు, దేశాలు, బాంకులూ మారుతున్నా అందరూ భావించడం– ఇంత ఆలశ్యంగా విరుచుకు పడడం విడ్డూరంగా వుంది.

ఉన్నట్టుండి శిశిధరూర్ అనే గ్లామర్ మంత్రిగారు– అంతే గ్లామరస్ గర్ల్ ఫ్రేండ్ ని వెనకేసుకొచ్చినందుకు దేశమంతా తప్పుపట్టి,ఆయన్ని దుమ్మెత్తి పోయడం, ఆఖరికి ఆయన మంత్రి పదవికే ఎసరు పెట్టడం– నాకు అన్యాయంగా కనిపిస్తుంది.పాపం, లోపాయకారీమాట ఎలావున్నా– ఆయన బహిరంగంగా ఒక్క గర్ల్ ఫ్రెండునే నమ్ముకున్నాడు.ప్రతీదినం– క్రికెట్ ఆట ముగిసాక– బారుల్లో జరిగే వినోదాన్ని కోట్లు ఖర్చుచేసి, కొని మనకు పంచుతున్న ఛానల్స్ ధర్మమాంటూ– ఏ ఆడదానితో, ఏ ఆటగాడు ఏ క్షణంలో ఎక్కడ గెంతాడో "సహారా" వారిని పోటీ పెట్టమనండి. ఒక్కడు గెలిస్తే నేను చెవికోయించుకుంటాను. ఇది అందరూ చూసి మురిపోతూండగా మన లల్లూలూ, బల్లూలూ ఏం చేస్తున్నారని. నడవడానికి కూడా ఓపికలేని కాషాయ సన్యాసి, పరమ పవిత్ర బాలా ధాకరేగారు ఏం చేస్తునారని!

"ఆటని వేలంపాట'ని చేసిన లలిత్ మోడీ ని వీధిన పెట్టడానికి కంకణం కట్టుకున్న ఎందరో నీతి పరులూ, సత్యశీలురూ ఏ తాటి చెట్టుకింద పాలు తాగుతున్నారని! ఇందులో ఇంకా కేసు ఓ కొలిక్కి రాని గడ్డితిన్న లల్లూగారు కూడా వున్నారు.

ఇప్పుడిప్పుడే కొందరి మంత్రుల పేర్లూ, కొందరు అల్లుళ్ళు, బావమరుదుల పేర్లూ బయటికి వస్తున్నాయి. బెల్లం తిన్న చీమల జాతకాలన్నింటినీ రాయాలంటే ఏ ఇన్కంటాక్స్ వారి తరం! తిలాపాపం తలా పిడికెడు ఎందరో దేశాల వారు పంచుకున్నారు. మంత్రుల పేర్లు వింటే ప్రతిపక్షాలకీ కితకితలు పెట్టినట్టుంటుంది. ఛానల్స్ కి కావలసినంత గడ్డి.

ఆయ్యా, ఇదంతా బెల్లం మనదాకా మిగల లేదని అక్కసు. తినలేనివాడికి తిన్నవాడిని చూసి కడుపుమంట. ఈ దేశంలో నీతి మారేడుపండు. వెలక్కాయలో బ్రహ్మ పదార్ధం. దానిగురించి అందరూ మాట్లాడతారు. కాని ఎవరూ చూడలేరు.

మొన్న చెన్నైలో మా సినీమా శివమణి డప్పు వాయిస్తూ చిందులు తొక్కుతూంటే ఒకాయన నా వీపు గోకి "ఈయనకి ఈ ఐపిఎల్ అంతటికీ 50 లక్షల కాంట్రాక్ట్ తెలుసా?" అన్నాడు. నేను కళ్ళెగరేశాను.

మా అబ్బాయితో చెప్తే "అది చాక్లెట్ వదిలేసి చుట్టిన కాగితాన్ని నాకినట్టు" అని నాలిక చప్పరించాడు.

ఏమైనా మనలాంటివారికి ఈ సర్కస్సు ఆనందోత్సాహాన్ని కలిగిస్తోంది. దొరికినవాడు బెల్లాన్ని చప్పరిస్తున్నాడు. దొరకనివాడు జుత్తు పీక్కొంటున్నాడు. ఏమీ దక్కనివారు తమకి దక్కలేదని జుత్తు పీకుతున్నారు.

నన్ను జ్యోతిషం చెప్పమంటే– ముందు ముందు ఈ సర్కస్సు ఆగదు. మన ఆనందం ఏడాదికేడాదికీ ఇనుమడిస్తుంది. బెల్లం సైజు పెరుగుతుంది. తినేవాళ్ళ వాటాలు మారుతాయి. లోపాయకారీగా ఇన్ కంటాక్సువారికీ కొన్నివాటాలు వెళ్తాయి. జేబులు మారుతాయి. ఆడ్రసులు మారుతాయి. అంతే.

సుఖపడడం, లబ్ది పొందడం– ఈ రెండూ పెద్ద వ్యసనాలు. ఆ వ్యసనాన్ని మంత్రుల దగ్గర్నుంచి, వాళ్ళ బావమరుదుల దగ్గర్నుంచి, వూళ్ళో టీవీలు పెట్టి తలో రూపాయి వసూలు చేసే ఆఖరి చిల్లర వ్యాపారిదాకా అందరూ వాటాలు పంచుకుంటారు. పాపం, బొత్తిగా అనుభవం లేని ఓ కుర్ర మంత్రి ఎందరో పెద్దల గోత్రాలను వీధిలో పెట్టాడు. అయినా పరవాలేదు. ఈ వ్యాపారంలోకి కొత్త వాటాదార్లు వస్తారు.

ఏతావాతా, నా బాధల్లా ఒక్కటే– ఇంత పెద్ద బెల్లాన్ని సిద్ధం చెసిన మూల పురుషుడికి —లలిత మోడీకి– భారతరత్న యివ్వలేదే అని!

(*ఏప్రిల్ 26,* 2010)




# (May 03, 2010) Guruji గురూజీ జిందాబాద్..!

చిన్న రాష్ట్రాల వల్ల మేలు జరగదని ఈ మధ్య చాలామంది జుత్తులు పీక్కొంటున్నారు గాని, వారితో మాత్రం నేను ఏకీభవించను. వెంటనే కారణాలు చెప్పమని నన్ను చాలామంది నిలదీస్తారు నాకు తెలుసు.నేను చెప్పను. చక్కగా, కన్నులపండుగగా, నిత్యనూతనంగా ఉన్న ఒకే ఒక రాష్ట్రాన్ని చూపిస్తాను. దాన్ని పరిపాలిస్తూ పదిమంది కీ గురూజీగా చలామణీ అవుతున్న శిబూ శొరేన్ ని చూపిస్తాను.

ఆ రాష్ట్రం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా రాణిస్తోంది. చిన్న రాష్ట్రంగా ఏర్పడినప్పటినుంచీ ఈ తొమ్మిది సంవత్సరాలలో ఎనిమిది కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఒక్క సంవత్సరం ఏదో పొరపాటు జరిగిపోయిందని మినహాయిస్తే ప్రతీ సంవత్సరం ఆ రాష్ట్రనాయకులు మొన్నటి ఐపిఎల్ క్రికెట్ ఉత్సవంలాగ ప్రతీ ఏడూ మంత్రి వర్గం గురించి ఊహించుకుంటూ ఆనందిస్తున్నారు. కొత్త మంత్రులొస్తారు.కొత్త ఉపన్యాసాలిస్తారు. కొత్త ముఖాలు కంపిస్తాయి. ముఖ్యమంత్రులందరూ గిరిజనులు కావడం మరో విశేషం. వీళ్ళందరకీ తలమానికం – మన గురూజీ – ఏలియాస్ శిబూ శొరేన్.

నా జీవితంలో తీరని కోరిక – శిబూ శొరేన్ గారితో ఫోటో తీయించుకోవడం. ఒకప్పుడు పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రపంచంలో కెల్లా గొప్ప అంతర్జాతీయ సంబంధాలను ఏర్పరుచుకున్న నాయకులని చెప్పేవారు. కారణం – ఒక దశలో అటు నాటోకి, సియటోకి, సెంటోకీ (ఉతర, దక్షిణ, మధ్య అట్లాంటిక్ సత్సంబంధాల సంస్థల)తో పొత్తు ఉన్న దేశం ప్రపంచంలో పాకిస్థాన్ ఒక్కటే. అటు రష్యాతో, కమ్యూనిస్టు దేశాలతో, ఇటు అమెరికా మిత్రదేశాలతో సత్సంబంధాలను పెట్టుకుని అందరినీ మెప్పించారాయన. అలాంటి మరో మహా నాయకుడు మన గురూజీ ఆయన మన మన్ మోహన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రి... బీజేపీ తో పొత్తు పెట్టుకుని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్య మంత్రి ఏదీ? కుష్వంత్ సిన్హాని అవమనండి చూద్దాం. అదొక అద్భుతమైన రాజకీయ శిల్పం. ఆయన కేంద్ర మంత్రి అయారు.ముఖ్యమంత్రి అయారు. కొడుకుని నాయకుడిని చేశారు.హత్యలో సరసమైన పాత్ర వహించారు.తను నిరపరాదినని న్యాయస్థాన్లని ఒప్పించారు.మనుషుల్ని మాయంచేశారు.మాయమయిన వాళ్ళు చచ్చిపోయేట్టు చూశారు. ఎంత చిన్న మెజారిటీ వచ్చినా తొణకరు.తనే ముఖ్యమంత్రి కావాలని బల్ల గుద్ది కోరిక చెల్లించుకుంటారు. చిన్న రాష్ట్రం కాకపోతే శిబూ శొరేన్ సేవలు రాష్ట్రానికి దక్కేవా? పెద్ద రాష్ట్రంలో ఆయన పార్టీ ఎక్కడో అడవిలో ఆవకాయలాగ సోదిలోకి లేకుండా పోయేది.

పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టులు, మావోయిస్టులను రెండు వర్గాల నాయకులు సమర్థిస్తూ లాల్ గడ్ దొమ్మీని పెద్ద రాద్ధాంతం చేశారు. కాని శిబూ బాబుకి ఆ గందరగోళం లేదు. ఆయన బేషరతుగా మావోయిస్టుల వెనక నిలిచారు. చరిత్రను సృష్టించిన ఛత్తీస్ గడ్ మారణహోమం గురూజీ ఆశీర్వాద ఫలమేనని పెద్దలు భావిస్తారు.

1975 లోనే జంతారా జిల్లాలో ముస్లిం కుటుంబాల మీద దాడికి నాయకత్వం వహించారు. అందులో తొమ్మిది మంది చచ్చిపోయారు. హత్యానేరం మీద పడింది. 30 ఏళ్ళ తర్వాత నేరం ఋజువైంది. జైలుకెళ్ళారు. బొగ్గు మంత్రి పదవి ఊడింది. అయినా నెలరోజుల్లో

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

న్యాయస్థానాన్ని ఒప్పించి బెయిలు మీద బయటికి వచ్చారు. వచ్చాక కాశీ వెళ్ళి వచ్చిన వాడి పాపాలన్నీ పోయినట్టు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించి మళ్ళీ మంత్రిని చేసింది! తన పర్సనల్ సెక్రటరీ శశికాంత్ ఝూని ఎత్తుకుపోయి చంపించాడన్న కేసు పొక్కగానే మళ్ళీ మాయమయాడు. పిల్లికి తొమ్మిది ప్రాణాలట, గురూజీకి వంద. 2005లో ముఖ్యమంత్రి అయారు. కేవలం తొమ్మిదోజుల తర్వాత అసెంబ్లీలో మెజారిటీ సంపాదించుకోలేక రాజీనామా చేశాడు. ప్రేమించండి, ద్వేషించండి జార్ఖండ్ రాజకీయాలలో శిబూశొరేన్ ని మీరు విస్మరించలేరు. అందుకాయనే గురూజీ.

ఇక తాజా కథ. ఈ మధ్యనే బీజేపీతో పొత్తు కలిపి కేవలం నాలుగు నెలల కిందట ఏడవసారి ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఇప్పుడిప్పుడు ఆ పదవి బోరుకొడుతోంది. అందుకని మొన్న పార్లమెంటులో ప్రతిపక్షాలు కట్ మోషన్ పెట్టినప్పుడు అందరూ షాకయేలాగ చిన్న పిలిమొగ్గవేశారు గురూజీ. ఎవరూ ఊహించని రీతిగా కాంగ్రెసనుకూలంగా ఓటు వేశారు. ఎందుకు? శిబూగారు కేంద్రానికి మంత్రిగా వచ్చి రాష్ట్రాన్ని తన కొడుకుకి పట్టం గట్టాలని వారి పన్నాగం. దీనికి మరో గుగ్గురువు కరుణానిధిగారి స్ఫూర్తిఉండవచ్చు. వారి కుటుంబంలో భార్యలు తప్ప అందరూ పదవుల్లో ఉన్నారు. వెనకటికి ఓ నాటికలో డైలాగు ఉంది: "అన్ని పాములూ లేచినచో లేడీ పామును లేచి యాడినది" అని. మధ్యలో శిబూ బాబు మద్దతు ఎందుకు? వారికి కావాలని కాదు. తనకు పదవులు కావాలని. ఏమీ సంధిగ్ధం లేకుండా "ఛీ అవతలికి పొ"మ్మంది కాంగ్రెసు. మరీ నెత్తి మీదకు వస్తే హంతకుడికీ పదవినిస్తుంది. అవసరం లేకపోతే మహానుభావుడినయినా అవతలికి పొమ్మంటుంది కాంగ్రెసు. గురూజీ ప్రస్థుతం ఉపయోగపడే శాల్తీకాదు.

ఇప్పుడెలాగ? కేవలం 24 గంటలు గడవకుండానే ప్లేటు మార్చేశాడు గురూజీ. బీజేపీ నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పి తన తప్పిదానికి నష్టపరిహారంగా ఈసారి బీజేపీ నాయకుడీని సిమ్హాసనం ఎక్కిస్తానన్నాడు. పళ్ళూడినా కళ్ళు లొట్టపోదని తృప్తి. అయితే బీజేపీ పండి ముదిరిన నాయకులున్న పార్టీ. తీవ్రంగా ఆలోచించి, నెమ్మదిగా స్పందించి – అతని తప్పుని క్షమించి – ఇప్పటికి నువ్వే ముఖ్యమంత్రి పదవిని వెలగబెట్టమని వదిలేసింది ఎందుకు? ముడ్డికింద ఎసరు ఇంకా బాగా మరగాలి. ఈలోగా యువరాజు హేమంత్ శొరే కి ఒళ్ళు మండింది. చక్కగా సాగుతున్న సామ్రాజ్యాని కుక్కల పాలు చేసినందుకు. షాజహాన్ ని కొడుకు ఔరంగజేబులాగ తండ్రిని బంధించాడని ఒక కథనం. నక్క కడుపున నక్కపిల్లే పుడుతుంది. తండ్రిలాగ హత్యలు అలవాటు పడడానికి ఇంకా మెదడు ముదరాలి. ఏమయినా శిబూశొరేన్ పథకం ఫలించివుంటే ఈసారి జార్ఖండ్ ప్రజలకు అర్ధశతదినోత్సవంలాగ రెండు నెలలకే కొత్త ప్రభుత్వాన్ని చూసే అదృష్టం పట్టేది.

కనుక, చిన్న రాష్ట్రాల వల్ల మేలు జరగదని అనే హక్కు ఎవడికుంది? నన్నడిగితే ఇంకా బుల్లి రాష్ట్రాలు చేస్తే నెలవారీ ప్రభుత్వాలను చూసే అవకాశం మనకు దక్కుతుందని నా కల. తొమ్మిది నెలలలో ఎనిమిది ప్రభుత్వాలను ఏర్పరిచిన చిన్న రాష్ట్రంగా జార్ఖండ్ గిన్నిస్ బుక్కులో ఎక్కాలని నా కోరిక. ప్రతీ రాష్ట్రానికి ఒక గురూజీ ఉండాలని నా ఆశ.

(మే 03, 2010)







gollapudimaruthirao.blogspot.com gmrsivani@gmail.com

# (May 10,2010) Gandhis' Country గాంధీలు పుట్టిన దేశం

దాదాపు పాతికేళ్ళ కిందట నేను "అభిలాష" అనే సినిమాలో నటించాను. ఉరిశిక్ష రద్దుచేయాలన్న ఆదర్శాన్ని చాటే చిత్రమది. చివరలో చిరంజీవి వాదనని నేనే రాశాను. ఓ నిరపరాధికి శిక్షపడితే శిక్షించకుండాకాపాడే స్థితికి 'అభిలాష' తత్వాన్ని వంటబట్టించుకున్న తరంలో మనం జీవిస్తున్నందుకు గర్వంగా ఉంది.

నిన్న "అమ్మయ్య, కసాబ్ కి ఉరిశిక్ష పడింది" అని నిట్టూర్చినవారున్నారు. 'అసలు ఈ ఉరిశిక్ష ఎప్పటికైనా అమలు జరుగుతుందా?' అని వాపోయేవారు బయలుదేరారు.కసాబ్ ని ఉరితీయాలన్న విషయంలో చాలామందికి అభిప్రాయబేధాలు లేవు. మొన్న ఒక టీవీ ప్రోగ్రాంలో గొంజాలిస్ అనే ఓ మానవ హక్కుల సంఘ ప్రతినిధి కసాబ్ వంటి కుర్రవాడిని రక్షించి అతని మనస్సు మార్చడంలోనే సంస్కారం ఉంది, అతన్ని ఉరి తీయడం కేవలం మన పగని చాటుకోవడం, మానవాళి – ముఖ్యంగా మనం – మన చేతికి రక్తం కాకుండా చూసుకోవాలని వాక్రుచ్చారు. మిగతావారంతా కసాబ్ ని ఉరితీయాల్సిందేనన్నారు. చనిపోయిన ముంబై కమీషనర్ గారి భార్య కసాబ్ ని నడిరోడ్డుమీద ఉరితీయాలని ఆవేశపడ్డారు. 162 మంది చావుకి కారణమయి,మరికొంతమందిని చంపలేనందుకు బాధపడి, 154 కోట్ల నష్టానికి కారకుడయిన 21 సంవత్సరాల కుర్రాడికి సుమతీశతకం, వేమన శతకం నేర్పి సంస్కరించవలసిందే. కాదనను. ఓ నేరస్తుడిని 28 సంవత్సరాలు బంధించకుండా ఆ రోజే చంపేసి ఉంటే దక్షిణాఫ్రికాకి మొదటి రిపబ్లిక్ అధ్యక్షుడు నెల్సన్ మండేలా – ఉండేవాడు కాదు.కసాబ్లో మారే లక్షణాలు చాలావున్నాయి. జైల్లో ఉన్ననాటికే అతను ఉర్దూ పేపర్లు చదువుకోవాలని ఉత్సాహం చూపించాడు. బిరియానీ తినాలన్న కోరిక కలిగింది. విక్టోరియా టెర్మినస్ లో మారణ హోమం జరిగినప్పుడు తను సినిమా హాలులో సినిమా చూస్తున్నానని చెప్పే చిన్న చిన్న అబద్ధాలతో సరిపెట్టుకున్నాడు. ఇవన్నీ గొంజాలిస్ దృష్ట్యా ఆలోచిస్తే మంచి పరిణామం కిందే లెక్క. ఇక్కడొక చిన్న మెలిక ఉంది. కొందరి జీవహింసని భరించలేరు – గాంధీ పుట్టిన దేశంలో పుట్టిన వారు కనుక. కొందరు నేరస్తుడిని శిక్షించాలని అన్నా, మనస్సులో "అహింస" పరమార్ధంగా భావించే నాయకులుంటారు. ఇద్దరికీ పెద్ద తేడా లేదు. ఒకరు చెప్పి చేయాలంటారు. మరొకరు చేసి చూపిస్తారు. అదిగో. ఆ రెండో తరంవారే మన దేశనాయకులంతా.

ఈ విషయాన్ని తమకు సోదాహరణంగా నిరూపిస్తాను. గత 20 సంవత్సరాలలో – అంటే 'అభిలష ' తర్వాత ఉరిశిక్షలు పడిన ఎవ్వరినీ – మన ప్రభుత్వాలు – యుపిఏ కానివ్వండి, ఎన్ డి ఏ కానివ్వండి ఒకే మాటమీద నిలబడి ఇంతవరకూ ఎవరికీ శిక్షలు అమలు జరపలేదు. 1991 లో పార్లమెంటు మీద దాడిచేసిన వారిలో నేరార్హుడని సుప్రీం కోర్ట్ నిర్ధారణ చేసిన అఫ్జల్ గురు దగ్గర్నుంచి, అలనాటి రాజీవ్ గాంధీ హంతకుల దాకా అందరూ జైళ్ళలో హాయిగా ఉంటున్నారు. వీళ్ళు చివరలో తమ మీద దయ చూపి శిక్షతగ్గించమని రాష్ట్ర పతికి పెట్టుకున్న 51 మంది దరఖాస్తులు అక్కడే ఉంచేశారు. ఇంతకన్నా మనదేశంలో గాంధీ తత్వం నిలదొక్కుకున్నదనడానికి మంచి ఉదాహరణ లేదు.

కాగా, వీరి వల్ల కొన్ని లాభాలున్నాయి. ఎప్పుడేనా తాలిబన్లు వంటి ముష్కరులు మన విమానాల్ని ఎత్తుకుపోతే 150 మందిని రక్షించుకోవడానికి మసూద్ అజర్ లాంటి వారు ఉపయోగపడతారు. అలాగే ఏ కాశ్మీర్ ముఖ్య మంత్రిగారి అమ్మాయినో (ఉదా: రుబియా సయీద్) ఎవరేనా



ఎత్తుకుపోతే వీరు అవసరానికి ఉపయోగపడతారు. మనం అన్యాయంగా మసూద్ అజర్ ని పాకిస్థాన్ కి అప్పగించేశామని జుత్తు పీక్కొనేవారి మీద నాది ఒకటే సమీక్ష. అది వారి దృష్టి బేధమని. సగం నిండిన పాలగ్లాసులో ఒకరికి సగం ఖాళీగా ఉండడమే కనిపిస్తుంది. మరొకరికి సగమయినా పాలుండడం కనిపిస్తుంది.మసూద్ అజర్ని అప్పగించామని బాధపడవద్దు.150 మందిని రక్షించుకున్నాం అని సంబరపడదాం.

పైగా మనకి సోనియా గాంధీ కూతురు ప్రియాంకా వంటి ఆడగాంధీలున్నారు. తన తండ్రిని చంపిన వారిమీద తనకు కసిలేదని ఆ పిల్ల చక్కని చిరునవ్వుతో టీవీ కెమెరాల ముందు చెప్పగలదు. కాని చెయ్యని నేరానికి వాళ్ళ నాన్నతో పాటు ప్రాణాలను పోగొట్టుకున్న 18 మంది ఏం పాపం చేశారో, వారి పిల్లలూ అంత ఉదారంగా ఆమెను క్షమించగలరో లేదో ఎవరూ అడగరు. మన దేశం కర్మభూమి. కష్టాల్ని చూసి కరిగిపోతాం. కథలు చెప్పుకుని ఆనందిస్తాం. ఎవరేనా బాధపడితే అయ్యో అంటాం. అన్యాయమయిన 162 మంది కంటే, ప్రస్తుతం కసాబ్ కార్చిన కన్నీరు మంచి రుచికరమైన కథలాగ కనిపిస్తుంది. పండులాంటి ఇటలీ – భారత దొరసాని ప్రియాంక వాళ్ళ నాన్న హంతకిని సుప్రీం కోర్ట్ శిక్షించినా క్షమించే పెద్ద మనస్సు చేసుకోగలగడం మంచి మెలోడ్రామా. తన కొడుకుని పెద్ద చదువులు చదివించుకోవాలని కలలుగన్న ఓ కానిస్టేబులు ఆ రోజు రాజీవ్ గాంధీ పక్కన నిలబడిన పాపానికి అతని కొడుకు భవిష్యత్తు, తన భార్య మంగళసూత్రం, రోగిష్టి తండ్రిని బతికించుకునే అవకాశం – ఇది ఆలోచించిన కొద్దీ భయపెట్టే మెలో డ్రామా. 30, 40 ఏళ్ళ క్రిందట హిట్లర్ కాలంలో మారణ హోమం చేసి ఎప్పుడో దశాబ్దాల తర్వాత దొరికిపోయిన నాజీలను విచారించి ఉరితీసినప్పుడు బాధతో ఆత్మహత్య చేసుకున్న కథలున్నాయి. మానవ స్వభావం గతాన్ని నెమరు వేసుకుంటుంది. వర్తమానంలో జీవిస్తుంది. 26/11 నాటి 162 మంది తల్లుల కథలు గుర్తు. ప్రస్తుతం కోర్టులో కసాబ్ కన్నీళ్ళు వర్తమానం.

26/11 సంఘటన వెనక 162 కథలున్నాయి. వినే మనసుంటే 162 గ్రంథాలవి. తల్లినీ తండ్రినీ పోగొట్టుకుని – ఆ నష్టం ఏమిటో తెలియక – ఇజ్రేలులో తాతగారింట్లో పెరుగుతున్న పసివాడి కథ చిన్న నమూనా మాత్రమే. నా ఆనందమల్లా జైలులో అఫ్జల్ గురుకి ఇన్నాళ్ళకి తోడు దొరికింది – కసాబ్ రూపేణా. వారిద్దరూ మరో ఖాందహార్ విమానానికి ఎదురుచూసూ కాలం గడుపుతారు. మరో పదేళ్ళ తర్వాత కొత్త తరానికి వీళ్ళని జైళ్ళలో ఉంచడం అన్యాయమని తోస్తుంది. అప్పటికి బోలెడంతమంది గొంజాలిస్ లు పుడతారు. ఏతావాతా భారతదేశం "అహింసకి మరో విధంగా పట్టం కడుతుంది. ఈ కేసులో తీర్పుని ఇస్తూ న్యాయమూర్తి తహల్యానీగారు ఓ మాట అన్నారు. ఇలాంటి నేరస్తులకి తగిన శిక్ష వెయ్యకపోతే ఈ దేశంలో నేలబారు మనిషికి న్యాయ వ్యవస్థమీద విశ్వాసం పోతుందన్నారు. అయ్యా, తమరు క్షమిస్తే ముందు పడిన 51 శిక్షలూ అమలు జరగని నేపథ్యంలో న్యాయవ్యవస్థ మీద 51 సార్లు నేలబారు మనిషి విశ్వాసాన్ని పోగొట్టుకున్నాడు. శిశుపాలుడి వంద తప్పులాగ – ఆ విశ్వాసాన్ని పునరుద్దరించడానికి ఈ ప్రభుత్వం – పోనీ ఏ ప్రభుత్వమైనా – మొదట 51 చర్యలను తీసుకోవాలి. అప్పుడు ప్రజల విశ్వాసం మాట.

కిట్టని వాళ్ళు మైనారిటీలను మచ్చిక చేసుకోవడానికి ఈ అలసత్వం ఒక సాకని అంటారు. లేకపోతే ఇందిరా గాంధీని చంపిన సిక్కుని ఉరితీయగలిగిన ప్రభుత్వం 20 ఏళ్ళు 51 మందిని ఏమీ చెయలేక్పోతోందేం? ఏమైనా కిందటి తరానికి ఒక్కడే గాంధీ. ఈ తరానికి ప్రతీ ప్రభుత్వంలోనూ ఎందరో గాంధీలు!

(మే 10, 2010)




అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (May 17, 2010) Corruption and Health అవినీతి – ఆరోగ్యం

**నాకేమో అవినీతికీ ఆరోగ్యానికీ దగ్గర తోవ ఉన్నదని అనిపిస్తుంది.** దీనిని రుజువులతో సహా నిరూపించగలను. మనదేశంలో అవినీతిపరులంతా నిమ్మకు నీరెత్తినట్టు నిగనిగలాడుతూ, చలవచేసిన ఖద్దరు చొక్కాలతో, సూట్లతో, చిరునవ్వులతో హుషారుగా కులాసాగా ఉంటారు. కాని ఒక్కసారి వారిని నీతి, చట్టం వేలు చూపిస్తే చాలు – ఎక్కడలేని అనారోగ్యం వారిని క్రుంగదీస్తుంది. మీలాటి నాలాంటివారు అంతంత మాత్రం ఖాయిలా పడితే ఇంటి దగ్గర ఉండే చికిత్స చేయించుకుంటాం. కాని వీరి అనారోగ్యం అలాక్కాదు. నిన్నటిదాకా బాగానే ఉన్నా ఇవాళ మాత్రం – ఎవరూ పలకరించ వీలులేని, ఎవరితో మాట్లాడడానికీ వీలులేని, ఎవరూ కలుసుకోవడానికీ వీలులేని – ఆసుపత్రి ఇంటెన్సివ్ గదుల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

పాపం గాంధీలాంటివారు పాతకాలం మనుషులు. గాంధీ చిత్రంలో ఓ గొప్ప ద్రుశ్యం నేనెన్ని సారులు చూసినా కంట తడిపెట్టిస్తుంది. సహాయనిరాకరణ నేరానికి తనపై జస్టిస్ బ్లూం ఫీల్డ్ జరిమానా విధిస్తే, బోనులో నిలబడిన గాంధీ మహాత్ముడు జరిమానా చెల్లించనని జైలుకి వెళ్ళడానికి సిద్ధపడతాడు. ఆయన్ని జైలుకి పంపకుండా ఆపాలని న్యాయమూర్తి తాపత్రయం. తన సిద్ధాంతానికి కట్టుబడి జైలుకి వెళ్ళాలని గాంధీ పట్టుదల. ఆ రోజుల్లో జైళ్ళు నిజమైన దేవాలయాలు. గాంధీ, నెహ్రూ, తిలక్, రాజాజీ, టంగుటూరి – ఇలా ప్రతినాయకులు గర్వంగా జైళ్ళకు వెళ్ళారు. అక్కడే భగవద్గీతకు వ్యాఖ్యానాలు రాశారు. డిస్కవరీ ఆఫ్ ఇండియా తయారయింది. రోజూ కొత్త విషయాలు ఆకళించుకున్నారు. కొత్త భాషలు నేర్చుకున్నారు. మరింత స్ఫూర్తితో బయటకు వచ్చారు. అవి ఆనాటి రోజులు.

ఇప్పుడెవరూ జైళ్ళకి వెళ్ళరు. నిజానికి జైలుకి వెళ్ళడం నామోషీ. అవినీతిపరులంతా నవనవలాడుతూ మన మధ్య కనిపించడానికి ఓ సృష్టి సహజమైన కారణం ఉంది. చక్కటి పువ్వులు, కూరగాయలు కుళ్ళి, పురుగులు పట్టిన ఎరువుల్లోంచే పెరుగుతాయి. మొక్క మొదట్లో చూస్తే దుర్వాసన ముక్కుపుటాల్ని బద్దలు కొడుతుంది. కొమ్మలకి పవిత్రమైన పువ్వులు నవ్వుతూ పలకరిస్తాయి. అందుకే రెంబ్రాంట్ అనే మహా చిత్రకారుడు ఒక మాట అన్నాడు: చిత్రాల్ని దగ్గరగా చూడకు. కంపుకొడతాయి – అని. మన నాయకుల్ని మొదళ్ళలో చూస్తే ముక్కు మూసుకోవలసినంత దుర్గంధం. కాని వారి మూర్తి – స్పుర ద్రూపం, కళ్ళు మిరుమిట్లు గొలిపేటంత ఆకర్షణీయం.

మరొక విధంగా అర్థం చేసుకోవాలంటే – నీతి కొందరి ఆరోగ్యానికి గొడ్డలి పెట్టవుతుంది. చట్టం వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఆసుపత్రివేపు తరుముతుంది.

ఉదాహరణలు కావాలా? నిన్నటిదాకా బొద్దెంక మీసాలతో నిగనిగలాడుతూ స్నేహితుడి పెళ్ళాంతో సరసాలాడుతూ – ఒంటి మీద సగం బట్టలు లేకుండా దొరికిపోయిన సౌందర్య స్వరూపుడు – కర్నాటక మంత్రి హాలప్ప – అనవసరంగా అవినీతి పని చేశాడని చట్టం అరెస్ట్ చేసింది. అంతే. ఆయన జైలు అడ్రసు తెలుసుకునే లోపునే గుండె నొప్పి వచ్చింది. సరాసరి ఆసుపత్రికి చేరి చలవ గదిలో, ఏకాంతంగా సేద తీర్చుకుంటున్నారు.




నాకేమో జార్ఖండ్ ముఖ్యమంత్రి మధుకోడా గారికి మంచి హీరో లక్షణాలున్నాయనిపిస్తుంది. చాలా ఆరోగ్యంగా, గ్లామరస్ గా ఉంటారు. ఆయనకి నాలుగువేల కోట్ల ఆస్తులున్నాయని కిట్టనివాళ్ళు కేసులు పెట్టారు. అవినీతి శాఖవారు ఆయన్ని నిలదీయడానికి సిద్దమయారు.అప్పుడేమయింది? మనుషుల్ని చూసి గుర్తుపట్టలేనంతగా, నోటమాట రానంతగా ఆయన ఆరోగ్యం దెబ్బతింది. డాక్టర్లు ఆయన్ని పలకరిస్తేనే ప్రాణానికి ముప్పు రావచ్చునన్నారు. (వీరంతా ఖరీదయిన డాక్టర్లు!) తీరా ఆయన ఆసుపత్రినుంచి సరాసరి తన భార్య ఎన్నికలలో పోటీ చేస్తున్న బైబాసా నియోజకవర్గానికి వెళ్ళి అనర్గళంగా ఉపన్యాసాలు ఇచ్చారు.

ఇక మన రామలింగరాజుగారిని తీసుకోండి. ఆయన చాలా గ్లామరస్ కార్పోరేట్ వ్యాపారి. క్లింటన్ దొరగారి సరసన కూర్చుని చిరునవ్వులు చిందించగల అందమైన వ్యక్తి. ఉన్నట్టుండి ఏడువేల కోట్ల కుంభకోణం బయటపడింది. పోలీసులు చుట్టుముట్టారు. ఏమయింది? ఆయన ఆరోగ్యం హఠాత్తుగా దెబ్బతింది. ఆయనకి కూడా తెలియని గుండె జబ్బులన్నీ తోసుకు వచ్చాయి. వారు ప్రస్తుతం ఎక్కువకాలం ఆసుపత్రులలో, అతి తక్కువ కాలం జైళ్ళలో గడుపుతున్నారు.

మరొక గొప్ప నమూనా – పప్పు యాదవ్ అనబడే రాజేష్ రంజన్ అనే నాయకులు. ఆయన హాయిగా హత్యలు చేయించుకుంటూ, వీలయినన్ని దొమ్మీలు జరుపుతూ – 1991, 1996, 1999, 2004 లో లోక్ సభకి ఎన్నికయిన పెద్దమనిషిగా, పెద్ద శరీరంతో హాయిగా ఉన్నారు. రకరకాల కేసుల్లో ఆయన్ని ఈ మధ్య అరెస్టు చేశారు. అంతే. ఆయన ఆరోగ్యం దెబ్బతింది. సరాసరి ఆసుపత్రికి వెళ్ళక తప్పలేదు.

నాకేమో ఎన్సీపీ నాయకులు పదం సింగ్ పాటిల్ గారు ఏనాటికయినా మహారాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారనే నమ్మకం ఉండేది. అంత అనుభవం, అంత మేధావితనం, తేజస్సు వారి ముఖంలో ద్యోతకమవుతుంది. కాని పవన్ రాజ్ నింబాల్కర్ని హత్య చేయించారని (2006లో) సిబిఐ ఈ మధ్య వారిని అరెస్టు చేసింది. వారు జైలుకి వెళ్ళారా? పొరపాటు. తిన్నగా ఆసుపత్రి చలవగదికి చేరారు.

కాషాయ వస్త్రాలు ధరించి, చిరునవ్వులు ఒలకపోస్తూ దేవుడికీ మనకీ సంధాతగా నిలిచిన మహాస్వామి నిత్యానంద గారు రహస్యంగా ఎందరో అమ్మాయిలతో పడకగది ఒప్పందాలను చేసుకుని ఇహాన్నీ పరాన్నీ ఉమ్మడిగా సాధిస్తుండగా – ఎవరో కిట్టని శిష్యుడు – బహుశా ఆ సుఖంలో తనకి వాటా దక్కని కారణమో ఏమో – ఒక సినీ నటితో ఆయన రాసలీలల్ని బయటపెట్టాడు. (నిగనిగా మెరిసే మొక్కల మొదళ్ళలో మురుగు ఉంటుందని మనం మరిచిపోకూడదు.) అక్కడికీ స్వామి తన ఆరోగ్యం కాపాడుకోడానికి హిమాలయాల దాకా వెళ్ళారు. ప్రభుత్వ యంత్రాంగం కరుణించలేదు. ఆయన్ని వెదికి పట్టుకుంది. అరెస్టు చేసింది. అప్పుడేం చేశారు స్వామి? ఆయన ఆరోగ్యం హఠాత్తుగా దెబ్బతింది. వెంటనే ఆసుపత్రికి వెళ్ళక తప్పలేదు.

కనక నాదొక మనవి. ఇలాంటి నాయకుల ఆరోగ్యాన్ని కాపాడుకుని, మన పార్లమెంటు అభ్యుదయాన్ని నిలుపుకోవాలంటే – 'నీతి, చట్టం' కోరలు వీరిదాకా రాకూడదని వెంటనే చట్టం చేసి రాజ్యాంగాన్ని సవరించాలి. నాకు నోస్టర్ డామస్, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికున్న దూరదృష్టి లేదుకాని ఇలాంటిదేదో లేదా దీనికి ప్రత్యామ్నాయమైన చట్టం త్వరలో రాక తప్పదని నాకు తెలుసు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అంతవరకూ నాదొక సూచన. మన పార్లమెంటులో దాదాపు 192 పై చిలుకు నాయకులపై ఇలాంటి క్రిమినల్ కేసులున్నాయట. వారి ఆరోగ్యమూ ఎప్పుడో ఒకప్పుడు ఇలా దెబ్బతినక మానదు. కనుక వీరి సౌకర్యార్థం జైళ్ళకి వెళ్ళవలసిన నాయకులు ఉండడానికి జైళ్ళకి అనుబంధంగా అయిదు నక్షత్రాల స్థాయిలో సమస్త సౌకర్యాలతో, చలవగదులతో, అందమయిన నర్సులతో (స్వామి నిత్యానంద లాంటివారిని దృష్టిలో పెట్టుకుని) ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నా మనవి. ఇందువల్ల నీతి, చట్టం వీరి ఆరోగ్యాన్ని క్రుంగదీసినా ఆసుపత్రులు అందుబాటులోనే ఉంటాయి కనుక వారి క్షేమానికి ఢోకా ఉండదని నాకనిపిస్తుంది. కాగా, ఇలాంటి నాయకులను కాపాడుకోవడం మన కర్తవ్యం.

చివరగా ఒకే ఒక్క విషయాన్ని జ్ఞాపకం చెయ్యదలిచాను. కొందరిని అవినీతి ఆరోపణలు బాధించవు. జైలు భయపెట్టదు. వారిని ఆసుపత్రుల వేపు తరిమి కొట్టదు. అడివి అయినా, జైలు అయినా, మంచుకొండ అయినా, మహా ముఖ్య మంత్రులయినా (నా మనస్సులో ఈ మాట చెపుతున్నప్పుడు మేడం జయలలితగారున్నారు) వారిని ఏ మాత్రం చలింపజేయదు. ఆయన్ని అరెస్టు చేస్తే నెలల తరబడి జైలులోనే తన అనుష్టానాన్ని జరుపుకున్న ఒకే ఒక్క ఉదాహరణ – భారతదేశ చరిత్రలో ఉంది. వారి పేరు – 2000 సంవత్సరాల చరిత్ర గలిగిన కంచి కామకోటి పీఠాధిపతి – జయేంద్ర సరస్వతీ స్వాములవారు.

<u>(మే *17,* 2010)</u>

# (May 24, 2010) New Calculations కొత్తలెక్కలు

సరిగ్గా ఎనభై సంవత్సరాల తర్వాత వచ్చే యేడు ఈ దేశంలో కులాలను ఉటంకించే జనాభా లెక్కలు జరగనున్నాయి. ఈ సారి ఆరువేల కులాలతో పాటు అరవై అయిదు వేల ఉపకులాలు సాధికారికంగా పరిగణనలోకి వస్తాయి.ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అరవై మూడు సంవత్సరాలలో కొన్ని చిన్న కులాల ఉనికి దాదాపు సన్నగిల్లిపోయింది.అవి పెద్దకులాలతోనో లేదా పూర్తిగానో మరిచిపోయారు. వారు తమ కులాల్ని గుర్తుంచుకోవడం, గుర్తించడం మానేశారు. కానీ ఈ జనాభా లెక్కల్లో అవన్నీ పైకి తవ్వుతారు. మరిచిపోయినవారికి మరోసారి గుర్తుచేసి " నీ కులం ఇది అని మరిచిపోకు బాబూ. అందువల్ల నీకే లాభం ఉంటుంది " అంటే అతనికేం పోయింది? ఇందులో విశేషమేమిటంటే 'నాది ఫలాన కులం ' అని ఓటరు చెప్పుకోవడం వినా, అవునో కాదో తేల్చుకోగలిగిన, తేల్చవలసిన, తేల్చుకోవలసిన పని ఈ జనాభా లెక్కలవారిది కాదు. రేపు 'కులా ' ల ప్రాతిపదికగా అతను రిజర్వేషన్ తన హక్కంటూ నిలదీసిన నాడు అది తేల్చుకు చావాల్సిన పని ఆ శాఖది. కాదంటే కావలసినన్ని కోర్టులున్నాయి.రేపు 71,00 0 వేల కులాల కొత్త సమస్యల కొత్త కేసులు కోర్టులకి పుష్కలంగా అందుతాయి. కనుక – ఈ కొత్త లెక్కల నిజానిజాలని నిర్ధారించుకునే బలగం , యంత్రాంగం ముందు ముందు అనూహ్యంగా పెరగనుంది. ముందు ముందు ఇందువల్ల కొన్ని కోట్ల మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

మరో విషయం 'పంజర ' అనే తెగ మహారాష్ట్ర లో ఓబీసీ కింద లెక్క. కర్ణాటకలో షెడ్యూలు కులం కింద లెక్క. ఆంధ్రాలో షెడ్యూలు జాతి కింద లెక్క. మీనాలు రాజస్థాన్లో గిరిజనుల కింద లెక్క. మధ్యప్రదేశ్ లో ఓబీసీ ల కింద లెక్క. అలాగే జాట్లు ఢిల్లీ , ఉత్తరప్రదేశ్, హిమాచలప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లో ఓబీసీల కింద లెక్క. కాని కేంద్రీకృతమైన ఓబీసీ జాబితాలో వారికీ పరిగణన లేదు. నిజానికి ఏ కులానికీ సర్వజన సమ్మతమైన పరిగణన లేదు.నోరున్నవాడిదే రాజ్యం. ఆ మధ్య టికాయత్ అనే రైతువీరుడు ఆందోళన చేపట్టి దాదాపు రాజస్థాన్లో బిజెపి ప్రభుత్వాన్ని దించినంత పనిచేయడం గుర్తుండే వుంటుంది. ముందు ముందు 71 వేల కులాల టికాయత్ లు రాబోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వేళ్ళతో కదులుతాయో వేచిచూడాలి.

ఈ ఎన్నికల జాబితాలకు తప్పుడు సమాచారం యిచ్చిన వారికి వెయ్యిరూపాయల జరిమానా. నాకు నవ్వొస్తోంది. అయితే మారుమూల కుగ్రామంలో తినడనికి తిండి లేని బడుగుకి వెయ్యి ఎక్కువే కావొచ్చు. కానీ ఈ షరతుని వెసులుబాటు చేసుకునే వారెంతమందో! ఉదాహరణకి – 2011 లెక్కల పుణ్యమా అని వెనుకబడిన కులాలవాడిగా తప్పుడు సమాచారం యిచ్చిన ఓ నిశానీ కొడుకు పెద్ద ఉద్యోగి అయి – కావలసినంత ఆదాయం పోగుచేసుకోగా మరో పదేళ్ళకి చదువులేని వాళ్ళ నాన్న చచ్చిపోతే – అప్పుడీ 'లొసుగు ' బయటపడితే ఏ వెయ్యి రూపాయలు ఆ కుటుంబపు అదృష్టాన్ని బేరీజు వెయ్యగలదు? ఇలాంటి లెక్కల్ని బహిరంగంగా చిదంబరంగారు వ్యతిరేకించారు. మన్ మోహన్ సింగ్ గారు మెల్లగా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ లోగా గాంధీగారు నిర్ణయం తీసేసుకున్నారు. పార్లమెంటులో ఈ విషయాన్ని ప్రకటించినప్పుడు – కేవలం ముగ్గురే ఉప్పొంగిపోయారు. ములాయం సింగ్, లల్లు ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్. వారి అవసరం , ఆ మాటకు వస్తే అంతే వెనుకబాటు తోనే ఉన్న మాయావతి ప్రభుత్వానికి చాలా వుంది. అప్పుడే ఎన్నికలకు వచ్చే దమ్ము ఏ పార్టీకీ లేదని ప్రణబ్









ముఖర్జీ బుకాయించారు గాని ఈ ముగ్గురివల్లా తమ పబ్బం గడిచిందనడం నిర్వివాదాంశం. కనుక పార్టీలు, నాయకులు కలిసి రావాలంటే , అంతకు మించి పరిపాలన కొనసాగాలంటే , తామే రాజ్యమేలాలంటే బ్రిటీష్ వారి హయాం లో అనవసరమని 16 సంవత్సరాలూ, మన హయాంలో 63 సంవత్సరాలూ మూలపడేసిన 'కులం ' ని తిరుగతోడాలి.

ఈ మధ్యనే లోక్ సభలో శరద్ యాదవ్ గారు బల్ల గుద్దారు. 20 మంత్రిత్వశాఖల్లో, 18 విభాగాల్లో ఏ గ్రూపు ఉద్యోగాల్లో ఒక్క ఓబిసి మనిషి కూడా లేడన్నారు. (రిజర్వేషన్లకీ సామర్ధ్యానికీ, కులాలకీ దక్షతకీ సంబంధం గురించి చర్చ ఈ కాలం కి సంబంధించింది కాదు.) అంతేకాదు. జనాభాలో 52 శాతం యాదవులు, కుర్మీలూ, లోధ్ లూ, కోయిరీలూ ఉండగా కనీసం 10 శాతమయినా ఐయ్యే యస్ లు లేరని కోపం తెచ్చుకున్నారు. అప్పుడే ఏమయింది? ముందుంది ముసళ్ళ పండగ. మనకి గుద్దడానికి బల్లలు సరిపోనంత మంది ఇలాంటి బొచ్చెడు అన్యాయాల్ని ఉటంకించబోతున్నారు. ఇలాంటి లెక్కల వల్ల మొదట ప్రస్తుతం ఉన్న ఓబీసీల చాపల కిందకే నీరొస్తుందని ఉదిత్ రాజ్ అనే ఒకప్పటి దళిత ఆఫీసరు, ప్రస్తుత రాజకీయనాయకులు వక్కాణించారు.

రాజకీయమైన పబ్బం గడుపుకోడానికి సామాజిక శ్రేయస్సునీ, సమాజ కళ్యాణాన్నీ తాకట్టు పెట్టడం మన దేశంలో కొత్త కాదు. పదవికోసం అన్న కళ్ళు పీకించిన మొగల్ పాలకులు, పదవుల కోసం దేశాన్నే సైనిక పాలనలోకి తెచ్చిన పొరుగు దేశాల సైన్యాధికారులు చేసిన దురన్యాయం కన్నా ఇది భయంకరమైనది. ఇది ఎవరూ ఆపలేని సమాజ మూలాలను కొరికేసి, కొన్ని దశాబ్దాల తర్వాత కాని కనిపించని చీడ.

అలనాడు దేవీలాల్ ఢిల్లీలో చేయబోతున్న బలప్రదర్శనకు జవాబుగా బొత్తిగా బలం లేని – 'నీతి ని కోటు బొత్తాంలాగ వాడుకున్న వీపి సింగ్ గారు అప్పటికే దశాబ్దం పైగా అటకెక్కిన మండల్ సిఫార్సులను బూజు దులిపి కిందకు దించారు. దాని పర్యవసానంగా ఎందరు టికాయత్ లో, ఎన్ని శిలవిగ్రహాలో, ఎన్ని పరిణామాలో దేశం చూస్తున్నది. ఇప్పుడిది కేవలం 'మండల్ 2 ' అని రాజకీయ మేధావులు వక్కాణించారు. అమూల్య గంగూలీ అనే రాజకీయ సమీక్షకుడు ' ఇది కులాల పిచ్చాసుపత్రి ' అన్నాడు.

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం లైబ్రరీ సీనియర్ ఫెలో దీపాంకర్ గుప్తా మాటల్ని కేవలం తెలుగులో రాస్తున్నాను ' ప్రపంచంలో ఎవరెవరు ఏవేం చెయ్యగలిగినా, అంతకంటే ఘోరంగా తాము చెయ్యగలమని మన ప్రజాస్వామ్యం ప్రపంచానికి ఋజువుచెయ్యడానికి నడుం కట్టుకున్నది. ఈ కృషిలో వ్యక్తిగతమైన సామర్థ్యం, ఉత్సాహం( ఇనిషియేటివ్) చచ్చిపోనీ గాక, పరిణామాల స్థాయి దిగజారనీ గాక, వృత్తి పరమైన నీతీ, నిజాయితీ మంట గలవనీగాక, ఏమీ దిగులు పడనక్కరలేదు. మనమింకా చాలా అధహ్ పాతాళానికి క్రుంగిపోగలం '

'పెండోరా బాక్స్ ' కి తెలుగు అన్వయం తెలిస్తే బావుణ్ను. తెరిస్తే మూలపడిన వెయ్యిరకాల సమస్యల పుట్టని బయటికి చిమ్మే 'అర ' అనుకోవచ్చు. ఎందరో రాజకీయ మేధావులు ఇటువంటి 'అర ' ని రాజలాంఛనాలతో, సాధికారికంగా ప్రభుత్వం తెరుస్తోందని వక్కాణించారు. ఈ మధ్యనే ఖాప్ పంచాయితీల గురించి, తమ కులాలనూ, కులాచారాలనూ దాటి పెళ్ళి చేసుకున్నవారిని నిలదీసి , నిర్ధాక్షిణ్యంగా చంపిన కథలు చదువుకున్నాం. 22 ఏళ్ళ నిరుపమ అనే బ్రాహ్మణ అమ్మాయి, రంజన్ అనే కాయస్థుడి ప్రేమలో పడింది. ఉన్నట్టుండి ఆ అమ్మాయి విచిత్రమైన



పరిస్థితుల్లో హత్యకు గురైంది. కారణాలు వెదకడం అనవసరం. ఆ మధ్య కర్నాల్ సెషన్స్ కోర్టు 23 ఏళ్ళ మనోజ్ ని పెళ్ళాడిన 19 ఏళ్ళ బాబ్లీని చంపినందుకు ఖాప్ పంచాయితీ నాయకుడు గంగా రాం కీ, మరో 5 గురికీ ఉరి శిక్ష విధించడం గుర్తుండే ఉంటుంది.

ఢిల్లీ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ పాట్రీసియా ఊబెరాయ్ యిందుకు కారణాలను వివరించారు. ఒకప్పుడు పైస్థాయిలో ఉన్న మీది కులాల వారు – ఏయే ఆర్థిక కారణాలవల్ల నయితే నేమి – అలా ఉండలేక – ముఖ్యంగా పంజాబు , హర్యానా వంటి ప్రాంతాలవారు వ్యవసాయ కుటుంబాల శ్రీమంతులు – ఒకప్పుడు డబ్బు, అధికారం చేతుల్లో ఉండగా – వెనుకబడిన వారికీ, దళితులకీ ఈ అవకాశాలు దక్కడమనే న్యూనతా భావం – తమ పెద్దరికాన్నీ నిలుపుకోవాలనే నిస్సహాయమైన పట్టుదలా – యిలాంటి దారుణాలకి కారణం – అన్నారు. ఆ ప్రాంతం నుంచే వచ్చిన నవీన్ జిందాల్ అనే నేటితరం యువనాయకులు ఈ పంచాయితీలను సమర్థించారు. ఇది కేవలం ప్రారంభమనీ, ముందు ముందు ఇలాంటి ఖాప్ నేరాలు, ఇలాంటి నాయకులెందరో దర్శనమిస్తారనడానికి స్థాయీపులాకన్యాయంగా ఇవి కేవలం ఉదాహరణలు.

రేపు 65 వేల కులాల నాయకులు – 'ప్రాంతీయ ' అనే మాట అచిరకాలంలో మూలనబడి, బీహార్ 'కుర్మీ ' నాయకులు, రాజస్థాన్ 'బొమ్మీ ' నాయకులు అని పిలుచుకునే రోజులు వస్తాయి. ప్రస్తుతం నితిష్ కుమార్, లల్లూ ప్రసాద్ ల ప్రణాళికా మేధా సంపద 'చిన్న పిల్లల ' ఆటగా పరిహసించే రోజులొస్తాయి. అమూల్య గంగూలీ అంటారు ' వీరి ఆలోచన 'ప్రాంతీయ ' శ్రేయస్సుని పక్కకి పెట్టి తమ 'కుల ' శ్రేయస్సుకి మాత్రమే పరిమితమై పోతుంది.. '

ఈ దుర్దశకి కారణాన్ని ఒకాయన చాలా చక్కగా స్పష్టంగా చెప్పారు. మనకు సమాజ సమగ్ర శ్రేయస్సు గురించి ఆలోచించే తిలక్ లూ, గాంధీల రోజులు పోయాయి. ప్రాంతీయాల్ని గురించి ఆలోచించే లల్లూలు, కరుణానిధులూ పోబోతున్నారు. అలనాటి నాయకుల సామాన్య గుణం సమస్త మానవాళి 'ప్రేమ ' అయితే , నేటి అవకాశ వాదానికీ , పదవులకీ, పబ్బం గడుపుకోడానికీ , వెరసి, తమ బొజ్జ నింపుకోడానికి సామాన్య గుణం – ద్వేషం, ఆత్మ న్యూనతా భావం. నాకు సాక్షులు ఊబెరాయ్ లాంటి వారు.

ఏ సమాజాన్ని ద్వేషం ఉద్ధరించదు. మొదళ్ళను వేరుపురుగులాగ తినేసి, క్రమంగా కాండాల్లోకి వ్యాపించి, ఆకు ఎండిందని గుర్తుపట్టేలోగా ఆసాంతం కూలిపోతుంది.

అత్యంత చర్చనీయాంశమైన ఈ విషయాన్ని విశ్లేషించడంలో కేవలం వాస్తవాలనూ, ప్రముఖుల అభిప్రాయాలనీ ఉటంకించడం మాత్రమే చేశానని గమనించగలరు.

(మే *24,* 2010)




# (May 31, 2010) Veturi As Known To Me నేనెరిగిన వేటూరి

1988 లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ పురస్కారం సి.నారాయణరెడ్డిగారికిచ్చారు. ఆ నాటి సభలో నేను ప్రధాన వక్తని. ఎందరో పముఖులు హాజరయిన సభ. మిత్రులు సినారె గురించి మాట్లాడుతూ ఒక పాట రచనని సమగ్రంగా విశ్లేషించాను. ఆ పాట: "చేరేదెటకో తెలిసి, చేరువకాలేమని తెలిసి, చెరిసగమౌతున్నామెందుకో తెలిసి, తెలిసి" 'ప్రేమబంధం' పతాక సన్నివేశంలో ఆఖరి పాట. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. కూర్చున్నాను. నా పక్కన ఎస్.పి.బాలసుబ్రమణ్యం. ఆయన పక్కన సినారె. నాకో చిన్న కాగితాన్నందించారు బాలూ. అది సినారె రాసింది. ' ఆ పాటని నేను రాయలేదు!' అని. తర్వాత విందులో మాట్లాడుతూ సినారె అన్నారు "నేను అన్ని పాటలు రాశాను అదొక్కటే గుర్తొచ్చిందేమిటయ్యా నీకు?" అని. నాలిక కొరుక్కున్నాను.ఇంతకీ ఆ పాట ఎవరు రాశారు? – వేటూరి.









మరో పదహారు సంవత్సరాల తర్వాత విశాఖలో కొప్పరపు కవుల కళాపీఠం వేటూరి దంపతులను సత్కరించింది. మళ్ళీ నేను ప్రధాన వక్తని. మాట్లాడుతూ పదహారు సంవత్సరాల కిందట వేసిన కప్పదాటుని గుర్తుచేసి – ఈసారి సాధికారికంగా ఆ పాట గురించి మాట్లాడాను. హీరో మీద హత్యా నేరం పడింది. జైలుకి వెళుతున్నాడు. ఎలాగ? ప్రేమించిన అమ్మాయిని పెళ్ళిచేసుకుని. అక్కడ కథ ముగుస్తుంది. ఇది 'ఉత్సవం' జరుపుకునే సందర్భం కాదు. ఆనందంగా పాటపాడుకునే విషయమూ కాదు.కాని గుండె గొంతులో కదలగా, విధికి తలవొంచి 'రే పుని మాత్రమే అలంకరించుకోగలిగిన గంభీరమైన స్థితి ఇది. కాగా, ఇది సినిమా ముగింపు. అప్పుడేం చెయ్యాలి? ఒక్కటే మార్గం. వేటూరిని శరణుజొచ్చాలి. ఆ పాటకి పల్లవి ఇది. ఈ ఆలోచనలోనూ, మాటల్లోనూ విశ్వనాథకి వాటా ఉంది. ఈ సన్నివేశానికీ, పాటకీ గుండె ధైర్యం కావాలి. ఆ గుండెల సమూహంలో నాదీ ఉంది.

వేటూరి తన కుటుంబ వారసత్వమయిన సాహితీ సంప్రదాయాన్నీ, విద్వత్తునీ మూటగట్టుకుని, పెండ్యాల అద్భుతంగా సంగీత దర్శకత్వం వహించి, విజయవాడ ఆకాశవాణిలో ప్రసారితమైన అంతే అద్భుతమైన సంగీత రూపకం రికార్డింగుని పట్టుకుని అలనాడు మద్రాసులో రైలు దిగాడు. నాకు ఇంటికి తెచ్చి వినిపించాడు. ఆయన్ని విశ్వనాథ్ గారిని కలవమని ప్రోత్సహించి పంపింది నేను. ఆయనిపుడు లేడు కనుక – ఇలాంటి ఘనతల్ని నెత్తిన వేసుకుంటే చెల్లిపోయే అవకాశం ఉంది – కాదని చెప్పేవారు కాని, ఖండించేవారు కాని ఎవరూ లేరు కనుక. కానీ నా షష్టి పూర్తి సంచికకి ఆయన రాసిన వ్యాసంలో మొదటి పేరాని మాత్రం వ్రాస్తాను:

"ఆదిశంకరులను ఒకసారి పద్మపాదుడు అడిగాడట 'కో గురుః ? ' అని. 'అధిగత తత్వః'అని ఆ జగద్గురువు సమాధానం చెప్పాడట. గొల్లపూడివారు నాకు ఆ విధంగా గురువు. ఇక మిత్ర శబ్దం సూర్యుడికి చెందుతుంది. జగచ్చక్షువు అయినవాడు లోకానికే కన్ను – నా చూపును పెడదారి పట్టకుండా కాపాడిన మిత్రుడూ ఆయనే."

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇది నూటికి నూరుపాళ్ళూ నా గొప్పతనం కంటే ఆయన సంస్కారాన్ని సూచిస్తుంది.

అమెరికాలో మొదటిసారి కాలుపెట్టినప్పుడు ఆస్కార్ వైల్డ్ ని ఇమ్మిగ్రేషన్ అధికారి అడిగాడట – 'నీతో ఏమైనా తీసుకొచ్చావా? డిక్లేర్ చెయ్యి – అని. అప్పుడు ఆస్కార్ వైల్డ్ సమాధానం ఒక చరిత్ర 'ఐ హావ్ నథింగ్ టు డిక్లేర్ ఎక్సెప్ట్ మై జీనియస్!" అన్నాడట. అలాంటి సరంజామాని పట్టుకునే వేటూరి సెంట్రల్లో రైలు దిగాడు. ఆ పెట్టుబడికి సరితూగే 'బడిలోకి రావడం రావడం వచ్చి పడ్డాడు. విశ్వనాథ్ అప్పుడు 'సిరి సిరిమువ్వ' వండుతున్నారు. మరో పక్క 'ఓ సీత కథ' రూపు దిద్దుకుంటోంది. రోజూ విశ్వనాథ్ ఇంటి బయటి ఆవరణలో మా చర్చలు. వేటూరి వచ్చి కూర్చునేవారు – పాటల కవిలికట్టలతో. న్యాయంగా 'సిరి సిరిమువ్వ' తో ఆయన రంగప్రవేశం చెయ్యాలి. ముందొచ్చిన 'ఓ సీత కథ'లో పాట తొలిపాట అయింది.

కొత్త నుడికారం, కొత్త పలుకుబడి, కొత్త ఆలోచనా ధోరణి, వైవిధ్యం వేటూరి సొత్తు. పసితనంలో పసివాడి చిందులు అతని నూరేళ్ళ జీవితానికి అద్దం పడతాయి. 'సిరిసిరిమువ్వ'లో పాటలు చిక్కటి మీగడ తెట్టుకటిన పాలకుండ. ఎంత గ్ప్ప రచన అది! ప్రతీ రోజూ 'ఆహా!' అనిపించేవారు. ఈయన తెలుగు సినీరంగంలో రాణిస్తాడని విశ్వనాథ్ గారిని గోకడం గుర్తుంది.That proved to be the biggest understatement in my career!

నేను మద్రాసు రేడియోలో పనిచేసే రోజులో నా చిరకాల కోరికల్ని తీర్చుకునే వకాశం కలిగింది. వాటిలో కొన్ని – ఎన్.టి.రామారావుగారిచేత ప్రోగ్రాం చేయించాను. అట్లూరి పుండరీకాక్షయ్య, దేవిక, అల్లు, ఛాయాదేవి, సావిత్రి వంటి వార్లని రేడియోనాటికలలో నటింపజేశాను. సరే. శ్రీ శ్రీ చేత రచనలు చేయించడం. నరసరాజు, ఆత్రేయ చేత రచనలు చేయించడం. వచన కవితా నాటకాన్ని చేయాలన్న కోరికని ఇద్దరు తీర్చారు.1. అనిశెట్టి సుబ్బారావు (జీవితోత్సవం), 2. వేటూరి (సాగుతున్న యాత్ర). నా మనస్సుకి చాలా ఇష్టమయిన కార్యక్రమాలు ఈ రెండూ.

ఆయన చేత పాటలు రాయించడం కష్టం అన్నది ఆ రోజుల్లో తరచు వినిపించేమాట. ఆయన వెయ్యి సినిమాల పూజారి. మా వాసూ మాత్రం తను చేసిన ఆ కాస్తపాటి చిత్రాలకు ఆయనతో కూర్చుని ఫాటలు రాయించాడు. తను చేసిన ఒకే ఒక చిత్రానికి పాటని రాయించుకున్నాడు. వేటూరి మానసికంగా పసివాడు. అవసరాలు ఆయన తలవొంచుతాయి. కాని ఆలోచనలు ఆయన సాహితీ మూర్తిని ఠీవిగా, చేవతో నిలుపుతాయి.

వాసూ పోయినప్పుడు మా ఇంటికి వచ్చి లాన్ లో కూర్చుని గంట సేపు కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడట. నేను లేను.మా ఆవిడ చెప్పింది. వాసూ గురించి పాట రాశాడు:

భ్రమలో పుటి శ్రమలో పెరిగి

'మమా అనుకుంటూ మట్టిలో కలిసే

చర్వణ చర్విత చరిత్రలోపల

నీకన్న ముందు పుట్టాను నేను

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

నాకన్నా ముందు వెళ్ళిపోయావు నువ్వు..

... ... ...

నువ్వు – అంతులేని చలనచిత్రానివి

అనంతమైన సత్యానివి

ఇప్పుడు వేటూరి వెళ్ళిపోయాడు. ఆఖరి రెండు వాక్యాలూ – ఇప్పుడు ఆయనకీ వర్తిస్తాయి. ఆ వాక్యాలు మా వాసూ పరంగా ఏనాడో ఆయనరాసుకున్న 'ఆత్మచిత్రం '.

మన తెలుగు దేశం దరిద్రం ఒకటుంది. మన గొప్పతనాన్ని చూసి మనకి గర్వపడడం తెలీదు. పొరుగు దేశంలో వైరముత్తు అనే సినీకవి ఉన్నాడు. మంచి కవి. కాని సాహితీ మేధస్సులో, కవితా వైశిష్ట్యంలో,రచనా సాంద్రతలో వేటూరికి నాలుగు మెట్లు కిందన నిలుపుతాను ఆయనని. అయినా వారి సామ్యం ప్రసక్తి కాదిక్కడ. ఆయనకి 57. వేటూరికి 75. ఆయనకి ఏనాడో 'పద్మశ్రీ'నిచ్చారు. తెలుగు సినీపాటకి సారస్వత స్థాయిని కల్పించి – ప్రతీ తెలుగువాడి నోటా మూడున్నర శతాబ్దాలు నిలిచిన వేటూరిని 'పద్మశ్రీ'ని చేసుకోలేని కళంకం ఈ వ్యవస్థది. అభిరుచి దారిద్ర్యం ఈ ప్రభుత్వాలది. ఈ విషయంలో మనవాళ్ళు పొరుగు తమిళనాడు, కేరళ, బెంగాలుని చూసి ఎంతయినా నేర్చుకోవలసి ఉంది. వేటూరి పుట్టిన పాతికేళ్ళ తర్వాత పుట్టిన ఎంతో మంది కళాకారులు తమిళనాడులో ఏనాడో పద్మశ్రీలయారు. గుమ్మడి, పద్మనాభం, వేటూరి వంటి వారు పోయాక మన సంస్కార లోపాన్ని చాటుకుంటున్నాం. వేటూరి కవితా వైభవాన్ని గురించి చాలామంది చాలా రాశారు. రాస్తారు. చివరగా ఒక్కటే అంటాను. మాటలకి వయ్యారాన్ని మప్పుతారు కృష్ణ శాస్త్రి. మాటలని మంటలను చేస్తారు శ్రీ శ్రీ. మాటలకి ప్రౌఢత్వాన్ని రంగరిస్తారు మల్లాది రామకృష్ణ శాస్త్రి. ఈ మూడు గుణాల్నీ తగు మోతాదుల్లో కలిపి పామర జనానికి ఆస్వాదయోగ్యమయిన రసాయనాన్ని ఒక వ్యసనంలాగ జీవితాంతం పంచిన కవి వేటూరి.

(మే *31,* 2010)




# (June 7,2010) Famous Infamous అపకీర్తి 'కీర్తి '

ఈ ప్రపంచంలో అపకీర్తికి దక్కే కీర్తి అనన్య సామాన్యం. అప్రతిహతం. అనితర సాధ్యం. అపూర్వం. అది కాలధర్మం. నేటి లోక ధర్మం. ప్రస్థుతం నడుస్తున్న సమాజ ధర్మం. ఈ నిజాన్ని సమర్ధించడానికి నా దగ్గర బోలెడన్ని సాక్ష్యాలున్నాయి.

కుష్బూ ఆ మధ్య సెక్స్ గురించి ఏదో అన్నది. ధర్మపరాయణులు, ఆదర్శమూర్తులు ఆమె మీద 21 కేసులు బనాయించారు. ఆమె పరపతి మిన్నుముట్టింది. జిల్లానుంచి రాష్ట్ర స్థాయికి అక్కడినుంచి సుప్రీం కోర్టుకి కేసులు ప్రయాణం చేశాయి. అన్ని కేసుల్నీ సుప్రీం కోర్టు కొట్టేసింది. అప్పుడేమయింది? ఆవిడ పరపతికి న్యాయమైన దన్ను లభించింది. అప్పుడేం జరుగుతుంది? అటువంటి కీర్తిపరులు వెంటనే రాజకీయాలలోకి వెళ్ళిపోతారు.

ఏదీ? జీవితమంతా శ్రీరాముడి గురించో, నీతి గురించో అంజలీదేవిగారిని మాట్లాడమనండి. మాట్లాడి రాజకీయాల్లోకి వచ్చి గెలవమనండి.

పూలన్ దేవి 23 మందిని ఊచకోత కోసింది. ఎన్నో దోపిడీలు, హత్యలూ చేసింది. ఒకనాడు ఆమెకి పశ్చాత్తాపం కలిగి ప్రజా జీవనంలోకి అడుగుపెట్టింది. అప్పుడేమయింది? ఆమె రాజకీయ ప్రవేశం చేసి, ఎన్నికలలో పోటీ చేసి పార్లమెంటు సభ్యురాలైంది. ఆమె జీవిత కథ చక్కని సినిమా అయింది. ఆమె అడుగుజాడల్లోనే నడిచి, అంతే ఘోరంగా హత్యలు చేసి, అలాగే మనసు మార్చుకుని ప్రజాజీవనంలోకి అడుగు పెట్టిన మరో 'బాండిట్ క్వీన్' సీమా పారిహార్ అలాగే రాజకీయాల్లోకి అడుగు పెట్టి – తన కీర్తిని ఎల్లెడలా చాటుకుంది.

జస్వంత్ సింగ్ వంటి సీనియర్ నాయకులు తన ఆత్మకథలో ప్రధాని కార్యాలయంలో ఒక 'అవినీతిని' పసిగట్టారు. అక్కడ వేగులున్నారన్నారు. ఉన్నారో లేదో తేలలేదు కాని వారి ఆత్మకథ లక్షల కాపీలు అమ్ముడు పోయాయి. అపకీర్తి 'రుచీ' అలాంటిది. అదే కోవలో ఆయన జిన్నా దేశభక్తుడంటూ ఒక జీవిత చరిత్రను రాశారు. మళ్ళీ లక్షల కాపీలు అమ్ముడుపోయాయి. జిన్నా కథ చదవాలన్న కోరికా, ఉత్సాహం లేని నేనే ఒక కాపీ కొని తెచ్చుకున్నాను.

ఏదీ? నర్మదా బచావ్ ఆందోళన చేపట్టిన మేధా పట్కర్ ని ఎన్నికలలో పోటీ చేయమనండి. 'రుచిక'ని మానభంగం చేసి చిరునవ్వులు కురిపించే రాథోడ్ చేతుల్లో చిత్తుగా ఓడిపోతుంది.

అంతెందుకు? నిజాయితీకీ, మంచి తనానికీ పేరున్న మన ప్రధాని మన్మోహన్ సింగ్ గారు జీవితంలో ఒకే ఒక్కసారి ఎన్నికలలో పోటీ చేశారు. భేషరతుగా ఓడిపోయారు. (తరువాత ప్రధాని అయాక నాం కే వాస్తే ఎన్నిక మాట మనకక్కరలేదు.)

నాకు అత్యంత ప్రియమైన వీరప్పన్ కి వచ్చిన పేరు మన చిత్తూరు నాగయ్యగారికి వచ్చిందా? ఉత్తర ప్రదేశ్లో పదిమందిని పోగుచేసి ఈ రెండు పేర్లూ చెప్పమనండి. ఎంతమంది త్యాగయ్యని గుర్తుపడతారు? నా మాట నిజం కాకపోతే చెవికోసుకుంటాను. వీరప్పన్ బతికుంటే

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

రాజకీయాలోకి వచ్చేవాడు. ఏదో పార్టీ కళ్ళకద్దుకుని ఆయని పార్టీలోకి ఆహ్వానించేది. ఎన్నికల్లో గెలిచి పార్లమెంటుకి వెళ్ళేవాడు. ఆయన పోయాక ఆయన జీవితం సినిమాగా తీసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన భార్య ఎన్నికలలో నిలబడింది! మరో ఉదాహరణ – ఘనత వహించిన మన దర్శకులు రాంగోపాల్ వర్మగారు – వారి కుటుంబాలు వద్దు వద్దంటున్నా – పరిటాల రవిగారి జీవితాన్ని తెరకెక్కిస్తున్నారు. ఏది? మేమంతా జేజేలు పడతాం – వావిలాల గోపాలకృష్ణయ్యగారి మీద సినిమా తీయమనండి చూద్దాం.

కిందటి శతాబ్దంలోకి హిట్లర్ కివచ్చినంత కీర్తి నెల్సన్ మండేలాకి వచ్చిందా? జాన్ ది రిప్పర్, బోస్టన్ స్ట్రాంగ్యులర్ మీద సినిమాలు వచ్చాయి. ఏనాడయినా ఏ తల మాసినవాడయినా వినోభా భావే మీద సినిమా తీస్తాడా? మరో రహస్యం చెపుతాను. సినీరంగంలో పాపులారిటీని సాధించి, స్థిరపడిన చాలామంది నటులు మొదట 'అవినీతి' కి కట్టుబడిన నెగిటివ్ పాత్రలతో ప్రారంభించినవారే. అలనాడు 'తేనెమనసులు'లో పాజిటివ్ పాత్రని వేసిన రామ్మోహన్ ఎక్కడ? కృష్ణ హీరోగా నిలిచారు. కృష్ణంరాజు, చిరంజీవి, శతృఘ్న సిన్హా , ఆఖరికి నేను, కోట – నెగిటివ్ పాత్రలలో నట జీవితాల్ని ప్రారంభించాం.

'నిప్పులాంటి మనిషి' సినిమాలో విలన్ ప్రభాకర్రెడ్డి చేత ఇలాంటి డైలాగ్ చెప్పించాను: 'అవినీతిలాగే నీతి కూడా ఒక బలహీనతే. చేతనయికాదు, చేతకాకే కొందరు నీతికి తాకట్టు పడతారు. ఏదీ? గాంధీగారిని ఒక్కసారి జేబులు కొట్టమను. గుండె పగిలి చచ్చిపోతాడు.

కమ్యూనిస్టులు దేవుడిని నమ్మరు గాని – వారు నమ్మేఅద్భుతమైన మానవతా విలువలకీ దైవత్వానికీ దగ్గర సంబంధం ఉంది. తమ ఆదాయాన్ని, అవకాశాల్నీ, అదృష్టాన్నీ – అన్నిటినీ అందరూ పంచుకోవాలనే అపూర్వమయిన ఆదర్శం తొలినాటి మహానాయకుల ఊపిరి.పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్య, వారి సతీమణి లీల, శ్రీపాద అమృత డాంగే – వీరంతా ఈ దృక్పధానికీ, ఆశయానికీ నీరాజనాలెత్తినవారే. అయితే మన కథకి వస్తే సమాజంలో ప్రతీ వ్యక్తిలోనూ ఈ 'మహనీయత'ని మేలుకొలపడం అసాధ్యం, అసాధారణం, అనూహ్యం. ఇది ఊహకందని ఉటోపియా. (దీనికే నమ్మే మరో ప్రపంచంలో 'దైవత్వం' గుర్తు.) ఆ విషయాన్ని ఆ 'ఇజమే' మన తరంలోనే కూలి నిరూపించింది.

అసలు రహస్యం ఏమీటంటే ప్రతీ వ్యక్తి మనస్సులోనూ ఒక 'కోతి' ఉంది. తీరని కోరికలుంటాయి. తీరని కలలుంటాయి. రకరకాల వికారాలుంటాయి. సంఘ భయమో,సమిష్టి ఆంక్షలో, చట్టమో, ప్రజాజీవనమో విశృంఖలత్వానికి లక్ష్మణ రేఖను గీస్తుంది. తాము చేయలేని, చేయాలనుకుని చేయలేకపోయేది, చేస్తే బాగుణ్ణనే ఆలోచన – అలా చేసే ఎదుటి వ్యకిని చూసి ముచ్చట పడుతుంది. మనస్సులో ఏకాంతంగానయినా వత్తాసు పలుకుతుంది. 'మానవత్వం' అత్యున్నతమైన మెట్టు. మనిషి బలహీనత – సగటు మానవుడి అంతర్ చేతనకి ప్రతీక. మనకి సాధ్యంకాని బలహీనతని చాలామంది ఎదుటి వ్యక్తిలో గుర్తుపట్టి ఆనందిస్తారు. కితకితలు పెట్టినట్టు పులకిస్తారు. సంస్కారమనే ఆంక్షని అధిగమించిన ఆ అరాచకం వారి మనస్సులో ఆమోదాన్ని పొందుతుంది.

సైకిలు చైనుతో తిరగబడి జరిగిన అన్యాయానికి బహిరంగంగా ఎదిరించి చావగొట్టే మనస్తత్వం – సమాజంలో సగటు మానవుడి 'కసి' కి నిలువుటద్దం. కూతురుని ఎత్తుకు పోయిన మాఫియా మీద ఎదురుతిరిగి కోట్ల ఆస్తినీ, వందలమందినీ చంపిన 'కమెండో' నాయకుడు మనిషి




అంతరంతరాళాలలోని 'పైశాచిక'మైన తిరుగుబాటుకి ప్రతిరూపం. మనిషిలో గొప్పగుణాలు పెరిగిన కొద్దీ – ఆ రూపం ఆదర్శమవుతుంది. ఆరాధ్యమవుతుంది. అందని మానిపండవుతుంది. అవతారమవుతుంది. ఆఖరికి గోడమీద దండవేసిన బొమ్మవుతుంది.

సైకిలు చైను తిప్పిన కుర్రాడు మన అంతర్లీనమయిన ప్రాథమికమయిన ఆలోచనలకి దగ్గరవుతాడు. ఆ బలహీనత అతన్ని మనకి దగ్గర చేస్తుంది. ఆ అవినీతి మనకి అర్థమవుతుంది. ఇంకా బల్లగుద్ది చెప్పాలంటే మనల్ని ఆకర్షిస్తుంది. అవినీతి పని చేసి – చెల్లుబాటు చేసుకుని – స్థిరంగా నిలిచిన వ్యక్తి మన బలహీనతల మధ్య నుంచి 'విముక్తం' అయిన హీరో అవుతాడు. అతనే వీరప్పన్, హిట్లర్, పూలన్ దేవి, నేలబారు స్థాయిలో కుష్బూ.

తమకు గుర్తుందా? ప్రస్తుతం జైలులో ఉన్న – అయిదుసార్లు పార్లమెంటుకి ఎన్నికయిన హంతకుడు, గూండా – పప్పూ యాదవ్ జీవితాన్ని బచ్చూ యాదవ్ గా మార్చి మనోజ్ బాజ్ పాయ్ పాత్రగా మన నరాల్లోకి ఎక్కిస్తే శ్రీనివాస్ అనే దర్శకుడు తీసిన 'శూ ల్' చిత్రాన్ని జనం విరగబడి చూశారు. అయ్యా, అనాదిగా అవినీతి, తద్వారా వచ్చే అపకీర్తి సర్వజనామోదకరం. ఆకర్షణకి పెట్టుబడి. బయటికి ఒప్పుకోకపోయినా ప్రతీ వ్యక్తి రహస్యంగాఓటు వేసే గుణం. మనకి పూలన్ దేవులూ, పప్పూ యాదవ్ లూ ఈ నిజాన్ని నిరూపిస్తున్నారు.

అందుకే అపకీర్తి 'కీర్తి' బలమైనదీ, చెల్లుబాటయేదీ – వెరసి – లాభసాటయినదీను.

(జూన్ 7, 2010)




# (June 14,2010) Story Of 70 Fishes డెభ్భై చేపల కథ

హారీ పోటర్ కథలతో పెరిగిన ఈ తరంవారికి (తండ్రుల విషయంకూడా నాకు అనుమానమే) – బహుశా వాళ్ళ తాతలు చెప్పిన 'ఏడు చేపల' కథా తెలియదు. ఆ రోజుల్లో ప్రతీ అమ్మమ్మా ప్రతీ మనుమడికీ ఇలాంటి కథలూ, ముఖ్యంగా ఈ కథ చెప్పేది. తుంటిమీద కొడితే పళ్ళు రాళుతాయి – అన్న సామెతకి దగ్గరగా ఉన్న కథ ఏడుచేపక కథ అని ఇప్పటి వారికి అర్థమయితే నా పబ్బం గడుస్తుంది.

తెలియని వాళ్ళు బాధపడనక్కరలేదు. మన దేశంలో ప్రస్తుత తరానికి 70 చేపల కథలున్నాయి. ప్రస్తుతం ఒక్క నమూనా చేప కథ – 1984 నాటి భోపాల్ దుర్ఘటన.

అంతకుముందు అమెరికా మార్కు 'చేప' కథ ఒకటి చెప్పుకుందాం. 2001 సెప్టెంబరు 11 ఉదయం నాలుగు విమానాలలో 19 మంది దౌర్జన్యకారులు అమెరికా ఆకాశం మీద స్వైరవిహారం చేశారు. నేనే స్వయంగా ఒక విమానం వరల్డ్ ట్రేడ్ సెంటర్ లోకి దూసుకు వెళ్ళడం తెల్లబోతూ చూశాను. ఇది ప్రపంచమంతా నివ్వెరపోయి చూసిన సంఘటన. తమ రక్షణ యంత్రాంగం పకడ్బందీగా ఉన్నదని విర్రవీగే అమెరికా అహంకారానికి ఇది పెద్ద దెబ్బ. అది మొట్టమొదటి గాయం. రెండు వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవనాలు కూలాయి. వారి రక్షణ శాఖ కార్యాలయానికి (పెంటగన్) దెబ్బ తగిలింది. వారనుకున్నదంతా జరపగలిగితే వాషింగ్ టన్లో 'కాపిటల్ భవనం' కూడా కూలేది. మంచి చెడ్డలూ, నాయాన్యాయాల మాట అలా ఉంచితే – ఊహించలేనంత సమన్వయం, ప్రణాళిక, తెగింపు, ప్రాణ త్యాగం, సుశిక్షితమైనశిక్షణ అన్నిటికీ మించి కమిట్ మెంట్ – ఈ దాడి వెనక ఉంది.

70 దేశాలకు చెందిన 3000 వేలమంది చనిపోయారు. ప్రపంచం దిగ్భ్రాంతమయింది. మనస్సుల్లోనయినా కొన్ని దేశాలవారు సంతోషించారు. అమెరికా అలిగింది. ఇందుకు కారణమయిన దుర్మార్గులు ఎక్కడ ఉన్నారు? ఆఫ్ఘనిస్తాన్ లో. కొన్ని బిలియన్ల ఖర్చుతో అతి పకడ్బందీగా ఆ దేశాన్ని సర్వనాశనం చేసింది. బలమయినవాడికి మద్దతుగా చాలామంది నిలుస్తారు. కొందరు నిలవకపోయినా అర్థం చేసుకుని తల పక్కకి తిప్పుకుంటారు. వారి ఉద్ధతికి భయపడి ముష్రాఫ్ వంటివారు తలొంచుతారు. ఏతావాతా ఆఫ్ఘనిస్థాన్ నడుం విరిగింది. అసలు కారణమని భావించిన ఒసామా బిన్ లాడెన్ దొరకలేదు. అతని కోసం జనమేజయుని సర్పయాగంలాగ ఇప్పటికీ పాకిస్థాన్ పొలిమేరల్లో తాలిబన్ల మీద అమెరికా విరుచుకు పడుతూనే ఉంది. (అప్పుడు తక్షకుడూ చావలేదు, ఇప్పుడు బిన్ లాడెనూ చావలేదు) విధ్వంసం తరువాత – ఇంకా ఆగలేదు కనుక – ఆఫ్ఘనిస్థాన్ బతికి బట్టకట్టడానికి, ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోడానికి కనీసం 50 సంవత్సరాలు పడుతుంది.

ఇప్పుడు మరో భారతీయ 'చేప' కథ.

1984 లో భోపాల్ లో యూనియన్ కార్బైడ్ కంపెనీలో రసాయనపు గ్యాస్ బయటికి చిమ్మింది. అమెరికా కంపెనీ నిర్మించిన ఈ ఫాక్టరీలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తలేవీ తీసుకోలేదు – కొన్ని కోట్లు ఖర్చవుతుంది కనుక. అప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. పదిహేనువేలమంది

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

దారుణమయిన మరణం పాలయారు. 'చావు' లో స్థాయిలను నిర్ణయిస్తే ఈ చావు వరల్డ్ ట్రేడ్ సెంటర్ చావుకన్న భయంకరమైనది – 26 ఏళ్ళ తర్వాత ఇప్పటికీ దాని భయంకరమైన పరిణామాలతో ఎందరో దిక్కుమాలిన చావుకి కారణమయినదీను. అప్పుడు రాజీవ్ గాంధీ మన ప్రధాని.ఘనత వహించిన అర్జున్ సింగ్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి. కంపెనీ అధిపతి వారెన్ ఆండ్రసన్ ను అరెస్టు చేశారు. నాలుగో రోజున – కేవలం నాలుగో రోజున – వారిని ఓ ప్రత్యేక విమానంలో ఎక్కించి పంపించాలని రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ ఆదేశాలిచ్చింది. ఆండర్సన్ కి బెయిల్ మంజూరయి, ముఖ్యమంత్రి వెళ్ళే ప్రత్యేక విమానం (సెస్నా)లో సమస్త రాచ మర్యాదలతో కలెక్టరు మోతీసింగ్, అప్పటి పోలీసు అధికారి స్వరాజ్ పాల్ ఆయన్ని స్వయంగా విమానం ఎక్కించారు. (గమనించండి – చావుల లెక్కలో వీరి నేరం బిన్ లాడెన్ నేరానికి మూడున్నర రెట్లు). వేద్ ప్రకాశ్ గ్రోవర్ అనే పైలట్ గంటన్నరలో ఆండర్సన్ దొరగారిని ఢిల్లీలో దించారు. ఇంత పెద్ద నేరం చేసిన, అరెస్టయిన నేరస్తుడిని అంత తక్కువ వ్యవధిలో ఎలా వదిలారు? ఈ నేరానికి బెయిల్ కూడా నిషిద్ధం కదా? అయ్యా, వడ్డించేవాడు మనవాడు కావాలని సామెత. కంప్లయింట్ లో బెయిల్ ఇవ్వని నేరాల్ని తప్పించారు అధికారులు! ఆ విధంగా జైలులో కనీసం జీవితాంతం ఉండాల్సిన నేరస్తుడు సమస్త రాజభోగాలతో మరునాటికి అమెరికా చేరాడు.

ఇంత పెద్ద గోల్ మాల్ కేంద్రం ప్రమేయం లేకుండా జరగదని అప్పటి రాజీవ్ గాంధీ ప్రధాన కార్యదర్శి పి.సి.అలెగ్జాండర్ అనగా, కేంద్రం ప్రమేయం లేదని మరో సీనియర్ నేత ఆర్కే ధావన్ గారు అన్నారు. ఈ బురద ఇంకా లేస్తూనే ఉంది.

కేసు జరుగుతోంది. ఏదో దశలో 'ఉద్దేశపూర్వకం' కాని హత్యానేరంగా (కల్పబుల్ హోమిసైడ్) మోపిన అభియోగం కేవలం 'అశ్రద్ధ'గా మార్చారు. ఎవరు? ఎవరి మద్దతుతో? మొదటి నేరానికి పదేళ్ళ శిక్ష. రెండో నేరానికి రెండేళ్ళ శిక్ష. ఇంతకీ నేరస్థుడు ఎక్కడ? ప్రస్తుతం – వారెన్ ఆండర్సన్ 92 వ ఏట అమెరికా లాంగ్ ఐలెండులో చక్కని బంగళాలో మొక్కలకి నీళ్ళు పడుతూ మనకి దర్శనమిచ్చారు. అర్జున్ సింగ్ తనంతట తానే ఢిల్లీ మద్దతు, ప్రోద్బలం, ప్రమేయం లేకుండా నేరస్థుడిని దేశం దాటించగలరా? నిన్న ఆయన్ని ఎవరో అడిగితే 'సమయం వచ్చినప్పుడు చెబుతానూ' అని వక్కాణించారు. అంటే వారు చెప్పే కథ వేరే ఉన్నదన్నమాట! ఆయన నోరిప్పితే ఎన్ని కథలు బయటికి వస్తాయో. వారి దగ్గర ఎందరి మహానుభావుల గోత్రాలున్నాయో! వారికీ ప్రస్తుతం తొంభయ్యో పడి నడుస్తోంది. ఇప్పుడు అమెరికానుంచి తీసుకొచ్చి ఆండర్సన్ ని బోనెక్కించినా, పాత గోత్రాలను తవ్వి అర్జున్ సింగ్ గారుతమ పార్టీ నిర్వాకాన్ని చదివినా – వారిద్దరినీ పీకేది ఏమీ లేదు. రాజీవ్ గాంధీగారు ఎటూ లేరు. ఇక వీరిద్దరూ ఎప్పుడో ఒకప్పుడు గుటుక్కుమంటే – రాచకొండ విశ్వనాధ శాస్త్రి కథలో లాగ తన శత్రువు మహాశివరాత్రినాడు కన్ను మూస్తే వాడు స్వర్గానికి వెళ్ళిపోతాడని ప్రత్యర్ధి ఏడ్చినట్టు మనం ఏడవాలి.

అసలు ఘోరం అది మాత్రమే కాదు. జరిగిన నష్టానికి మూడు బిలియన్ల పరిహారాన్ని కోరుతూ భారత ప్రభుత్వం అమెరికాలో కంపెనీ మీద కేసు పెట్టింది. అమెరికాలో తమ పప్పులుడకవని ఆ కేసుని ఇండియాకి బదిలీ చేయించుకుంది అమెరికా కంపెనీ! భారతదేశం న్యాయవ్యవస్థ ఘనత ఆ కంపెనీకి తెలుసు కనక. అడిగిన నష్టపరిహారానికి రాజీగా కేవలం పదిహేను శాతం – అంటే 147 మిలియన్లు ఇచి చేతులు కడుక్కుంది. ఈ రాజీకి కారణం ఎవరు? ఏ నష్టానికి ఈ డబ్బు ఊరడింపు? ఇక్కడ మరో మెలిక. ఇంతకూ ఆ 147 మిలియన్లూ ఏమయాయి? ఎవరికిచ్చారు? ఎవరు తిన్నారు? ఏ ఖాతాల్లోకి మాయమయాయి? ఈ ప్రశ్నలు నావికావు. మాజీ ఎన్నికల కమీషనర్ జీవీజీ కృష్ణమూర్తిగారు పత్రికా ముఖంగా

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అడిగారు. ఆండర్సన్ ని అమెరికానుంచి రప్పించే ఏర్పాట్లు చెయ్యవద్దని ఢిల్లీనుంచి తనకు ఆ రోజుల్లో వ్రాత పూర్వకమైన ఆదేశాలు వచ్చాయని సిబీఐ  అధికారి లాల్ గారు బల్లగుద్దారు. ఎవరి పుణ్యమిది? ఈ భయంకరమైన గూడుపుఠాణీ వెనక డబ్బు ఉందా, బెల్లింపు ఉందా? అధికార దుర్వినియోగం ఉందా? తమ ప్రజల పట్ల నిర్లక్ష్యం ఉందా?  పరిపాలనలో రాజీ ఉందా?  అసమర్ధత ఉందా? స్వార్ధం ఉందా? ఈ ప్రశ్నలు 26 సంవత్సరాల పాతవి. ఇప్పటికీ ఆ భయంకరమైన గ్యాసు ప్రభావానికి దుర్మరణం పాలవుతున్న ఎందరో నిర్భాగ్యుల ఆక్రోశానివి. వీటికి ఎవరు సమాధానం చెపుతారు? అసలు నిజమైన సమాధానాలు మనం వినగలుగుతామా?

3000 వేల మంది చావుకి ఒక దేశపు ఆర్ధిక వ్యవస్థని 50 సంవత్సరాల వెనక్కి తోసేసిన దేశం – ఇంకా దొరకని బిన్ లాడెన్ కోసం ఇప్పటికీ పాకిస్థాన్ లో దాడులు జరుపుతున్న దేశం – 20 వేల మంది చావుకి కారణమయిన పెద్దమనిషిని – తమ పంచలోనే నిమ్మకు నీరెత్తినట్టూ కాపాడుతోంది. గాజులు తొడిగించుకున్న ఎన్నో ప్రభుత్వాలు అన్ని నిజాలూ ఎరిగి ఏమీ చెయ్యకుండా తమ ప్రజల్ని క్రుంగిపోనిచ్చాయి.  రెండో ప్రపంచ యుద్ధంలో మారణహోమానికి కారణమయిన నాజీ హంతకులు మొన్నటిదాకా అక్కడా అక్కడా బయటపడుతూనే ఉన్నారు. కాని మనదేశంలో 20 వేలమంది మారణహోమానికి కారణమయిన హంతకులు రాచమర్యాదలతో స్వదేశాలకి తరలిపోతున్నారు. వారెన్ ఆండర్సన్ లూ, దావూద్ ఇబ్రహీంలూ, మాజిద్ మెమూన్ లూ, అఫ్జల్ గురులూ – అంతా క్షేమంగా, హాయిగా ఉన్నారు.

కేవలం ముస్లిం అయిన కారణానికి ఈ దేశం ప్రేమించే ఓ పాపులర్ నటుడు  షారూక్ ఖాన్ ని – మొన్ననే అమెరికా విమానాశ్రయంలో నిలదీసింది. నేరస్తుడని తెలిసిన, కనిపిస్తున్న, గుర్తుపట్టిన, రుజువయిన, దారుణమయిన హంతకులని మనం ఏమీ చెయ్యలేకపోతున్నాం. ఎందుకని?

'ఏడు చేపల కథ' తెలియని ఈ తరానికి – ఇది పసందయిన డెబ్బై చేపల ఆధునిక నమూనా కథ.

(జూన్ *14,* 2010)




# (June 21, 2010) World War ప్రపంచ సమరం

1994 జులై 2. ప్రపంచ బంతి ఆట పోటీలలో కొలబియా ఆటగాడు ఆంద్రీ ఎస్కొబార్ తన దేశం తరఫున ఆడుతూ, ఆటలో పొరపాటున తన దేశానికే గోల్ చేసుకున్నాడు. ఆట మీద కొన్ని కోట్ల పందాలు నడిచాయి. ఊహించని నష్టాలతో లోపయకారీ వ్యాపారులంతా ఉక్కిరిబిక్కిరయారు. హాంబర్ట్ కాస్త్రో మురోజ్ అనే అభిమాని – దక్షిణ అమెరికా రన్నింగ్ కామెంటరీ చెప్పేవాళ్ళు అరిచినట్టు 'గో....ల్' అని అరుస్తూ పన్నెండు బులెట్లు ఎస్కొబార్ మీద పేల్చాడు. ప్రపంచం షాక్ అయిపోయింది. లక్షా ఇరవై వేలమంది అతని అంత్యక్రియలకి హాజరయారు. కొలంబియాలో ఎస్కొబార్ శిలావిగ్రహాన్ని ప్రతిష్టించారు.

1970. ఎల్ సాల్వెడార్ లో 18 ఏళ్ళ అమ్మాయి అమేలియా బోల్నాయిస్ ప్రపంచ కప్పు బంతాట చూస్తోంది. తన దేశం మీద హోండొరాస్ ఆటగాడు రాబర్టో కార్డోనా గోల్ చేశాడు. ఆమె గుండె పగిలింది. లేచి వెళ్ళి డ్రాయర్లో తన తండ్రి పిస్తోలు తీసి తనని తానే కాల్చుకుంది. ఆమె అంత్యక్రియలకి రాజధాని నగరమంతా హాజరయింది. ఆమె శవ పేటిక వెనుక ఆ దేశపు అధ్యక్షుడు, మంత్రులు నడిచారు. వారి వెనక సాల్వెడార్ ఆటగాళ్ళందరూ తలలు వంచుకుని నడిచారు.

బంతి ఆట చాలామందికి వినోదం. కొంతమందికి ఉపాధి. ఎంతో మందికి అది జీవిత లక్ష్యం. కాని కొన్ని దేశాలకి అది జీవన్మరణ సమస్య. వారి సంస్కృతికి ప్రతీక. కొందరికి అది మతం. జాతి బేధం, కుల బేధం వీటన్నిటికన్నా ఎక్కువ.

చాలా దేశాలు తన దేశ స్వాతంత్ర్యం కోసం యుద్ధ భూముల్లో కాదు, బంతాట గ్రౌండుల్లో యుద్ధాలు జరుపుతారు. బంతాట కారణంగా దేశాలు శతృత్వాన్ని పెంచుకున్న సందర్భాలున్నాయి. క్రొయేషియా, బెల్ గ్రేడ్ అభిమానులు 1990 లో బంతాట మైదానంలో ముష్టి యుద్ధానికి దిగినప్పుడు – అది అక్కడితో ఆగలేదు. చినికి చినికి గాలివాన అయి క్రొయేషియా స్వాతంత్ర పోరాటంగా రూపుదిద్దుకుంది. మొన్నటికి మొన్న ఈ సంవత్సరం ప్రపంచ కప్పు పోటీల్లో పాల్గొనే అర్హత పొందడానికి జరిగిన బంతాట పోటీల్లో అల్జీరియా, ఈజిప్టు దేశాల అభిమానులు రెచ్చిపోయారు. ఎదుటి ఆటగాళ్ళ మీద విరుచుకు పడ్డారు. అంతే. ఈజిప్టు దేశాల అభిమానులు రెచ్చిపోయారు. ఎదుటి ఆటగాళ్ళ మీద విరుచుకుపడ్డారు. అంతే. ఈజిప్టు, అల్జీరియాళ మధ్య దౌత్య సంబంధాలు తెగిపోయాయి.

ఆటని చూసేవారిలో ఆనందం కాక అర్ధ రహితమైన ఆవేశం, అల్లాకి ప్రార్ధనలు, అరుపులు, గుండెలు బాదుకోవడం, కక్షలు, తమ దేశం ఓడిపోతే ఆత్మహత్యలూ – ఇవన్నీ షార్జాలో భారత పాకిస్థాన్ క్రికెట్ పోటీల్లో  స్థాళీపులాక న్యాయంగా చూశాం. బంతాట వీటికి పరాకాష్ట.

1994 లో ఇటలీని గెలిపించి ప్రపంచానికి మకుటంగా నిలిపిన ఆటగాడు రోబర్టో బాగ్గియో – ఇటలీ తరఫున ఆరు గోల్స్ చేశాడు. బ్రెజిల్ తో ఆడుతూ అయిదో పెనాల్టీకి బంతిని కొట్టాడూ. గోల్ పోస్టు అంచుకి బంతి తగిలి బయటికి ఎగ్గిరిపోయింది. అంతే. అతని జీవితం అక్కడ

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

నిలిచిపోయింది. 'ఆ క్షణంలో నా తల దిమ్మెక్కిపోయింది. నా జీవితంలో అది భయంకరమైన క్షణం. ఇప్పటికీ ఆ బంతిని కొట్టిన క్షణం కలలోకి వస్తుంది. చేతనయితే ఆ క్షణాన్ని చెరిపెయ్యాలని విలవిలలాడుతుంటాను' అన్నాడు.

బంతాట గురించి రాయడానికి ఒక కాలం చాలా కురుచ. నేను సినిమా వాడిని కనక ఓ సినిమా కథతో ముగిస్తాను. చిత్రం విజయానికి రకరకాల హంగుల్ని ఆపోశన బట్టే హాలీవుడ్ నిపుణులకి – ఓ కొత్త ఆలోచన వచ్చింది. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల్నీ వెర్రెక్కించేది ఏది? బంతి ఆట. ఈ శతాబ్దంలో ఎవరూ మరిచిపోలేని మారణ హోమం ఏది? రెండవ ప్రపంచ యుద్ధం. నాజీల దుర్మార్గం. ఈ రెండింటినీ కలిపితే! ఎవరికో ఈ ఆలోచన వచ్చింది. దర్శకుడు – జాన్ హూస్టన్. ఇప్పుడు సినిమా కథ ఇది. రెండో ప్రపంచ యుద్ధంలో చాలా మంది మిత్ర రాజ్యాల వారు నాజీ ఖైదుల్లో ఉన్నారు. ఒక ఖైదుకి బంతి ఆటంటే పిచ్చి ఉన్న నాజీ ఆఫీసరు. మిత్ర రాజ్యాల ఖైదీలకు, జర్మన్ ఆటగాళ్ళకూ బంతాట పోటీ పెట్టాడు. అక్కడా వాళ్ళని చిత్తుగా ఓడించాలని ఆఫీసరు కోరిక. కాగా, బంతాట దురద తీరుతుంది. పకడ్బందీగా కాపలాలు పెట్టి ఆటని నిర్వహించాడు. ఆటలో మిత్ర రాజ్యాల ఖైదీలు గెలిచారు. స్టేడియం లో ఆట చూడవచ్చిన వేలాది ప్రేక్షకులు రెచ్చిపోయారు. తన్మయులయిపోయారు. పెద్ద అలజడి. దొమ్మీ. కొన్ని వేలమంది మధ్యనుంచి – పదకొండు మంది ఆటగాళ్ళూ – నాజీ ఆఫీసర్లు నిస్సహాయంగా చూస్తుండగానే తప్పించుకుపోయారు. ఇదీ కథ. సినిమా పేరు. ఎస్కేప్ టు విక్టరీ (1988)

న్యాయంగా కథగా పెద్ద విశేషం లేదు. కాని ఈ పదకొండు మంది మిత్ర రాజ్యాల ఆటగాళ్ళెవరు? 1988 లో ప్రపంచాన్ని ఊపి ఉర్రూతలూగించిన ప్రపంచ ప్రఖ్యాతి బంతి ఆట స్టార్స్ – పీలే, బాబీ మూర్, జాన్ వార్క్, అస్వాల్డో ఆర్డైల్స్ రాబిన్ టర్నర్, గోల్ కీపర్ గా ఆ రోజుల్లో ప్రపంచ ప్రఖ్యాతిని సంపాదించిన గోర్డన్ బాంక్స్, లీ షానోవ్ – వీరంతా. ఇది ఈనాటి ఐపిఎల్ నమూనా. బుడా పెస్టో బంతాట స్టేడియంలో ఆటని షూట్ చేశారు. లే షానన్ అనే మరో ప్రసిద్ధుడు ఈ ఆటని నిర్దేశించాడు. వీరు కాక సిల్వెస్టర్ స్టాలోన్, మైకేల్ కెయిన్ వంటి హాలీవుడ్ నటులున్నారు. ఈ సినిమాని నిర్ఘాంతపోతూ కలకత్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో చూశాను.

ఈ సినిమా చూడడానికి ఎవరూ రారు? ఇటు బంతాట ప్రియులూ, అటు సినిమా ప్రియులూ విరగబడి చూశారు. 1961 లో వచ్చిన హంగేరీ నాటకాన్ని మాతృకగా ఈ సినిమా తయారయింది. ఇటు వాస్తవాన్నీ, అటు సినీగ్లామర్ నీ కలిపి కొత్త రసాయనాన్ని తయారు చేశారు – సినిమాలో.

మనకి కొత్తగా అనిపించవచ్చుగాని – పీలే, మారడోనా, బాగ్గియో, రొనాల్డో, లియొనల్ మెస్సీ – ఈ పేర్లన్నీ బంతాట ప్రియుల్ని మత్తెక్కించే మారణాయుధాలు. నేను ఇటలీలో నేపుల్స్ కి వెళ్ళినప్పుడు – సముద్రానికి అభిముఖంగా ఉన్న మారడోనా బంగళా ముందు మా గైడ్ మమ్మల్ని నిలబెట్టి – అక్కడికి తీసుకు వచ్చినందుకే గర్వపడిపోయాడు. 'నేపుల్స్ చూశాక ప్రాణం పోయినా పరవాలేదు ' (సీ నేపుల్స్ అండ్ డై) అన్న సూక్తిని గుర్తు చేసుకుంటూ మా ఆవిడ ఆ నగర సౌందర్యాన్ని జుర్రుకుటోంది. నేను మారడోనా బంగళా కంటే దానిని చూపిన ఈ అభిమానిని అబ్బురపాటుతో చూస్తూ నిలబడ్డాను.




దక్షిణాఫ్రికాలో నెలరోజులపాటు తొమ్మిది వేర్వేరు మైదానాలలో 32 దేశాలు పాల్గొనే ఈ అంతర్జాతీయ 'ఉన్మాదం' చూస్తూ మతులు పోగొట్టుకుంటున్నవాళ్ళు ప్రపంచమంతటా ఉన్నారు. నాకయితే ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో జరిగే ఈ మొట్టమొదటి అంతర్జాతీయ సమ్రంభం ప్రారంభోత్సవంలో – ఆఫ్రికా తమ తొలినాటి ఆటవిక సంస్కృతినీ, తామ జానపద వైభవాన్నీ గర్వంగా ప్రదర్శించడాన్ని గర్వంగా చూశాను. ఆ ప్రారంభోత్సవంలో ఒక్క తెల్ల ముఖం లేదు. శతాబ్దాల దాస్యం తర్వాత వారు సాధించుకున్న స్వాతంత్ర్యమిది. ప్రపంచ కప్పు విజయం కన్న – ఓ జాతి గర్వంగా సాధించుకున్న స్వాతంత్ర్యమిది. ప్రపంచ కప్పు విజయం కన్న – ఓ జాతి గర్వంగా సాధించుకున్న తమ వ్యక్తిత్వాన్ని ప్రారంభోత్సవంలోనే చాటుకోవడం – పోటీ ప్రారంభం కాకుండానే వారు కొట్టిన పెద్ద 'గోల్ ' గా నాకు కనిపించింది

(జూన్ *21,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (June 28,2010) Poverty As Investment పేదరికం పెట్టుబడి

ప్రతి మంగళవారం మా పెద్దబ్బాయి వడపళనిలో కుమారస్వామి గుడికి వెళుతుంటాడు. ఆ గుడి ముందు ఓ 65 సంవత్సరాల ముసిలావిడ బిచ్చమెత్తుకుంటుంటుంది. నాకోసారి ఆమెని చూపించాడు. ఆమెకి ఓ వసతిని కలిపించాలని అనుకుంటున్నట్టు చెప్పాడు మంచిపని. ఓ వృద్ధాశ్రమంతో మాట్లాడి, ఆమెని చేర్చుకోడానికి డబ్బు కట్టి, ఆమెను అక్కడికి తీసుకెళ్ళి విడిచి పెట్టాడు.ఆమెకి కావలసిన చీరలు కొనిపెట్టాడు. సరిగ్గా రెండు వారాలు తిరగకుండా ఆ ముసిలావిడ గుడిముందుకు వచ్చేసింది. కళ కళలాడుతూ, ప్రశాంతంగా ముష్టి ఎత్తుకుంటూ కనిపించింది.

ఉపాధి కొందరికి బోర్ కొడుతుంది. కాగా లాభసాటి కాదు. పేదరికంలో కొందరికయినా థ్రిల్ ఉంది. ఏ రోజు ముష్టిలో ఆ రోజు కొత్త అడ్వంచర్ ఉంది. కొత్త రాబడి ఉంది. వ్యాపకం ఉంది. అన్నిటికీ మించి నలుగురి మధ్యా గడిపే అవకాశం ఉంది.

ఈ సంవత్సరం తొలి రోజుల్లో తమిళనాడు డి.ఎం.కె ప్రభుత్వం స్కూళ్ళల్లో చదువుకుంటున్న పిల్లలందరికీ సైకిళ్ళు ఇవ్వాలని నిర్ణయించింది. అది గొప్ప ఉపకారం. నేను రోజూ కచ్చేరీకి హాజరయే మైలాపూర్ పి.ఎస్.హైస్కూలు ప్రాంగణంలో కొన్ని వందల సైకిళ్ళను పార్టులన్నీ చేర్చి సిద్ధం చేశారు. అన్నీ లేత నీలం రంగు సైకిళ్ళు. పిల్లలకు ఇచ్చారు. ఆ తర్వాత – ఒక్కరోజు – ఒక్కరోజయినా – ఒక్క విద్యార్థి అయినా – ఆ సైకిలు మీద స్కూలుకి రావడం నేను చూడలేదు. కాగా సైకిళ్ళ మీద కూరగాయలు, పళ్ళు అమ్ముకునే వాళ్ళూ, వాచ్ మెన్ లూ, పాలవాళ్ళూ, పేపర్ బోయ్ లూ ఆ సైకిళ్ళు తొక్కుతూ కనిపించారు. పేదవాడికి వెయ్యి రూపాయల సైకిలు చేతికొచ్చింది. అతని ఆనందం దాని వినియోగం కాదు. దాని ద్వారా వచ్చే రెడీ కాష్. దాన్ని ఏ అయిదు వందలకో అమ్మేసి నాలుగు రోజులపాటు మందు ఖర్చుగా తర్జుమా చేసుకుంటాడు. లేదా కూరలు కొనుక్కుంటాడు. లేదా పెళ్ళాన్ని సినిమాకు తీసుకువెళతాడు. మరి కుర్రాడు? రోజూ నడిచే స్కూలుకి వెళుతున్నాడు. ఇప్పుడూ వెళతాడు.

ప్రభుత్వం సదుద్దేశంతోనే గుడిసెల్లో ఉండేవాళ్ళకి ఇళ్ళు కట్టించి ఇచ్చింది. మెరీనా బీచ్ లో లైట్ హౌస్ కి పక్కన వందలమందికి వసతి ఫ్లాట్లు కట్టించి ఇచ్చారు. విచిత్రం ఏమిటంటే ఆ వందల ఫ్లాట్లలో ఉండే 95 శాతం వారు అద్దెకున్నవారు. మరి పునరావాసితులయిన వారెక్కడ? గవర్నమెంటు ఔదార్యాన్ని సొమ్ము చేసుకుని నగరంలో మరో చోట గుడిసెని వేసుకున్నారు. ఈసారి కొడుకు పేర ఫ్లాటు వస్తుంది. ఇలా రెండు మూడు ఫ్లాట్ల అద్దెతో వేపేరీ, అయినవరం రైల్వే లైన్ల పక్క మురికివాడల్లో మూడు పువ్వులూ ఆరు కాయలుగా జీవిస్తున్నారు.

డిఎంకె ప్రభుత్వం కిందటి ఎన్నికల్లో చాలామందికి ఉచితంగా కలర్ టీవీలు పంచింది. పేదవాడికి కలర్ టీవీని ఇవ్వడం ఉపకారం కాదు. కొత్త బాధ్యత. కలర్ టీవీ వాడడానికి ముందు కరెంటు కావాలి. టీవీ చూశాక కరెంటు చార్జీలు కట్టుకునే స్తోమతు కావాలి. అన్నిటికీ ముందు టీవీ ముందు కూర్చుని చూసి ఆనందించే వ్యవధి కావాలి. ఇంకా ముందు తీరికను ఇవ్వగలిగే ఆదాయం కావాలి. వెరసి – కలర్ టీవీ ఇచ్చే ఆనందానీ పేదవాడికీ మధ్య నాలుగు మజిలీలు ఉన్నాయి.




ఒక నమూనా పేదవాడిని తీసుకుందాం. రైల్వే కళాసీ. ఉదయం అయిదు నుంచీ రాత్రిదాకా రెక్కలు ముక్కలు చేసుకుంటాడు. పెళ్ళాం ఏ కూలిపనో చేస్తుంది. ఇద్దరూ ఇల్లు చేరతారు. ఇద్దరూ ఉడుకు నీళ్ళు స్నానం చేసి ఇద్దరూ చెరో వంద మిల్లీల సారాని బిగించి, వేడి వేడి గంజి తాగి మంచం మీద పడిపోతారు. మళ్ళీ పొద్దుటే చాకిరీ. మరి ఇంట్లో కలర్ టీవీ మాట? గుడిసెలో కలర్ టీవీ పెట్టుకుని కాలు మీద కాలేసుకుని ఆనందించే వ్యక్తి మానసిక, ఆర్థిక, నైమిత్తిక సంస్కారానికీ వాస్తవానికీ చాలా దూరం ఉంది.

కలర్ టీవీ దాకా ప్రయాణం చెయ్యడానికి – అతని ఉపాధి స్థాయి మెరుగుపడితే, ఆ విధంగా ఆదాయం సమకూరితే, తన బిడ్డకి పదో తరగతిదాకా చదువు చెప్పించుకోగలిగితే, ఆ కుర్రాడు టీవీ చూడాలని ఉత్సాహపడితే, తనకు లేని, సాధ్యం కాని exposure కొడుక్కి కల్పించాలన్న ధ్యాస – మూల కారణం టీవీ కాదు – కొడుకు జిజ్ఞాస – గమనించాలి – అప్పుడు కళాసీ కష్టపడి కలర్ టీవీ కొంటాడు. భార్య ఆ టీవీ మీద ఓ పువ్వుని ఉంచి తన కొడుకు మరో వర్గానికి ప్రయాణం చెయ్యడాన్ని చూసి గర్వపడుతుంది. ఆ దశలో కల టీవీ అభ్యుదయానికి ప్రతీక. గవర్నమెంటు తాయిలం కాదు.

కళాసీ జీవితంలో కలర్ టీవీ నాలుగో మజిలీ. వైజ్ఞానిక, సాంఘిక విప్లవం. దీనిని సాధించడానికి వ్యవస్థ రెండు తరాల అభ్యుదయానికి ఊతం ఇవ్వాలి. కాని –మెజారిటీ, అధికారం, పదవిని మాత్రమే నమ్ముకునే రాజకీయ అల్పాయుష్కులకు అంత వ్యవధి ఎక్కడుంది? ముందు ఎన్నికలకి తాము ఉంటామో ఊడుతామో తెలియని పరిస్థితి. ప్రజల విశ్వాసాన్ని కాక, ప్రజలామోజు 'ల్ని రెచ్చగొట్టి వాడుకునే 'యావ '.

అందుకే politician thinks of the next day while a statesman thinks of the next generation.

ఏతావాతా, ఏం జరిగిందంటే ఏ గుడిసెలోనూ కలర్ టీవీ కళ్ళు విప్పలేదు. దళారుల సహాయంతో సరసమయిన ధరలకు అమ్ముడు పోయాయి. కలర్ టీవీ సంపాదించుకున్నవాడు చక్కని విందునీ, మందునీ సమకూర్చుకున్నాడు . ప్రభుత్వానికి కావలసిన ఓటుని ఇచ్చాడు. ఇచ్చిపుచ్చుకోవడాలు సరిపోయాయి.

ఆ మధ్య ఇదే ప్రభుత్వం పేదలకు అతి సరసమయిన ధరలకు – అతి ఖరీదయిన, మేలయిన రకం బియ్యాన్ని రేషన్ కార్డుల మీద ఇచ్చారు. రెక్కలు విరుచుకున్న అట్టడుగు అమనిషి అంత ఖరీదయిన బియ్యాన్ని వండుకుంటాడా? మరుసటి వారం నుంచే ఆంధ్రా, కర్ణాటక పొలిమేర్లలో వందలాది బస్తాల బియ్యాన్ని పొరుగు రాష్ట్రాలకు తరలిస్తుండగా దొరికాయి.

ఇన్ని చెప్పాక ఒక్క విషయం చెప్పాలని నా మనస్సు పీకుతోంది. పేదరికం వ్యసనం. ఇప్పటి వ్యవస్థ ఇచ్చే తాత్కాలిక ప్రయోజనాల దృష్ట్యా మంచి పెట్టుబడి. వారి అవసరాలు తీరడం వల్ల ఓట్లు వస్తాయి కాని వారి లోట్లు తీరవు. కాగా, తాయిలాలను ఊరించి పంచేవాళ్ళ అవసరాలేమీటో వీరికి తెలుసు. వాటిని ఉపయోగించుకోవడం అలవాటయిపోయింది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

పేదరికంలోంచి బయటపడడానికి ఒక దృక్పథం కావాలి. ఆ దృక్పథాన్ని సంస్కారం ఇస్తుంది. విద్య సంస్కారాన్ని ఇస్తుంది. పేదల స్థాయినీ, వారి ఆలోచనా పరిధినీ విస్తృతం చేయగల వికాసాన్ని కలిగించాలి.

ఇదే అలనాడు అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పింది. ఇదే పాటించకుండా రాజకీయ నాయకులు తాయిలాలు పంచి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రస్తుతం నడుస్తున్న 'రిజర్వేషన్లూ కూడా ఈ తాయిలాల లిస్టులో అగ్రస్థానంలో ఉంటాయి. అందువల్ల నిజమైన అట్టడుగు వర్గాలకు టీవీల్లాంటి తాత్కాలిక అవసరాలు తీరతాయి. ఓట్లు పెట్టెలు నిండుతాయి. కాని తరతరాలకు అందవలసిన 'వికసనం ' అందదు. ఈ విషయం కాస్త ఆలోచించగల ఈ వర్గాలలో కొందరికయినా మనస్సులో ఏ మూలో తట్టకుండా పోదు. కాని పబ్బం గడుపుకునే యావ ఆ ఆలోచనని తుంచేస్తుంది.

సినిమా టిక్కెట్లు పంచుతున్నారు. ముందు సినిమా చూడు. "ఆ సినిమా టిక్కెట్టు సంపాదన మార్గం చెప్పండి బాబూ!" అని ఎవరూ అడగరు. కానీ ఇందులో కిటుకు ఏమిటంటే – ఉచితంగా ఇచ్చే టిక్కెట్టుతో – వాళ్ళు చూపెడుతున్న బొమ్మనే మీరు చూస్తున్నారు. ఆ రెండు గంటల వినోదం – తద్వారా 'రెచ్చే ' ఆలోచన ఆ తాయిలాన్ని 'మప్పిన ' వారి అవసరం. మరో మాటలో చెప్పాలంటే – వారి ఆయుధం.

*(జూన్ 28, 2010)*

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (July 05,2010) Rhythm లయ

ఇవాళ్టితో వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్ షిప్పు పోటీలు ముగుస్తాయి. గత రెండు మూడు సంవత్సరాలుగా – ఈ టెన్నిస్ పోటీలు చూడడానికి టీవీకి అతుక్కు పోవడానికి మరో ముఖ్యమయిన కారణం ఉంది.అది "రోలెక్స్" వాచీ ప్రకటన స్పాట్. (ఇప్పటిది కాదు ఇంతకుముందు చేసింది ఇప్పుడు వేస్తున్నారు) అది అద్భుతం. ప్రపంచ స్థాయి ఆటగాడు రోజర్ ఫెడరర్ ని అంతే ప్రపంచ స్థాయి కెమెరామన్, దర్శకుడు – ప్రపంచ స్థానంలోనే 30 సెకన్ల చిత్రాన్ని నిర్మించాడు. ఇంత కంటే వివరించడానికి నాకు మాటలు చాలవు. మీరు చూడాలి . వెలుగు నీడల్లో ఫెడరర్ బంతిని కొట్టే భంగిమలు ప్రయత్నించినా నిర్ణయించగలిగేవికావు. ఒక మహా 'కళాకారుడు ' (గమనిచండి – ఆటగాడు అనడంలేదు) ఒక తన్మయ దశలో అలవోకగా చేయగలిగేవి. ఆ శరీరం కదలికలో సంగీతం పలుకుతుంది. ఆ సంగీతాన్ని – వెలుగునీడల సమ్మేళనంగా – స్పాట్లో ఆఖరి ఫేడవుట్లో బంధించారు – అద్భుతం.

ఇంత చెప్పాక మరొక కోణాన్ని ఆవిష్కరించడానికే ఈ కాలం. ప్రపంచంలో అతి శక్తివంతమైన, అతి ఉన్నతమైన స్థాయిలో ఏ కళయినా అంత సౌందర్యాన్ని సంతరించుకుంటుంది. లేదా – మరో విధంగా చెప్పాలంటే – ఏ గొప్ప సౌందర్యమయినా అంత శక్తివంతమై తీరాలి. ఆది శంకరుల "సౌందర్య లహరి " కి మూల సూత్రం ఇదే. అమ్మ ఆది పరాశక్తి. అనిర్వచనీయమయిన మూల శక్తి అది. ఆ కారణానికే అది అనిర్వచనీయమయిన సౌందర్యవంతం . దీనికి ఋజువు సౌందర్య లహరి లేదా ముఖపంచసతి.

ప్రపంచాన్నంతటినీ జయించే ఓ ఆటగాడి – కదలికలోనే ఇంత లయ , సౌందర్యం ఉంటే – ప్రపంచాన్ని సృష్టించిన శివశక్తి ఎంత సౌందర్యవంతం కావాలి? అదొక గొప్ప రిథిం (లయ). దాని పరాకాష్ట – మళ్ళీ అలౌకికమయిన సంగీతం. అందుకే లలిత కళలన్నీ శివమయం అన్నారు. ఈ కాలం పరమార్థం ప్రవచనం కాదు. ఈ గొప్ప అనుభూతికి నేలబారు నమూనాగా ఈ రోలక్స్ ప్రకటనని మీ ముందుంచుతున్నాను. దీనికి శివుడు, గోంగూరా ఎందుకయా అనుకునేవాళ్ళకి నమస్కారం. మరో చిన్న ఉదాహరణ నేను టాంజానియా వెళ్ళినప్పుడు – అడవుల్లో – నా చెయ్యి చాచితే – తగిలేంత దగ్గరగా ఆరు సిం హాలు మా జీపు చుట్టూ పడుకున్నాయి. దూరం నుంచి చూస్తే – మృగరాజు ఠీవి, హుందాతనం వర్ణనాతీతం. దగ్గరికి వచ్చే కొలదీ – ఆ సౌందర్యం భయంకరమయిన 'శక్తీగా మాత్రమే గుర్తుకువస్తుంది. రెండు విభిన్నమయిన ఎల్లల మధ్య ప్రయాణమిది. ఒక ఎల్ల – సౌందర్యం. మరొక ఎల్ల – శక్తి, ఔన్నత్యం. సిం హం జంతువుని వేటాడే దృశ్యాన్ని ఎన్నిసార్లో డిస్కవరీ ఛానల్ లో చూస్తాం. ఎన్నిసార్లో చూసినా తనివి తీరదు. సిం హం చేస్తున్న హింస మనల్ని ఆకర్షిస్తోందా? కాదో — ఆ క్షణంలో ఒక ప్రాణి చూపే ప్రాథమిక శక్తి యొక్క అపూర్వమయిన సౌందర్యం మనల్ని అక్కడ నిలుపుతుంది.ఆ క్షణంలో హింసని మరిపిస్తుంది. వెంటాడే జంతువుని పట్టుకోవడానికి లంఘించే సిం హం ఆ లంఘనని కేవలం 40 సెకన్లు మాత్రమే నిలపగలదు. జంతువుని ఒడిసి పట్టుకోవటానికి ఏ క్షణంలో ఆ వేగాన్ని సంధించాలో అదీ సృష్టి రహస్యం. అదీ సౌందర్యం...

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ
కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

సెకనులో ఏ నలభయ్యో వంతులోనో తనవేపుకి వచ్చే బంతిని ప్రత్యర్ధి వేపు ఏ స్థానానికి కొట్టాలో నిర్ణయించే జీనియస్సే – ఒక వ్యక్తిని – ప్రేరణని చేసింది. ఇవి రెండూ రెండు వేర్వేరు ఉదాహరనలు.ఒకటి ప్రాధమికం, రెండు సాధనాపూరితం.ఈ రెంటిలోనూ లయ ఉంది సౌందర్యముంది.ఉవ్వెత్తున 40 అడుగులు లేచిన స్సునామీ – ప్రళయాన్ని సృష్టిస్తుంది. ఆ తరంగం నీడలో ఉంటే – ఒళ్ళు చల్లబడుతుంది. కానీ వీడియోలో చూస్తే 'అమ్మో ' అంటాం. నిజానికి మనస్సు లోపల "ఆహా!" అంటోంది. కారణం – అది ప్రకృతి ప్రాధమిక శక్తి. దూరంగా నిలబడి చూసేవాడికది విస్మయకరం. ఆ శక్తికి లోనయి కొట్టుకు పోయేవాడికి మృత్యువు.

ప్రముఖ దర్శకుడు మృణాళ్ సేన్ చెప్పిన ఓ కథతో కాలం ముగిస్తాను. ఈ కథ మరో ప్రపంచ స్థాయి కళాకారుడు చార్లీ చాప్లిన్ కి అభిమాన కథ. దీని పేరు "రిధం" (లయ)

రెండు పొరుగు దేశాలు యుద్ధంలో తలపడ్డాయి. పొరుగు దేశం సైన్యాధిపతి ఈ దేశం సైన్యాధిపతికి ఖైదీగా దొరికాడు (బంగ్లా దేశ్ విముక్తికి భారత దేశం జరిపిన పోరాటంలో ఈ సంఘటన యధార్ధంగా జరిగింది). ఇద్దరూ సహాధ్యాయులు. స్నేహితులు. అయితే శత్రునాయకుడికి మరణదండన విధించారు. స్నేహితుడే ఆ శిక్షను అమలు చేయాలి. అయితే శిక్ష రద్దుకీ,క్షమాపణకి, దరకాస్తుపెట్టారు. శిక్ష అమలు నాటికి తీర్పు రాలేదు. ఏ క్షణాన్నైనా తీర్పు రావచ్చని స్నేహితుడు ఎదురుచూస్తున్నాడు. ఈలోగా శిక్ష అమలుకన్నీ ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. ఖైదీని ఎదురుగా నిలబెట్టారు. ఈ స్నేహితుడు – ఒక పక్క ద్వారాన్ని చూస్తూనే ఆర్డర్లు ఇస్తున్నాడు.

ఆరుగురు జవాన్లు ఎదురుగా తుపాకీలతో నిలబడ్డారు. ఆఖరి క్షణాల్లో ఆర్డర్లు ఇస్తున్నాడు.

"ఎటెన్షన్!"

ఆరుగురూ నిటారుగా నిలబడ్డారు.

"గన్స్"

ఆరుగురూ తుపాకులు ఎత్తారు.

"ఎయిం!"

ఆరుగురూ గురి పెట్టారు.

ఇప్పుడు ద్వారం దగ్గర వార్తాహరుడు కనిపించాడు క్షమాపణ లభించింది. స్నేహితుడికి ఆనందం. ఆవేశం.




"స్టాప్" అని  కేకే వేశాడు.

 ఆరు తుపాకులూ ఒక్కసారి పేలాయి.

అంతే.

ఒక లక్ష్యానికి ఆరుగురు జవాన్లు సిద్ధపడుతున్నారు. నిటారుగా నిలిచి,తుపాకులు ఎత్తి, గురి చూసి తరువాత రావలసిన ఆర్డరేమిటి? షూట్ అని. ఆఖరు ఆర్డర్ ఏమైనా అది ఒక ధ్వనే ఆ క్షణంలో వారి మనస్సులు ఒక లయ కి శృతై ఉన్నాయి.   ఆఖరి శబ్దమేదైనా తుపాకులు పేలతాయ్.ఆ క్షణంలో వారి మనసులకి  విచక్షణా  స్థాయి లేదు. ఒక లయకి సిద్దపడ్డాయి. తుపాకులు పేలాయి.

అంతే.

లయ ప్రాధమిక శక్తి.దానికి రోలక్స్ వ్యాపార ప్రకటన, ఫెడరల్ చిత్రం లోని నేలబారు ఉదాహరణ మనస్సులో ఊహించగలిగితే, భావించగలిగితే శివ శక్తిని లయకారకుడన్నారు! ఇక్కడ 'లయ' కి అర్ధం వినాశనము మాత్రమే కాదు, అద్భుతమయిన, అనూహ్యమయిన, అనిర్వచనీయమయిన, శృతిబద్ధ మయిన సౌందర్యం 'లయ 'కూడా!

(జూలై 5, 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






## (July 12, 2010) Ayyo..! Aahaa! అయ్యో!ఆహా..!

ఈ మధ్య చాలా చోట్ల చాలా రకాలయిన హత్యలు జరిగిపోతున్నాయి. వాటి గురించి వింటేనే గుండె బరువెక్కి వేదన కలుగుతుంది. మొన్నటికి మొన్న అజాద్ మరణం గురించి పేపర్లో చూశాం. అలాగే హేమచంద్ర అనే పాత్రికేయుడి మరణం. వారి తల్లిదండ్రులు, సమీప బంధువులు, స్నేహితులూ కార్చిన కన్నీరు, వారికి జరిగిన దుర్ఘటన, నిండు ప్రాణాలు బలయిపోయిన దైన్యత – ఇవన్నీ ఆయా పత్రికల పుణ్యమాంటూ తెలిశాయి. ఎన్నో వ్యాసాలు ఉదారంగా రాశారు. అవన్నీ జరిగిన దుర్ఘటన, జరగకూడని అన్యాయాన్ని వివరించాయి. పత్రికలు వారి తల్లిదండ్రులు, సానుభూతిపరులు ఫోటోలను చక్కగా ప్రచురించారు. ఇవన్నీ వారికి నిజమైన నివాళి. మనకూ బాధకలిగించిన సందర్భమది.

ఇంట్లో కూర్చుని పేపరు మాత్రమే చదువుకుంటున్న నాలాంటివాడికి అనిపిస్తుంది. ఆ మధ్య దంతెవాడలో చచ్చిపోయిన 83 మందికీ ఏ ప్రత్యేకత లేకపోయినా వాళ్ళకీ పెళ్ళాం, పిల్లలూ, తల్లులూ, తండ్రులూ ఉండరా? జీతం చేతికొస్తే ముందు జీవితాన్ని కాస్త మెరుగు పరుచుకుందామని ఆశపడే ఒక్క "మామూలు మనిషి"లేడా? జీతం రాళ్ళతో త్వరలోనే చెల్లెలి పెళ్ళి చేయాలని కలలు కనే ఓ వ్యక్తి కథయినా ఈ పత్రికలు రాస్తే బాగుండు అనే 83 కథలు, 116 మంది తల్లిదండ్రులు, కనీసం 300 మంది కుటుంబ సభ్యులు – వాళ్ళు బొత్తిగా నేలబారు మనుషులయినా వాళ్ళున్న ఊరిలో, వాళ్ళ వాడలో సానుభూతిపరులను లెక్కపెట్టినా 1200 మంది తేలవచ్చుకదా? పత్రికలకు ఒక్క ఫోటో కూడా దొరకలేదా?

ఆ మధ్య మొండెం ఒకచోట, కాలొక చోట, చెయ్యి ఒకచోట పడిన పోలీసు శవాన్ని రోడ్డు మీద చూశాం. అతని పేరు చంద్రయ్య అనుకుంటే – చంద్రయ్యకు తల్లిదండ్రులులేరా? అన్నలూ చెల్లెళ్ళూ ఉండరా? వీరి గురించి పత్రికలు వివరాలు సంపాదించి రాస్తే బాగుంటుంది. కొన్ని ఫోటోలు కూడా వెయ్యగలిగితే బాగుంటుంది. అంత్యక్రియల్ని చూపగలిగితే ఇంకా స్పందన కలుగుతుంది.

కాశ్మీరులో తొమ్మిదేళ్ళ కుర్రాడు చచ్చిపోయినందుకు పెద్ద ఊరేగింపు చేశారు. జవాన్ల మీద రాళ్ళేశారు. ఒక జవానుని చావబాదిన దృశ్యాన్ని ఒక ఛానల్ చూపించింది. వారి శిబిరాల మీద ఈ ఉద్యమ కారులు దండయాత్ర చేశారని చెపుతున్నారు. కనీసం పదిహేనుమందయినా చచ్చిపోయేదాకా అల్లర్లు జరగాలని ఈ ఉద్యమానికి పెట్టుబడిని పెట్టినవారి గొంతుని నిన్న ఛానల్ లో వినిపించారు. ఏ సానుభూతి బలమైనదో, ఏ వ్యాసం నిజమైనదో పత్రికలు చదివేవాళ్ళకి తెలియడంలేదు.

ఎన్నోసార్లు ఈ విషయం రాశాను. అయినా మరోసారి. రాజీవ్ గాంధీతోపాటు 18 మంది చచ్చిపోయారు. వాళ్ళకి – రాజీవ్ గాంధీ చేసిన "అన్యాయం"తో గాని, ఆయన్ని చంపినవారి లక్ష్యంతో గాని సంబంధం లేదు. వాళ్ళపేర్లేమిటి? వాళ్ళ కుటుంబాలు ఇప్పుడేమయాయి? వ్యవస్థ వల్ల దిక్కుమాలిన చావు చచ్చిన వారికేమయినా ఓదార్పు లభించిందా? ఎవరికయినా తెలుసా? వాళ్ళు రాజీవ్ గాంధీ అంత గొప్పవారు కాకపోవచ్చు. కాని వారి కుటుంబానికి వారే ఉపాధి కదా? వాళ్ళావిడ కార్చే కన్నీటికీ, సోనియాగాంధీ కార్చే కన్నిటికీ తేడా ఉండదు కదా? ప్రియాంక వందలాది కెమెరాల ముందు కన్నీరు కార్చింది. ఆనాడు చెయ్యని నేరానికి రాజీవ్ గాంధీతో పాటు మరణించిన "మారెప్పన్" కూతురు కన్నీటిని ఎవరయినా చూసారా?




స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక సమ్మె జరిగింది. "ఎక్కడా గొడవలు జరగలేదు బాపూజీ! సమ్మె సక్సెస్! కేవలం ఆరుగురే చచ్చిపోయారు!" అంటారు పటేల్ – గాంధీతో – చాలా తృప్తిగా. మహాత్ముడు దిగాలుగా "ఆ మాట ఆ చచ్చిపోయిన ఆరు కుటుంబాలకూ చెప్పి ఒప్పించు" అంటారు.

చచ్చిపోయిన కారణం – కొందరి చావుని ఉదాత్తం చెయ్యవచ్చు. కాని చావు కలిగించే దూఃఖం ఒకటే. చావు – ఒక జీవితానికి నిర్దాక్షిణ్యమైన ముగింపు. ఆ విషాదం అతని చుట్టుపక్కల ప్రపంచాన్ని కకావికలు చేస్తుంది. రోడ్డు మీద దిక్కులేని చావు చచ్చిన మొండానికీ ఆ నిజం వర్తిస్తుంది. అతనికి ఉద్యోగమేకాని, ఉద్యమం లేదు కద! అలా పత్రికల్లో సానుభూతి పలికే మరణాల కన్న – ఈ దిక్కులేని మరణం మరింత దయనీయమైనది. "అయ్యో" అనిపించేదీను.

సిద్ధాంతాల జోలికి బొత్తిగా పోని, ఓ నేలబారు వ్యక్తి – కేవలం మానవతా దృక్పథంతో, పత్రికలు మాత్రమే ఇచ్చే కథనాలు వింటున్నప్పుడు ఇలా అనిపిస్తుంది. కొందరి చావులకి పత్రికలు ఇచ్చే "ఫోకస్" ఏ దిక్కూ లేకుండా చచ్చిపోయిన వాడి చావుని మరింత దీనంగా, నిజానికి ఉదాత్తం చేస్తాయి. మీడియా హోరు – పేరు కూడా తెలియకుండా గుంపులో ప్రాణాలు పోగొట్టుకున్న 83 మంది చావు గురించి ఆలోచించేటట్టు చేస్తుంది. Lack of focus makes it more cruel – by default.

(జూలై *12,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (July 19,2010) Matam..Hitam..మతం..హితం..

ఆ మధ్య పూణే వెళ్ళాను. అక్కడొక వింత దృశ్యం నన్నాకర్షించింది. నిజానికి ఎవరినయినా ఆకర్షించేదృశ్యమది. స్కూటర్ల మీద తిరిగే అమ్మాయిలందరూ కళ్ళుమాత్రం కనిపించేలాగ ముఖమ్మతా గుడ్డల్ని చుట్టుకుని ఉన్నారు. సరే. ఆరోగ్య సూత్రాల ప్రకారం బొగ్గుపులుసు వాయువుని పీలుస్తున్నారనుకుందాం. కళ్ళు మాత్రమే కనిపించే ఈ ముసుగు దేనికి? రోడ్డు మీద దుమ్ము దూసర వారు ముక్కుపుటాల్లోకి వెళ్ళకుండా ఈ జాగ్రత్తట. ఇది చాలా విడ్డూరమైన దృశ్యం. మా మిత్రుడిని అడిగాను. ఆయన నవ్వి కొన్నాళ్ళ క్రితం ఇదే అనుమానం కొత్తగా వచ్చిన నగర కమీషనర్ సత్యపాల్ సింగ్ గారికి వచ్చిందట. ఆయన ఏదో సభలో 'టెర్రరిస్టుల్లాగ ' అమ్మాయిల ముఖాలకి ఈ ముసుగులేమిటి?" అన్నారట. అంతే. ముసుగుమాట వదిలేసి 'టెర్రరిస్ట్ ' అనే మాటని ఆడపిల్లలు పట్టుకున్నారట. "మమ్మల్ని టెర్రరిస్టులంటారా? " అని రెచ్చిపోయారట. మూర్ఖత్వానికి వెక్కిరింత మంచి సాకు. కమీషనర్ గారు కంగారు పడిపోయారు. తమ మాట నెగ్గించుకోడానికి అంతవరకు కట్టుకోని వాళ్ళు కూడా గుడ్డలు బిగించారట. మీరెప్పుడయినా పూణే వెళితే మీ దృష్టిని తప్పించుకోని సుందర దృశ్యం ఇదే. స్కూటర్ల మీద వెళ్ళే అందరు ఆడపిల్లలూ ముసుగుల్లో ఉంటారు. మగాళ్ళు మొహాలు బయట పడేసుకు ఉంటారు.

ఇందువల్ల పోలీసులకు కొత్త సమస్యలు. వీరిలో మంచివాళ్ళెవరు? లోపాయకారీగా రొమాన్స్ సాగించేవాళ్ళెవరు? నేరస్తులెవరు? నిజంగానే టెర్రరిస్టులంటే! అంతా అయోమయం. అవసరానికీ అవకాశానికీ చక్కని 'లంకె ' వేసి నిజమైన నేరస్తులకి – వారు రంకు నడిపినా, కొంపలు ముంచినా కొంగుబంగారమయే అలవాటది. మంచికి కాళ్ళే ఉంటాయి. చెడుకి రెక్కలుంటాయి. ఈ మధ్య చెన్నై లో కూడా అక్కడా అక్కడా ముసుగులు కనిపిస్తున్నాయి. అవినీతికి ఆత్మాభిమానం కలిసొచ్చిన సందర్భమిది.

9 / 11 తర్వాత ఎక్కడ ముస్లిం పేరు వినిపించినా ఈ మధ్యవారిని అనుమానంగా నిలదీస్తున్నారు – ప్రపంచమంతటా. ఇది ఒక విధంగా అన్యాయం. అయితే ఆ సంప్రదాయంలోనూ ముసుగు 'లొసుగు ' ఉంది. విదేశాలలో ముస్లిం యువతులు బుర్ఖాను బహిష్కరించింది. మొన్ననే ఫ్రాన్స్ బహిష్కరించింది.మతాతీతమైన వ్యవస్థ లక్ష్యంగా గల ఫ్రాన్స్ రాజ్యాంగంలో మనిషి దైనందిన జీవితంలో ఇలా అంతం చొచ్చుకురావడం నిషిద్ధమని భావించింది.

ప్రపంచంలో ఏ మతానికయినా మూలసూత్రం మానవ హితం. దాన్ని దేవుడితో ముడిపెట్టడం బలమైన లంకె. ఆనాటి సామాజిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఏది అప్పటికి మానవ హితమో ఆయా ప్రవక్తలు నిర్ణయించారు. ఈ ఆలోచనలో ముఖ్యమైన పదం "అప్పటి" వీరశైవం అర్థం లేకుండా విజృంభించే నాడు శ్రీరామానుజులు శ్రీ వైష్ణవానికీ, శైవానికీ చక్కటి సమన్వయాని వెంకటేశ్వరుని ద్వారా సాధించారు. స్వామి వేంకటేశ్వరుడు. ఆయనకి పత్రి పూజ ఉంది. లోక కళ్యాణాన్ని దృష్టిలో ఉంచుకున్న ఓ గొప్ప ప్రవక్త ముందుచూపు ఇది. అలాగే సిక్కుమత స్థాపకులయిన గురు గోవింద సింగ్ ఆనాటి ఛాలెంజ్ ని ఎదుర్కోడానికి భక్తుల చేత కత్తిని పట్టించారు. చేతికి బలమైన కడియం, కత్తి, శిరోజం, నడుముకి పటకా – ఇవి ఆనాటి జాతి పరిరక్షణకు ఆ ప్రవక్త నిర్దేశం. అయితే చాలా సంవత్సరాల క్రితం సింరాజిత్ సింగ్ మాన్ అనే ఓ




ఐ.పి.ఎస్ ఆఫీసరు రాజకీయనాయకుడయి, తన మతం నిర్దేశించిన కత్తి పట్టుకుని పార్లమెంటులో కూర్చునే అర్హత ఉన్నదని గొడవ చేశారు. చివరికది 'గొడవ 'గానే ముగిసింది.

ఛాందసుల ఆలోచనా సరళికి తలొంచి – ప్రపంచం వైజ్ఞానికంగా ముందుకు పోతున్న ఈ కాలంలో తమది కాని దేశంలో మైనారిటీలు తమ స్త్రీలు బుర్ఖా వేసుకునే హక్కున్నదని వత్తిడి చేయడం – ఎబ్బెట్టుగానూ, అసందర్భంగానూ కనిపిస్తుంది. మన దేశంలో బుర్కాని పాటిస్తే బేగం అఖ్తర్ సంగీతం, పర్వీన్ సిల్తానా గాన మాధుర్యం, మధుబాల కళా వైదుష్యం ఏమయిపోయేదనిపిస్తుంది. సమాజ హితాన్ని మరిచి మతాన్ని 'ఇంగువ గుడ్డ ' లాగ వాడుకోవడం ఆయా సంకృతుల దురదృష్టం. కాస్త కరుకుగా చెప్పాలంటే దుర్మార్గం. అయితే గడుసయిన ఛాందసులు మొదటినుంచీ కేవలం సాకుగా జత చేసిన దేవుడిని అడ్డం పెట్టి సమాజ అభ్యుదయాన్ని గంగలో కలుపుతారు.

అలాంటిదే – భారతీయ అర్ష సంప్రదాయంలో ఒక ఉదాహరణ. ఆది శంకరులు భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో పెద్ద విప్లవకారులు. ఆయన 'మనీషా పంచకం' జగత్ప్రసిద్ధం. ఒకసారి నదిలో స్నానం చేసి వస్తుండగా ఒక పంచముడు ఎదురుపడ్డాడు. అతన్ని పక్కకి తప్పుకోమన్నారు శిష్యులు. 'ఎవరిని బాబూ! నన్నా? నా ఆత్మనా? ' అన్నాడట పంచముడు. శంకరులు ఆ మాటకు నిర్విణ్ణులయిపోయారు. ఆ పంచముడి ముందు సాష్టాంగపడి మనీషా పంచకాన్ని చెప్పారంటారు. ఇది ఆనాటి సాంఘిక పరిస్థితుల దృష్ట్యా శంకరులు సమాజానికి చేసిన అపూర్వమైన కనువిప్పు. ఒక ప్రవ క్త ఔత్యానికి ప్రతీక. అయితే మత ఛాందసులకు ఇది కాస్త పాల సముద్రంలో ఉప్పురాయిలాంటి సంఘటన. ఆది శంకరులు పంచముడికి పాదాభివందనం చెయ్యడమా? ఇందులో సందేశం ఎంత గొప్పదయినా చాలా మందికి కొరుకుడు పడని సంఘటన ఇది. మరేం చెయ్యాలి? మన మతంలోనూ మౌల్వీలు లేకపోలేదు. కథని చిన్న మలుపు తిప్పారు. ఆ పంచముడెవరు? సాక్షాత్తూ ఆదిశంకరుడే! ఇప్పుడిక గొడవలేదు. సామాజిక సహజీవనానికి ఆది శంకరులు చేసిన కనువిప్పు – పంచముడు సాక్షాత్తూ శంకరుడే కావడడంతో చక్కని మెలో డ్రామా అయి కూర్చుంది.

ఆత్మ వంచనకి చాలా అడ్డదారులున్నాయి. అవి సరిగా చూడగలిగితే బెల్జియం, ఫ్రాన్స్ బుర్ఖాలలో, సిక్కుల కృపాణాలలో, పూణే ఆడపిల్లల మూతి గుడ్డలలో, మనీషా పంచకంలోనూ దర్శనమిస్తూంటాయి. మతం లక్ష్యం మానవ హితం అన్న పునాది రాయిని పెకిలించిన దౌర్భాగ్యమిది.

(జూలై *19,* 2010)




# (July 26,2010) Country In Coma కోమాలో మన దేశం

కొన్ని రోజుల కిందట భారత పరిశ్రమ సమాఖ్య యూరోపు విభాగపు డైరెక్టర్ మోహన మూర్తి అనే ఆయన జర్మనీలో ఒక చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారట. ఆ చర్చలో పాల్గొన్న వారంతా ఈ మూర్తి గారిని చూసి "ఏం బాబూ! మీ దేశం కోమాలో ఉందా? కళ్ళు తెరుస్తోందా ?" అని వెక్కిరించి ముక్కుమీద వేలేసుకున్నారట. వాళ్లు చెప్పే వివరణలు వింటూ ఈయన తెల్ల మొహం వేసారట. మూర్తి గారికి సరైన అనుచరులు లేరు. నన్ను తీసుకెళ్ళి వుంటే – యూరోపు ప్రముఖుల కళ్ళు తెరిపించే లాగ – మనవాళ్ళు "కళ్ళు" తెరుచుకునే ఉన్నారని చెప్పి ఒప్పించేవాడిని.

ఇక్కడ మచ్చుకి కొన్ని సాంపిల్ ఉదాహరణాలు:

– 2009 నవంబర్ 10 న ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో ఘనత వహించిన శాసన సభ్యులు టేబిళ్ళ మీద ఉన్న మైకుల్ని పెకిలించి కొట్టున్నారు. టేబిళ్ళు ఆకాశంలోకి లేచాయి. కారణం – మహారాష్ట్ర అసెంబ్లీ లో మరాఠీ భాష రాని ఒకాయన జాతీయ భాష హిందీలో ప్రమాణస్వీకారం చేసారు. అక్కడ నవ నిర్మాణ సమితి అల్లరి చేసింది. అది తుంటి. ఇక్కడ పళ్ళు రాలాయి.

– మన దేశం లో నాయకులు గడ్డి తింటారు, ఎరువులు తింటారు. బొగ్గు తింటారు. ఓడిషలో (ఒరిస్సా) నగరాభివృధ్ధి మంత్రి బదరీ నారాయణ్ పాత్రా, విద్యా మంత్రి ప్రతాప్ జెనా కోట్ల బొగ్గు తిన్నారని కాంగ్రెస్ శాసన సభ్యులు అలజడి చేసి చర్చ జరగాలన్నారు. స్పీకర్ ఒప్పుకోలేదు. అప్పుడు కాంగ్రెస్ నాయకులు సరాసరి స్పీకర్ టేబిల్ దగ్గరికి వెళ్లి – అంతా మూక ఉమ్మడిగా స్పీకర్ టేబిల్ మీదకి ఎగబ్రాకారు. ఈ సుందర దృశ్యాన్ని స్పీకర్ గారు, మార్షల్స్ చూస్తూ ఆనందించారు. దేశమూ నాయకుల "ఎగబ్రాకే" ప్రతిభకు ముచ్చట పడింది.

– ఈ మధ్యనే గనుల కుంభకోణం మీద దర్యాప్తు జరగాలంటూ కర్ణాటక అసెంబ్లీ లో కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టారు. స్పీకర్ సభను వాయిదా వేసారు. కాని నిజాయితీపరులయిన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ లోనే కాఫీ, ఫలహారాలు, సమోసాలు తింటూ, భోజనాలు చేస్తూ వినోదంగా గడిపారు. ఒక నాయకుడు శేషతల్పం మీద పడుకున్నట్లు అసెంబ్లీ నేల మీదే నిద్రించాడు. రాజకీయాలలో ఇలాంటి సుఖాలు కలసి వస్తాయని తెలియని నాలాంటి అభాగ్యుల కన్నుకుట్టేలాగా – వారంతా విలాసంగా గడిపారు. ఈ సుందర దృశ్యాన్ని దేశమంతా చూసింది.

– నిన్నటికి నిన్న బీహార్ ప్రభుత్వం 11,412 కోట్లను అభివృద్ధి కార్యక్రమాల మిషతో మింగేసిందని నిజాయితీ పరులయిన ప్రతిపక్షాల నాయకులు – బల్లలతో కుర్చీలతో కొట్టుకున్నారు. ఈ సభకి అధ్యక్షత వహించే స్పీకర్ గారి మీద – కెమెరాల సమక్షంలోనే ఓ నాయకుడు చెప్పులు విసిరాడు. (అయితే బుష్షు గారి మీద బూట్లు విసిరినా సందర్భం గుర్తుంచుకోవాలని ఈ జర్మనీ పెద్ద మనుషుల్ని కోరుతున్నాను). – ఒక శాసన సభ్యురాలు మార్షల్స్ మీద తొమ్మిది పూల కుండీల్ని విసిరి వీరావేశాన్ని చూపింది. తనని వారు చంపబోయారని ఈ

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

"అమాయకురాలు" వాక్రుచ్చింది. అసెంబ్లీ లోనించి వీరందిరిని మార్షల్స్ మోసుకు వస్తుండగా – వారంతా ఆనందంగా, చిరునవ్వులు ఒలికిస్తూ గంజి కావిడిలో తరలారు.

మన నాయకులు నిద్రపోతున్నారని, దేశం కోమాలో ఉన్నదనడానికి ఈ యురోపియన్ ప్రతినిధులకు ఎన్ని గుండెలు?

– గుజరాత్ లో హోం మంత్రి గారు (అమిత్ షా గారు) టెర్రరిస్టు సలావుద్దీన్ హత్యకు స్వయంగా నడుం కట్టారు.

– గోవా లో మరో మంత్రి గారు తనే ఓ అమ్మాయిని ప్రేమించి ఆమె చావుకు కారణమయ్యారు.

– ఈ దేశంలో జాతీయ స్థాయి హాకీ కోచ్ కౌశిక్ గారు హాకీ ఆడే అమ్మాయిల్ని పరుపు చూపించి సరసానికి దిగుదామని ఊరిస్తున్నారు.

–హైదరాబాదులో ఓ ప్రైవేటు స్కూలు ప్రిన్సిపాల్ గారు 11 వ తరగతి చదువుచున్న 17 ఏళ్ల అమ్మాయిని కేవలం 20 సార్లు మాత్రమే "రేప్" చేసాడు.

– గుజరాత్ లో అక్రమంగా గనులు తవ్వే ముఠా బయట పెట్టబోయిన అమిత్ జత్వ ని ఎవరు హత్య చేసారో ఇంకా తేలలేదు.

– ఆ మధ్యనే రాగ్గింగ్ చేసి జూనియర్ కుర్రాణ్ణి (కచ్చూ) కొట్టి చంపిన నలుగురు సీనియర్ కుర్రాళ్ళు ఇప్పుడిప్పుడే బెయిల్ మీద బయటికి వచ్చారు.

తెల్గీలు, రాజాలు, సత్యనారాయణ రాజులు, ప్రవీణ్ తోగాడియాలు, మాధురీ గుప్తాలు మాకు బోలెడంత మంది ఉన్నారు. ఈ ఆనంద పారవశ్యంలో నిద్రపోవడానికి టైం చాలడం లేదు. కోమాలోకి ఎలా జారుకుంటామని – పాపం – మోహన్ మూర్తి గారికి చెప్పడం తెలియలేదు.

భారత దేశంలో అవినీతి సర్వాంతర్యామి. అది జోకొట్టే నిద్ర మాత్ర కాదు. నాజూకుగా కాటు వేసే కాలకూట విషం. మన నాయకులే ఈ విషాన్ని ఉదారంగా వితరణ చేస్తున్నారు. ఈ సమాజం నీతి వేళ్ళల్లో కుళ్ళిపోతోందని రేపు చెట్టు కూలిపోయే వరకు ఎవరు గుర్తించడం లేదు. అప్పటికి వేళ మించి పోతుంది.

(*జూలై 26*, 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

## (August 02, 2010) State Of Our Law చట్టం బలవంతుడి తొత్తు

చాలా సంవత్సరాల క్రితం ఇండియా పాకిస్థాన్ ల మధ్య యుద్ధం ముగిసాక దూరదర్శన్ లో ప్రతి ఆదివారం అద్భుతమయిన సీరీస్ ని ప్రసారం చేశారు. యుద్ధంలో మరణించిన జవాన్ల కథలు. ప్రతీవారం అంత గొప్ప యువత దేశం కోసం ప్రాణాలర్పించినందుకు గర్వపడి, అంత గొప్ప బిడ్డని పోగొట్టుకున్నందుకు ఆ కుటుంబంతో కంటతడి పెట్టుకోని వారం ఉండేది కాదు. దూరదర్శన్ చరిత్రలో ప్రసారం చేసిన గొప్ప సిరీస్ లో అవి ఒకటి. బిల్లా, రంగా అనే ఇద్దరు దుడగుల్ని చంపి తాము చచ్చిపోయిన బిడ్డల పేరిట భారత ప్రభుత్వం ఏటేటా సాహసం చూపిన పసివారికి బహుమతులిస్తుంది. ఆ కథలూ కళ్ళు తిరిగిపోఏటంత ఆర్ధ్రమైనవి. పసివారి అమాయకమైన సాహసానికి మచ్చుతునకలు.

ఇప్పుడు కాలం మారింది. గూండాలు, హంతకులు ప్రజాస్వామ్యం ధర్మమంటూ – అధికారాల్లోకి వచ్చి – మద్దతు లేని, చాలని చాలామంది వ్యక్తుల జీవితాల్ని అతలాకుతలం చేస్తున్నారు. కళ్ళముందు జరిగిన ఈ హత్యల్ని రుజువులతో నిరూపించలేని దుస్థితిని ఈ పెద్దలు కల్పిస్తున్నారు. వివరాలు చెప్పడానికి ఈ కాలం చాలదు. ప్రియదర్శిని మట్టూ కేసులో అప్పటి పోలీసు అధికారి కొడుకు సంతోష్ సింగ్ ప్రియదర్దర్శినిని రేప్ చేసి, హెల్మెట్ తో కొట్టి దారుణంగా చంపాక న్యాస్థానం ఇచ్చిన తీర్పుని గురించి హైకోర్ట్ చేసిన సమీక్ష – ఒక్క వాక్యం – నేను తెలుగులో వ్రాయలేకపోతున్నందుకు క్షమించాలి. The Trial judge acquitted the accused amazingly taking a perverse approach. It murdered justice anD shocked judicial conscience.

నితిష్ కటారా అనే 24 ఏళ్ళ కుర్రాడు ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి అన్నలు – ఒక గూండా, పార్లమెంటు సభ్యుడు డి.పి.యాదవ్ పిల్లలు. ఆయన మద్దతుతో నితీష్ ని సుత్తితో కొట్టి చంపి, పెట్రోల్ పోసి శవాన్ని తగలెట్టి రోడ్డు పక్క పారేశారు. ఆ కుర్రాడి తల్లి నీలం కటారా బిడ్డపోయినందుకు గుండె పగిలి మంచం పట్టాల్సిందిపోయి ధైర్యాన్ని కూడదీసుకుని ఆరు సంవత్సరాలు తిరగని చోటు లేదు. వెళ్ళని ఆఫీసు లేదు. కలవని అధికారి లేదు. నితీష్ ప్రియురాలిని గూండా తండ్రి లండన్ పంపేశాడు. ఆమె ఎక్కడుందో తనకు తెలియదని న్యాయస్థానంలో చెప్పాడు. ఆమె పాస్ పోర్ట్ కాలదోషం పట్టి, లండన్ లో ఉండే వీసా గడువు దాటి, కోర్టు ఆమె చట్టాన్ని తప్పించుకు పారిపోయిన నేరస్తురాలిగా ప్రకటించే దశ వచ్చేసరికి – తప్పనిసరిగా కోర్టుముందు నిలబెట్టారు. నితీష్ తో తనకేం సంబంధం లేదని అబద్ధం చెప్పించారు. ఎట్టకేలకు న్యాయమూర్తి 'హత్య జరిగిందని నాకు తెలుస్తోంది. కాని దురదృష్టం – డిఫెన్స్ సాక్ష్యాలతో నిరూపించలేకపోయింది. ముద్దాయిని నిస్సహాయంగా విడుదల చేస్తున్నాను' అన్నారు. టీవీలు, ప్రజలు ఈ దురన్యాయాన్ని నెత్తికెత్తుకున్నారు. దేశం మేలుకుంది. న్యాయస్థానం కళ్ళు విప్పింది. 42 రోజుల్లో కేసుని తిరగతోడి వికాస్ యాదవ్, విలాస్ యాదవ్ లకు యావజ్జీవ కారాగార శిక్షని విధించింది.

ఇది కేవలం మొదటి భాగం. ఈ 'యాదవ్' సోదరులను తమరు చూడాలి. అమీర్ ఖాన్ కంటే గ్లామరస్ గా ఉంటారు. జైల్లో వీరు ఖైదీల యూనిఫారాలు ధరించకుండా, రోజూ జైలర్ గారి గదిలో కూర్చుని పేపర్లు చదువుకుంటూ కాలక్షేపం చేస్తారట. ఇంకా కడుపునొప్పి, నడుం నొప్పి కారణాలకి గత రెండు సంవత్సరాలలో వీరిద్దరూ కేవలం 66 సార్లు మాత్రమే దేశంలో కల్లా పెద్ద ఇన్ స్టిట్యూట్కి వచ్చి అక్కడ ఎయిర్




కండిషన్ గదుల్లో గడుపుతున్నారట. జైలుకెళ్ళినప్పటినుంచీ ఇలా కేవలం 85 సార్లు మాత్రమే ఈ సౌకర్యాన్ని పొందారు! 'ఇలాంటి నొప్పులకి మిగతా ఖైదీలు ఎన్నిసార్లు ఏయే ఆసుపత్రులకి వెళుతున్నారో చెప్పమనండి' అని సుప్రీం కోర్టు న్యాయవాది హరీష్ సాల్వే ప్రశ్నించారు. 1935 నాటి బ్రిటిష్ పాలనలో భరత దేశమనే 'వలస దేశం' బ్రిటన్ నమూనాతో ఏర్పరుచుకున్న బూజు పట్టిన చట్టాలు 2010లో ఇంకా పీడకలలాగ – మనల్ని వెంటాడుతూంటే డబ్బున్న బలవంతుల అరాచకానికి అవి కొమ్ముకాస్తున్నాయి.

కొడుకుని పోగొట్టుకుని కృంగిపోక, నడుంకట్టి, న్యాయం జరగాలని కసి పెంచుకుని, అధికారంలో ఉన్న గూండా నాయకుల కుతంత్రాలను ఎదిరించి, కాలదోషం పట్టిన చట్టాల గుడ్డితనాన్ని భరించి, మాధ్యమాల, ప్రజల సానుభూతిని సంపాదించి, నేరస్థులను జైలుకి పంపించి, జైలుని అధికార బలంతో గెస్ట్ హౌసులుగా మార్చుకున్న ఈ గూండాల ఆటని (ఆర్.టి.ఐ. సమాచారాన్ని పొందే హక్కుద్వారా) బయట పెట్టిన 65 ఏళ్ళ తల్లి ఇప్పటికి అలిసిపోయింది.ఇంకా కంట తడిరాని కళ్ళతో నిన్న ఒకమాట అంది. 'ఎంతకాలం ఒంటరిగా నేనీ పోరాటాన్ని సాగించను? ఎవరైనా నాకు తోడవండి' అని. నాకు కన్నీళ్ళు రాలేదు. గుండె పగిలింది. ఆ తల్లి కళ్ళల్లో 'అగ్నిని'ని చూడాలి. గాయపడిన మాతృత్వం తిరగబడిన 'ఆదిశక్తి' ఆమె. అడ్డమయిన కారణాలకీ అన్ని రకాల గౌరవాల్నీ ఖరీదు చేయగల ఈనాటి వ్యవస్థలో – ఒక మంజునాథ్ ని, ఒక అమీత్ జెత్వాని (అహ్మదాబాద్ గనుల మాఫియా కుతంత్రాలను బయటపెట్టినందుకు హత్యకి గురయిన వ్యక్తి), ఒక నీలం కటారాని – వ్యవస్థ చేతకాని తనాన్ని, గూండాల నిరంకుశత్వాన్ని ఎదిరించి నిలబడినందుకు – జాతీయ బహుమతినిచ్చి – ఇంకా ఈ దేశంలో మన జాతీయ పతాకంలో 'అశోక చక్రం ' ప్రాధాన్యం చచ్చిపోలేదని నిరూపించాలి. అంతేకాదు. దిక్కుమాలిన, అర్ధం లేని, అర్ధంకాని, కేవలం డబ్బు చేసుకునే 'అభిరుచి దారిద్ర్యా'న్ని ప్రసారం చేసే ఈ టీవీ ఛానళ్ళు – ఈ కాలం మొదట్లో చెప్పిన 'దూరదర్శన్ ' సిరీస్ లాగ – ఒక నితీష్ కటారా, ఒక జెస్సికాలాల్, ఒక సంజీవ్ నందా, ఒక రెజ్వానూర్ రెహమాన్, ఒక జె.పి.యస్ రాథోడ్ (రుచికా గిర్హోత్రా మానభంగం, ఆత్మహత్య) కథలని సీరీస్ గా ప్రసారం చేస్తే – రెండు జరుగుతాయి.ఆయా ఛానల్స్ చేస్తున్న పాపం ప్రక్షాళన అవుతుంది. ఈ దేశంలో కరుడుగట్టిన 'అవినీతి 'ని ఇంకా ఇంకా ఛేదించి న్యాయాన్ని జరిపే అవకాశాలు లేకపోలేదన్న 'ఆశ' నేలబారు మనిషికి మిగులుతుంది. డ్రాయింగు రూముల్లో కొలువు తీర్చిన మాధ్యమాలు ఈ కారణంగానయినా తమ శక్తిని చాటగలుగుతాయన్న 'కొనవూపిరి ' ఆశ ప్రజలకి కలుగుతుంది.

(ఆగస్టు 2, 2010)




# (Aug 09, 2010) Story Of Keys తాళం చెవుల కథ

దేశంలో ప్రజాభిప్రాయం రెండుగా చీలిపోయిన అతి విచిత్రమైన సంకట పరిస్థితి గతవారమే తలెత్తింది. స్థూలంగా చెప్పుకుందాం. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మరో నలభై రోజుల్లో కామన్వెల్తు క్రీడలు జరగనున్నాయి. ఇందుకుగాను రకరకాలయిన కార్యక్రమాలకి 65 వేల కోట్లు ఖర్చవుతున్నాయి. ఇందులో సూటిగా క్రీడల కయ్యే ఖర్చు కొంత, క్రీడలు కారణంగా రోడ్లు, నగరం, వసతుల ఏర్పాట్ల ఖర్చులు కొన్ని. క్రీడలు కారణంగా ఇవన్నీ మెరుగవుతాయి. కనుక కొంత ఖర్చు – 'వీరయ్య పెళ్ళిలో పేరయ్యకి జందెం పోచ' సామెతగా కలిసి వస్తుంది.

అయితే ఈ ఖర్చుల్లో కోట్లకు కోట్లు ఘనులయిన పెద్దలు ఫలహారం చేశారని ఛానళ్ళూ, పత్రికలూ గుండెలు బాదుకుంటున్నాయి. వరసగా ఫోర్జరీలూ, తప్పుడు లెక్కలు, మోసాలూ, పద్ధతుల ఉల్లంఘన ఇలా జరగని నేరం లేదు. పార్లమెంటు గత నాలుగురోజులుగా ఈ విషయమై అట్టుడుకుతోంది. పెట్టేవాడికి సంచులు నిండుతున్నాయి. తిట్టేవాడికి గొంతులు ఎండుతున్నాయి. ఈ సందర్భంలో దేశం రెండుగా చీలిపోయింది. ఈ అవినీతి అంతటికీ కారణమైన మూలపురుషుడు సురేష్ కల్మాడీని ఇప్పుడే తొలగించి కొత్త మనిషికి బాధ్యతలు అప్పగించాలా ? నలభై రోజుల్లో క్రీడలు జరగాలి కనుక ఆయన చేతే ఆ పని చేయించి ఆ తర్వాత చర్య తీసుకోవాలా? అని. ఇది నీతికీ, అవసరం తీరాల్సిన కార్యసాధనకీ మధ్య వచ్చిన వివాదం.

దేశంలో ఓ ఆచారం అనాదిగా ఉంది. గొప్ప గొప్ప దొంగతనాలు చేసిన సీనియర్ దొంగల్ని జైళ్ళలో పారేసి మరిచిపోరు. అలాంటి దొంగతనాలు జరిగినప్పుడు ఆయా సీనియర్ దొంగల సలహాల్ని తీసుకుంటారు. "ఈ కన్నం ఒక్క నాంచారయ్యే వేయగలడండి. నగరిలో పట్నాయిక్ కాలనీలో ఉంటాడండి" అనో "గంటలో గల్లా పెట్టి బద్దలు కొట్టే నేర్పు ఒక్క కైలాసానికే ఉందండి. అతని గొప్ప శివభక్తుడు. శ్రీ శైలం ఫలానా సత్రంలో దొరుకుతాడండి" అని ఢంకా బజాయించి చెప్పగలడు. దొంగలకి వాళ్ళ వాళ్ళ గోత్రాలు తెలుస్తాయి. ఇలాంటి మెలుకువతోనే హాలీవుడ్ ఆ మధ్య ఓ గొప్ప చిత్రాన్ని తీసింది. దాని పేరు 'ది రాక్ '. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ఉన్న ఆల్కెట్రాజ్ అనే ద్వీపం జైలులో ఉన్న ఒక ఖైదీ – దాని చరిత్రలో ఒక్కసారే తప్పించుకు బతికి బట్టకట్టాడు. ఆ వేషం శాన్ కోనరీ చేశాడు. అతన్ని నాయకుడిగా పెట్టుకుని అధికారవర్గం ఆ ద్వీపం మీద దండయాత్ర కథ. ఇది దొంగకి తాళం చెవులు ఇచ్చిన కితకితలు పెట్టే కథ. గొప్పగా రాణించింది. శాంతారాం చిత్రాలలో నన్ను మైమరిపించే చిత్రాలు రెండే రెండు. ఒకటి రంగులకల, మహా కావ్యం 'నవరంగ్ ', రెండు 'దో ఆంఖే బారాహాత్ '. ఎందుకూ పనికిరారనుకున్న ఆరుగురు హంతకుల్ని మానవులుగా మలిచిన అద్భుత కథనం. ప్రపంచ చరిత్రలో భారతీయ చిత్రానికి స్పందించి హాలీవుడ్ ఒకే ఒక చిత్రం తీసిందని చెపుతారు. అది 'డర్టీ డజన్ '. అదీ – దొంగ తాళం చెవులిచ్చిన కథ.

అన్నివిధాలా అవినీతి విశ్వరూపం దాలుస్తున్న మనదేశంలో 65 వేల కోట్లు ఉన్నచోట అవినీతి ఉండదనుకోవడం బెల్లం ఉన్న చోట చీమలుండవని కళ్ళు మూసుకున్నట్టు. అయితే ఈ చీమలు బెల్లాన్నే తింటున్నాయా లేక బెల్లాన్ని పెట్టిన చేతుల్నీ కబళిస్తున్నాయా అన్నది మీ మాంస. కొందరు గుడిలో లింగాన్నే కాక గుడినీ మింగే ప్రబుద్ధులుంటారు. మరిచిపోవద్దు.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

కొన్నివేలమంది సిబ్బందితో, దాదాపు 40 దేశాలతో చర్చలు, మంతనాలు సాగిస్తున్న కల్మాడీ అనే పెద్దమనిషి – రాజకీయవేత్త – మొన్న పత్రికా సమావేశంలో బల్లగుద్ది – లండన్ లో ఇండియా హైకమిషన్ వారి సూచన మేరకే కాంట్రాక్టులు ఇచ్చామంటూ చూపించిన కాగితాలు ఫోర్జరీలనీ, తప్పుడు సమాచారమనీ తెలియకపోవడాన్ని మనం క్షమించాలి. వారి దగ్గర ఉన్న 'నమూనా ' బెల్లం అలాంటిది. సినీమాల్లో విందుల సీన్లూ, పాటలూ తీసేటప్పుడు మా ముందు స్వీట్లూ గట్రా పెడతారు. వాటిమీద ఫినైల్ లాంటివి జల్లిన సందర్భాలు నాకు తెలుసు – ఎవరూ కక్కుర్తి పడకుండా. లేకపోతే ప్రతీ మూడు గంటలకీ స్వీట్ల పళ్ళెం ఖాళీ అయిపోతూంటూంది. అలాగే సురేష్ కల్మాడీ గారి చుట్టూ ఫినైల్ జల్లిన 'నీతి 'ని పరిచి ఉంచారు – వారి అనుయాయులు. దూరంగా వారికి తెలియని స్థాయిలో లక్షరూపాయల ట్రెడ్ మిల్ పదిలక్షలకి కొనుగోలువంటి గోల్ మాల్ లు జరుగుతున్నాయని మనం గ్రహించాలి.

ఏది ఏమయినా – నాకొక మధ్యే మార్గం కనిపిస్తోంది.మడిగట్టుకుని కల్మాడీని వెంటనే తొలగించాలన్నవారికీ, ఈ క్రీడలు అయిపోయాక తొలగిద్దామన్న వారికీ నాదొక రాజీ సూచన. మన ఘనత వహించిన నిజాయితీ పరులయిన ప్రధాని మన్మోహన్ సింగ్ గారో, సోనియాగారో కల్పించుకుని సురేష్ కల్మాడీని పిలిచి "బాబూ! మీరు అవినీతిపరులో కాదో ప్రస్తుతం తేల్చుకోలేం. తేల్చుకునే వ్యవధికూడా లేదు. కాని – పొగ వచ్చింది కనుక – నిప్పున్నదని నమ్ముతున్నాం. మిమ్మల్ని పదవి నుంచి తొలగిస్తున్నాం. అయినా పని చెడకూడదు కనుక క్రీడలు ముగిసేవరకూ బాధ్యతలన్నీ మీవే. అన్నీ అయాక – అప్పుడు విచారించుకుందాం. అంతవరకూ తమరు దొంగో కాదో తేలకపోయినా తాళం చెవులు మీకే ఇస్తున్నాం" అని చెప్పాలని నా రాజీ మార్గం. ఇందువల్ల నీతిపరులకు, క్రీడలు సజావుగా జరగాలని ఆశపడే 'వాస్తవ ' వాదులకూ – ఈ నలభై రోజులూ నిద్రపడుతుంది. క్రీడలు జరుగుతాయి – సీనియర్ దొంగగారే నిర్వహిస్తున్నారు కనుక. తీరా క్రీడలు ముగిశాక ఆయన దొంగ అని తేలిందాశిక్షలు పడినా తలదాచుకోడానికి మనకి బోలెడన్ని ఆసుపత్రులున్నాయి. కాదని రుజువయిందా 'పద్మభూషణ్ ' బిరుదు ఎప్పుడూ సిద్ధంగా ఉండనే ఉంటుంది.

(ఆగస్టు 09, 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Aug 16,2010) Being Good Is Contagious మంచితనం కూడా అంటువ్యాధే

పధ్నాలుగు సంవత్సరాలుగా మా అబ్బాయి స్మారకార్థం జాతీయ బహుమతి కార్యక్రమాలు జరుపుతున్నా – ఏనాడూ నేను కాలం రాయలేదు. రాయవలసిన అవసరం లేదని నేను భావించాను. కన్నీళ్ళలోంచి ఓదార్పుని వెదుక్కోవడం – నా దురదృష్టం నాకిచ్చిన విముక్తి. అది నా వ్యక్తిగతం. అయితే నిన్న నాకు ఒకాయన ఉత్తరం రాశాడు. ఆయన మొన్న జరిగిన 13వ గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ బహుమతి ఉత్సవానికి హాజరయాడు. ఆయనెవరో నాకు తెలీదు. ఆయన్ని నేనెప్పుడూ కలుసుకోలేదు. నిన్నకూడా కలుసుకోలేదు. ఆయన ఉత్తరం స్థూలంగా ఇది:

"ఈ పురస్కారం ఏర్పరచడానికి కారణము, ఉద్దేశమూ నా హృదయాన్ని కదిలించింది. మీ కుటుంబం గురించి 'ఏంకర్' చెపుతున్నప్పుడు 'అయ్యో, ఆఫీసునుంచి సరాసరి వచ్చేశానే, మా ఆవిడని తీసుకువస్తే బాగుండునే!' అని వాపోయాను.

పన్నెండేళ్ళ కిందట దేవుడు మాకో ప్రత్యేకమైన బిడ్డని బహూకరించాడు. మా గుండె పగిలింది. నాకే ఎందుకు? మాకే ఎందుకివ్వాలి? నా కొడుకే ఇలా ఎందుకు? అని కంటతడి పెట్టుకున్నాం. కొన్నేళ్ళ తర్వాత – బయటికి రండి. చుట్టూ వెదకండి. అలాంటి అవిటితనమే ఉన్న బిడ్డల్ని ఆదుకోండి అని భగవంతుడు ఈ విధంగా చెప్పాడనిపించింది.

అప్పుడే ఇలాంటి దురదృష్టవంతులయిన ప్రత్యేకమైన 'అవిటితనం' ఉన్న బిడ్డల కోసం ఓ చిన్న ధర్మ సంస్థని ప్రారంభించాం. మా అబ్బాయి అరవింద్ కి ఇప్పుడు పన్నెండేళ్ళు. మా సంస్థకి వాడి పేరే పెట్టాం. ఇవాళ 47 మంది పిల్లల్ని ఆదుకునే మూడు – పగలంతా సాకే కేంద్రాల్ని ఏర్పాటు చేశాం. ఈ పిల్లలు మెరుగవుతున్నారు. వారి ప్రవర్తన, స్వభావాల్లో మార్పు వస్తోంది.

మాకు నిధులు తక్కువ. ఎంతో శ్రంతో ఈ కేంద్రాల్ని నడుపుతున్నాం. అయితే అలాంటి బిడ్డల్ని ఆదుకోవడం మాకెంతో ఆనందాన్నిస్తోంది. మీ సంస్థతో, మీ లక్ష్యాలతో మా ప్రయత్నాన్ని పోల్చుకున్నప్పుడు – తండ్రిగా మీ హృదయాన్ని అర్థం చేసుకోగలిగాను. ఎంత వేదనతో ఈ సంస్థని ఏర్పరిచారో అర్థం చేసుకోగలిగాను.

ప్రతీ 'తొలి దర్శకుడి 'లో మీ అబ్బాయిని, శ్రీనివాస్ ని చూసుకోవడంలో దైవత్వం ఉంది. తండ్రిగా మీరు మీ అబ్బాయిని పదమూడు సార్లు వెనక్కి తెచ్చుకున్నారు. ఏ తండ్రీ ఏ కొడుక్కీ ఇంతకంటే ప్రేమని చూపించలేదు."

పొగడ్తల వెల్లువని పోగుచెయ్యడం ఈ కాలం ఉద్దేశం కాదు. అదే చెయ్యాలంటే 14 ఏళ్ళు ఆగనక్కర్లేదు. మరొక దురదృష్టవంతుడైన తండ్రి ఆర్తిని పంచుకోవడంలో – దుఃఖంతో క్రుంగిపోక ఆ దుఃఖాన్ని పక్కవాడిలో గుర్తుపట్టే ఔదార్యాన్ని అర్థం చేసుకోడానికి – ఇన్నేళ్ళ తర్వాత 'ఆత్మారాం ' అనే తండ్రి ఉత్తరాన్ని ఉటంకిస్తున్నాను.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఆయన తన ఫోన్ నంబరు నాకిచ్చారు. కానీ ఫోన్ చెయ్యను. సూర్యోదయం తూర్పున కళ్ళు విప్పి చీకటిని వెదుక్కోదు. కాని అది వెళ్ళిన చోటల్లా చీకటికి స్థానం ఉండదు. 'ఆనందం' అన్నది ఒక దృక్పథం. మనఃశ్శాంతి ఒక సమన్వయం. మహాత్ముడు మానవాళి విముక్తిలో, మదర్ థెరిస్సా మానవాళి శ్రేయస్సులో దాన్ని వెదుక్కున్నారు. ఆత్మారాం సాటి బిడ్డల సేవలో వెదుక్కున్నాడు. అది అతను సంపాదించుకున్న విముక్తి.

ఈ ఈమెయిల్ నాకు రాలేదు. మా అబ్బాయికి వచ్చింది. కారణం – మా ఆహ్వానం మీద అతని అడ్రసు ఉంది. కొసమెరుపు – ప్రతియేటా ప్రపంచం నలుమూలా నుంచీ ఈ పురస్కార సభలకి కొందరు వస్తారు ప్రతీ ఏడూ పూనా నుంచి ఒకాయన విమానంలో వచ్చి చూసి వెళ్ళిపోతాడు. ఈసారి వాళ్ళ అమ్మాయితో వచ్చాడు. ఈ సంవత్సరం – అబూదాబీలో ఉన్న మా మిత్రులు – గంటి ప్రసాదరావుగారు భార్యతో వచ్చారు. ఆత్మారాం ఉత్తరాన్ని మా అబ్బాయి చదివి వినిపించాడు. అంతే. ఆవేశంగా ప్రసాదరావుగారు లేచి నిలబడ్డారు. 'నేను ఈ సేవా కేంద్రానికి 50 వేలు ఇస్తాను. ఎలా పంపించాలో చెప్పండి' అన్నారు.

మంచి కూడా అటువ్యాధే. 'కష్టం, కన్నీళ్ళు' ఆ వ్యాధిని రెచ్చగొట్టే రసాయనాలు. 'ఇవ్వడం' గొప్ప వ్యసనం. దానిలో ఉన్న రుచిని చరితార్థం చేసిన శిబి, బలి, కర్ణుడి కథల నిధానం మన ఇతిహాసాలు.

భక్తుడు భగవంతుడితో అంటాడు: 'నన్ను కష్టాల నుంచి దూరం చెయకు స్వామీ! సుఖాలలో మత్తెక్కి నిన్ను మరిచిపోతానేమో' నని.

ఇది ఈ జాతి వైభవం. ఈ సంస్కృతి వైభవం. ఒక్క ఈ మతంలోనే భక్తుడు భగవంతుడిని అడుగుతాడు: 'నాకు వృద్ధాప్యాన్ని ప్రసాదించు' అని. ఎందుకు? మరిచిపోయినవీ, చెయ్యలేనివీ, చెయాలసినవీ వెదుక్కోడానికి – జీవితంలో మిగిలిన ఆ కాస్త రోజుల్లోనయినా అవకాశం ఉంటుందని!

**ఎంత పరిణతి! ఎంత వికాసం! ఎంత ఉదాత్తత!**

(ఆగస్టు *16,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పొల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Aug 23, 2010) Missed Target గురితప్పిన నిరసన

నిన్నకాక మొన్న – స్వాతంత్రదినోత్సవం నాడు కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మీద ఒక మాజీ పోలీసు ఉద్యోగి బూటు విసిరాడు. అంది కొన్ని అడుగుల దూరంలో తప్పిపోయింది. ఇతను ఉద్యోగంలోంచి ఏవో కారణాలకి బర్త్ రఫ్ అయాడు. పాకిస్తాన్ వరదల్లో అల్లాడుతూంటే బ్రిటన్ లో పర్యటిస్తున్నందుకు నిరసనగా లండన్ లో ఒక పాకిస్థానీ తమ అధ్యక్షుడు అసిఫ్ ఆలీ జర్దారీగారి మీద బూటు విసిరాడు. అదీ గురితప్పింది. ఆ మధ్య – 1984 లో సిక్కులకి జరిగిన దురన్యాయానికి సత్వర చర్యలు తీసుకోలేదని ఒక సర్దార్జీ, హోం మంత్రి చిదంబరం గారి మీద బూటు విసిరాడు. చైనా ప్రధాని వెన్ జియాబాయో కేంబ్రిడ్జి వచ్చినప్పుడు ఒక చైనా నిరసనకారుడు బూటు విసిరాడు. వీటన్నిటిలో ఓ సామాన్య గుణం ఉంది. అందరికీ తమ తమ నాయకత్వం మీద ఏవో కారణాలకి కోపం ఉంది. అందరికీ బూటు విసిరి తమ కోపాన్ని చాటుకోవాలనే కోరిక ఉంది. కాని అందరిలోనూ బూట్లనిసరిగ్గా విసరలేని అసమర్ధత ఉంది. ఇది చాలా శోచనీయమైన సంగతి . మొన్న కాశ్మీరులో బూటు విసిరిన తీరు మనదేశానికి మరింత తలవొంపులుగా భావించాలి. ఒక పోలీసు ఉద్యోగి అయివుండీ బూటు సరిగ్గా విసరలేకపోయినందుకు మనమంతా సిగ్గుపడాలి. అటువంటి పోలీసు బర్తరఫ్ అయితే ఆశ్చర్యం లేదు, కాగా, ఇది మన శత్రువుల దృష్టిలో మనల్ని తేలికపరిచే విషయం. ఈ కాశ్మీరు పోలీసుని వెంటనే ప్రత్యేక కాశ్మీరు ఉద్యమానికి రాళ్ళు విసిరే వాళ్ళ దగ్గర సత్వరంగా తర్ఫీదు ఇప్పించాలని నా మనవి. ఇలాంటి సంఘటనల్లో నిరసనకంటే, నిరసనకారుల అసమర్ధత అన్ని దేశాలకూ కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి ఇన్ని దేశాల అసమర్ధతని వెంటనే గుర్తించాలని, అందరికీ సామూహికంగా తమ తమ బూట్లను విసిరే హక్కుని గుర్తిస్తూ కావలసిన నైపుణాన్ని నేర్పించాలని నా అభిప్రాయం.

ఇలా అంటున్నప్పుడూ నేనేదో వ్యంగ్యంగా అంటున్నానని చాలామందికి అనిపించవచ్చు. కాని ఇది ఒక ఉద్యమానికి పురిటిలోనే పట్టిన చీడగా భావిస్తున్నానని చెప్పడం నా లక్ష్యం. కారణం ఇది. నాయకుల మీద కొందరికి కోపం వచ్చింది. కొందరికి బూట్లతో తమ కోపాన్ని చాటుకోవాలనే ఆలోచన వచ్చింది. ఈ విషయాన్ని, అలా చాటుకునే వారి హక్కునీ ప్రతీ నాయకులూ గుర్తించారు. అందుకే అందరూ ఆయా బూటు యజమానులను అక్కడికక్కడే క్షమించారు. ఇది వారి ఉద్యమానికి శుభశకునం. ఒమర్ అబ్దుల్లాగారయితే బూటు విసరడాన్ని ఆహ్వానించారు. "బాబూ! రాళ్ళు విసరడం కన్న బూట్లు విసరడం మేలైన పని" అని మెచ్చుకున్నారు.మరో అడుగు ముందుకు వేసి వారి నాన్నగారు ఫరూక్ అబ్దుల్లా గారు కొడుక్కి జరిగిన మర్యాదకి పొంగిపోతూ "మా వాడు జార్జ్ బుష్, అసిఫ్ జర్దారీ, చిదంబరం వంటి మహాపురుషుల లిస్టులో చేరినందుకు నాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. ఇంతవరకూ తమకో అనుమానం రావచ్చు. ఈ ఉద్యమకారుల జాబితాలో – ఈ బూట్ల విసురుడుకి మూలపురుషుడైన ఇరాక్ పాత్రికేయుడి ప్రసక్తి ఎందుకు చేర్చలేదని. అయ్యా, కారణం ఉంది. 2008 డిసెంబరులో ఈ కథానాయకుడే ఇలాంటి నిరసనకి నాందీ పలికాడు. తదాదిగా ప్రపంచమంతా ఆయన అనుచరులు ఆ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఇతను విసిరిన బూటు సరిగ్గా బుష్ గారికి తగిలేదే. కాని బుష్ దొరగారు చాకచక్యంగా తప్పించుకుని ఆ పాత్రికేయుడిని అవమానించారు. చెప్పుదెబ్బని ఊహించడం దానిని తప్పించుకునే మెళుకువల్ని ప్రాక్టీసు చెయ్యడం బుష్ దొరగారి ప్రత్యేకత. కనుక వారిని మిగతా అసమర్ధ నాయకులతో చేర్చరాదని నా ఉద్దేశం. అంతేకాదు. ఆ సంఘటన తర్వాత ఇరాక్ లో ఆ పాత్రికేయుడు పెద్ద హీరో అయిపోయాడు. కొన్ని కోట్లు

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

విరాళాలు ఇచ్చారు. ఆ బూట్ల కంపెనీ ఆ బ్రాండు బూటుని మార్కెట్లో ఉంచి మరికొన్ని కోట్లు సంపాదించుకుంది. 'షూ–బుష్షూ ' అనే కంప్యూటర్ ఆట ఇప్పుడు అద్భుతంగా అక్కడ ప్రచారంలోకి వచ్చేసింది. బుష్ గారి బొమ్మని ఎన్ని బూట్లు కొడితే అని మార్కులు! కనుక ఈ వైతాళికుడిని అసమర్థుల జాబితాలో చేర్చరాదని నా మనవి. ఇతను ఈ ఉద్యమానికి ఆద్యుడు. పూజనీయుడు.

ప్రఖ్యాత రష్యన్ రచయిత చెకోవ్ ఒకమాట అన్నారు. ' నీకు పన్ను ఊడిందా? మూతి పగల లేదని సంతోషించు ' అని. ఇక్కడ రెండు పనులు వెంటనే జరగాలని జరగాలని మనవి చేస్తున్నాను. ఉద్యమకారులులకు బూటు విసిరే నైపుణ్యాన్ని పెంచడంతో పాటు, బుష్ గారిని గురువుగా అలాంటి సందర్భాలలో బూటుని ఎలా తప్పించుకోవాలో ఆరువారాల పాటు ప్రపంచంలో ప్రతీ నాయకుడికీ తర్ఫీదు ఇప్పించాలని. దేశాల అధ్యక్షులకీ, ప్రధానులకీ, ముఖ్యమంత్రులకీ, హోం మంత్రులకీ – అందరికీ ఈ శిక్షణ అవసరమని పరిస్థితులు నిరూపిస్తున్నాయి. ఇందువల్ల 'బూటు క్రీడ' ఆయా దేశాలలో స్థిరపడే అవకాశం ఉంటుంది. ఎలాగూ నాయకులు తమని క్షమిస్తారని ఆయా ఉద్యమ కారులు గ్రహించారు కనుక – ఇకముందు ఏ మాత్రమూ సంకోచం లేకుండా తమ నిరసనల్ని వ్యక్తం చేస్తారని నాకనిపిస్తుంది. కాక, ఇలాంటి పనివల్ల తమకి అంతర్జాతీయమైన కీర్తి ప్రతిష్టలు వస్తాయనీ, ఆయా నాయకులతో పరిచయాలు పెరుగుతాయని పలువురు భావించవచ్చు. ఉదాహరణకి రుచికా హత్యకేసులో రుచికా కంటే రాథోడ్ గారి పాపులారిటీ ఇనుమడించింది. వారిలాగ వెధవ పని చేసి చిరునవ్వులు ఒలకపోయాలని చాలామంది తంటాలు పడుతుంటారని నా నమ్మకం. అలాగే రేపు ఏ పెద్ద మనిషైనా కొడైకెనాల్లో అమ్మాయిల్ని రేప్ చేసే ప్రిన్సిపాల్ గారి మీద బూటు విసిరాడనుకోండి. కోపంతో ఆయన కోర్టుకెక్కాడనుకోండి. న్యాయమూర్తిగారు 'ఏమయ్యా, నువ్వు బుష్ గారు, జర్దారీగారి కంటే గొప్పవాడివా? వాళ్ళు చూపించిన మర్యాద నువ్వు చూపించలేవా? ' అని కేసు కొట్టేసే అవకాశం ఉంది. కనుక, ముందు ముందు మనం సభల్లో రకరకాల బూట్లని మరింత విరివిగా విసిరే యోధుల్ని చూసే అదృష్టం కలగనుంది. బూటు సంధించే వాళ్ళని క్షమించే నాయకత్వం ఉండాలేగాని విసిరేవాళ్ళకి కొరత ఉండదు. బహిరంగంగా పదిమందిలో చెప్పుతీసి కొట్టడం అవమానంగా భావించే రోజులు పోయాయి. అది 'అదృష్టం' గా, 'గొప్ప'గా భావించే నాయకత్వం ఇప్పుడిప్పుడే ముందుకు వస్తోంది. నాయకుల్లో 'సిగ్గులేని తనం' ఈ తరానికి కొత్త అలంకారం. పదిమందిలో కొట్టి, గర్వంగా బోరువిరుచుకోవడం – ఈ తరం 'కోపా'నికి కొత్త కోణం. అలనాడు మహాత్మా గాంధీ మీదో, మార్టిన్ లూథర్ కింగ్ మీదో ఇలాంటి పని చెయ్యబూనడం అనూహ్యం. ప్రస్తుత నాయకత్వానికి అనుగుణంగానే 'చెప్పుతీసికొట్టే' తరం తయారవుతోంది.

నాది ఒక్కటే బాధ. అక్కడ లండన్ లోనూ, కేంబ్రిడ్జిలోనూ, కాశ్మీరులోనూ అందరూ అసమర్థులయిన ఉద్యమ కారులు పుట్టుకొస్తున్నారే అని. వీరి చేతకానితనం ఆయా నాయకుల చేతకానితనం కంటే మరింత కొట్టవచ్చినట్టు కనిపిస్తోందని ముందు ముందు బూట్లు విరిసే ఉద్యమకారుల దృష్టికి తీసుకు రావాలన్నదే ఈ కాలం పరమార్థం. బాబూ! బూట్లు విసరండి. కాని ప్రాక్టీసు చేసి, లక్ష్యాన్ని సాధించి, చిత్తశుద్ధితో, ఏకాగ్రతతో విసరండి. కుక్కకాటుకి చెప్పుదెబ్బ అన్నది పాత, పాడుపడిన సామెత అని గుర్తించండి. మిమ్మల్ని గుర్తించి, మీ చర్యకి పొంగిపోయే నాయకులు మీ 'బూటు దెబ్బ'కి ఎదురుచూస్తున్నారు. చాకచక్యాన్ని పెంచుకోండి. ఉద్యమాన్ని భ్రష్టుపట్టించకండి – అని మనవి చేస్తున్నాను.

*(ఆగస్టు 23, 2010)*

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Aug 30,2010)(100th Column) Porno Game బూతు క్రీడ

ఒకమాట (**కిరణ్ ప్రభ** )

గత రెండు సంవత్సరాలుగా మారుతి రావు గారు కౌముదిలో వారం వారం వివిధ అంశాల మీద ఈ కాలంస్ వ్రాస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ఈ పరంపరలో ఇది 100 వ కాలం! ఈ సందర్భంగా మీతో రెండు మాటలు పంచుకోవాలనిపించింది. రెండేళ్ళుగా క్రమం తప్పకుండా గొల్లపూడి గారు వ్రాస్తున్న ఈ అంశాలు ఆయన విశేషమైన అనుభవానికీ, విలక్షణమైన దృక్కోణానికే కాక వారిలోని క్రమశిక్షణ గల రచయితకి కూడా ప్రత్యక్షప్రమాణాలు ( గత 102 వారాల్లో కేవలం రెండు సార్లు మాత్రమే ఈ కాలం ని అందించలేకపోయారు ). ఏ రోజు ఎక్కడ వున్నా, ఎన్ని పనుల్లో ఉన్నా ఖచ్చితంగా శనివారం సాయంకాలాని కల్లా ఈ శీర్షికని అందించి మాకెంతో స్ఫూర్తినిస్తున్నారు.

ఒక దినపత్రికలో వస్తున్న వారి కాలం 2008లో ఆగిపోయింది. అభ్యంతరంలేక పోతే కౌముదిలో వారి శీర్షికని కొనసాగిస్తానని అన్నాను. ఆయన ప్రియ మిత్రుడు ఎస్.గోపాలరెడ్డి గారికి నివాళితో ఈ కొత్త శీర్షికని 2008 సెప్టెంబర్ 15 న మొదలుపెట్టడం జరిగింది. కౌముది ప్రారంభ సంచికనుంచీ తన రచనలతో మనల్ని అలరిస్తున్న శ్రీ మారుతి రావు గారి ఈ శీర్షికకి కూడా కౌముది వేదిక కాగలగడం ,. ఇదొక అరుదైన అవకాశం.

జూన్ 2009 నుంచీ ఆడియో ఫైల్సు కూడా జతచేయడం జరుగుతోంది. గత సంవత్సరంగా బ్లాగురూపంలో కూడా ఈ కాలం వేలాది పాఠకులని వారం వారం అలరిస్తోంది. గత కొద్ది నెలలుగా ఆంధ్రప్రభ ఆదివారం సంచికలో కూడా ప్రింట్ రూపంలో వస్తూ ఈ కాలం మరింత మంది పాఠకులని చేరుతోంది. సిడ్నీ తెలుగు సంఘం వారి రేడియో ద్వారా ఈ కాలం ఆడియో రూపంలో వారం వారం ప్రసారమౌతోంది.

నిత్యపరిణామ శీలియైన సమాజాన్ని అనుక్షణం నిశితంగా పరిశీలిస్తూ, వారం వారం తనదైన విశ్లేషణతో మనల్ని అలరిస్తున్న గొల్లపూడి గారి ఈ శీర్షికాప్రస్థానం ఇలానే కొనసాగాలని మనసారా ఆశిస్తూ, ఈ ప్రయోగాన్ని ఆదరిస్తున్న పాఠకులకి అభివందనాలు తెలియచేస్తున్నాం. మారుతి రావు గారూ..థాంక్యు ..!

**కిరణ్ ప్రభ**

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!






మొదట 'కండోం'కి అర్ధం తెలుగు పాఠకులకు చెప్పాలి. గర్భ నిరోధానికి, సెక్స్ వ్యాధులు రాకుండా జాగ్రత్తపడడానికి ఉపయోగించే రబ్బరు తొడుగు. ఇంతకంటే వీధిన పడడం నాకిష్టం లేదు.

చాలా సంవత్సరాల కిందట జపాన్ చిత్రం ఒకదానిని అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో చూశాను. ఆ దేశం గర్వపడే ప్రాతినిధ్యం వహించే గొప్ప చిత్రంగా దానిని చిత్రోత్సవానికి పంపించారు. అది ఒక సెక్స్ బ్రోకర్ కథ. ఇతను దేశభక్తిలో ఏ గొప్పనాయకునికీ తీసిపోనివాడు. ముఖ్యంగా దేశరక్షణకు పోరాడే యోధులకు అమ్మాయిల్ని తారుస్తూ ఉంటాడు. అతనిది ఒకటే ఆదర్శం. అమ్మాయిలతో చెపుతుంటాడు: 'దేశ శ్రేయస్సునీ, కళ్యాణాన్నీ కాపాడే వీరుల్ని కనండి' అని. సినిమా చూస్తున్నంత సేపూ రెండు రకాలయిన షాకులు. ఒకటి: ఒక తార్పుడిగాడి కథ ఆ దేశపు గొప్ప చిత్రమా! అన్నది. రెండు: చిత్రం పూర్తయేసరికి దేశం గర్వించదగ్గ ఏ దేశభక్తునికీ అతని ఆదర్శం కాని, అతని లక్ష్యం కానీ తీసిపోదని.

కల్మాడీ గారి మీద ఎన్నో అవినీతి ఆరోపణలు – ఈ మధ్య టీవీ ఛానళ్ళలో, పత్రికలలో వినవస్తున్నాయి. వాటన్నిటి మీదకీ నా మనస్సు పోవడం లేదు. కాని ఈ కామన్వెల్తు ప్రతినిధులుండే చోట 150 కండోముల మిషన్లు పెడతారట. ఈ కండోములు రోజుకి మూడువేలనుంచి 3300 వరకు వినియోగిస్తారట. ఒక్కొక్క పాకెట్లో రెండు కండోముల లెక్కన చూసుకున్నా ఈ క్రీడలయేసరికి ఒక లక్ష ఖర్చవుతాయని అంచనా. అసలు మొదట్లో రెండొందలు కండోం మిషన్లనిపెడదామనుకున్నారట. కాని ప్రస్తుతం వాటిని వందకి తగ్గించారు.

వీటిని ఎవరు వాడుతారు? ఆయా దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, వారి సిబ్బంది, వారి పాలక యంత్రాంగం. వీళ్ళల్లో ఎవరూ భార్యాభర్తలు కారు. మరి కండోంల దాకా పోయే – రోజుకి 6600 కండోంలు ఖర్చయ్యే శృంగార క్రీడ ఎలాసాగుతోంది? ఈ విషయాన్ని కర్ణాటక ఉద్యమ కారులు ప్రమోద్ ముతాలిక్ గారు గమనించడం లేదా? ఈ ' ధర్మ ' సంస్థల లక్ష్యం ప్రకారం వాళ్ళని అక్కడికక్కడే పట్టుకుని పెళ్ళిళ్ళు చేసెయ్యాలి కదా? పోనీ ఈ కండోముల ఖరీదు కలిసి వచ్చేలాగ ప్రపంచ శాంతి సంస్థ, ప్రపంచ పునరావస సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థల వంటివి స్పాన్సర్ చేస్తే మరింత సరసమైన ధరలు పలుకుతాయి కదా? ఈ వ్యభిచారానికి అంతర్జాతీయమైన మద్దతు లభిస్తుంది కదా?. ఇంతకీ నాకు బొత్తిగా తేలని సంశయం ఒకటుంది. పార్కుల్లో, బీచిల్లో చెయ్యి చెయ్యీ పట్టుకుంటేనే బ్రోతల్ కేసులు బనాయించే పోలీసు శాఖవారి అనుమతి ఈ ఘరానా కండోం వితరణకి లభించిందా అని. రంజాన్ నెలలో ఇస్లాం దేశాలలో మందు పేరెత్తితేనే జైల్లో పెడతారు. ప్రపంచంలో ఏ దేశమలో నయినా మాదక ద్రవ్యాల ఊసెత్తితే అరెస్టు చేస్తారు. మరి నీతి, సౌశీల్యం వంటి విలువలకు ఆటపట్టయిన భారతదేశంలో గర్వంగా సామూహిక శృంగార వైభవానికి ఇంత సాధికారమైన ఏర్పాట్లు చేస్తున్నందుకు భారతీయుడిగా ఈ ఒక్క కారణానికే కల్మాడీగారికి భారత రత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాను. ఏమయినా, నాకేమో ఈ కండోముల వల్ల జీవహింస జరుగుతుందని భావిస్తున్నాను. ఈ కండోముల వినియోగాన్ని ఆపగలిగితే – పైన చెప్పిన జపాన్ కథ ప్రకారం – ఆ కథలో హీరో ఆదర్శాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే – గొప్ప గొప్ప క్రీడాకారులు కొత్త తరం పుట్టుకొస్తుందని గర్వపడాలనిపిస్తుంది.



ఇక్కడ మళ్ళీ చిన్న ఆడిట్ సమస్య ఉంది. పేపర్లో చదివిన ప్రకారం – పాలకవర్గమంతా నాసిరకం అవినీతిపరులైతే (డబ్బునే ఎవరికీ దొరకకుండా దోచుకోలేకపోతున్నారు) వారూ ఈ కండోముల్ని సరిగా వాడకపోతే , మరింత బలమైన నాసిరకం అవినీతిపరులు పుట్టుకొచ్చే అవకాశం ఉంది. వీరంతా 2030లో జరిగే కామన్వెల్తు క్రీడలకు కొరకరాని కొయ్యలుగా తయారయే ప్రమాదం ఉన్నది.

ఏమయినా ఈ క్రీడలలో గొడుగులకీ, టాయిలెట్ పేపర్లకీ కోట్లు ఖర్చుచేసే పాలక యంత్రాంగం రెండొందల కండోం మిషన్లను వందకి ఎందుకు కుదించారో చెప్పాలి. కామన్వెల్తు క్రీడల్లో ఎన్నో క్రీడల్ని ప్రకటించారు కాని లక్ష కండోములను వినియోగించే ఈ 'శృంగార ' క్రీడను ఎందుకు చేర్చలేదో సంజాయిషీ ఇవ్వాలి. ముఖ్యంగా వాత్సాయనుడి వంటి మహా జ్ఞానులు జన్మించిన ఈ దేశంలో కండోముల కక్కుర్తిని ఎల్లరూ గర్హించాలి. తీరా – క్రీడల సమయానికి – శృంగార ప్రవృత్తిలో ఆవేశపూరితులైన క్రీడాకారులు, సిబ్బంది – కండోముల కోసం వెదుకులాటని ప్రారంభిస్తే మన దేశానికి ఎంత తలొంపులుగా ఉంటుందో కల్మాడీ, బానోత్ గారలు గుర్తించాలి. క్రీడలు పూర్తయేసరికి – కండోం మిషన్లు మిగిలితే మిగలనీగాక, కనీసం 900 మిషన్లు ఏర్పాటు చెయ్యాలని దేశంలో అలజడిని చేయాలి. మిషన్లు మిగిలిపోతే తరువాత వాటిని కాలేజీలకి, కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగిస్తాయి. ఈ పనికి రిటైరయిన పోలీసు అధికారి రాథోడ్ వంటివారిని ఉపయోగించవచ్చు. ఇప్పటికే అదిలేని కొరతని వారనుభవిస్తున్నారు..కామన్వెల్తు క్రీడల పేరుతో ఢిల్లీ రోడ్లు బాగుపడతాయని షీలా దీక్షిత్ గారు ఆనందించినట్టు – ఈ క్రీడల పేరుతో కాలేజీలకు, విశ్వవిద్యాలయాలకూ, కార్పొరెట్ కంపెనీలకూ ఉపయోగం జరుగుతుంది. అయితే ప్రస్తుతం లెక్కల ప్రకారం – ఒక్కొక్క కండోం ధర వెయ్యి నుంచి రెండు వేలదాకా ఉండవచ్చు. అయితే వాటిని ప్రపంచ స్థాయి క్రీడాకారులు వాడుతున్నారనీ, ఈ 'వాడకం' మన దేశ ప్రతిష్టను పెంచుతున్నదని పెంచుతున్నదని మనం మరిచిపోకూడదు.

భారతదేశం ప్రాచీన కాలం నుంచీ అతిథి మర్యాదలకూ, సంప్రదాయ సిద్ధమైన మర్యాదలకూ పెట్టింది పేరు. సెక్స్కి సశాస్త్రీయమైన స్థానాన్నీ, గౌరవాన్నీ అంతర్జాతీయ స్థాయిలో కల్పించిన మన దేశం – ముఖ్యంగా అంతర్జాతీయ క్రీడల నేపథ్యంలో – కండోముల విషయంలో వెనుకాడకూడదని నా ప్రగాఢ విశ్వాసం. క్రీడలు ఆడడానికి వచ్చిన ప్రపంచ స్థాయి క్రీడాకారులు జపం విడిచి లొట్టల్లో పడిన సామెతగా – వచ్చిన పని మరచిపోయి – లక్షసార్లు 'వ్యభిచారం'లోకి దిగుతారని మనం భావించకూడదు. పేదవాడు చేస్తే రంకు. మధ్య తరగతి వాడు చేస్తే అపచారం. డబ్బున్నవాడు చేస్తే వినోదం. కామన్వెల్తు క్రీడాకారుల స్థాయిలో జరిగితే దాని పేరు 'క్రీడ'. అది దేశ గర్వకారణం. దానికి ప్రభుత్వపు సాధికారకమైన మద్దతు ఉంటుంది. ఏమయినా ఈ కండోముల వల్ల కాకపోతే – ఈ క్రీడలు పూర్తయేసరికి జపాన్ సినిమాలో 'తార్పుడు ' హీరోలాగ – దేశం గర్వపడే – గొప్ప క్రీడాకారుల తరం పుట్టుకురాదా అని గర్వపడాలని నా కనిపిస్తుంది.

(ఆగస్టు *30,* 2010)




# (Sept 06, 2010)Co Existence సహజీవనం

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకి ఒక క్రిమినల్ కేసులో శిక్షవేసింది న్యాయస్థానం. పార్టీ వర్గాలు శివమెత్తారు. ఊళ్ళని అల్లకల్లోలం చేశారు. 2000 ఫిబ్రవరి 2 వ తేదీన ధర్మపురిలో కొందరు నాయక భక్తులు – కోయంబత్తూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం బస్సుకి నిప్పంటించారు. అందులో అమ్మాయిలు, అబ్బాయిలు – 44 మంది ఉన్నారు. కాలుతున్న మంటల్లోంచి బయటపడలేక ముగ్గురమ్మాయిలు – కోకిలావని, గాయత్రి, హేమలత అక్కడికక్కడే కాలి బూడిదయిపోయారు. ఇందుకు కారణమయిన ముగ్గురు స్వామి భక్తులు నెడుం చెళియన్, రవీంద్రన్, మునియప్పన్ అరెస్టయారు. విచారణలు జరిగాక – సేలం కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకూ అన్ని కోర్టులూ వీరికి మరణ శిక్షను ఏకగ్రీవంగా అంగీకరించాయి. మొన్ననే సుప్రీం కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది – పదేళ్ళ తర్వాత. ఇది పూర్వ కథ.




చచ్చియిన కోకిలావని తండ్రి వీరాస్వామి మనక్కాళ్ జిల్లాలోని మహనూర్ గ్రామంలో బస్సు నడుపుకుంటుంటాడు. మెహనూర్ నుంచి కాటుపుత్తూర్ కి బ్రాయిలర్ చికెన్ చేర్చడం అతని వృత్తి. తన కూతురు కాలి మసి అయిపోయిన రోజు వీరాస్వామి

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

మయిలాదుర్రై గ్రామంలో బస్సులో ఉన్నాడు. రాత్రి ఇంటికి వచ్చేదాకా తన ఒక్కగానొక్క కూతురు కాలి మసి అయిపోయిందన్న విషయం తెలీదు. కాలిపోయిన బిడ్డ శవాన్ని చూసి కుటుంబం భోరుమంది. వీరాస్వామి నిద్రపోలేదు. అతని కిప్పుడు 65 సంవత్సరాలు. వీరాస్వామి తదాదిగా ఆ వ్యాపారం మానుకున్నాడు. నేరస్తులకి శిక్షపడేట్టు చూడటమే పనిగా పెట్టుకున్నాడు. అంతేకాదు. ఆ బస్సుని అమ్మాయిల్ని కాలేజీకి తీసుకు వెళ్ళడానికి అదే రూటులో నడుపుతున్నాడు. వీరాస్వామికి సాలీనా 50 వేలు నష్టం వస్తుంది. "అయినా నాది కేవలం రేకు బస్సు కాదు. నా బిడ్డ జ్ఞాపకాలను ప్రతీక్షణం గుర్తుచే జ్ఞాపిక" అంటాడు వీరాస్వామి. ఈ పదేళ్ళూ చట్టంతో పోరాడి, ఎదురు తిరిగిన సాక్షుల తలవొంచి – అడుగుపెట్టిన ప్రతీ న్యాయస్థానమూ నిర్ద్వంధంగా నేరస్తులకు ఉరిశిక్షలు విధించేటట్టు చూశాడు. "న్యాయం ఆలశ్యంగా జరిగింది. మనస్సు కలుక్కుమంటుంది. అయినా సుప్రీం కోర్టు సరైన న్యాయం చేసినందుకు ఆనందంగా ఉంది" అన్నాడు వీరాస్వామి.


ప్రతీ దినం తన కూతురు లాంటి పిల్లల్ని కాలేజీకి చేరుస్తూ – ఆ దుర్మార్గుల వల్ల కాకపోతే ఆ పిల్లలలో తన బిడ్డకూడా ఉండేదనుకుంటూ – సాలీనా 50 వేల నష్టంతో తన బిడ్డని గుండెల్లో బతికించుకున్న మానవతావాది వీరాస్వామి. పదిమంది పిల్లల్లో తన బిడ్డని చూసుకుంటూ గుండె పగిలే వేదనతో 'సహజీవనం' అద్భుతమైన ఉద్యమకారుడు వీరాస్వామి. ఈ ప్రపంచంలో భరించలేని దుఃఖానికి కొత్త ఔషధాన్ని కనిపెట్టిన గొప్ప వైద్యుడు వీరాస్వామి. నిశ్శబ్దంగా ఒక గొప్ప సత్యాన్ని నిరూపిస్తున్న అతి నేలబారు మనిషి.

★★★

మరో కథ.

మొన్న కృష్ణాష్టమి నాడు దేశమంతటా ఉత్సవాలు జరిగాయి. ప్రతీ సంవత్సరం జరుగుతున్నాయి. ఒక మతం తన దేవుడికి అర్పించే నివాళి అది. ఆ లీలల్ని తలుచుకుని, మననం చేసుకుని, తమ పరిసరల్లో వాటిని పునఃప్రతిష్ఠించుకుని మురిసిపోయే తరుణం. దేవుడిని ఆకాశంలో కాక – తమలో, తమ ఇళ్ళలో, తమ పరిసరాల్లో, తమ బిడ్డల్లో, తమ నైమిత్తిక జీవితంలో, జీవనంలో చూసుకునే ఓ గొప్ప సంప్రదాయపు చిహ్నాలవి. వందలాది హిందూ పండగల్లో – ఒక ఉత్సవం.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!



అన్ని చోట్లా జరిగినట్టే పాట్నాలోనూ ఒక బడిలో ఈ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. కాని ఈ బడికి ఈ సంవత్సరం ఓ కొత్త కృష్ణుడు వచ్చాడు. ఒక ముస్లిం తల్లి తన బిడ్డను – అత్యద్భుతంగా శ్రీకృష్ణుడిగా అలంకరించింది. పట్టుపీతాంబరం కట్టి, కిరీటాన్ని పెట్టి, మెడలో ముత్యాల హారం వేసి, శిఖలో నెమలి పింఛం తురిమి శ్రీకృష్ణుడిని ఎత్తుకుని బడికి వచ్చింది. ఈ తల్లి "కస్తూరీ తిలకం లలాట ఫలకే వక్షస్థలే కౌస్తుభం నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణం.." చదివిందా? విన్నదా? ఏమో!

ఇది ఇంత అద్భుతమైన సహజీవనం! ఒక మత ఛాందసులు తమ మతం వారినే మారణ హోమం చేస్తూంటే, ఆ మె బతుకుతున్న రాష్ట్రంలోనే సిద్ధాంతాల పేరిట కొందరు ఉన్మాదులు పోలీసుల ప్రాణాల్ని బలితీసుకుంటూంటే, మతాన్ని పదవులకీ, డబ్బుకీ, అధికారానికీ ఫణంగా పెట్టే ఈనాటి అవ్యవస్థలో – నాలుగేళ్ళ పసిబిడ్డకి ఓ ముస్లిం తల్లి తన పొరుగు మతంలో ఔన్నత్యాన్ని బోధిస్తోంది. తాను జీవించే వ్యవస్థలోని 'విశ్వాసం'తో సహజీవనం చేస్తోంది.

వీరాస్వామి గుండె పగిలే దుఃఖంతో సహజీవనం చేస్తున్నాడు. ఈ తల్లి ఓ సమాజం గర్వపడే విశ్వాసంతో సహజీవనం చేస్తోంది. ఈ సమాజ వృక్షానికి ఛాందసం పేరిట ఆకులు ఎండిపోతున్నాయి. దుఃఖం పేరిట కొమ్మలు మాడిపోతున్నాయి. కుహనా సిద్ధాంతాల పేరిట కాండం శిధిలమవుతోంది. కాని వెదికితే, గుర్తుపడితే, మిగుల్చుకోగలిగితే ఇంకా వేళ్ళల్లో 'పచ్చ' అలాగే ఉంది.

మనక్కాళ్ లో వీరాస్వామి, పాట్నాలో శ్రీకృష్ణ ఖాన్ తల్లి – ఇంకా ఇంకా ఈ దేశం – మన నాయకమ్మన్యుల, పార్టీల, దౌర్జన్యకారుల చేతుల్లో పూర్తిగా భ్రష్టు పట్టలేదని నిశ్శబ్ధంగా నిరూపిస్తున్నారు.

(సెప్టెంబర్ 06, 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Sept 13,2010) Satyagraham సత్యాగ్రహం

ఈ దేశానికి మహాత్ముడు సత్యాగ్రమనే ఆయుధాన్నిచ్చి నిన్నటికి సరిగ్గా 104 సంవత్సరాలయింది. ఎవరీ మహాత్ముడు? ఏమిటీ సత్యాగ్రహం?

ఈ దేశంలో పదిమందిని – చాలామంది నాయకులతో సహా – ఈ ప్రశ్న వేస్తే చాలా విచిత్రమైన సమాధానాలొస్తాయి. ఆ మధ్య ఓ టీవీ ఛానల్ మన జాతీయ గీతాన్ని ఎవరు రాశారు? అని కొందరు నాయకుల్ని ప్రశ్నలు వేసింది. చాలామంది నాయకులు తెల్లమొహం వేశారు. ఎక్కువ మంది వెర్రితలలు వేశారు. కొందరు నిస్సహాయంగా తలలూపారు. గాంధీజీకి కూడా అలాంటి గతిపట్టే రోజులు దగ్గరికి వచ్చాయేమో!

తుపాకీ, హత్య, రేప్, అరెస్ట్, ఆసుపత్రి – వీటి గురించి అడగమనండి. ఒక తప్పు సమాధానం వస్తే చెవి కోయించుకుంటాను. పైగా అరెస్టయాక ఏ ఆసుపత్రిలో ఏ గదికావాలో ముందే నిర్ణయించుకున్న నాయకులున్నారు. కావాలంటే మధుకోడా గారిని అడగండి, అమిత్ షాని అడగండి, అబ్దుల్ మదానీని అడగండి – మీ ఇష్టం.

1931 లో ఉప్పు సత్యాగ్రహం, అందువల్ల రవి అస్తమించని బ్రిటిష్ పాలక వ్యవస్థ పునాదులతో కదలడాన్ని గమనించిన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్ స్టీన్ గాంధీజీకి ఉత్తరం రాశాడు " దౌర్జన్యంతో ప్రమేయం లేకుండా ఆదర్శాన్ని సాధించవచ్చని మీరు నిరూపించారు" అంటూ 'సత్యాగ్రహం శాంతికి సశాస్త్రీయమైన ఆయుధం' అన్నారు. ఇవన్నీ – ఈ తరానికి – చాలా మట్టుకు అర్థంకాని మాటలు.

గాంధీ స్మృతి, దర్శన్ సమితి డైరెక్టర్ సవితా సింగ్ నాకు మూడు పుస్తకాలు పంపారు 'సత్యాగ్రహం ' మీద. అబ్దుల్ కలాం, మన్మోహన్ సింగ్ గార్ల సందేశాలతో భారత ప్రభుత్వం చేసిన ఈ ప్రచురణ అద్భుతం.

నేను మహాత్మునికి సరళమైన జీవనం మీద స్ఫూర్తిని కలిగించిన డేవిడ్ థోరో నివసించిన 'వాల్డెన్'ని అమెరికాలో బోస్టన్లో చూశాను. సబర్మతీ ఆశ్రమానికి వెళ్ళి పులకించాను. తీస్ జనవరి మార్గ్ (ఢిల్లీ)లో మహాత్ముడిని గాడ్సే కాల్చిన ప్రార్థన సమావేశం జరిగిన స్థలాన్ని చూశాను. కాని ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా రాజ్ ఘాట్ ని చూడడం కుదరలేదు. దురదృష్టం.

గాంధీజీ ఈ స్ఫూర్తితో తమ జీవన విధానాన్ని, తమదేశాన్ని, తమ తరాన్ని ప్రభావితం చేసిన నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ లు రెండు విలక్షణమైన ఉదాహరణలు. 25 సంవత్సరాలు జైలులో శాంతియుతంగా జీవించి – కేవలం తన 'నిశ్శబ్దా'న్ని ఆయుధం చేసుకున్న మండేలా మహాత్ముని ప్రభావానికి అద్భుతమైన ఉదాహరణ. ద్వేషం ద్వేషినీ, ద్వేషించిన వ్యక్తినీ నాశనం చేస్తుందన్న మార్టిన్ లూథర్ కింగ్ మహాత్మునిలాగే తనువు చాలించాడు. మన పొరుగు దేశం మాయన్మార్లో ఆంగ్ శాన్ సూయీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి మహాత్ముని స్ఫూర్తితోనే నిశ్శబ్దంగా పోరాటాన్ని సాగిస్తోంది. 1923 లో ఫ్రెంచి రచయిత, చరిత్ర కారుడు రొమైన్ రోలాండ్ గాంధీజీ సత్యాగ్రహం ద్వారా ప్రజల నిజమైన బలాన్నీ, అంతర్గతంగా ఉన్న శక్తినీ నిరూపించారు అన్నాడు.




బీహార్ లో మావోయిస్టుల హత్యలూ, లాల్ గడ్ దురాగతాలు, రాథోడ్ లూ, నికీ పచాకో (గోవా)లకు అలవాటు పడిపోయిన మనకి గాంధీజీ సందేశం బూతుమాటలాగ వినిపించే అవకాశం ఉంది. గాంధీజీ ఏ నిరాహార దీక్షనీ తన ఆదర్శాన్ని సాధించకుండా విరమించలేదు. ఒక వ్యక్తే తన ప్రాణాన్ని ఫణంగా పెట్టడం ద్వారా తన లక్ష్యాన్ని సాధించారు. ఆయన పొట్టి శ్రీరాములు. సత్యాగ్రహం ఆత్మకి జరిపే శస్త్ర చికిత్స అన్నారు గాంధీజీ. సాధారణంగా చెప్పుకునే విప్లవానికి ప్రత్యామ్నాయం అన్నారు. ఎవరో మరో గొప్ప మాట అన్నారు: "నిన్నటి సమాజం భారతదేశంలో 'అహింస' అనే విత్తుని నాటింది. దాని ఫలం పేరు – గాంధీజీ" అని.

ఏ దేశపు చరిత్రని చూసినా 'హింస'కి శతాబ్దాల చరిత్ర ఉంది. కాని అహింసకి గడచిన ఒక శతాబ్దపు చరిత్రే ఉంది. దానికి అంతర్జాతీయమైన ఖ్యాతిని కలిగించిన శక్తిపేరు – గాంధీజి.

ఇప్పుడిప్పుడు సత్యాగ్రహాన్ని 'సత్యం' మీద ఆగ్రహం చేస్తున్న నాయకమ్మన్యుల తరాన్ని చూస్తున్నాం. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకుంటున్న తరంతో సహజీవనం చేస్తున్నాం. ఆనాడు దక్షిణాఫ్రికాలో జనరల్ స్మట్స్ దగ్గర్నుంచి, గాంధీజీ అన్నా, ఆయన సిద్ధాంతాలన్నా, భారతీయుల సమైక్యత అన్నా, వారి సమిష్టి జీవన శీలమన్నా బొత్తిగా అతి చులకన భావం ఉన్న చర్చిల్ వంటి నాయకుల తలలు వంచి – కేవలం సత్యమే ఆయుధంగా బ్రిటిష్ పాలకులను రాజీకి తెచ్చిన గాంధీజీ ఇప్పటికి చరిత్ర.

మొన్న సవితా సింగ్ పుస్తకాలు పంపారు. నిన్న ఎవరో ముక్కూ మొహం తెలీని వ్యక్తి – ఆనాడు మన దేశం గురించీ, మన గురించీ చర్చిల్ చేసిన నాలుగే నాలుగు వాక్యాల్ని పంపించారు. ఆ వాక్యాలివి: రేపు భారతదేశంలో "దుష్టులూ, వంచకులూ, దగాకోరులు (ఎంత తెలుగులో రాసినా చర్చిల్ దొరగారు ఇంగ్లీషులో చెప్పిన 'రుచి'ని తీసుకురాలేకపోతున్నాను – వారన్నది – రాస్కెల్స్, రోగ్స్, ఫ్రీ బూటర్స్) చేతుల్లోకి అధికారం వెళ్ళిపోతుంది. భారతదేశపు నాయకత్వం చచ్చుగా, గడ్డిపరక కంటే హీనంగా తయారవుతుంది. వాళ్ళ నాలుకల మీద తేనె ఉంటుంది. గుండెల్లో విషముంటుంది. వాళ్ళల్లో వాళ్ళు అధికారం కోసం పోట్లాడుకుంటారు. రాజకీయమైన దుమ్ములాటల్లో కొట్టుకుంటారు.

ఇండియాలో పీల్చేగాలికీ, తాగే నీటికీ పన్నులు వేసే రోజులు వస్తాయి".

ఆ రోజుల్లో మొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ కీ, జవహర్లాల్ నెహ్రూకీ అభిప్రాయబేధాలున్నాయి. ఇద్దరి దగ్గరా పనిచేసిన హెచ్.వి.ఆర్. అయ్యంగార్ వారిద్దరూ కన్నుమూశాక ఆ విషయం చెప్పేదాకా ఎవరికీ తెలీదు. నెహ్రూకీ, పటేల్ కీ అభిప్రాయబేధాలున్నాయి. కృపాలానీ, నెహ్రూకీ ఉన్నాయి. కాని ఆనాటి చర్చిల్ వ్యాఖ్యలై దేశం కస్సుమంది. ఆవేశంతో ఎదురు తిరిగింది. నెహ్రూ, పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, పంత్, అజాద్, టంగుటూరి – ఎవరికి ఈ మాటలు వర్తిస్తాయి? చర్చిల్ వ్యాఖ్యలు ఆనాడు కారుకూతలు.

కాని 6 సంవత్సరాల తర్వాత? పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, నోస్టర్ డామస్ లాగ – చర్చిల్ ఈ దేశపు భవిష్యత్తుని అక్షరాలా చదివారా? ఆయన వాక్యాల్లో ఏదయినా నిజం కాకుండా ఉన్నదా? ఈ మధ్య ఉత్తర ప్రదేశ్ శాసన సభ, ఆ మధ్య ఒరిస్సా శాసన సభ, అల్లప్పుడు బీహార్, ఎప్పుడూ లోక్ సభ –

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

అవును. ఓ అద్భుతమైన శాంతియుత విప్లవానికి ప్రపంచంలో గాంధీజీ ముందు నిలిపిన గొప్ప ఆయుధం – సత్యాగ్రహానికి 104 ఏళ్ళు నిండాయి – నిన్ననే.

కాని సత్యానికి ఇప్పుడిప్పుడే నూరేళ్ళు నిండాయని అనిపిస్తుంది. మనల్ని చూసి చర్చిల్ ఆత్మ సమాధిలో నవ్వుకుంటూంటుంది – అని సిగ్గుపడాలనిపిస్తుంది.

(సెప్టెంబర్ *13,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Sept 20,2010)Sahityamlo Jeevahimsa సాహిత్యంలో జీవహింస

ప్రపంచంలో చాలామందికి పెద్ద వ్యసనం – క్రాస్ వర్డ్ పజిల్. మరో పెద్ద వ్యసనం – డిటెక్టివ్ సాహిత్యం.చాలా గొప్ప గొప్ప వ్యక్తులు, రచయితలు –డిటెక్టివ్ నవల చదవందే నిద్రపోని సందర్భాలున్నాయి. అలవాటు కారణంగా 'గొప్పవారి ' జాబితాలో చేరడం దొంగదారి కాదనుకుంటే – నాకూ ఈ రెండు వ్యసనాలూ ఉన్నాయి.క్రాస్ వర్డ్ పజిలు లేని ఆదివారం వస్తే – విలవిలలాడుతాను. స్టాన్లీ గార్డనర్, అగాథా క్రిస్టీ, కోనన్ డాయిల్, ఎడ్గార్ వాలెస్, పీటర్ చీనీ – ఇలా ఒకసారి కాదు, నాలుగయిదుసార్లు చదివిన నవలలున్నాయి.

ఏమిటి వీటి రుచి? కథలో దాచి పెట్టిన రహస్యాన్ని విప్పడానికి, రచయిత గడుసుదనాన్ని ఛేదించడానికి చేసే ప్రయత్నం, మనకి దొరకకుండా చివరిదాకా రచయిత అల్లే ఉచ్చులు – ఇవి తెలివితేటల్ని కితకితలు పెట్టే ఆట. నాలుగోసారి అదే నవల చదువుతున్నప్పుడు (ఉదా:అగాథా క్రిస్టీ 'ది మర్డర్ ఆఫ్ ఆర్థర్ ఆక్రాయిడ్') ఎక్కడ రచయిత్రి మనల్ని దారి తప్పిస్తోందో, ఎలా ఆమె దింపే ముగ్గులోకి మనం నడుస్తున్నామో, ఏ రెండు వాక్యాలు రహస్యాని దాచడానికి కీలకమో – గుర్తుపడుతూ ఆనందపడుతూంటాను.

పరోక్షంగా అందించే 'ఆధారాలు' పట్టుకుని గళ్ళ నుడికట్టులో అసలు పదాన్ని పట్టుకున్నప్పటి ఆనందం – అంతా ఇంతా కాదు. ఆ పదం దొరికినప్పుడు మెదడు వికసించి. ఆనందంతో మెలికలు తిరిగిపోయాయి – ఎవరితోనయినా నా అద్భుతమైన పరిశోధనని – నుడికట్టు ఆధారాన్ని ఎలా ఛేదించానో చెపప్డానికి పరుగులు తీసాను. ఇది 'తెలివితేటలతో ' ముడిపడిన వినోదం. అందుకే ప్రపంచ సాహిత్య లో డిటెక్టివ్ నవలకి పెద్ద పీట ఉంది.

నేను ఇంగ్లండుకి ఈ పాటికి పదిసార్లయినా వెళ్ళి ఉంటాను. కనీసం ఎనిమిది సార్లు నాటకాలు చూడడానికే వెళ్ళాను. కనీసం రెండు సార్లు ఒక్క 'మౌస్ ట్రాప్ ' నాటకాన్ని చూడడానికే వెళ్ళాను. రెండు సార్లు ఎందుకు? మొదటి సారి – తీరా టికెట్లు కొన్నాక 250 మైళ్ళ దూరంలో వేల్స్ లో ఏక్సిడెంటయి కదలలేని పరిస్థితిలో పడుకుని ఉండడం. అటు తర్వాత 18,1333వ ప్రదర్శనని చూశాను. ఇంత వివరంగా గుర్తుంచుకోవడానికి కారణం – 'మౌస్ ట్రాప్ ' నాటకం గత 58 సంవత్సరాలుగా సెంట్ మార్టిన్ థియేటర్లో ప్రదర్శింపబడడం. థియేటర్ వరండాలో ఒక బోర్డు మీద అది ఎన్నవ ప్రదర్శనో సంఖ్య వేస్తారు. దాని ముందు ఫోటో తీయించుకున్నాను. ఇప్పటికి 24 వేల పై చిలుకు ప్రదర్శనలు జరిగాయి.

లండన్ థియేటర్ గురించీ, ము ఖ్యంగా 'మౌస్ ట్రాప్' గురించీ మాట్లాడుతూంటే నాకు ఒళ్ళు తెలీదు. రెండు సరదా అయిన విషయాలు చెపుతాను. 'మౌస్ ట్రాప్' నాటకానికి తొలి ప్రదర్శన రోజుల్లో హీరో హీరోయిన్లు రిచర్డ్ అటెన్ బరో దంపతులు. వారిప్పుడు తొంభయ్యో పడిలో ఉన్నారు. ఈ నాటకం హక్కుల్ని రచయిత్రి అగాథా క్రిస్టీ ముద్దుగా ఆనాడు తన తొమ్మిదేళ్ళ మనుమడు మథ్యూ ప్రిచర్డ్ కి పుట్టినరోజు కానుకగా ఇచ్చింది. అతనికిప్పుడు దాదాపు 68 ఏళ్ళు. ఈ నాటకం అతనికి ఇప్పటికీ వేల వేల పౌండ్లు సంపాదించి పెడుతోంది.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ప్రతి రోజూ నాటక ప్రదర్శన అయిన తర్వాత ప్రయోక్త వేదిక ముందుకు వచ్చి ప్రేక్షకుల్ని అభినందించి "దయచేసి ఈ నాటకం ముగింపుని ఎవరికీ చెప్పవద్దు" అని విజ్ఞప్తిని చేస్తాడు. సంప్రదాయానీ, పెద్దమనిషితనాన్నీ గౌరవించే సభ్య సమాజం ప్రయోక్తకిచ్చిన మాటని 58 సంవత్సరాలపాటు, 24 వేల సార్లు నిలబెట్టుకుంటూ వస్తోంది.



అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

కాని కంప్యూటర్ లో వికీపీడియా నెట్ వర్క్ మొదటిసారిగా ఒక దుర్మార్గాన్ని చేసింది. తన వెబ్ సైట్ లో ఈ నాటకంలో హంతకుడెవరో చెప్పేసింది. దయచేసి చెప్పవద్దని రచయిత్రి కుటుంబం, ఎందరో అభిమానులు విజ్ఞప్తి చేశారు. మొరపెట్టుకున్నారు. కాని వికీపీడియా వారి మాటని చెవిని పెట్టలేదు. నీతి తప్పింది. ప్రపంచంలో చరిత్రని సృష్టించిన ఓ కళాఖండంలో 'రుచి'ని శాశ్వతంగా చంపేసింది.

ఇది భ్రూణ హత్యకన్న మహాపాపమనీ, సాహితీ ప్రపంచంలో జీవహింసలాంటిదని నేనంటాను. విలువలకీ, సాహిత్యంలో సత్సంప్రదాయానికీ తిలోదకాలిచ్చి – కేవలం డబ్బు చేసుకోవడం, ఓ 'వెర్రి'ని కల్పించడమో పరమావధిగా పెట్టుకునే అమెరికా వ్యాపారశైలికీ, నీతి బాహ్యతకీ ఇది క్రూరమయిన నిదర్శనం అంటాను.

డిటెక్టివ్ నవల సుతారమైన సాహితీ ప్రక్రియ. చివరలో ఉత్కర్ష రచయిత దిషణకీ, ప్రేక్షకుడి ఆసక్తికీ మధ్య చెలగాటం. పైగా 58 సంవత్సరాలు ఓ గొప్ప ఉద్యమంగా చేసిన సందర్భమిది. దాన్ని బహిరంగం చేయడం – ఆలోచనలో ముతకతనానికీ, వ్యాపారంలో ముష్కరత్వానికీ సంకేతం.

పెద్దల ముందు సిగరెట్టు కాల్చకూడదు. ఎవరు చెప్పారు? అదొక మర్యాద. మర్యాదకి ఆంక్షలుండవు. విలువలే ఉంటాయి. ఎవరూ చెప్పనక్కరలేదు. కాలిస్తే – ఆ పెద్దాయన గుండెకినొప్పి రాదు. ఈ చిన్నవాడికి పద్మశ్రీ రాదు. పెద్దవాడు క్రుంగిపోడు. చిన్నవాడికి ఉరిశిక్ష వెయ్యరు. కాని ఏం జరుగుతుంది? ఓ గొప్ప విలువ చచ్చిపోతుంది. ఆంక్షలక్కరలేని మర్యాదనే 'విలువ' అంటాం. ఓ గొప్ప సంప్రదాయం మంటగలుస్తుంది.

'మౌస్ ట్రాప్ ' ముగింపుని వికీపీడియా బట్ట బయలు చేసి విప్పేయడం అలాంటి దుర్మార్గమని నేను నమ్ముతాను.

(సెప్టెంబర్ *20,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Sept 27, 2010) Atalo Aratipandu ఆటలో అరటి పండు

కామన్వెల్తు క్రీడలవల్ల చాలా ఘోరాలూ, అవినీతీ సాగిపోతోందని, కోట్ల కోట్ల డబ్బు కాజేశారని, మన దేశం పరువు ప్రతిష్టలు మంటగలిసి పోతున్నాయని ఈ మధ్య చాలా ఛానళ్ళూ, పత్రికలూ ఘోషిస్తున్నాయి. కాని వీరికి దృష్టి లోపం ఉన్నదనీ, అవన్నీ కిట్టని వాళ్ళ మాటలనీ నేను రూఢీగా చెప్పగలను.

ఈ మధ్య ఎక్కడో (ఆంధ్ర దేశంలో) ఎనిమిదివేల రూపాయల లంచం పుచ్చుకున్న ఈవోగారిని అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిందని చెప్పారు. 17 వేల కోట్లు మాయం చేసిన మహామహుల కథలు వింటున్న మనకి ఈ ఈవోగారు అమాయకుడుగా, బొత్తిగా అసమర్ధుడిగా కనిపించేవాడేమో! కాని కామన్వెల్తు క్రీడల వల్ల మనకి జరిగిన ఉపకారం ఇది. అవినీతిని భూతద్దంలో చూసే అవకాశాన్ని ఈ నాయకులు మనకి కల్పించారు. జరుగుతున్న భాగోతాన్ని చూస్తూ ఏమీ చెయ్యలేకపోతే కోపం వస్తుంది. ఇలా చూడగలిగితే ఔదార్యం పెరిగి వైరాగ్యం వస్తుంది. ఇది కామన్వెల్తు క్రీడల పుణ్యం అంటాను.

ఇన్ని ఛానళ్ళు ఇన్ని రాళ్ళు వేస్తున్నా కల్మాడీగారూ, భానోత్ గారూ, షీలా దీక్షిత్ గారూ – ఏవో కుంటి సాకులు చెప్పి తలలు దించుకోవడం బొత్తిగా 'అనుభవం ' లేమిగా నాకు తోస్తుంది. వీళ్ళందరూ మన పొరుగు దేశంలో పాకిస్తాన్ క్రికెట్ నాయకుల్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను. పాకిస్థాన్ ఆటగాళ్ళ అవినీతిని కళ్ళముందు చూపించి, బంతిని కొరికి, గిల్లి, కరిచి, నాకి, నేలన వేసి తొక్కిన దృశ్యాల్ని బ్రిటిష్ పేపర్లు చూపించినా పాకిస్తాన్ క్రికెట్ నాయకులు ఏమైనా తొణికారా? పైగా ఇంగ్లండు వారే అవినీతికి దిగారని బుకాయించారు. పైదేశాలు పాకిస్తాన్ కి రుజువులు చూపిస్తాయి. పాకిస్థాన్ నాయకులు మనకి తమ మొహాలనే చూపించి బుకాయిస్తారు. ఇది అంతర్జాతీయంగా చెల్లుబాటవుతున్న రాజకీయ సౌకర్యం! మన కామన్వెల్తు నాయకుల్ని గ్రహించమని మనవి.

నా ఉద్దేశంలో సురేశ్ కల్మాడీగారు – ఇజాజ్ భట్ గారి మార్గంలో ప్రయాణించి – నెహ్రూ క్రీడల విలేజ్లో మంచాలెక్కిన కుక్కలు హిజ్బుల్ ముజాహుద్దిన్ కుట్రగానూ, బాత్ రూముల్లో కిళ్ళీ ఉమ్ములూ, దుమ్ములూ పోసేవారంతా తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ల నుంచి వచ్చిన ఇండియన్ ముజాహుద్దిన్ కుట్రగానూ ప్రకటించాలంటాను. ఇక రుజువులంటారా? మన మమతా బెనర్జీ గారినడగండి. చావులూ, శవాలూ మన కళ్ళముందు కనిపిస్తున్నా తన శత్రువులు తన మీద పన్నిన కుట్రగా కళ్ళురిమి – కేంద్రంలో మంత్రి పదవి కొనసాగిస్తున్న ఆవిడ అడుగుజాడల్ని నడవాలి. పైగా కుక్కలు, ఉమ్ములు వేసేవారూ నోరెత్తరు. అదో సౌకర్యం. అలాగే వంతెనలు కూలడం, సీలింగు పెంకులు రాలడం చిన్న చిన్న పొరపాట్లని షీలా దీక్షిత్ గారూ, జైపాల్ రెడ్డిగారూ తలలు దించుకున్నారు. ఇదంతా కాంగ్రెసు పట్ల ఎల్.కె అద్వానీ ప్రభృతుల, ప్రతిపక్షాల కుట్రగా ఎందుకు చెప్పడం లేదో నా కర్థం కాదు. తర్ఫీదు కావాలంటారా? మన మయావతిగారిని అడగండి. ఆవిడకి నచ్చనివన్నీ ప్రతిపక్షాల కుట్రగా ఎలా బుకాయించాలో ఆవిడకి వెన్నతో పెట్టిన విద్య.




కాగా, మరికొంత కొత్త విజ్ఞానం ఈ క్రీడల వల్ల మనకి లభిస్తోంది. జరుగుతున్న అవకతవకల దృష్ట్యా గూర్న్సీస్, జెర్సీ వంటి దేశాలు ఈ క్రీడల్లో పాల్గొనడం లేదని చెపుతున్నారు. అసలు ప్రపంచంలో ఇలాంటి దేశాలు ఉన్నాయన్న విషయం మనకి ఈ క్రీడల వల్ల తెలుస్తోంది. పైగా ఎక్కువ దేశాల క్రీడా కారులు రావడం మానేస్తే, తక్కువ దేశాల్లో నాసిరకం ఆటగాళ్ళ మధ్య భారతదేశం విజయపతాకం ఎగురవేసే అవకాశం ఎక్కువగా ఉంది. మనకి బోలెడు బంగారు పతకాలు దక్కుతాయి.'బాచా బూచుల లోపల బాచన్నే పెద్ద బూచి' అన్నాడు ఓ చాటు పద్యకవి.

మరో విషయం – అందరూ గమనిస్తున్నారో లేదో! ఈ క్రీడల ప్రాంభ గీతాన్ని ఇప్పటికే రెండుసార్లు మార్చారు మన పద్మశ్రీ ఏ.ఆర్.రెహమాన్ గారు. అందులో నాకో రహస్యం అర్ధమౌతోంది. రోజు రోజుకీ ముదిరే ఈ అవినీతి, అక్రమాల దృష్ట్యా – రేపు కొత్త విషయాల్ని, కొత్తగా పాటలో చెప్పవలసి వస్తే ఆయన అందుకు సిద్ధమౌతున్నారని నా ఊహ. ఇప్పుడు కల్మాడీ గారిని పక్కన కూర్చోపెట్టారు. రేపు రెహ్మాన్ గారు పాటకి పల్లవిని మార్చవచ్చు. శ్రీ శ్రీ గారి ధోరణిలో –

పోనీ – పోనీ – పోతే పోనీ–

పతుల్, సుతుల్, మతుల్

పోతే పోనీ – అన్నట్టుగా

'కూలనీ – కూలనీ –

వంతెనల్ కూలనీ, సీనియర్లు మాననీ

కల్మాడీని పిలవండి కలిసి పోరాడడానికి –'

లాంటి పాట క్రీడల హృదయ స్పందిగా ఆయన తయారు చేయవచ్చు.

బాబూ, ఈ దేశానికి పట్టిన చీడ – రెండు రకాలు. మనం మన దేశ గౌరవాన్ని, పొరుగు దేశాల ముందు మనల్ని చూసి మనం గర్వపడడం మరిచిపోయాం. భయంకరమైన అవినీతిలో కూరుకుపోయి రెండు గొప్ప లక్షణాల్ని 'గయ'లో వదిలిపెట్టేశాం – సిగ్గు, లజ్జ. ఇలాంటి స్థాయిలో బయటికొచ్చిన ఇంత విస్తృతమైన అవినీతికి మరొక దేశంలో ఒకరిద్దరయినా ఆత్మహత్యలు చేసుకునేవారు. మన దేశంలో బయట పెట్టినవాడి గొంతు కోయడం రివాజు. ఎన్ని పేర్లయినా ఇందుకు సాక్ష్యంగా దొరుకుతాయి.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఒక చిన్న దేశం – మొన్నటికి మొన్న – సియోల్ లో ఒలింపిక్స్ ని ప్రపంచం కళ్ళు మిరిమిట్లు గొలిపేలాగ జరిపించి చూపింది. 2014 లో గ్లాస్గో లో జరగాల్సిన క్రీడలకి ఇప్పటికే స్టేడియంలు సిద్ధంగా ఉన్నాయట. 2003 లో ప్రారంభం కావలసిన ఈ ఏర్పాట్లు క్రీడలకి 24 గంటల ముందుగా కుక్కల పాలు ఎందుకయాయో, 17 వేల కోట్ల లో ఎవరెవరు ఎంతెంత తిన్నారో మనకి అర్థం కాదు.

భారత దేశం రాబోయే కాలంలో ఆధ్యాత్మిక సంపదకీ, యోగవైభవానికీ బోరవిరుచుకున్నట్టుగా, ఈ ఏడు సంవత్సరాల అవినీతి భాగోతాన్ని సిపాయిల తిరుగుబాటు, ఉప్పు సత్యాగ్రహం స్థాయిలో చారిత్రక సంఘటనగా గుర్తుంచుకోవలసిన నీచమయిన పతనం. వ్యక్తి శీలం, వ్యవస్థ శీలం ఉమ్మడిగా మంటగలిసిన భయంకరమైన క్షణం. ఈ అవినీతి ఈ దేశంలో 'ఎమర్జెన్సీ ' అంత ఘోరమైనది.

నాకు ఇంకా ఒక విషయం అర్థం కాలేదు. నిన్న కాక మొన్న మన్మోహన్ సింగ్ గారు హఠాత్తుగా కళ్ళు తెరిచ్చి (ఏడేళ్ళ తర్వాత!) నోరు చేసుకున్నంత మా త్రాన క్రీడల పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని – ఇన్ని రోజులూ కల్మాడీ మీద కత్తులు దూసిన టైంస్ ఛానల్ కితాబులిచ్చింది! కల్మాడీ గారు గద్దె దిగినందుకు చంకలు గుద్దుకోవడానికి ఇది సూచనా, లేక ఏడేళ్ళలో జరగని మార్పులు 24 గంటల్లో జరుగుతాయని ఇంతలోనే ప్లేటు పిరాయించిన ఈ ఛానల్ నిజాయితీ కల్మాడీ స్థాయిలోనే విడ్డూరంగా, హాస్యాస్పదంగా, అవకాశవాదంలాగా ఉంది. స్వల్పకాల లక్ష్యాలతో 'నిజాయితీ ' పేరిట టీవీ కార్యక్రమల్ని అమ్ముకునే వ్యాపారంలో ఇది మరో పార్శ్వంగా నాకు కనిపిస్తుంది.

ఏతావాతా, పాకిస్థాన్ 'జిహాదీ' సైన్యాలు దేవుడిని మెప్పించి వర్షాలు కురిపించి ఈ క్రీడల్ని సర్వనాశన చేయకపోతే, భగవంతుడు మేలు చేస్తే – క్రీడలు విజయవంతంగా ముగిస్తే – రేపు కాంగ్రెసు ప్రభుత్వం సురేశ్ కల్మాడీకి 'పద్మవిభూషణ్' బిరుదుతో సత్కారం చేసినా మనం ఆశ్చర్యపడక్కరలేదూ. All's well that ends well అన్నది ఇంగ్లీషు సామెత.

(సెప్టెంబర్ *27,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Oct 4, 2010) Samasyaki Sashtipurti సమస్యకి షష్టిపూర్తి

చిన్నప్పుడు – క్లాసులోఇద్దరు కుర్రాళ్ళం దెబ్బలాడుకునేవాళ్ళం. దెబ్బలాటకు మా కారణాలు మాకుండేవి. మేం ఆశించే న్యాయమూ మా మనస్సులో ఉండేది. ఈలోగా మేష్టారు వచ్చేవారు. దెబ్బలాటకి కారణం అడిగేవారు. అంతా విని ఇద్దరికీ మొట్టికాయ వేసి – ఇలా చేయండనేవారు. అంతే. చచ్చినట్టు అలాగే చేసేవాళ్ళం. ఇక తగాదాలేదు. దానికి అప్పీలు లేదు. కారణం – మా మేష్టారుదే అంతిమ తీర్పు. ఎందుకంటే ఆయన మేష్టారు కనుక. మొట్టికాయ చక్కని ప్రతిఫలం.

అవకాశం ఉన్నప్పుడు – సామరస్యంగా సమస్యని పరిష్కరించుకోవడం – సంస్కారానికి సంబంధించిన విషయం. ఇచ్చిపుచ్చుకోవడంలో హెచ్చుతగ్గుల్ని సవరించుకోవడం ఔదార్యానికీ, విచక్షణకీ సంబంధించిన విషయం. మేం తేల్చుకోం, మీరేం చెప్పినా శిరసావహిస్తామనడం – మేష్టారి మొట్టికాయకి సిద్ధపడడం. తిరుగులేని, ఎదిరించలేని, ఎదురు చెప్పలేని అధికారానికి లొంగడానికి 'సంస్కారం ' ప్రమేయం లేదు. పోలీసువాడి లాఠీకి తలవొంచిన నేరస్థుడికి 'గెలుపు' ప్రసక్తిలేదు. అలాంటిది నిన్నటి అలహాబాదు తీర్పు.

ఇందులో రెండు గొప్పతనాలున్నాయి.'తీర్పు' ఏదయినా శిరసావహిస్తామని అన్ని మతాలవారూ అంగీకరించారు. సామరస్యంగా పరిష్కరించుకుంటారా అంటే అన్ని మతాలవారూ వ్యతిరేకించారు. అందరూ తీర్పే కావాలని ఏకగ్రీవంగా అంగీకరించారు. తీరా తీర్పు వచ్చాక – మేష్టారి మొట్టికాయలాగ – అందరూ తలోవైపుకి చూస్తూ – తలతడువుకున్నారు. అవకాశం ఉంది కనుక సుప్రీం కోర్టుకి వెళతామన్నారు. దీనికి 'పెద్ద' మనస్సు అక్కర లేదు.

ఒవైసీగారు 60 సంవత్సరాల వివాదాన్ని చక్కని మాటల్లో వివరించారు. 'మా హక్కు కోసం మేం పోరాడుతాం. రేపు సుప్రీం కోర్టు ఆ స్థలమంతా రామ జన్మభూమికి ఇచ్చేయమంటే ఇచ్చేస్తాం' అన్నారు. అంటే – దె బ్బలాటని మేం ఆపం. మరో మేష్టారి మొట్టికాయకి మేం సిద్ధం – అని దాని తాత్పర్యం.

"మీరు ఎవరితో పోరాటం చేస్తున్నారు? తీరా చేసి సాధించేదేమిటి?" అని జావేద్ అఖ్తర్ అనే మితవాది ప్రశ్నించారు. దానికి సజావయిన సమాధానం లేదు.

ఏతావాతా, నిన్నటి అలహాబాదు తీర్పువల్ల ఎవరూ పూర్తిగా తృప్తిచెందలేదు. ఎవరూ పూర్తిగా అసంతృప్తి వెందలేదు (ఒవైసీ లాంటివారు తప్ప). ఫలితం – దేశంలో ఎక్కడా అలజడులు జరగలేదు. దౌర్జన్యాలు జరగలేదు. హింస చెలరేగలేదు. దీనికి 'మానసిక పరిపక్వత' అని నేటి తరం రాజకీయ నాయకులు పేరు పెట్టారు కాని – 2.77 ఎకరాల్లో రాముడు ఉండాలా, అల్లా ఉండాలా అని కొట్టుకు చావడం కంటే ముఖ్యమైనవీ, అవసరమయినవీ, తేల్చుకోవలసినవీ వాళ్ళ వాళ్ళ జీవితాల్లో చాలా ఉన్నాయని ప్రజలు భావించడం. ఏమయినా అది మొదటి సత్ఫలితం.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

ఇలాంటి తీర్పు ఇచ్చే హక్కు ఈ న్యాయస్థానానికి లేదని కొందరు గొప్పన్యాయవేత్తలు జుత్తు పీక్కొన్నా – అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులు ముగ్గురూ – కేవలం చట్టాన్ని, 500 సంవత్సరాల చారిత్రక, భూగర్భ పరిశోధనలనీ, మీర్ బక్షీ చేసిన బాబ్రీ మసీదు నిర్మాణం, షియా ముస్లి నిర్మించిన మసీదుని సున్నీ వక్ఫ్ బోర్డ్ హక్కని వాదించడాన్ని – ఇలాంటి వన్నీ పరిగణలోకి తీసుకున్నా – వీటన్నిటినీ అధిగమించి, కేవలం చట్టాన్ని మాత్రమే కాక, 2010లో ఈనాటి సమాజ శ్రేయసునీ, అవసరమైన మత సామరస్యాన్నీ దృష్టిలో పెట్టుకుని సాహసోపేతమయిన, అతి వాస్తవికమయిన మార్గాంతరాన్ని సూచించారు.

ఈ పని చేసింది 'మేష్టారు' అయినా – ఆ పైన మరో పెద్ద మేష్టారు ఉన్నారు కనుక – ఈ తీర్పు విన్నాక – దేశంలో ఎందరో పెద్దలు, నాయకులు – సామరస్యంగా పరిష్కరించుకోడానికి ఇది చక్కని ప్రాతిపదిక అన్నా – అందరూ సుప్రీం కోర్టుకి ఎక్కడానికి సిద్ధపడుతున్నారు.

కాలం, జీవన విధానం – మారుతున్న తరాల దృక్పథంలో మార్పును తెచ్చాయి. ఈ తీర్పు అందరూ భయపడినట్టు ఆందోళనకి దారి తీయలేదు. కొందరు ఆనందించినా – మొట్టికాయకు సిద్ధపడిన కుర్రాళ్ళలాగ కొందరు, తేలుకుట్టిన దొంగల్లాగ కొందరు దిక్కులు చూస్తునారు.

రేపు 'పెద్ద మేష్టారు' ఇంతకంటే గొప్ప తీర్పు చెపుతాడని కాదు. రెండు కారణాలకి రెండు మతాలవారికీ ఆ తీర్పు తృప్తినిస్తుంది. 1. అంతకన్న మరో గత్యంతరం లేదు కనుక. 2. ఆ పైన మరే మాష్టారూ లేరు కనుక.

రాజకీయ నాయకులులకీ, మత ఛాందసులకి 'సామరస్యం' అన్నది బూతుమాట. కాని గుడులూ, మసీదులూ తమతమ విశ్వాసాలకి అద్దం పడుతున్నా – తమ మానాన తాము జీవనాన్ని గడుపుకునే సామాన్య ప్రజానీకానికి ఇది చద్దిమూట

(అక్టోబర్ 4, 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Oct 11, 2010) Fame కీర్తి

**ఒకావిడ జీవితకాలమంతా** మనస్సులోని ఆలోచనలను కాగితం మీద పెట్టేది. వాటిని పదిమందితో పంచుకోవాలనే ఆలోచనగానీ, ప్రచురించాలనే కోరికగానీ ఆమెకి కలగలేదు. కొంతకాలానికి కన్ను మూసింది. ఆమె చెల్లెలు తన అక్క వస్తువులను సవరిస్తూండగా ఈ కాగితాలు బయటపడ్డాయి. చదవగా – ఆమెకి బాగా రుచించాయి. వెంటనే పత్రికలకి పంపింది. కవితా ప్రపంచం హర్షించింది. అక్కున చేర్చుకుంది. అచిరకలంలో అమెరికా నెత్తిన పెట్టుకునే ప్రసిద్ధ రచయిత్రిగా పేరు పొదింది. ఆవిడ పేరు ఎమిలీ డెకెన్సన్.

ఎమిలీ 'కీర్తి ' ని గురించి అతి క్లుప్తమయిన వాక్యాలో అద్భుతంగా ఓ కవితని చెప్పింది. ఓ గొప్ప కవితకి అనువాదాన్ని అందకత్తె నీడని చూడడం లాగ అనిపిస్తుంది నాకు. అయినా తప్పదు. ఎమిలీ అన్నారు: కీర్తి ఒక తేనెటీగ. దానికి పాట ఉంది. కుట్టే కొండి ఉంది. ఆహా! ఎగిరిపోయే రెక్క ఉంది! అని.

కొందరికి కీర్తి వాళ్ళు పోయాక వస్తుంది. కొందరికి వాళ్ళు పోవడం వల్ల వస్తుంది. కొందరికి పోగొట్టడం వల్ల వస్తుంది. కొందరికి ఇలా పోగొట్టే మహానుభావుల భార్యలు కావడం వల్ల వస్తుంది.'కీర్తి' అంత దుర్మార్గమయిన పదార్థం మరొకటి లేదు. మొదటి రకం: ఎమిలీ డెకెన్సన్. రెండో రకం: జెస్సికా లాల్, ప్రియదర్శనీ మట్టూ, ప్రతిభా మూర్తి వగైరా. మూడో రకం: అజ్మల్ కసాబ్, మనూ శర్మ, సంతోష్ సింగ్ వగైరా. నాలుగో రకం: బీహార్లో 243 మంది ఉన్న శాసన సభలో 64 మంది మీద హత్యానేరాలు నమోదయి ఉన్నాయి. 2005 లో కేవలం 919 మంది నేరాలు చేసిన వారు మాత్రమే ఎన్నికలలో పోటీ చేశారు. ప్రస్తుతం ఈ మహానుభావుల భార్యహమ్మద్ షాబుద్దీన్ భార్యా హీనా, ఆనంద్ ఆనంద్ మోహన్ భార్య లవ్లీ, మున శుక్లా భార్య అనూ పోటీ చేస్తున్నారు.

నా చిన్నతనంలో ఎడ్డీ పోలో అనే మూకీ నటుడి గురించి మా నాన్నగారు చెపుతుండేవారు. కాస్త ఎదిగాక బాల గంధర్వ, స్థానం నర సింహా రావు గురించి మా అమ్మ మాట్లాడేది. కొంచెం టైమిస్తే – నా తరంలో ఎన్.టి.రామారావు, ఎస్.వి.రంగారావు అని చెప్పుకునే రోజులు వచ్చేస్తాయి. మారేకాలంతో పాటు కీర్తికి రెక్కలొస్తాయి.

వీరంతా వారి వారి జీవిత కాలాల్లో అసాధారణ ప్రజ్ఞావంతులు. అయితే మరో స్థాయిలో అలౌకికమైన ప్రతిభనీ, మానవాళిపై ప్రభావాన్నీ చూపినవారున్నారు. ఆది శంకరులు.ఎన్ని శతాబ్దాల ప్రభావం? ఎంత బలమైన ప్రభావం? త్యాగరాజు, ముత్తు స్వామి దీక్షితార్, శ్యా మ శాస్త్రి. ఎంత అపూర్వమైన ప్రభావం! అయితే ము త్తుస్వామి దీక్షితార్ అంటే ఎవరు? ఆయన ఏం చేసేవారు? అని అడిగే తరం ఇప్పటికే ఉంది.

గ్రాహం బెల్, థామస్ ఆల్వా ఎడిసన్. లూయీ పాశ్చర్ – వీళ్ళ పేర్లే ఎవరూ విని ఉండరు. అయితే ప్రతీక్షణం వీరు మానవాళి జీవనంలో తమ పాత్రని అజ్ఞాతంగా నిర్వహిస్తూనే ఉన్నారు. చేతుల్లో సెల్ ఫోన్లు పట్టుకున్నవాళ్ళు అది గ్రాహం బెల్ భిక్ష అనీ, స్విచ్ నొక్కి దీపాలు వెలిగించేవారు ఆ వెలుగుకీ ఎడిసన్ దోహదం ఉన్నదనీ పిచ్చికుక్క కాటునుంచి బతికి బట్ట కట్టినవాళ్ళు లూయీ పాశ్చర్ ప్రాణ భిక్ష పెట్టాడనీ ఎరగరు. కాని ప్రతిఫలాన్ని ఆశించకుండా ఇ లాంటి వైతాళికుల కృషి అజరామరంగా మానవాళిని రక్షిస్తూంటుంది. లోక కళ్యాణాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా మహానుభావులు చేసిన కృషి సాంద్రతని బట్టి కీర్తి వైశాల్యం పెరుగుతుంది.




ప్రకాశం జిల్లా పొట్టి శ్రీరాములు జిల్లా అయింది కనుక, చెన్నైలో మౌంట్ రోడ్డు అన్నాశాలై అయింది కనుక, కామన్వెల్తు క్రీడల మైదానం జవహర్లాల్ నెహ్రూ స్టేడియం అయింది కనుక, న్యూయార్కులో విమానాశ్రయం జాన్ ఎఫ్.కెనెడీ విమానాశ్రయం అయింది కనుక, ఇటలీలో విమానాశ్రయం గెలిలియో విమానాశ్రయం అన్నారు కనుక – ఈ పెద్దలందరూ 'కొన్నాళ్ళు ' మన మధ్య జీవిస్తారు. నాకనిపిస్తుంది – రాబోయే కాలంలో తమిళ పిత్తన్ అనే నాయకుడు తమిళనాడుని పాలిస్తే అన్నాశాలై తమిళ పిత్తన్ శాలై అయే అవకాశం ఉంది. ఇప్పుడు ఎమిలి డికన్సన్ కవిత మరొక్కసారి – కీర్తి జోకొట్టే పాట ఉంది. చటుక్కున కుట్టే కొండె ఉంది. గుప్పుమని ఎగిరిపోయే రెక్క ఉంది. అదీ దాని దుర్మార్గం.

నేను గాంధీ తరంలో పుట్టాను. మా నాన్నగారు గాంధీని చూశారు. గాంధీని ఆరాధించిన తరం ఇంకా అక్కడా అక్కడా బతికే ఉంది. 141 సంవత్సరాల తర్వాత గాంధీ వారసత్వాన్ని ఇప్పటికీ కాస్త బలహీనంగా జ్ఞాపకం చేసుకుంటున్నాం.

అయితే ఇప్పుడిప్పుడే గాంధీని గుర్తుంచుకోనక్కరలేదని భావించే తరం పుట్టుకొస్తోంది. ;గాంధీ అంటే ఎవరు? ' అని వెర్రి చూపు లు చూసే తరం అప్పుడే పుట్టేసింది. గాంధీ వి గ్రహాన్ని దక్షిణాఫ్రికాలో రైల్లోంచి బయటికి తోసేసిన స్టేషన్ – పీటర్ మారిట్స్ బర్గ్ – ప్రాంగణంలో ఆ మధ్యనే నిలిపారు. ఇంగ్లండులో ఆయన విగ్రహం ఉంది. హ్యూస్టన్ లో పార్కులో గాంధీ విగ్రహం ముందు కూర్చుని నేనూ, మిత్రులు మల్లాది వెంకట కృష్ణమూర్తి గారూ ఫోటోలు తీయించుకున్నాం. శా న్ ఫ్రాన్సిస్కోలోనూ గాంధీ విగ్రహం ఉంది. అయితే ఆ విగ్రహాన్ని అక్కడి నుంచి తీసేయాలని – అమెరికా వారు కాదు – భారత దేశానికి సంబంధించిన మైనారిటీ వర్గాల సంస్థ కోరుతోంది. ఎందుకని? ఆయన జాతి వివక్షని రెచ్చగొట్టాడని. ఆయన హిందువులకి అన్యాయం చేశాడని 1948 లో ఒక హిందువు కోపం తెచ్చుకుని ఆయన్ని చంపాడు. ఆ హిందువు పేరు నాధూరాం గాడ్సే.

ఆ విగ్ర హం స్థానంలో ఎవరిది ఉంచాలి? మార్టిన్ లూథర్ కింగ్ నో, అంబేద్కర్నో ఉంచాలి.. నా చిన్నతనంలో ఆ ఇద్దరి పేర్లూ వినలేదు. అది నా 'చిన్న'తనమేమో.

మౌంట్ రోడ్ అ న్నాశాలై కావడానికి 40 ఏళ్ళు పట్టింది. జాన్ కెనెడీ విమానాశ్ర యం పేరుగా మారడానికి 50 ఏళ్ళు సరిపోయాయి. మహాత్ముడి కీర్తి కాలదోషం పట్టడానికి 141 సంవత్సరాలు పట్టింది.

**కీర్తికి గుప్పుమని ఎగిరిపోయే రెక్కలున్నాయి.**

(అక్టోబర్ *11,* 2010)




# (Oct 18, 2010) Book Of Love ప్రేమపుస్తకం

నా జీవితంలో రెండే రెండు సార్లు పరిశోధనాత్మకమైన నవల రాయాలని తహ తహలాడాను. రెండూ రెండు విచిత్రమైన, అనూహ్యమైన సందర్భాలు. రాజీవ్ గాంధీ హత్యలో పాత్రను పోషించిన ఓ నర్స్ కూతురు నళిని గురించి – ఆమె పుట్టుక, పెరిగిన వాతావరణం, ఓ భయంకరమైన మారణ హోమంలో భాగం కావడానికి ఏయే పరిస్థితులు దోహదమయాయో – తీరా అరెస్టు అయాక మురుగన్ ను పెళ్ళిచేసుకుని, అతనితో సెక్స్ లో పాలుపంచుకుని బిడ్డని కనడం – ఇవన్నీ మనస్తత్వ శాస్త్రానికి, విచిత్రమైన కోణాలను ఆవిష్కరించే కథనం. రెండవది –

నిన్నకాక మొన్న – చిలీలో కోపియాపో అనే చోట శాన్ ఓసే రాగి గనుల్లో ఇరుక్కుపోయిన 33 మంది గని కార్మికులను 70 రోజుల తర్వాత బయటికి తీసుకు వచ్చిన అద్భుతమైన సంఘటన. ఈ 33 మంది ఎవరు? ఏ పరిస్థితుల్లో ఇరుక్కున్నారు? చీకటిలో బతుకుతామా లేదా అనే ఆలోచనతో – ప్రపంచంలో ఏనాడూ జరగని రక్షణ చర్య జరుగుతుందని ఊహించలేని ఈ కార్మికుల మొదటి ఆలోచనలేమిటి? ఆలోచించిన కొద్దీ ఆసక్తి, విచికిత్సా పెరిగే కథ. (ప్రముఖ రచయిత జీన్ పాల్ సార్త్రే ఇలాంటి విషయం మీద 'మెన్ విదవుట్ షాడోస్ ' అనే నాటకం రాశారు) సరైన ఆర్ధిక సహాయం లభిస్తే, ఏప్రచురణ సంస్థో, వ్యవస్థో పూనుకుంటే – కనీసం ఓ రెండు నెలలు చిలీలో ఉండి ఈ అద్భుతానికి సంబంధించిన వివరాలన్నీ సేకరించి – మానవ జీవన శక్తికి గొప్ప నివాళిగా నిలిచే ఈ కథని రాయాలని నా ఆశ.

మానవ జీవితంలో బ్రతుకు మీద ఆశ అతి ప్రాధమికం. చావంటే భయం అతి సాధారణం. ఈ రెంటినీ 33 మంది 70 రోజుల పాటు భూమికి 2042 అడుగుల కింద చుట్టూ విరిగిపడిన గని రాళ్ళ మధ్య ఎలా తట్టుకుని జీవించారు? ఇది మానవుని ధృఢ సంకల్పానికి, స్థైర్యానికీ నిదర్శనం.

అంతర్జాతీయ స్థాయిలో జరగాల్సిన కామన్వెల్తు క్రీడల్లో – 17 వేల కోట్ల నిధులలో కోట్లకి కోట్లు ఫలహారం చేసిన ఘనుల కథలు ఇటీవలే మనం విన్నాం. కాని 33 మందిని రక్షించడానికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ దగ్గర్నుంచి, చిలీలో ఇన్సూరెన్స్ సంస్థల వరకూ ఎంతమంది ఏకమయి అనూహ్యమైన కృషి చేశారో తలుచుకుంటేనే ఒళ్ళు పులకరిస్తుంది.గని కూలాక కార్మికులు బతికే అవకాశం లేదనుకున్నారంతా. బతకరని పెదవి విరిచారు. ఒకవేళ రక్షించాలన్నా ప్రపంచంలో ఏనాడూ జరగని, ఊహించలేని ప్రయత్నమిది. అంత చిన్న దేశం జరపగలదా? వనరులకి 'చిన్నతనం' ఉంది కాని మనస్సుకి లేదు. మానవాళి సామూహిక చైతన్యానికి 'చిన్నతనం' లేదు. ఆశ వదులుకోలేదు. ఓ చిన్న రంధ్రం చేశారు. 17 రోజుల తర్వాత గనిలోంచి ఒక కార్మికుడు తన పెళ్ళానికి రాసిన ఒకే వాక్యం ప్రేమ లేఖ, తాము బతికున్నామన్న సందేశం అందింది. అంతే. దేశమంతా – కాదు – ప్రపంచమంతా ఏకమయింది. 15 వారాల పాటు భూమిలోకి మనిషిని బయటికి తీసుకురాగల 28 అంగుళాల పరిధి ఉన్న గొట్టాన్ని తయారు చేశారు. ఇది బయట జరిగే ప్రయత్నం.

లోపల ఏం జరుగుతోంది? 'ఏది ఏమయినా నిరాశకి తావు ఇవ్వరాదని, చావుకి తలవొంచరాద'ని కార్మికులంతా ప్రతిజ్ఞ చేసుకున్నారు. చావు ఒడిలో ఉన్నవారికి ఎంత ధైర్యం? ఎంత చిత్తశుద్ధి? అలా 17 రోజులు బతికారు. తరువాత బయట ప్రపంచంతో సంబంధం మాట. మానవుడి జీవనశక్తికి ఇది చక్కని ఉదాహరణ.




ఈ 33 మందికీ మొదటి ఊతం – బయట యావత్ ప్రపంచం ఏకమయి తమని రక్షించే ప్రయత్నం చేస్తోందన్న ఆలోచన. తమ వారు – కుటుంబీకులు, దేశీయులు – కాదు – మానవాళి అంతా ఎదురు చూస్తోందన్న నమ్మకం చిలీలో రాజకీయ నాయకులంతా ఏకమయిపోయారు. ప్రజలంతా ఒక్కటయారు. అది మొదటి ప్రభావం. వారితో సంబంధం ఏర్పడగానే – మొదట బ్యాటరీ దీపాలు పంపారు. ఆక్సిజన్ వాయువుని పంపారు.గ్లూకోజ్ పంపారు. వీరిలో కొందరికి రక్తపు పోటు ఉంది. కొందరికి చక్కెర వ్యాధి ఉంది. కొందరికి పంటి వ్యాధులున్నాయి. ఒకరికి ఊపిరి తిత్తుల సమస్య ఉంది. అందరికీ మందులు పంపారు. బట్టలు పంపారు. వారి ఆరోగ్య స్థితిని కనుక్కోడానికి రక్తపు శాంపిల్స్, మూత్రం శాంపిల్స్ గనిలోంచి తెప్పించి పరీక్షలు చేశారు. అవసరమయిన చికిత్స అందింది. గనిలో తేమకి, 90 డిగ్రీల ఫారన్ హీట్ వేడికి వచ్చే రకరకాల చర్మవ్యాధులను తట్టుకోడానికి మందులూ, లేపనాలు పంపారు. కుటుంబాలనుంచి ఉత్తరాలు వచ్చాయి. ఆహారం, పానీయాలు సరేసరి. వాళ్ళ పరిస్థితులను చిత్రించడానికి, వ్యక్తీకరించడానికి రకరకాల తర్ఫీదుల వివరాలు అందాయి. ఊసుపోవడానికి సినిమా వీడియోలు, బంతాట వీడియోలు వెళ్ళాయి. ఈ 70 రోజుల్లో శరీరానికి అలసట లేక పెరిగితే? 28 అంగుళాల గొట్టంలో దూరలేకపోతే? శరీరం పెరగకుండా మందులు, సూచనలు, జాగ్రత్తలు అందాయి.

ఈ చీకటి గుయ్యారంలోనే ఒక కార్మికుడు రోజూ ఆరు మైళ్ళు పరుగులు తీశాడు. ఒక మనస్తత్వ నిపుణుడు ఇలాంటి సమయంలో ముసురుకునే నిర్వీర్యం, నిస్పృహ, నిర్వేదం కృంగదీయకుండా 'ఏంటీ డిప్రెసెంట్' మందుల్ని పంపి, బయటనుంచే సలహాలతో చికిత్స చేశాడు. కొందరికి కావలసిన సిగరెట్లు, నికొటిన్ పాకెట్లు వెళ్ళాయి. వారి అవసరాలు కనిపెట్టి తీర్చడానికి 24 గంటలూ పనిచేసే ఒక కేంద్రాన్ని ఏర్పరిచారు. అమెరికాలో ఓక్లే అనే ఓ నల్ల కళ్ళద్దాల కంపెనీ – 200 డాలర్లు ఖరీదు చేసే 35 జతల కళ్ళద్దాలను ఈ కార్మికులకు విరాళంగా ఇచ్చింది – కళ్ళను కాపాడుకోడానికి. ఇందువల్ల ఆ కంపెనీకి జరిగిన మేలు ఏమిటి? ప్రపంచమంతా విస్తుపోయి, ఆతృతగా కొన్ని వేల గంటలు చూసిన ఈ వార్తా ప్రసారాలలో 70 రోజుల పాటు ప్రచారం ఆ కంపెనీకి జరిగింది. వారు పూనుకుని ఈ ప్రచారాన్ని జరపాలంటే 41 మిలియన్ల డాలర్లు ఖర్చు అయేదట! మరి ఈ రక్షణ కృషికి అయిన ఖర్చు? 20 మిలియన్ల డాలర్లు.

ఊహించలేని పరిస్థితులలో చావు ఒడిలో బతికి బట్టకట్టిన వ్యక్తులు ఒక పక్క, వాళ్ళని రక్షించడానికి ప్రపంచమంతా ఏకీకృతమయిన అపూర్వమయిన కృషి ఒక పక్క – ఇది గొప్ప అనుసంధానం. నిన్నటికి 33 మంది ప్రాణాలతో బయటపడ్డారు. మానవ ప్రయత్నానికి ఇంతకన్నా గొప్ప నివాళి ఉండదు.ఒకరినొకరు నరుక్కునే దయనీయమయిన నేపధ్యంలో ఇంత గొప్ప సహజీవనం మానవ హృదయంలోని అపురూపమైన 'మమతానురాగాల' కు గొప్ప ప్రతీక. దీనిని గ్రంధస్థం చేయగలిగితే ముందు తరాల వారు పదే పదే మననం చేసుకోడానికి ఇంతకంటే గొప్ప పుస్తకమూ ఉండదు.

(అక్టోబర్ *18*, 2010)








# (Oct 25, 2010) Pativratala Desam పతివ్రతల దేశం

'మాంగల్యానికి మరోముడి' సినీమాకి దర్శకుడు కె.విశ్వనాథ్. నేను రాసిన చిత్రం అది. అందులో నాకిష్టమైన పాత్ర ఒకటి ఉంది. ఆ పాత్రని గిరిజ చేసింది. నాలుగయిదు వాటాలున్న లోగిలి అది. అల్లు రామలింగయ్య, మిగతా ఎందరో అద్దెలకుంటున్నారు. ఒక ఇంట్లో భార్యా భర్తలున్నారు. భార్య సావిత్రి. మహా పతివ్రత. ఆమె భర్తని సినీమాలో ఎప్పుడూ చూపలేదు. ఒక గొంతు మాత్రం వినిపిస్తూ ఉంటుంది. – 'సావిత్రీ!' అని గర్జిస్తూ. ఆ గొంతు విశ్వనాథ్ ది. ఈమె కంగారు పడుతూ 'వస్తున్నానండీ..' అంటూ పరిగెత్తుతుంది.

సీనుల్లో మధ్య మధ్య ఉన్నట్టుండి వస్తుంది – "బాబాయి గారూ! మా ఆయన మళ్ళీ కొట్టారు "అంటూ. అల్లు అంటాడు.."నువ్వు సీత , సావిత్రి వంటి మహా పతివ్రతవి కనుక అలాంటి భర్తతో వేగుతున్నావమ్మా" అని. అంతే! తళ తళా మెరిసే అరచేతి సైజు మంగళసూత్రాలను కళ్ళకు అద్దుకుంటూ తృప్తిగా లోపలికి వెళ్ళిపోతుంది. ఆమె పేరు సావిత్రి. మధ్య మధ్యలో మళ్ళీ వస్తూంటుంది. "ఏమండీ..మా ఆయన కొట్టారు.."అంటూ. మిగతా వాళ్ళకి రొటీనయిపోయింది. "అనెయ్యవయ్యా – ఓ పనైపోతుంది.." అంటూ.. "నువ్వు సీతా సావిత్రి వంటి.." అంతే..ఆవిడ నిష్క్రమిస్తుంది.

ఈ పతివ్రతకి భర్త పెట్టే హింసకంటే సమాజం ఇచ్చే ఊరడింపు, కితాబు పెద్ద మార్ఫియాలాగ పనిచేస్తుంది. ఇందులో ఒక కరుకు నిజం ఉంది. తరతరాలుగా సంప్రదాయంలో మునిగి, తేలి, ఊరి , నానిన విలువలను ప్రశ్నించాలని, ప్రశ్నించవచ్చని, ప్రశ్నించే అవసరం ఉందని ఆలోచనలోకైనా తెచ్చుకోని వ్యక్తులెందరో ఉన్నారు. ఎన్నో సమాజాలున్నాయి. ఎన్నో దేశాలున్నాయి. ఎన్నో మతాలున్నాయి.

బురఖాని నిషేధించాలని కొన్ని దశాబ్దాలుగా యూరోపు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కాని ఆయా సమాజాలలో ఆటుపోటులొస్తున్నాయి. ఎట్టికేలకు బెల్జియం బహిష్కరించింది. ఫ్రాన్స్ బహిష్కరించనుంది. "ప్రపంచం అభ్యుదయ పథంలో ప్రయాణం చేస్తుండగా మహిళని బురఖా వెనుక మ్రగ్గమనడం పరమ ఛాందసం " అన్నారు ఫ్రెంచి అధ్యక్షుడు శార్కోజీ. కాని ఆ దేశంలోనూ పతివ్రతలున్నారు. ఒక మహిళ బురఖాలోంచే సమాధానం చెప్పింది. "ఇది మా మతం. మా సంప్రదాయం..మా హక్కు. మేం అలా బానిసల్లాగ భావించడం లేదు. మా మతం కట్టుబాట్లను గౌరవించి బతుకుతున్నందుకు గర్వపడుతున్నాం. " అని.

అయ్యా కొన్ని దేశాల్లో కొన్ని సౌకర్యాలున్నాయి. సౌదీలో మందుకొట్టే ఆస్కారం లేదు. యూరోపు దేశాల్లో మీ ఇష్టం. ఆరబ్ దేశాల్లో ఎంతమంది భార్యలనయినా పెళ్ళీ చేసుకోవచ్చు. మన దేశంలో బహుభార్యాత్వం నేరం. వద్దనుకుంటే 'తలాఖ్' అని మూడు సార్లు చెప్పి ఆ భార్యల్ని వదిలించుకోవచ్చు. మన దేశంలో విడాకుల జిడ్డు సంవత్సరాలు వదలదు. ఫ్రాన్స్ కి వెళ్ళావా..మంచి షాంపేన్ రుచి చూడవచ్చు. పనామాలో మంచి చుట్టలు కాల్చుకోవచ్చు.

మొన్న మొన్ననే అబూదాభీ లో యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ సుప్రీం కోర్ట్ – పతివ్రతలకు కొన్ని సౌకర్యాలు కల్పించింది. భర్తల్నీ, పిల్లల్నీ చావగొట్టి బొత్తిగా జాగర్తలు తీసుకోకుండా ముఖాలమీదా, చేతులమీదా తట్లు తేలేట్లు కొడుతున్నారని సుప్రీం కోర్టు బాధపడింది. ముఖ్యంగా పెళ్ళాల్ని కొట్టే



భర్తలకు కొన్ని వెసులుబాట్లు కల్పించింది. "బాబూ! మీరు మీ పెళ్ళాల్ని, పిల్లల్ని చావగొట్టుకోండి. అది మీ ఇష్టం, మీ హక్కు..మీ పెళ్ళాలు పతివ్రతలని మాకు తెలుసు. కాని వొంటి మీద ఏ మచ్చలూ కన్పించకూడదు. గీతలు పడకూడదు.." అని సెలవిచ్చింది.

ఏతా వాతా పోలీసోడి దెబ్బల్లాగ ఉండాలని కోర్టు ఉద్దేశం. నొప్పి పుట్టాలి..కాని దెబ్బ కన్పించకూడదు. కొట్టాలి..కాని రుజువులు మిగలకూడదు. నా ఉద్దేశం ఎమిరేట్స్ భర్తలు కొన్నాళ్ళు ఆంధ్రా పోలీసుల దగ్గర రిఫ్రెష్ కోర్స్ తీసుకోవాలని. "ఇస్లాం చట్టం క్రమశిక్షణ కోసం పెళ్ళాన్ని కొట్టడానికి అంగీకరిస్తుంది. అయితే ఈ హక్కుకి కొన్ని నిభంధనలున్నాయి" అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఫలా అల్ హజేదీ తీర్పునిచ్చారు. "అలాగే మీ పిల్లల్ని మీరు కొట్టుకోండి. కాని 23 యేళ్ళు దాటిన ఆడపిల్లల్ని కొట్టకూడదని షారియా చట్టం చెబుతోంది" అన్నారు. మరి పెళ్ళయ్యాక? వయస్సుతో నిమిత్తం లేకుండా అప్పుడు భర్త క్రమశిక్షణ కోసం భార్యని కొట్టుకోవచ్చు. అది వేరే విషయం. అయితే చర్మం మీదా , వొంటి మీదా వాతలూ, గీతలూ ఉండరాదు. భర్త కొడుతున్నప్పుడు సుప్రీం కోర్టు ఆదేశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి దెబ్బనీ ఆచితూచి కొట్టవలెను. మచ్చలు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకొనవలెను.

ఈ మధ్య ఒకాయన పెళ్ళాన్ని కింది పెదవిమీదా, పంటి మీదా దెబ్బలు కనిపించేట్టు బాధ్యతా రహితంగా చావబాదాడు. అలాగే కూతుర్ని కుడి చేతిమీదా, కుడి మోకాలి మీదా దెబ్బలు కనిపించేట్టు కొట్టాడు ఇలాంటి పని చేస్తే – బొత్తిగా అరాచకం ప్రబలిన మన దేశంలో అతన్ని అరెస్టు చేస్తారు. ఛానెళ్ళ వాళ్ళు అతన్ని నెత్తిని వేసుకుని ఊరేగుతారు. మహిళా స్వేఛ్ఛని ఘోషించే సంఘాలు గొంతులు చించుకుంటాయి. కాని ఎమిరేట్స్ సుప్రీం కోర్టు కేవలం అయిదువందలు దిర్హాన్లు జరిమానా వేసి " నీ పెళ్ళాన్ని, పిల్లనీ కొట్టుకునే హక్కు నీకుంది బాబూ..కానీ ముందు జాగ్రత్తలు తీసుకుని కొట్టుకో" అని బుద్ధి చెప్పింది. ఈ ఒక్క కారణానికే నాకు ఎమిరేట్స్ మీద మక్కువ పెరుగుతోంది.

అయ్యా ఈ దేశాల్లో పతివ్రతలదే ప్రధమ స్థానం. ఇక్కడ మేధా పాట్కర్ లూ, అరుంధతీ రాయ్ లూ, ఉమెన్స్ లిబ్బులూ దొబ్బవు.

(అక్టోబర్ *25,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Nov 1, 2010) Telugodu తెలుగోడు

నా ఆరోగ్యానికి ముఖ్య రహస్యమొకటుంది. నేనేనాడూ తెలుగు ఛానళ్ళు చూడను. ఈ మధ్య కొన్నాళ్ళుగా విశాఖపట్నంలో ఉండడం జరిగింది. వద్దనుకున్నా – ఈ ఛానళ్ళు కళ్ళల్లో పడుతున్నాయి. అప్పుడప్పుడు – అక్కడక్కడా ఆగినప్పుడు బోధపడిన (కాదు – బోధపడని) విషయాలు కొన్ని ఉన్నాయి.

– వేంకటేశ్వర సుప్రభాతంలో 'బూతు ' ఉన్నదని ఒక సాహితీ వేత్త బల్లగుద్దుతున్నాడు.

– వాల్మీకి బూతులు రాశాడని ఒకరు పేపర్లో గొంతు చించుకుంటున్నారు.

– శ్రీ శ్రీ అస్పృస్యత గురించి రాయలేదు కనుక ఆయన విగ్రహం టాంక్ బండ్ మీద ఉండనక్కరలేదని ఒకాయన అంటున్నారు.

దీనికోసం ఒక చర్చ. అయిదారుమంది గొంతులు చించుకుంటున్నారు.తన విగ్రహం పెట్టమని శ్రీ శ్రీ ఏనాడూ ఏడవలేదు. ఆయన్ని గౌరవించిన తరం పెట్టింది. అక్కరలేదనుకున్న తరం తీసేస్తుంది. దశాబ్దాల తర్వాత ఆయన దేశంలోనే లెనిన్ విగ్రహాలూ, ఆయన తరంలోనే సద్దాం హుస్సేన్ విగ్రహాలూ కూలాయి. ఏతా వాతా శ్రీ శ్రీ స్థానాన్ని నిర్ణయించేది విగ్రహాలు కాదు, టీవీ ఛానలు, ఈ పెద్దమనుషులూ కాదు – కాలం. ఆసక్తి ఉన్నవారు చదువుకుంటారు. లేకపోతే మానేస్తారు.

– ఒక ఛానల్ అసలు రాముడనేవాడున్నాడా? 'రామాయణం ' రచనేనా? వంటి ప్రశ్నల్ని టీవీ ఫ్రేమంతా కనిపించేలాగ ప్రకటించింది.

– ఒకాయన లలితకళా తోరణానికి పదికోట్లు ఇచ్చాడు. రాజీవ్ గాంధీ పేరుని కలిపారు. బి.ఎన్.రెడ్డిదో మరేదో రెడ్డి పేర్లు పెట్టొచ్చు కదా అని ఒకాయన అంటున్నారు. ఆ మరేదో పేరు రాజీవ్ గాంధీది ఎందుకు కాకూడదు?

– సూటూ బూటూ వేసుకుని బిబిసీ లోనో, సి.ఎన్.ఎన్ లోనో అనౌన్సర్ని తలపించే ఓ ఏంకర్ 'తెలుగు ఆత్మ గౌరవం' గురించి ఊదరగొట్టేస్తున్నాడు.

– ఈ మధ్యనే మా ప్రొఫెసర్ గారిని తలుచుకుని పూర్వ విద్యార్థులు ఆయనకి నివాళులర్పించారు. అదే ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఒక ప్రొఫెసర్ గారు నిన్న తప్పతాగి యూనివర్సిటీకి వచ్చారట.



– మరో వార్తలు చదివే అమ్మాయి – నిస్సందేహంగా తెలుగు రాని అమ్మాయి – క్రికెట్ గురించి మాట్లాడుతూ – చుక్కలు చూపించాడు, దుమ్ములేపాడు, వీరబాదాడు – అంటోంది. క్రికెట్ వైభవాన్ని చెప్పడానికి ఇవి తెలుగు జాతీయాలు కాబోలు.

– టైముని అమ్ముకోడానికి 'వ్యభిచారం ' స్థాయిలో అడ్డమయిన విషయాల మీదా చర్చలు జరిపే – బొత్తిగా సంస్కృతి, సంప్రదాయం, విలువల గురించి అవగాహన లేని ఛానళ్ళ యావ స్థాళీపులాక న్యాయంగా అర్థమవుతోంది.

– ఇక శవాలు, కళేబరాలు, తలలు తెగిన మొండాలు, గోనె సంచుల్లో చుట్టిన పసిపిల్లలు, ముక్కుల్లో గుడ్డలు పెట్టిన మహిళల పీనుగులూ – ఏ హత్యకూ, జుగుప్సకూ, వెగటుతనానికీ 'సెన్సేషనలిజం' కూ బొత్తిగా తేడా తెలీని దృశ్యాలు పుంఖాను పుంఖాలు.

– తెలుగు ఛానళ్ళలో మొదటి పతనం – తెలుగుకి 'అధికార భాష'గానో మరేదో స్థాయిలోనో పెద్ద పీట వేయించాలనే తాపత్రయం పడే నేపధ్యంలో – తెలుగు భాష దయనీయ స్థితి.

– గ్రామాల నుంచి ఒక పాత్రికేయుడు మాట్లాడుతున్నాడు: 'ఇక్కడ గుడిలో పూజలు జరుగుతున్నాయి. 'అదేవిధంగా ' ఇంకా జరుగుతాయి. ఇక శివుడు 'గురించి చెప్పాలంటే ' – బాగా జరుగుతాయి. ఇక అమ్మవారి 'విషయానికొస్తే ' – 'అదే విధంగా' – 'అలాగే' పక్కనున్న మరో గుడి – 'అదే విధంగా ' –

– ఇక చర్చలు. 'ఫలానా ఆయన అలా అన్నారు. మీరిలా అంటారా? మీరిలా అనవచ్చుకదా? ' అంటూ యాంకరే రెచ్చగొట్టడం. చర్చలో ముగ్గులోకి లాగే తెలివయిన ప్రశ్నలు వేయడం రివాజు. కాని చర్చే అవసరం లేని ఓ పిచ్చి సమస్యని ఎత్తుకుని – ముగ్గురిని పోగుచెయ్యడం. ఓ టీవీ ఛానల్లో ఇద్దరు నాయకులు కెమెరాల ముందే చొక్కాలు చింపుకుని కొట్టుకున్నారు. 'లంజకొడకా ' అనే పరిమళ భరితమైన తిట్టు 28 సెకెన్ల క్లిప్పింగ్ లో 'టైంసు నౌ ' ప్రసారంలో – దేశమంతా గుబాళించింది. (చూడాలనుకున్నవారు దేసి షాక్ వీడియోస్ కి వెళితే ఇప్పుడు ఈ ముచ్చటని చూడవచ్చు)

– మరొక విచిత్రమైన ప్రేక్షకుల మద్దతు. 'రామాయణం దరిద్రమైన రచనా కాదా?' అన్న విషయం మీద చర్చ జరుగుతుందనుకోండి. యాంకర్ ప్రేక్షకులకి ఒక నంబరు ఇస్తాడు. అవునంటే ఫలానా పద్దతి, కాదంటే ఫలానా పద్దతి. ఎవరు చెప్పేది? రోడ్డు మీద టీవీ చూస్తున్న, చేతిలో సెల్ ఫోన్ ఉన్న వ్యక్తి. అతని కేమిటి అర్హత? సెల్ ఫోన్ ఉండడమే. అతనికీ రామాయణానికీ ఎటువంటి సంబంధమూ లేదు. చివరలో యాంకర్ ప్రకటిస్తాడు. రామాయణం దరిద్రంగా ఉన్నదని 85 శాతం అంటున్నారు. 15 శాతం పరవాలేదంటున్నారు.

మాధ్యమం ప్రజల మనోభావాలను తీర్చిదిద్దే స్థాయి పోయింది. వారి అభిప్రాయాలకు అద్దం పట్టే డెమోక్రసీ వచ్చేసింది. ఇంతమంది తమ టీవీ చూస్తున్నారని పేరు టీవీకి. రామాయణం గొడవ ఎవరికీ అక్కరలేదు. సెల్ ఫోన్ లో నెంబరు నొక్కినవాడికి అసలక్కర్లేదు.




మరొక గొప్ప ఉదాహరణ. రోశయ్యగారు మంత్రి వర్గ విస్తరణ చేస్తారా? చెయ్యాలా? అన్న ప్రశ్న మీద ప్రజాభిప్రాయం. ఈ ప్రశ్నలకి సమాధానం రోశయ్య గారికే తెలీదు. అధిష్టానం నిర్ణయించాలి. ఇక రోడ్డు మీద టీవీ చూసేవాడు చెప్పడం అసందర్భం, అనాలోచితం.

– మిడి మిడి జ్నానంతోఉన్న మేధావులు – స్పృశించనక్కరలేని చాలా విషయాలను నెత్తికెత్తుకోవడం, ఛానళ్ళు వాటిని అమ్ముకోవడం అతి నీచమయిన స్థితి. ఎవరి ప్రజ్నని వారు చూపడానికి ఈ సమాజంలో కావలసినంత 'చోటు ' ఉంది. వాటి స్తానాన్ని నిర్ణయించడానికి కాలం ఉంది. పక్కవాడి మొహానికి మసి పూయడం తమ గొప్పతనం ఏనాటికీ కాదు. అయితే – తామర తుంపరగా పెరుగుతున్న ఇన్ని ఛానళ్ళకు – పురాణాలు చదివేవారు కావాలి. పాటలు పాడేవారు కావాలి. స్థోత్రాలు కావాలి. వార్తలు కావాలి. దిక్కుమాలిన చర్చలు కావాలి. అర్థం పర్థం లేని వాదాలు కావాలి. అన్నిటికీ మించి అడ్డమయిన దానికీ 'తెలుగు వైభవం, తెలుగు ఆత్మగౌరవం' కావాలి.

వెనకటికి చెలం గారు పక్క థియేటర్లో ఎవరో హీరోయిన్ అరుస్తూ పరిగెడుతున్న ఆక్రోశం విన్నారట – 'తీసెయ్యకురోయ్ ' అంటూ. ఏమిటా తీసెయ్యకూడనిది అని జాగ్రత్తగా విన్నారట. తీరా 'శీల 'మని తేలిందట. ఈ ఆత్మ గౌరవం ' ఏ ఛానల్ కయినా చేతికి దొరికితే ఎత్తుకు పారిపోయి, పేటెంట్ చేసి, చావగొట్టి చెవులు మూసేవారని నాకనిపిస్తుంది.

ఇక్కడ వ్రాత పూర్వకంగా ప్రకటిస్తున్నాను. నేను ఏ ఛానల్ నీ పూర్తిగా చూడలేదు. కారణం చూడలేకపోవడమే. తప్పునాదికాదు. రాజకీయ, సాంఘిక, ఆధ్యాత్మిక, సాహిత్య, ప్రసార, ప్రచార, వ్యక్తిగతమైన నీతి, వ్యవస్థాగతమయిన కమిట్ మెంట్ – సంబంధించిన అన్ని రంగాలలోనూ సమగ్రమయిన అవ్యవస్థనీ, అధోగతినీ సాధించిన ఈ నేపధ్యం నాలో ఓ తృప్తినీ, ఉత్సాహాన్నీ మిగిల్చింది. నేను తెలుగు దేశంలో లేనందుకు, తెలుగు ఛానళ్ళ బారిన పడనందుకు.

*(నవంబర్ 1,* 2010)









# (Nov 8, 2010) O Cheema Katha ఓ చీమ కథ

ఈ దేశంలో ఎన్ని అనర్థాలు జరుగుతున్నా రెండు వ్యవస్థలు ఇంకా నిజాయితీగా, చిత్తశుద్ధితో పనిచేస్తున్నందుకు ఇంతకాలం తృప్తిగానూ, ధైర్యంగానూ ఉండేది. –న్యాయవ్యవస్థ, సైనిక వ్యవస్థ. అయితే క్రమంగా ఆ తృప్తీ, ధైర్యం కూడా సన్నగిల్లిపోయే రోజులు వచ్చేశాయి. మొన్న శాంతిభూషణ్ వంటి సుప్రీం కోర్టు న్యాయవాది – చాలమంది సుప్రీం కోర్టు న్యాయమూర్తులే అవినీతికి తాకట్టు పడ్డారని, అందుకు తన దగ్గర రుజువులున్నాయని కోర్టు ధిక్కార చట్టానికి వెరవకుండా కుండ బద్దలు కొట్టినప్పుడు దేశం నివ్వెరపోయింది. ఆయన కొడుకు ప్రశాంత్ భూషణ్ కోర్టుల్లో అవినీతిని దూరం చెయ్యడానికి ఉద్యమాన్ని నడుపుతున్నారు.

ఈ మధ్య ఒక కోర్టు తీర్పు ముప్పై ఒక్క సంవత్సరాల తర్వాత వెలువడిందని చదివాం. న్యాయపరిరక్షణలో ఇది కూడా భయంకరమైన అవినీతే. పదమూడేళ్ళ రుచికని మానభంగం చేసి ఆమె చావుకి కారణమైన నీచుడు, దౌర్భాగ్యుడైన పోలీస్ అధికారి రాథోడ్ పంతొమ్మిది సంవత్సరాలలో పోలీసు శాఖ అధిపతి ఐ రిటైరయ్యాడు. కేవలం ఆ కుటుంబం ఆర్తి కారణంగా , ప్రసార మాధ్యమాల జోక్యమ్ కారణంగా కోర్టుకి వచ్చాడు. న్యాయస్థానం అతను నేరస్థుడని జైలుకి పంపించింది. ఒక అవినీతి పరుడిని పంతొమ్మిది సంవత్సరాలు – ఈ సమాజం చట్టాన్ని రక్షించే అధికారిగా భరించింది. ఇది భయంకరమైన అవినీతి. న్యాయస్థానం చేతకాని తనాన్ని ఇంకా ఇంకా ఇలాంటి నీచులు వాడుకుంటున్నారు. ఒక పసిబిడ్డ చావుకి కారణమైన పోలీసాధికారి ఆదర్శప్రాయం కావల్సిన అత్యున్నత స్థానంలో రాష్ట్రానికి ముఖ్యధికారిగా ఉండడం – నేటి పార్లమెంటులో హంతకులు ఉన్నంత భయంకరం. మరో గుండెలు తీసిన అలుసుకి రెండు ఉదాహరణలు. రాథోడ్ గారు దీపావళి జరుపుకోడానికి జైలునుంచి తాత్కాలికంగా విడుదలని కోరారు. తమలాగే దీపావళిని జరుపుకునే అవకాశం తమ కారణంగా నష్టపోయిన మరో కుటుంబాన్ని గుర్తుచేసింది న్యాయస్థానం. అలాగే కుటుంబంలో ఎవరూ లేరు కనుక పొలానికి నీళ్ళు పెట్టటానికి జైలునుంచి విడుదలని కోరారు ఈ పెద్దమనిషి. అప్పుడెప్పుడో ఓ తెలుగు సినిమా "ఖైదీ కన్నయ్య" వచ్చింది. ఆ సినిమాలో నేరస్థుడిని జైలులో ఉంచకుండా అతని కారణంగా చితికిపోయిన కుటుంబానికి సేవచేసే పనికి నియోగిస్తుంది న్యాయస్థానం. అలా రాథోడ్ గారిని రుచిక కుటుంబం దీపావళిని జరుపుకోడానికి చాకిరీ చెయ్యమని నియోగించాలనేది నా ఉద్దేశం.

మన కళ్ళముందే వందలమంది మారణ హోమంలో పాలుపంచుకున్న అజ్మల్ కసాబ్ సాహెబ్ గారు నిమ్మకు నీరెత్తినట్టు జైల్లో ఉన్నారు. రాజీవ్ గాంధీని చంపి ఉరిశిక్షపడిన నేరస్థులంతా జైల్లో సుఖంగా ఉన్నారు. కేవలం నేరం స్థాయి , ప్రపంచం షాక్ కారణంగా అలనాడు నాథూరాం గోడ్సేని బియంత్ సింగ్ ని ఉరితీశారు. మరి పొరుగు దేశంలో జులికరాలీ భుట్టోగారిని, ఇరాక్ స్దాం హుస్సేన్ గారినీ ఉరితీయడానికి ఎక్కువకాలం పట్టలేదు. ఇది భయంకరమైన అవినీతి.



ఇలా చెబుతూ పోతే పేజీలు చాలవు. ఇక సైనిక వ్యవస్థ. దేశం కోసం ప్రాణాలర్పించే, రాజకీయ వ్యవస్థ ఎంత దయనీయంగా కుళ్ళు చూపినా పల్లెత్తుమాట అనని అద్భుతమైన , కమిటెడ్ వ్యవస్థ. మనదేశంలో ఐ.క్యు ఖాన్ లు లేనందుకు, దేశాన్ని తాకట్టుపెట్టే వాళ్ళని వెనకేసుకొచ్చే ముషారఫ్ లు లేనందుకు మనం గర్వపడాలి.

అయితే ఈ మధ్య ముంబైలో ఆదర్శ్యహౌసింగ్ సొసైటీ ఆ గర్వాన్ని అణగదొక్కింది. ఇందులో చాలామంది సైనికాధికారులు 'తిలాపాపం తలా పిడికెడు ' పంచుకున్నారు. కౌల్ అనే సైనికాధికారిని ముంబైలోనే ఉంచి, ఆ సొసైటీ వ్యవహారాలు చూడడానికి అవకాశాన్ని కల్పించారు. కౌల్ గారు అందరికీ పంపకాలు చేశారు. ఇందులో ప్రస్థుత సైన్యాధిపతి దీపక్ కపూర్ కూడా ఉన్నారు. అసలు ఈ సొసైటీ ముఖ్యోద్దేశం కార్గిల్ లో ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు గృహవసతి కల్పించడం. కాని మహారాష్ట్ర నాయకులంతా ఈ ఫ్లాట్లను పంచుకున్నారు. విలాస్ రావ్ దేశ్ ముఖ్, షిండే, అశోక్ చవాన్, ఆర్.ఆర్.పాటిల్..మీ ఇష్టం , అందరూ ఈ పాపాన్ని పంచుకున్నారు. నిప్పుంటేకాని పొగరాదన్నారు. చవాన్ గారు పొగరాగానే రాజీనామా చేశారు. నిప్పు కోసం ఇక మనం వెదకనక్కరలేదని తాత్పర్యం. చాలామంది సైన్యాధికారులు సొసైటీలో తమ సభ్యత్వాన్ని వదులుకున్నారు. చావుని ఎదిరించి నిలబడే వీరులు – నిజంగా అవినీతి లేకపోతే అభియోగాన్ని ఎదిరించి ఎందుకు నిలబడడం లేదు? అయ్యా, ఈ అవినీతిలో నిప్పు ఎన్ని కుంపట్ల పుణ్యమో! ఇది దేశానికి భయంకరమైన దుస్థితి. సైనిక, న్యాయ వ్యవస్థల నైతిక పతనం – మనల్ని లోతు తెలియని అగాధం లోకి తోసేయడం. ఒక చిన్న 'చీమ' కథ గుర్తుకొస్తోంది..

శ్రీరాముడు చీమమీద కాలు వేశాడట. చీమ నిస్సహాయంగా , నిశ్శబ్దంగా బాధపడింది. గ్రహించిన శ్రీరాముడు చీమని అడిగాడట స్పందించలేదేమని. చీమ చెప్పిందట " స్వామీ ఈ లోకంలో ఎవరికి బాధ కలిగినా నిన్ను తలుచుకుంటూ 'రామా..రామా.' అంటాం. కాని రాముడే నన్ను బాధిస్తే ఎవరితో చెప్పుకోను.." అని.

మన కి ప్రస్థుతం ఈ చీమ గతే పట్టింది..!

*(నవంబర్ 8,* 2010)

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

# (Nov 15,2010) Chinna Chepa చిన్నచేప

ఓ సాయంకాలం నా కారు టోల్ గేటు దగ్గర ఆగింది. అక్కడ టోల్ ఆరు రూపాయలు. నా డ్రైవరుకి పదిరూపాయల నోటిచ్చాను. టోల్ కిటికీ దగ్గర , బయట ఒకాయన నిలబడి ఉన్నాడు. అయిదు రూపాయల నాణెం డ్రైవరుకి అందిస్తూ చిరునవ్వు నవ్వాడు. టిక్కెట్టు తీసుకోమన్నాను. రూపాయి చిల్లరలేదన్నాడు టోల్ మనషి. ఈ టిక్కెట్టుకీ రూపాయకీ ముడి ఉంది. రూపాయి ఇస్తే అధికారంగా టిక్కెట్టు వస్తుంది. డబ్బు గవర్నమెంటుకి చేరుతుంది. చిరునవ్వుని అర్థం చేసుకుని రూపాయితో సరిపెట్టుకుని (నీకు టోల్ అయిదు రూపాయిలకే కిట్టుబాటయింది కదా!) అవినీతిని పంచుకుంటావా? అయిదు రూపాయలు అతని జేబులోకి వెళుతుంది. దూరంగా ఒకరిద్దరు కూర్చుని ఉన్నారు. బహుశా అందరికీ వాటా ఉండవచ్చు. తిలా పాపం తలాపిడికెడు. ఎంత మంది రూపాయి వాటాకి కక్కుర్తి పడితే – అన్ని అయిదేసి రూపాయలు ఎవరు తింటే మనకేం, మనకో రూపాయి కిట్టిందికదా? ఈ దేశాన్ని ఎంతమంది కొల్లగొట్టుకు తినడం లేదు అన్న నైరాశ్యం దాదాపు అందరికీ వస్తుంది. ఆ నిర్వీర్యమే టోల్ అవినీతికి పెట్టుబడి.

టిక్కెట్టు పుచ్చుకు తీరాల్సిందే – అన్నాను.

"రూపాయి చిల్లర లేదు" అని డ్రైవర్ తో రెట్టించాడు టోల్ గుమస్తా విసుగ్గా – ఈ మాత్రం అవినీతిని అర్థం చేసుకోలేని మూర్ఖుడివా అన్నట్టు చూస్తూ.

నేను ఇటు తలుపు తీసుకు దిగాను ఆవేశంగా. "కారు అక్కడ వదిలేసి దిగు మదీనా. చిల్లర రూపాయి వాళ్ళ చేతికి వచ్చేదాకా కారు అక్కడే ఉండనీ. ఇక్కడ వెయిట్ చేద్దాం" అన్నాను.

టోల్ దగ్గర కూర్చున్నవారు విధిగా చిల్లర ఉంచుకోవాలి. లేకపోతే వరసగా వచ్చే కార్ల వెనక మరో ఇరవై కార్లు నిలిచిపోతాయి – రూపాయి కారణంగా. ఇది సినిమా హాలుకి వెళ్ళే బేరం కాదు. రోడ్డు మధ్య టోల్. పైగా టిక్కెటు చాలా అవసరం. "రానూ పోనూ" చెల్లించేవారికి అకౌంటుల్లోకి వెళ్ళాల్సిన ఖర్చు. వ్యాపారస్తులకి ఆదాయపు పన్నువారు అంగీకరించే వినిమయం. నా మొహం చూడగానే గుమస్తా ముఖం వెలిగింది. దూరంగా కూర్చున్న ఇద్దరూ లేచి వచ్చారు. అందరి ముఖాలూ వికసించాయి. టోల్ గుమాస్తా ముఖం చాటంత చేసుకుని డ్రైవరు దగ్గర అయిదు రూపాయల నాణెం తీసుకుని పదిరూపాయల నోటు తిరిగి ఇచ్చేశాడు – 'వెళ్ళిరండి సార్' అంటూ.

అంటే – నేను ఫలానా నటుడిని కావడం వల్ల నాకు టోల్ లేదు. ఇప్పటికీ టిక్కెట్టు లేదు. అంటే నేనిప్పుడు వారి అవినీతిలో పూర్తి వాటాదారుడిని – టోల్ ఇవ్వలేదు కనుక.

అలరించే సీరియల్స్
ఆకట్టుకునే కథలు
ప్రతినెలా ప్రత్యేక కథనాలు
పాఠకులూ పాల్గొనే ఫీచర్స్
శ్రీ కౌముది
వినూత్నమైన సినీ విశేషాలు
కడుపుబ్బ నవ్వించే హాస్య వల్లరులు..
ప్రతి పేజీలో కొత్తదనం..
ప్రతి సంచికా ఒక ప్రత్యేకం ..!!

'డబ్బు తీసుకుని టిక్కెట్టు ఇవ్వండి. రూపాయి చిల్లర వచ్చేదాకా..' మాట పూర్తికాకుండానే నాలుగు రూపాయలు డ్రైవరు చేతికిచ్చాడు. టిక్కెట్టు అందింది. మా మిత్రుడు ఓ తాసిల్దారు (ఎం.ఆర్.ఓ) ఉన్నాడు. ఆయన తన కంటే పెద్ద ఆఫీసర్లు వచ్చినప్పుడు మర్యాద చేస్తాడు. లోకల్ ఎస్సై గారికి పేరుడు నెయ్యి, అరకు నుంచి పుట్ట తేనె పంపుతాడు. అతనికి డబ్బు ఎలా వస్తుంది? సమాధానికి వెదుక్కోనక్కరలేదు. ఆయన స్థాయిలో కొన్ని 'టోల్'లు ఉన్నాయి.


ఈ దేశంలో ఓ రాష్ట్రం ముఖ్యమంత్రిగారి అనధికారపు అల్లుడు – ఎ.రాజా –

దేశం సొమ్మును లక్షల కోట్లు స్వాహా చేసే నిర్వాకం చేశాడు. అందులో వాటా నిస్సందేహంగా అనధికారపు మామగారికె, పార్టీకి కిందటి ఎన్నికల్లో దాఖలు పరిచే ఉంటాడు. మరొక ప్రబుద్ధ నాయకుడు సురేష్ కల్మాడీ కామన్వెల్త్ క్రీడల్లో వేల కోట్ల కుంభకోణంలో దేశం డబ్బు కొల్లగొట్టి క్రీడల వసతుల్ని కుక్కలకీ, బురదకీ వదిలిపెట్టాడు.. సౌమిత్రా సేన్ అనే న్యాయమూర్తి లక్షల సొమ్ముని మింగి భారతదేశ చరిత్రలో బోనులో నిలబడిన మొదటి న్యాయమూర్తిగా ఘనత కెక్కాడు. మరొక వ్యాపారవేత్త కేవలం 7 వేల కోట్లు మింగి హరాయించుకోవడం ఎలాగో తెలీక వీధిన పడి ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. సైన్యాధికారుల దగ్గర్నుంచి,ముఖ్యమంత్రుల బావమరుదుల దాకా ముంబై ఆదర్శ సొసైటీ ఆస్తుల్ని స్మశానంలో శవాన్ని పీక్కుతిన్నట్టు అందరూ పంచుకున్నారు. ఇవన్నీ పెద్ద చేపలు. వీళ్ళనుంచి స్ఫూర్తినీ – ఆయా దశలలో వీళ్ల అవినీతికి కొమ్ముకాయడానికి – తప్పని సరిగానో, అలవాటుగానో, అవసరం తోనో విచ్చలవిడితనానికో తలవొంచిన ఆఖరినమూనా – టోల్ గేట్ దగ్గరి చిన్నచేప.

నేను శంబల్పూరు వెళ్ళినప్పుడు – మా సామాన్లు మోస్తున్న కూలీ గ్యాస్ స్టౌని కింద పడేశాడు. మా పిల్లలు (పదేళ్ళవాళ్ళు) ఘొల్లుమన్నారు. నేనూ కోపం తెచ్చుకున్నాను. ఆ రైల్వే కూలీ చేతులు జోడించి 'మేరా పీట్ పర్ మారో సాహెబ్, మగర్ పేట్ పర్ నహీ ' అన్నాడు. తెలుగులో – 'నా వీపు మీద కొట్టండి సార్. నా కడుపు మీద కొట్టకండ' అని. ఆ మాట నేనెన్నటికీ మరిచిపోను. ఈ చేపల మహా సముద్రంలో – ఏ చేపని చూసి ఏ చేపని పట్టాలో – ఎక్కడ కొడితే టోల్ గేటు దగ్గర నిజాయితీ నిలుస్తుందో ఆలోచించిన కొద్దీ అవ్యవస్థ మనస్సులో నిలుస్తుంది. ఒక చిన్న విషయం. అమెరికాలో అవినీతి ఉంది దేశాల్ని నాశనం చేసే పొగరుబోతు అహంకారం స్థాయిలో ఉంది. కాని టోల్ గేటుల్ని సొమ్ము చేసుకునే కక్కుర్తి అవినీతి లేదు. ఎందుకని?

మన దేశంలో ప్రతీ చేపా తనకంటే చిన్న చేపని ఫలహారం చేస్తూంటుంది. అక్కడ తిమింగలాలే పెద్ద చేపల్ని తింటాయి. మిగతా చేపలు నాచునీ, పాచినీ తిని బతుకుతాయి.

*(నవంబర్ 15,* 2010)

# (Nov 22, 2010) Jateeya Avineethi జాతీయ అవినీతి

అనగనగా ఒక గోపి. ఒక జర్నలిస్టుగా ఉద్యోగం కోసం ఢిల్లీలో 'పయినీర్ ' పత్రిక ఆఫీసుకి వచ్చాడు. ఢిల్లీలో ఏనాడూ పనిచేసినవాడు కాదు కనుక, ఎడిటర్ చందన్ మిత్రా కాస్త సందేహించాడు. అయినా అడిగిన జీతం బొత్తిగా నేలబారు జీతం కనుక – మునిగిపోయిందేంఉందిలే అనుకుని మూడు నెలలు టెంపరరీ నౌఖరీ ఇచ్చాడు. ఢిల్లీ ఆనుపానులూ, పోకడలూ, గుట్టులూ తెలియని జర్నలిస్టు అక్కడ సాధించగలిగేదేముంటుంది. గోపీ ఏమీ సాధించలేదు. మూడు నెలలూ గడిచిపోయాయి.

గోపీ ఆసక్తి, ఏదో చెయ్యాలన్న తపన, శ్రద్ధ ఎడిటర్ గారిని ఆకర్షించాయి. కాగా, ఢిల్లీ లెక్కల్లో అతనికిచ్చే జీతం బొత్తిగా హాస్యాస్పదం. మూడు నెలల తరువాత ఉద్యోగం ఖాయం చేశారు. కాని అదే జీతాన్ని కొనసాగించారు. అతనికి టెలికాం వ్యవహారాల మీద, వామపక్ష పార్టీల మీదా ఆసక్తి ఉన్నట్టు ఎడిటర్ గారి చెవులదాకా వెళ్ళింది. అయితే ఆసక్తి వేరు. ఏదో సాధించడం వేరు. కాని...కాని... 2008 లో భూమి బద్దలయింది.

ఉన్నట్టుండి స్వాన్, యూనీ టెక్ సంస్థలు భయంకరమైన ధరలతో షేర్లు అమ్మడం గోపీ దృష్టిలోకి వచ్చింది. 4500 కోట్లు, 6200 కోట్లు చేతులు మారుతున్నాయి. కొనడానికి ఇచ్చింది గడ్డిపరక. లాభం గూబలు పగిలే బంగారం. ఏమిటిది! అక్కడినుంచి గోపీ అన్వేషణ ప్రారంభమయింది. క్రమంగా మంత్రి ఏ.రాజాగారివీ, మంత్రాలయంలో రకరకాల ఆఫీసర్ల లీలలు వెలుగులోకి వచ్చాయి. వస్తున్న కొద్దీ భూమి బద్దలయే నిజాలు. కొత్త కథలకి కాళ్ళూ చేతులూ మొలిచాయి. ఈ దేశానికంతటికీ సాలీనా ఖర్చయ్యేంత సొమ్ము దేశం నష్టపోయింది. మంత్రిగారి జేబులోకి వెళ్ళాల్సిన రొక్కం బినామీ కంపెనీల పేరిట ఎలా, ఎక్కడికి అడ్రసులు మారిందో తెలిసి వచ్చింది. ఇందులో కార్పొరేట్ సంస్థలు డబ్బు చిమ్మారు. రాజకీయ నాయకులూ, వత్తాసుదారులూ గడ్డి కరిచారు.

ఎన్నో కొత్త కొత్త రియలెస్టేట్ బినామీ సంస్థల గోత్రాలు బయటపడ్డాయి. మంత్రిగారు ఖజానా ఎక్కడుందో తెలిసింది. 2008 డిసెంబరు 11 న బ్రహ్మ ముహూర్తం. రాజాగారి బినామీ కంపెనీ గ్రీన్ హౌస్ ప్రమోటర్స్ కథ అచ్చయింది పయొనీర్ లో. అంతే. మంత్రిగారి మీద పిడుగు పడింది. చాలామంది పునాదులు కదిలాయి. రాజాగారు గోపీని పిలిపించారు. "ఈ వివరాలు, నా వ్యక్తిగతమయిన ఆదాయాల కథ నీకెలా తెలిసింది" అని కదిలిపోతూ అడిగారు. గమనించాలి. నిజం కాదని అనలేదు. 'ఎలా తెలిసింది? ' అని వాక్రుచ్చారు. ఇక ముందు ఈ కథ రాయొద్దని వేడుకున్నారు. బతిమాలారు. మరొక పక్క కార్పొరేట్ సంస్థల పునాదులూ కదిలాయి. వాళ్ళూ గోపీ కాళ్ళు పట్టుకున్నారు. రాయొద్దని మొత్తుకున్నారు. గోపీ ఎన్నడూ కనీవినీ ఎరగనంత డబ్బిస్తామన్నారు.

అసలు కథ ఎడిటర్ దాకా వెళ్ళకుండా ప్రచురణ నిలిపేయమన్నారు. వాళ్ళని కలుస్తున్న విషయం ఎడిటర్ కి చెప్పే వచ్చానన్నాడు గోపీ. వాళ్ళ గగ్గోలు సంగతి చందన్ మిత్రాకి చెప్పాడు.




ఈసారి కొత్తరకం 'నాటకం ' ప్రారంభమయింది. గోపీని తమకు బాగా తెలుసని, అతన్ని కొనడం ఎలాగో తమకు అవగాహన ఉన్నదని మంత్రిగారిని నమ్మించి మధ్యవర్తులు కొందరు పుష్కలంగా డబ్బు చేసుకున్నారు. నీచు ఉన్న చోటే పురుగులు ఉంటాయి. జీవిస్తాయి. కాగా, పాపపు సొమ్ము పదిమందికి లాయకీ. కొందరు – మరీ కొమ్ములు తిరిగిన మధ్యవర్తులు రెండువేపులా పదును ఉన్న కత్తులు.. రాజాగారు రంకుని గోపీకి చెప్పి గోపీ కథనాన్ని రాజాగారికి 'దిమ్మ 'తిరిగేలాగ చేరవేసి ఎక్కువ సొమ్ముని సొంతం చేసుకున్నారు. కొందరు శత్రువర్గం నాయకులు 'కథ'ల్ని ప్రచురించమని గోపీని ఎగదోశారు. కొందరు ఆఫీసర్లు (లాభసాటి ఆఫీసర్లంటే కిట్టనివాళ్ళు, తమ జేబులు నిండలేదని క్రుంగిన వాళ్ళు), పోలీసు ఆఫీసర్లు గోపీకి కొమ్ము కాశారు. గోపీ లక్ష్యం పత్రికలో కథలే. కాని లక్షల కోట్లు చేతులు మారే ఈ మహా యజ్ఞంలో ఇన్ని తిమింగలాలు, రాబందులూ ఉండగా – జె.గోపాల కృష్ణన్ వెరసి గోపీ అనబడే ఈ 'చిన్న ' మేకుని ఏకులాగ ఎందుకు నేలమట్టం చేయలేదా అని. మూడు కోతులూ కథలాగ నిజం తెలిసినా, విన్నా చూసినా, చెప్పినా చంపడం – మన దేశంలో ఆనవాయితీ కదా? లోగడ సతీష్ శెట్టి, సత్యేంద్ర దూబే, రుద్రప్ప వంటి కథలు మనకు ఉన్నాయి కదా? బహుశా తమ గల్లా పెట్టెలను – కనీ వినీ ఎరగని సొమ్ముతోనే అద్దుకునే యావలో ఇలాంటి 'గడ్డిపోచ ' తలెత్తుతుందని ఎవరూ ఊహించి ఉండరు. రాజా వంటి అవినీతి పరులకీ, బీహారు, కర్ణాటక అవినీతి పరులకీ ఓ తేడా ఉంది. రాజా కేవలం సొమ్ము తింటాడు. మిగతా నాయకులు మనుషుల్ని తింటారు. ఈ యజ్ఞంలో సమిధ కానందుకు ఒక విధంగా గోపీ అదృష్టవంతుడు. కాని ఎవరికీ అర్థంకాని 'కొసమెరుపు ' ఈ కథలో ఉంది. మన్మోహన్ సింగు గారి వంటి మేధావి, సత్యసంధుడు, నిజాయితీ పరుడూ – కాళ్ళకింద భూమిని తొలిచేసే భూకంపం తన చుట్టూ ప్రబలుతూంటే – ఏమీ తెలియలేదా? తెలియకుండా తలపక్కకి తిప్పుకున్నారా? తెలిసినా ఏమీ చెయ్యలేనంత 'పెద్ద ' మనుషులకి ఇందులో వాటా ఉందా?

అవినీతి రెండు రకాలు. చేతులకి మట్టి అయేటట్టు చేసేది. చెవుల దాకా వచ్చి ఆగిపోయేది. భీష్ముడు సత్యసంధుడే. కాని కళ్ళముందు ఓ మహిళ వస్త్రాపహరణం జరుగుతూంటే ఏమీ చెయ్యని తాటస్థ్యం కారణంగా ఆ అవినీతిలో ఆయనకీ వాటా ఉంది. తెలిసినా కళ్ళుమూసుకోవడం – ప్రస్తుతానికి – మన్మోహన్ సింగ్ గారు – రెండో విడత ప్రధానిగా గద్దె ఎక్కిన తర్వాత నేర్చుకున్న సుకుమారమైన భీష్మ చర్యగా మనం సరిపెట్టుకోవచ్చును.

ఖాండవ దహనానికి ఒక్క నిప్పురవ్వే మూలం. రాజావారు సపరివారంగా 'తీహార్ ' చేరడానికి ఒక్క గోపీ చాలు. ముందుంది ముసళ్ళ పండగ.

*(నవంబర్ 22,* 2010)




# (Nov 29,2010) Sunnee Manuvulu సున్నీ మనువులు

మనుధర్మ శాస్త్రం మగాళ్ళ ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని మగాళ్ళకి లాభించే ' మగ ' శాస్త్రమని ఈ మధ్య ఎవరో మహిళా రచయిత్రి అనగా విన్నాను. నాకు ఈ విషయంలో ఏమీ సందేహం లేదు. ఆ మహిళతో నేను ఏకీభవిస్తూనే సిగ్గుపడుతున్నాను – ఇలా ఏకపక్షంగా చట్టాల్ని చేసినందుకు. ప్రస్తుతం మనువుగారు దర్శనమిస్తే "వెధవాయా! నీ శ్రేయస్సే దృష్టిలో పెట్టుకుని చేశాం. నోర్మూయ్" అంటాడేమో.

ఈ మధ్య ఇలాంటి మనువులు మరో మతంలోనూ ఉన్నారని తెలిసి నాకు ఆశ్చర్యమూ, కొండకచో ఆనందమూ కలిగింది. ఆనందం ఎందుకు? చెపుతాను. ఆనందం రెండు రకాలు. మనకి గోరు చుట్టు లేకపోతే ఆనందం. అది సబవే. కాని మనకొచ్చిన గోరు చుట్టు ప క్కవాడికీ వస్తే అదోరకమైన ఆనందం. వాడు నీకంటే ఎక్కువ సుఖపడడం లేదులే అన్నది ఓదార్పు. అందుకే ఇద్దరు మందు తాగేవాళ్ళూ, సిగరెట్లు కాల్చేవాళ్ళూ, జర్దాకిళ్ళీ నమిలేవాళ్ళూ త్వరగా అతుక్కుపోతారు – టంకం వేసినట్టు. ఒకరి యాతన మరొకరికి అర్ధమౌతుంది కనుక.

అసలు విషయానికి వస్తాను. దార్ – ఉల్ –ఉలూం (దేవ్ బంద్) ఇస్లాం బోధనా శాఖ – తమ ఫత్వా (ఆంక్షల) డిపార్టుమెంటు ద్వారా కొన్ని విలువైన, ఆసక్తికరమైన, మగవాళ్ళకి కలిసి వచ్చే వివరాలను తెలియజేసింది. ఇక్కడా కొందరు సున్నీ మనువులున్నారు. ఒక మగధీరుడు వీరిని అడిగాడు. "అయ్యా! నేను మా ఆవిడతో కోపంగా మూడుసార్లు సెల్ఫోన్ లో 'తలాక్ ' చెప్పాను. నాకొక్కసారీ వినిపించలేదని సాక్ష్యం చెప్పడానికి అటువేపూ ఆమె దగ్గర ఎవరూ లేరు. ఇప్పుడు చెప్పండి – నా పెళ్ళానికి నేను విడాకులు ఇచ్చినట్టా కాదా?" అని.

సున్నీ మనువులు ఏమీ సందేహించలేదు. కుండ బద్దలు కొట్టేశారు. ఏ కారణం చేతయినా నీ సెల్ ఫోన్ పనిచెయ్యకపోయినా, రిపేరుకి వచ్చినా – అటుపక్క వినే సెల్ ఫోన్లో వినిపించని లోపాలున్నా – వినాల్సిన ఆ ఇల్లాలి చెవికి లోపమున్నా – తలాక్ తలాకే. విడాకులు విడాకులే. మరి వినిపించని పెళ్ళానికి "మీ ఆయన తలాక్ అన్నాడమ్మా" అని ఎవరు చెపుతారు? అది ఆవిడ ఖర్మ. నువ్వు చెప్పావు. అది ముఖ్యం. ఆ తర్వాత సెల్ ఫోనుల ప్రమేయం లేదు. చెవి, కంటి, గొంతు నిపుణుడు సాక్ష్యం ఇచ్చినా చెల్లదు.నీ పెళ్ళాం పరాయి మనిషే. 'ఇద్దత్ ' గడువు మూడునెలలూ అయాక – ఆమెకిష్టమయిన మనిషిని పెళ్ళి చేసుకోవచ్చు.

ఇంకా ఒక అడుగు ముందుకు వేసి ఈ సున్ని బోర్డు తేల్చినదేమిటంటే – షారియా (ఇస్లాం) శాస్త్రం ప్రకారం – సరదాగా మొగుడు 'తలాక్ ' అని మూడుసార్లన్నా – పెళ్ళి పెటాకులయినట్టే.

పాపం. ఒక మొగుడుశ్రీ ఇంటర్నెట్ లో పెళ్ళాంతో చాట్ చేస్తూ సరదాకి – కేవలం సరదాకి 'తలాక్ ' అన్న మాటని మూడు సార్లు నొక్కాడట. "బాబూ, నాకు ఇస్లాం శాస్త్రం తెలియదు. విడాకుల చట్టాలు అసలు తెలియవు. నా పెళ్ళాంతో ఏదో నవ్వులాటకి అన్నాను. నేనూ మా ఆవిడా హాయిగా బతుకుతున్నాం. ఆవిడతోనే జీవితాంతం జీవించాలని నా కోరిక" అని మొరపెట్టుకున్నాడట.




దారుల్ – ఉల్ – ఉలూం సమాధానం చెప్పింది. "బాబూ! నవ్వుతూ అన్నా, ఉద్దేశించనకపోయినా తలాక్ తలాకే. తప్పేది లేదు. శాస్త్రం తెలియకపోవడం సాకు కారాదు"మన పెద్దలు చెపుతారు కదా? తెలియదని నిప్పు ముట్టుకుంటే కాలకుండా ఉంటుందా? పెళ్ళిచేసుకోవాలి. అతను విడాకులిచ్చాక – మళ్ళీ మూడు నెలలు ఇద్దత్ గడువు పూర్తయాక మొదటి భర్తని పెళ్ళి చేసుకోవచ్చు. కనుక – నీ విడాఖుల అజ్ఞానమూ, సెల్ ఫోన్ల రిపేర్లూ, ఇంటర్నెట్ లో సాంకేతిక లోపాలూ 'ధర్మ 'రక్షణకి అడ్డురావు. అది శాస్త్రం. 'మాయాబజార్ ' సినిమా చూసిన వారికి వంగర మాటలు గుర్తుండే ఉంటాయి. శాస్త్రం ఎప్పుడూ ఖరాఖండీగానూ, నిష్కర్షగానూ చెపుతుంది.

నాది ఒక్కటే భయం.మన దేశంలో సెల్ ఫోన్ కార్పొరేట్ల పోటీలు పెచ్చురేగిపోతున్నాయి. ఏ రాజా వంటి నీతిపరులయిన మంత్రులు మనల్ని పాలిస్తున్నారు. ఈ శాస్త్రాలను అడ్డం పెట్టుకుని – 'తలాక్ ' రికార్డ్ చేసే సౌక్ర్యం నారీమణులకు కల్పించవచ్చు. ఇందువల్ల విడాకుల పర్వాలు పెచ్చురేగిపోయే ప్రమాదం ఉంది. అయితే శాస్త్రకారులే దీనికి విరుగుడని ఆలోచిస్తారు. మనువుల శక్తి అలాంటిది. దీనికి 'విడాకులు ' అన్నవాడెవడో బొత్తిగా అమాయకుడై ఉండాలి. ఆకులూ, అలమలూ, తీగలూ, ఏకులూ అన్న పేర్లు ఈ వ్యవహారానికి పొసగదు. ఇక్కడ శషభిషలు పనికిరావు. నవ్వుతూ అన్నా మాడు పగులుతుంది. కావాలంటే మన మనువుని అడగండి. దేవ్ బండ్ దార్ – ఉల్ – ఉలాం ని అడగండి. ఒక్కసారి ఈ నవ్వులాటని పక్కన బెడితే – మారే ప్రపంచంలో వివాహ వ్యవస్థని కాపాడడానికే మతాలన్నీ తాపత్రయ పడ్డాయి. కలిసి ఉండడం సమాజ హితం. విడిపోవడం దురదృష్టకరం. దానిని వీలయినంత ఇరకాటంగా, ఇబ్బందికరంగా చేయడం వల్ల వ్యవస్థకి మేలు జరుగుతుందని భావించిన పెద్దలు చేసిన ఏర్పాటిఎది. భార్యతో వంద సంవత్సరాలు జీవించే ఏర్పాటుని నవ్వుల పాలు చేయకండి. తేలికగా మాటల్లోనూ, చాటుల్లోనూ దుర్వినియోగం చేయకండి – అని వారి సందేశం.

(నవంబర్ 29, 2010)









# (Dec 06, 2010) Ram Teri Ganga Mailee రామ్ తెరీ గంగా మైల

సుప్రీం కోర్టు న్యాయమూర్తులు మొన్న మన పాలక వ్యవస్థకి మంచి కితాబునిచ్చారు. గత ముప్పై సంవత్సరాలలో గంగానదిలో పేరుకున్న కాలుష్యం కన్న దరిద్రమయిన స్థాయిలో దేశంలో అవినీతి ఉన్నదని.

మనదేశం ప్రజాస్వామిక దేశం అంటూ మన నాయకులు చంకలు గుద్దుకుంటూ ఉంటారు. అంటే ప్రజలు ఎంపిక చేసిన నాయకులు పాలించాలని. కాని ఈ మధ్య ఏ నాయకులూ ఏ అవినీతిమీదా నిర్ణయాలు తీసుకోవడం లేదు. శిక్షలు విధించడం లేదు. ఎవరా నిర్ణయాలు తీసుకుంటూన్నారు? సుప్రీంకోర్టు. నిజానికి ముఖ్యమైన నిర్ణయలన్నీ సుప్రీం కోర్టు తీసుకుంటోంది ఇటీవల. ఎదురు తిరిగిన పదమూడు మంది సభ్యులమీదా (కర్ణాటకలో) సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకోకపోతే ఇవాళ కర్ణాటకలో ప్రభుత్వం ఉండేదా? ఏ.రాజా గారు అవినీతి కుంభకోణం జరిపారు. ప్రభుత్వం చర్య తీసుకోవాలి కదా? సురేష్ కల్మాడీ గారు కోట్లు దోచుకున్నారు. ప్రభుత్వం నోరిప్పాలి కదా? ఆయనతో పనిచేసిన వాళ్ళందరూ జైల్లో ఉంటే ఆయనమాత్రం చైనా మొనాకోలలో తిరుగుతున్నాడేం? ఆయన్ని కనీసం బర్త్ రఫ్ చెయ్యాలి కదా? యెద్యూరప్ప కుంభకోణం వుంది? ఆ పార్టీ మాట్లాడదేం? ప్రతీ పార్టీ నాయకుడికీ 'నన్ను ముట్టుకోకు' అనే ముసుగు కావాలి. అందరూ – ఆఖరికి సుప్రీం కోర్టుకి ఆ పగ్గాలు వదిలేశారు. అది డిఫాక్టో పాలనా సంస్థ అయి – ప్రతీ కుంభకోణం, ప్రతీ నియామకం (పి.జె.థామస్) నూ నెత్తిన వేసుకోవాల్సి న స్థితి వచ్చింది. రాను రాను సిబిఐ మీదా, ఈ చాకిరీ చెయ్యాల్సిన విజిలెన్స్ కమిషన్ మీదా ప్రజలకీ , మిగతా పార్టీలకీ నమ్మకాలు పోయాయి. టూ– జీ స్పెక్ట్రమ్ టెండర్ల గడువుని హఠాత్తుగా మార్చి కేవలం నలభై అయిదు నిముషాలు మాత్రమే ఇచ్చారట. విశేషమేమంటే ఆ గడువులోనే చాలా సంస్థలు దరఖాస్తులు పెట్టగలిగాయి. ఇది గొప్ప విడ్డూరమని న్యాయమూర్తులు ముక్కుమీద వేలేసుకున్నారు. ఆ వేలు మన ఘనత వహించిన ప్రధాన మంత్రి, నిజాయితీ పరుడు , సత్య సంధుడు ఏ నాడో వేసుకుని ఉండాలి కదా? ఇంత స్పష్టమైన అరాచకం తెలియకుండా , పోనీ, కప్పిపుచ్చడంలో ప్రభుత్వమ్ ఆంతర్యమేమిటి? జరిగిన అవినీతిని పరిశీలించడానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేసి తీరాల్సిందేనని గత పదహారు రోజులుగా ప్రతిపక్షాలు పార్లమెంటుని స్తంభింపచేశాయి. తమ పరిధిలో ఏ రకమైన అవినీతీ లేదని బల్లగుద్దే ప్రభుత్వం సుప్రీం కోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో విచారణ జరిపిస్తానంటుందేకాని జేపీసీకి ఎందుకు ఒప్పుకోదు? ఏ లొసుగూ లేకపోతే ఇంతపట్టింపు ఎందుకు? అంటే దొంగలు కొల్లగొట్టిన మూటని అందరూ పంచుకున్నారనేగా అర్థం? పార్లమెంటుకి గంటకి ఇరవై వేలరూపాయల ఖర్చు. ఇప్పటికి విలువైన 'కాలం' ఎలాగూ పోగా ఇప్పటికే ప్రజలసొమ్ము, నాలుగున్నర కోట్ల సొమ్ము గంగపాలయింది. చర్చించాల్సిన బిల్లులన్నీ అలాగే పడిఉన్నాయి. ఘనత వహించిన నిజాయితీ పరులందరికీ ఈ విషయం తెలీదా?

నాకు అర్థం కాని విషయం ఒకటుంది. నీ మొహం ఎందుకిలా ఏడిసింది? అని నిలదీస్తే చాలా గర్వంగా, ఆవేశంగా , మాయాబజార్ లో సి.ఎస్.ఆర్ కంటే గొప్పగా 'సిగ్గులేకుండా' మొన్న తమ మొహం ఇంతకంటే ఎల చచ్చింది? అనడం తరచు వినిపించే వాదన. టూ–జీ కుంభకోణం గురించి తేల్చమని భారతీయ జనతా పార్టీ అంటే ముందు యెద్యూరప్ప సంగతి తేల్చికోమని కాంగ్రెస్ అంటుంది. పి.జె.థామస్



సంగతేమిటని అంటే అల్లప్పుడు డబ్బు పుచ్చుకుంటూ దొరికిన మీ బంగారు లక్ష్మణ్ విషయంలో మీరేం పీకారు? అంటూంది కాంగ్రెస్. ప్రస్తుతం ఎవరి అవినీతి వల్ల తక్కువహాని కలిగిందో వారితో సరిపెట్టుకోవలసిన నిస్సహాయ స్థితిలో ఎన్నిక చేసిన పౌరుడు ఉన్నాడు. బాచా బూచులలో ఏ బూచి వల్ల ఎంత తక్కువ నష్టమో ప్రతీ ఎన్నికలో తేల్చుకోవాల్సిన స్థితిలో ప్రజలున్నారు.

అన్నట్టు థామస్ గారి కథ మరింత విపులంగా చెప్పుకోవాల్సి ఉంది. దేశంలో ఇలాంటి కుంభకోణాలను దర్యాప్తు చేయించాల్సిన అత్యుత్తమ పరిశీలక వ్యవస్థ –ఛీఫ్ విజిలెన్స్ కమిషన్ – మరో కారణానికి గబ్బు పట్టింది. లోగడ టూ–జీ కుంభకోణంతోనే ప్రమేయం ఉండి, తనమీద రకరకాల (ఇంకా నిరూపణ కాని) కేసులున్న ఓ అధికారిని – పి.జె.థామస్ ని – తన్ని నియమించాల్సిన కమిటీలో ఉన్న ప్రతిపక్ష నాయకురాలు సుష్మాస్వరాజ్ అభ్యంతర పరుస్తున్నా నియమించింది కేంద్రం. దేశంలో అవినీతిని ప్రక్షాళనం చెయ్యడానికే నిర్దేశించిన ఈ కమిషన్ అధిపతి – ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ లాగే రాజ్యాంగ పరమైన స్థాయిలో నియమితమయే ఏకైక ఆఫీసరు. తమ 'లొసుగుల్ని' కప్పిపుచ్చుకోడానికి ఆ పాపంలో పాలున్న ఒక ఆఫీసరు గారిని తీసుకొచ్చి – ఎవరు కాదంటున్నా కుర్చీలో కూర్చోబెట్టిన ఘనత కేంద్రానిది. అంటే దొంగకి తాళం చెవులు ఇచ్చినట్టు. ఈయన ఇప్పుడు ఫలానా టూ–జీ స్పెక్ట్రం మీద విచారణ జరపాల్సిన సీబీఐ డైరెక్టర్ ని నియమించారు. ప్రతిపక్షాలన్నీ వత్తిడి తీసుకురాగా – పోనీ టూ–జీ స్పెక్ట్రం వ్యవహారంలో 'మాత్రం' ఆయన కల్పించుకోరని కేంద్రం చిన్న మినహాయింపు ఇచ్చింది. మరి తమలో ఏమీ అవినీతి లేదని చెప్పే ప్రభుత్వం ఈ వెసులుబాటునయినా ఎందుకు కల్పించాలి? జెపిసి లాగే ఎందుకు బిగుసుకోలేదు? ఈ మినహాయింపులోనే ఆయన 'వాటా' పాపం అర్థమౌతోంది కదా? ఇక రాష్ట్రాలలో కాంగ్రెస్ భాగోతం. ప్రతీ ఎన్నిక తర్వాత ఢిల్లీ పెద్దలు, ఆయా అసెంబ్లీల సభ్యులు కలిసి తుది నిర్ణయం సోనియా గాంధీకి అప్పగిస్తారు. వారు తమకు నచ్చిన నాయకుడి పేరుని వెల్లడిస్తారు. మహారాష్ట్రలో నయినా, ఆంధ్రాలో అయినా, మరెక్కడయినా ఇదే తంతు. ఒక నాయకురాలు తన నిర్ణయాన్ని ఎన్నికయిన సభ్యులమీద రుద్దడం ఏ రకమయిన ప్రజాస్వామ్యం? న్యాయంగా సభ్యులంతా కలిసి నాయకుడిని ఎన్నుకోవాలి కదా? విధేయత వ్యక్తిస్వేచ్ఛని ఉరితీసి నిరంకుశత్వానికి ప్రజాస్వామ్యమనే దొంగపేరు పెట్టిన దయనీయమయిన అరాచకం ఇది.

అయ్యా. తవ్విన కొద్దీ రకరకాల పందికొక్కులు బయటపడి – నిర్వీర్యత, నిస్పృహ ప్రజల్లో పెరుగుతోంది. ఈ వాతావరణం గత ముప్పై సంవత్సరాలలో మరింత బలపడింది. ఈ పాపాలన్నిటినీ తమవి కాకపోయినా ప్రతీక్షణం నెత్తిన వేసుకు మోస్తున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు గంగానదిలో పేరుకుపోయిన కుళ్ళును మరిపించే దుర్గంధం ముక్కుపుటాలను బద్దలుకొడితే ఆశ్చర్యం లేదు. మన ముక్కులు ఈ దుర్గంధానికి అలవాటుపడిపోయి దానికి దూరంగా ఉండే రకరకాల ప్రత్యామ్నాయాలను వెదుక్కుంటున్నాం. కాని నమ్మడానికి కూడా వీలులేని, బోరవిరుచుకు చేసే అవినీతి భాగోతాల దుర్గంధానికి ఇంకా అలవాటు పడని ముక్కులు కొన్ని ఉన్నాయి. వాటి అనుభవసారమే ప్రస్తుతం మనం విన్నది.

*(డిసెంబర్ 06,* 2010)




# (Dec 13,2010) Cheemalu..Cheemalu..చీమలు..చీమలు..

దాదాపు రెండు వందల సంవత్సరాల కిందట త్యాగరాజస్వామికి టెడ్ విల్సన్ తారసపడి ఉంటే హరికాంభోజి రాగంలో 'రామ నన్ను బ్రోవరా' కీర్తన రాసేవాడు కాదు. రాసినా మరో విధంగా రాసేవాడేమో. 'చీమ' వంటి నిస్సహాయమైన. అతి చిన్నప్రాణిలో భగవంతుడిని చూసిన అమాయక ప్రాణి త్యాగరాజు. అయితే చీమ ఆయన అనుకున్నంత నిస్సహాయమైన్ 'అల్పజీవి' కాదు. (యూ ట్యూబ్ లో చీమల కథలు చదవండి – కళ్ళు తిరిగిపోతాయి.)

సృష్టిలో చీమ అంత నిర్దుష్టమైన ప్రణాళికతో బతికే జీవి మరొకటి లేదు. సమిష్టి జీవనానికీ, సహజీవనానికీ ముందుచూపుకీ సంఘశక్తికీ, సంఘటిత కార్యదక్షతకీ మానవుడు ఊహించనయినా ఊహించలేనంత బలమైన ప్రాణి చీమ. టెడ్ విల్సన్ ఒక జీవితకాలం పరిశోధనలు జరిపి ఎన్నో వివరాలు తెలియచేశాడు. అంతేకాదు, ఈ కథ విన్నాక మన నైచ్యానికీ, స్వార్థపరత్వానికీ ఒంటిపిల్లి రాకాసితనానికీ సిగ్గుతో కుమిలి చావాలనిపిస్తుంది. కాని ఎవరూ చావరు. ఎంతే కాదు, చీమకి లేని ఒక గొప్పగుణం మనిశికిఉంది. సిగ్గు, లజ్జ లేకపోవడం. కనుక చీమని చూసి చావక –చంపుకు తినే ప్రత్యేకమైన మానవ 'చీమల' ప్రతిభని చాటడమే ఈ కాలమ్ లక్ష్యం!
చీమ జీవిత లక్ష్యం కేవలం జీవించడం. అంతకన్న దానికేమీ తెలియదు. ఆ విషయంలో తనకీ పక్క చీమకీ తగాదా లేదు. లేకపోతే సఖ్యత ఉంది. కొన్ని లక్షల చీమలు ఏకమయి ఒకే లక్ష్యంతో అద్భుతమైన క్రమశిక్షణతో ఆహారాన్ని వెదుక్కుంటాయి.ఆ అన్వేషణలో నడిచే ప్రతీ అడుగులోనూ ఒక విచిత్రమైన రసాయనాన్ని చీమవొదులుతుంది. మరొక చీమకి అది మార్గదర్శకం. (టెలికామ్ లో డబ్బుందని రాజా చీమకి ఎలా తెలుసు? చందోలియాకి ఎలా తెలుసు? బెహురా కి ఎలా తెలుసు? నీరా రాడియాకి ఎలా తెలుసు? కరుణానిధికి ఎలా తెలుసు? ఇదే విచిత్రమైన రసాయనం. దానిపేరు డబ్బు) చీమలు బతికే కాలనీలో కొన్ని లక్షల చీమలు జీవిస్తాయి. అధికజనాభా మన సమస్య. అధిక జనాభా శాంతియుత జీవనానికి సామూహిక సాధనకి వాటి ఆయుధం. ఆ కాలనీలోకి ఆక్సిజన్ని తీసుకుని బొగ్గుపులుసు వాయువుని వొదులుతాయి. అదొక విచిత్రమయిన ఎయిర్ కండిషన్ ఏర్పాటు. పుట్టలో మట్టిని కనీసం అరమైలు మోసి బయటికి చేరుస్తాయి. అన్నీ కలిసి కనీసం పది టన్నుల మట్టిని బయటికి తోస్తాయి. ( చీమలు పెట్టిన పుట్టలు పాములకెవైన యట్లు అని విన్నాం కదా) వీటి సంఘటిత శక్తి ఎంతటిదంటే కొంతవ్యవధిలో చైనా గ్రేట్ వాల్ తయారీకి సరిపోయే మట్టిని తరలించగలవట, వాటి రవాణా పద్ధతి అమోఘం, అద్భుతం.

ఆశ్చర్యంగా ఉందా? భారతదేశ చరిత్రలో కనీ వినీ ఎరుగనంతగా లక్షా డెబ్బై ఆరువేల కోట్లని తరలించిన చీమల్ని తమరుచూడలేదా? చీమల్ని సిగ్గుపడేట్టు చేసే ఐకమత్యాన్ని మానవ 'చీమలు' చూపడం లేదా? ఇలా ఆలోచిస్తే మనం త్యాగరాజ స్వామిని సుళువుగా క్షమించగలం. బెల్లం ఉన్నచోటే చీమలు చేరతాయి అన్న సామెతని గుర్తుచేశారు అలనాటి ఐయ్యేయెస్ ఆఫీసర్ టి.ఆర్.యస్.సుబ్రహ్మణ్యం గారు మొన్న ఒక టీవీ చర్చలో. బెల్లాన్ని తినడానికీ రకరకాల చీమలు పోగవుతాయి. అలాగే 'బెల్లం' ఉన్న చోటుకి రకరకాల నాయకుల్ని, ఉద్యోగుల్ని బ్యూరోక్రాట్స్నీ కార్పొరేట్ సంస్థలు చేరుస్తాయట. ఎందుకు? తిన మరగడానికి. తినే మంత్రిని పదే పదే 'తినగల' మంత్రిత్వ శాఖల్లో ఉంచడానికి తినిపించే పద్ధతుల్లాయట. మనకి కళ్ళు తిరిగిపోయే నిజం ఏమిటంటే – బయటపడింది కనుక మనం ముక్కుమీద వేలు వేసుకుంటున్నాం కానీ,




సంసారపక్షంగా ఈ 'తినుడు' గత ముప్పై నలభై సంవత్సరాలుగా , రకరకాల బెల్లం తినుగోలు గరుగుతోందట.! నాటక సాహిత్యంలో అద్భుతమైన నాటకం, నా మట్టుకు బెకెట్. ఒక అద్భుతమైన కథ. వ్యభిచారి, భోగలాలసుడు, అహంకారి, వ్యసనపరుడు రాజు. పాలనజరిపే యంత్రాంగం, డబ్బు చేతిలో ఉన్న వ్యవస్థ చర్చి. దాని అధినేత ఆర్చిబిషప్. తిరకాసు ఏమిటంటే రాజే చర్చి పెద్దని నియమించాలి. చర్చిపెద్ద చచ్చిపోయాడు. ఇప్పుడు రాజు కొత్త 'పెద్ద'ని నియమించాలి. ఎవరిని? దేవుడిని ఆరాధించే భక్తుడినా ? నాన్సెన్స్..తనకి అమ్మాయిల్ని తార్చే తనని ప్రేమించే అమ్మాయిని కూడా రాజు పక్కలో పడికోబెట్టే తార్పుడుగాడిని చర్చి పెద్దని చేశాడు, గల్లా పెట్టె కొంగుబంగారం అవుతుందని.. కాని ఆ తార్పుడు గాడు దైవ సన్నిధిలో నిజమైన వారసుడయ్యాడు. దేవుడి ప్రాతినిధ్యాన్ని నెత్తిన వేసుకున్నాడు. సంఘర్షణ..అద్భుతం!

ఇప్పుడు ఆ తిరకాసు లేదు. గొర్రెల మంద , ఓటరు, నాయకుల్ని ఎన్నుకున్నాడు. ఇందులో చాలామంది 'బెకెట్లు ' ఉన్నారు. బెల్లం ఉంది. చీమల నాయకుల్ని కార్పొరేట్లు అక్కడ వాలేట్టు చేస్తారు. అందుకు కోట్లు చేతులు మారతాయి. రకరకాల చీమలు వెంట నడుస్తాయి. బెల్లాన్ని దోచుకోగలిగే చీమల్ని ఆయా స్థానాల్లోకి చేరుస్తారు. వాళ్ళందరూ 'బెకెట్' లాగ సత్యసంధులైతే దిక్కుమాలిన నాటకం మిగులుతుంది. కాని అందరూ కల్సి కట్టుగా చీమలదండు అయితే టెలికాం స్కాం మిగులుతుంది.

ఏతా వాతా చీమని నిస్సహాయమైన 'ప్రాణి'గా చూసిన అలనాటి త్యాగరాజు వెర్రిబాగులవాడూ, పరమ అమాయకుడూ అని మనం జాలిపడాలి. అతనికి ఒక టెడ్ విల్సన్, ఒక రాజా, ఒక చందోలియా, ఒక బెహురా, ఒక పి.జె.థామస్, ఒక సురేష్ కల్మాడీ, ఒక రామలింగస్వామీ తారసపడలేదని మనం అనుకోవాలి

తాజాకలం: చీమకీ, త్యాగరాజస్వామికీ క్షమాపణలతో..!

*(డిసెంబర్ 13,* 2010)




# (Dec 20,2010) Dharmarajula Kaalam ధర్మరాజుల కాలం

'నిజం'కు ఒక్కటే సమాధానం. అబద్ధానికి ఆరు రకాల సమాధానాలు . రెండు రెళ్ళు ఎంత? నిజం చెప్పాల్సి వస్తే – నిద్రలో లేపినా ఒక్కటే సమాధానం. నాలుగు. మరి 'రెండు రెళ్ళు ఎంత? ' కి అబద్ధపు సమాధానం? ఆరు కావచ్చు. ఏడు కావచ్చు. అరవై కావచ్చు. ఏదీ కాకపోవచ్చు. అతి స్థూలంగా ఒకనాటి నా నాటిక 'రెండు రెళ్ళు ఆరు 'కి ముడి ఇదే. నిజాయితీ పరుడికి ఒకటే దారి. ఆత్మవంచన చేసుకునేవాడికి అరవైదారులు. అందుకే ప్రముఖ రచయిత సోమర్సెట్ మాం అన్నాడు hypocracy is a full time job అని. "రెండు రెళ్ళు ఎంత?" అబద్ధం చెప్పేవాడు "కిందటిసారి ఏం చెప్పాను?" అని భుజాలు తడువుకోవాలి. ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. లేకపోతే 'తప్పు'లో కాలేస్తాడు.

నాకనిపిస్తుంది – భారత సైన్యంలో 'అశ్వద్ధా ' అనే ఏనుగు ప్రసక్తి లేదు – అవసరమొచ్చినప్పుడు తప్ప. నాకింకా చిలిపి ఆలోచనలు చాలా వస్తాయి. "ఏ భీముడో, ఏ నకులుడో, ఏ సహదేవుడో చెపితే అస్త్ర సన్యాసం చేస్తానని ద్రోణుడు ఎందుకనలేదు? చెల్లదు. అబద్ధానికి ధర్మరాజే లాయకీ. అలాంటి అద్భుతమైన కథే ప్రస్తుతం మన దేశంలో జరుగుతోంది. ముందుగా కథ కాళ్ళూ చేతులూ చూద్దాం. ఒకప్పటికి టెలికాం మంత్రి ఏ.రాజాగారికి వాళ్ళ ఊళ్ళో కొందరు స్నేహితులున్నారు. ఓ హత్య జరిగింది. అందుకు సంబంధమున్న ఓ తండ్రీ కొడుకుల్ని వారు అర్థించారు. రాజాగారి పాలన రెండు స్కాంలూ, మూడు స్పెక్ట్రంలుగా సాగుతోంది. ఆయన అధికార గర్వానికి అడ్డూ ఆపూలేని రోజులు "ఎవడ్రా ఆ న్యాయమూర్తి?" అని హుంకరించారు రాజావారు.

"రఘుపతి అనే న్యాయమూర్తి హుజూర్" అని చెప్పి ఉంటారు చంద్రమోహన్ అనే లాయరుగారు. "ఆయనతో చెప్పు నేను బెయిల్ ఇవ్వమన్నానని. లేదా ఫోన్ ఆయనకియ్యి. నేను మాట్లాడతాను" అని నిప్పులు కక్కారు రాజావారు. చంద్రమోహన్ అనే ఓ సాదా సీదా లాయరుగారు న్యాయమూర్తి రఘుపతి గారి గదిలోకి వెళ్ళి ఆ పని చేశారు. "ఫలానా రాజావారు మీతో మాట్లాడుతారు" అంటూ.

ఇక్కడ అసలు కథ ప్రారంభమయింది. న్యాయమూర్తి రఘుపతి కొరకరాని కొయ్య మాట్లాడకపోగా రాజావారు తమ పాలనాధికారాన్ని తన మీద చూపబోయాడని అప్పటి మద్రాసు ప్రధాన న్యాయమూర్తి గోఖలేగారికి లేఖ ద్వారా తెలియజేశాడు. ఇక్కడినుంచీ కథ పాకాన బడింది. ఫలానా రాజావారు ఇలా చేశారని రఘుపతిగారు చెప్పారని గోఖలే గారు అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలకృష్ణన్ గార్కి ఉత్తరం రాస్తూ రఘుపతిగారి లేఖని జతచేశారు. బాలకృష్ణన్ ధర్మరాజు మార్కు నిజాయితీ పరుడు కాదు. నకులుడి మార్కు నిజాయితీ పరుడు. న్యాయంగా ఆయనే చర్య తీసుకోవచ్చు. కాని తీసుకోలేదు. ఎందుకు? తెలియదు. ఇప్పుడా విషయం అడిగితే ఆయనకి విషయమే జ్ఞాపకం రాలేదు. క్రమంగా ఉత్తరం గుర్తొచ్చింది కాని అందులో 'రాజా'వారి పేరున్నట్టు గుర్తులేదు. ఆయనేం చేశారు? కేంద్ర న్యాయమంత్రికి ఆ విషయం తెలియజేశారు.




ఇప్పుడు రంగంలోకి మరో ధర్మరాజు ప్రవేశించారు. వీరప్ప మొయిలీ అనే మంత్రిగారు. వారికి ఈ ఉత్తరం జ్ఞాపకం ఉంది. మరి ఆ ఉత్తరానికి ఫలానా జస్టిస్ రఘుపతిగారితో ఫలానా రాజావారు మాట్లాడదలిచినట్టు జస్టిస్ రఘుపతి రాసిన ఉత్తరం, ఆ ఉత్తరాన్ని పంపుతూ మద్రాసు న్యాయమూర్తి జస్టిస్ గోఖలే రాసిన ఉత్తరం – ఇవన్నీ జతచేసి ఉండాలి కదా? కాని విచిత్రంగా మెయిలీ 'ధర్మరాజు 'గారికి బాలకృష్ణన్ రాసిన ఉత్తరంలో (వీటన్నిటినీ జతచేసినా) రాజా వారి పేరు లేదట. పోనీ లేదనుకుందాం. "మీ పాలనలో ఒక మంత్రి ఇలాంటి అఘాయిత్యానికి పూనుకున్నాడు" అంటే ఆ మంత్రి ఎవరో ఆరా తీయాలికదా? కాని మంత్రి పేరులేని ఆ ఉత్తరాన్ని ప్రధాన మంత్రి కార్యాలయానికి తెలియజేసి ఆ ఫైలుని అటకెక్కించేశారట. బాబూ, అబద్ధం చెప్పినా అతికినట్టుండాలి. అందుకే అడ్డమయిన వాళ్ళూ ధర్మరాజులు కాలేరు.

ఇప్పుడు భేతాళుడి ప్రశ్న. వీరిలో ఏ ధర్మరాజు నిజమైన ధర్మరాజు? బాలకృష్ణన్ గారా? మొయిలీ గారా? గోఖలే గారా? రఘుపతిగారా? చంద్రమోహన్ గారా? అందరూ ఈదేశ న్యాయ వ్యవస్థకి భుజం పట్టే పల్లకీ బోయీలు. ఈ ప్రశ్నకు సమాధానం తెలిసి చెప్పకపోతే మీ బుర్ర వెయ్యి చెక్కలవుతుంది.

తెలియకపోతే? మీ ఖర్మ.

(ఈ ముగ్గురినీ – రాజా, బాలకృష్ణన్, వీరప్ప మొయిలి – నిజం పేరిట ఈ సమాజం హింసిస్తోందని వారనడానికి ఒక ముఖ్యమైన కారణం ఉంది. వారు ముగ్గురూ దళితులే. ఇలాంటి అన్యాయాలని లోగడ కొందరు ఎత్తి చూపారు. ఈ దేశపు క్రికెట్ కెప్టెన్ గా దేశమంతా నెత్తిన పెట్టుకుని ఊరేగిన అజారుద్దీన్ గారు మాచ్ ఫిక్సింగ్ కారణంగా 'వెలి ' అయినప్పుడు ఒక మాట అన్నారు: నేను మైనారిటీ వర్గం వాడిని కనుక అన్యాయం చేశారు – అని. అలాంటి మాటే ఈ దేశంలో సీనియర్ రాజకీయ వేత్త కరుణానిధి గారు రాజా విషయంలో అన్నారు – ఆయన దళితుడు కనుక ఆయన్ని బోనులో నిలబెడుతున్నారు – అని. అయ్యా, చావుకి పెడితే లంఖణానికి వస్తుందని సామెత. ఏ నిజం ఎప్పుడు కొంగుబంగారమవుతుందో, ఏ అబద్ధం ఎలా కలిసొస్తుందో ధర్మరాజులకే ఎరుక!)

*(డిసెంబర్ 20,* 2010)




# (Dec 27,2010) Paki Ulli పాకీ ఉల్లి

ఈ దేశంలో ప్రభుత్వాలు కూలాలంటే – ఓట్లు అవసరం లేదు, నోట్లు అవసరం లేదు, ఆమరణ దీక్షలు అవసరం లేదు, ర్యాలీలు అవసరం లేదు. చాణిక్యుడికి కూడా అందని రాజనీతి ఒకటుంది. అది అతి సాదా సీదా వస్తువు. చూడడానికి చిన్నదేకాని కొంపలు ముంచుతుంది. ప్రభుత్వాల్ని దించుతుంది. దాని పేరు ఉల్లిపాయ.

ఇప్పుడు చాలామంది రాజకీయ నాయకులు తమ దక్షతకి బోరలు విరుచుకుంటున్నారు కాని – ఈ విషయాన్ని ఈ దేశంలో గుర్తించిన ఒకే ఒక్క రాజకీయ నాయకురాలు – ఇందిరాగాంధీ. అలనాడు 1980 లో – చరణ్ సింగ్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఇందిరాగాంధీ ఉల్లిపాయని సంధించబోయారు. ఆ సంవత్సరంలో మేలో మహారాష్ట్రలో రైతులు జరిపిన ర్యాలీలో కాల్పులు జరిగి ఇద్దరు కన్నుమూశారు. 27 మంది గాయపడ్డారు. అయితే – చరణ్ సింగ్ గారు గద్దె దిగడానికి ఉల్లిపాయ అవసరం కూడా ఆనాడు లేకపోయింది. ఇక 1998 లో సుష్మా స్వరాజ్ గారి మంత్రిత్వ శాఖలో ఉల్లి ధరలు ఆకాశాన్నంటిన కారణంగా ప్రభుత్వం పరపతినీ, దరిమిలాను పదవినీ పోగొట్టుకుంది. ప్రస్తుతం అలాంటి సూచనలు ఈ ప్రభుత్వానికి కనిపిస్తున్నాయి. నక్సలైట్లు, మావోయిస్టులు, తెలంగాణాలు, టూజీలు, ఆదర్శ స్కాంలూ, ప్రసార భారతి లల్లీలూ చెయ్యలేని పని – ఒక్క ఉల్లిపాయ చేయగలదు. అది ఈ దేశంలో చరిత్ర.

ఒకనాడు సాహెబ్ సింగ్ వర్మ అనే మంత్రిగారు ఓ మాట అన్నారు వేదికమీద: పేదవాళ్ళు ఉల్లిపాయ తిని బతకరు – అని. అంతే. ఉల్లి మహిమ ఆ మంత్రిగారికి తెలియలేదు. వెంటనే ఆయన మంత్రి పదవి ఊడింది – ఆ ఒక్క కారణంగాకారణంగా.

దేశంలో పప్పు దినుసులు ధరలు పెరిగాయి. కందిపప్పు ధర పెరిగింది. చక్కెర ధర పెరిగింది. ఎల్పీజీ ధర పెరిగింది. పెట్రోలు ధర పెరిగింది. అయినా ప్రజలు ఇంత కలవర పడలేదు. కాని ఉల్లిపాయ ధర కిలో నూరు రూపాయలు కాగానే దేశం అట్టుడికిపోయింది. తప్పిపోయిన బిడ్డ గురించి బెంగ పెట్టుకున్నట్టు – ఒకాయన "నేను ఉల్లిపాయ తిని ఇరవై రోజులైంది" అని టీవీలో వాపోయాడు. నాలుగయిదు వారాల కిందటి వరకూ ఉల్లిపాయ ఈ దేశంలో పదిరూపాయలకి అమ్ముడుపోయింది. ఈ నాలుగు వారాల్లో – గుండెని జాగ్రత్తగా పట్టుకోండి – 700 శాతం పెరిగింది. దేశంలో దినసరి ఆధాయం 20 రూపాయలు కూడా లేని నేలబారు మనిషి – కిలో నూరురూపాయల ఖరీదు చేసే ఉల్లిపాయని కొనుక్కుని ఎలా తినగలడు?

మా ఆవిడ ముల్కీ. తెలంగాణాలో పెరిగిన అమ్మాయి నా భార్య. అక్కడ పేదవాడి సాధారణ ఆహారం "గొడ్డుకారం" అంటుంటుంది. కేవలం ఉల్లిపాయ, ఎండుమిరపకాయ, చింతపండు, ఉప్పు – ఈ నాలుగు దినుసులూ ఏ విధంగా చూసినా ఖరీదయినవి కావు. అవి వారికి అమృతప్రాయం. మించి మదుబాటులో, తాహతుకి తగ్గ ఆహారం. నేనూ అప్పుడప్పుడు కారానికి మోజుపడుతూంటాను. కాని ఇప్పుడది కూడా నేలబారు మనిషికి కరువైపోయింది. అదృష్టవశాత్తూ మానవుడి ప్రాథమిక అవసరాలు – నీరూ, గాలీ ప్రకృతి అందజేస్తుంది. వీటిలో నీరు అప్పుడే వ్యాపారమయిపోయింది. మరి కొన్ని సంవత్సరాలు గడిస్తే 'గాలీ వ్యాపారమైనా ఆశ్చర్యం లేదు. ఇక మనిషిని బతికించే అతి ప్రాథమికమయిన ఆహారం – ఉల్లిపాయ – అప్పుడే రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్ళిపోయింది.




విచిత్రమేమిటంటే – ఉల్లిపాయని ఈ దేశంలో సమృద్ధిగా పండించే రాష్ట్రం మహారాష్ట్ర . మన కేంద్ర ఆహార మంత్రి మహారాష్ట్రలో మహా నాయకులు. అకాల వర్షాల వల్ల పంటలు పాడయితే ఎవరేం చెయ్యగలరని ఆయన చేతులెత్తేశారు. ఘనత వహించిన మంత్రివర్యా! ఆ మాట పొలం దున్నే రైతు అనాలికాని – ముందు జాగ్రత్తలు తీసుకుని, అకాల వర్షాల పర్యవసానాన్ని అదుపులోకి తీసుకురావలసిన మంత్రివర్యులు అనవలసిన మాటకాదు. ప్రధాన మంత్రిగారికి చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం వ్యసనం. మూడేళ్ళుగా తన కంటి ముందే టెలికాం శాఖలో జరిగే అవినీతిని, కామన్వెల్తు క్రీడల్లో జరిగే అవినీతినీ, ప్రసార భారతి సిఈఓ లల్లీ గారి అవినీతిని, చీఫ్ విజిలెన్స్ కమీషనర్ గా థామస్ గారి నియామకంలో అవినీతినీ, ప్రస్తుతం ఉల్లిధరల పెరుగుదలకు నాయకుల అలసత్వమనే అవినీతినీ గుర్తించరు. అవి జరిగాక – ఎందుకిలా అవుతోందని శరద్ పవార్ గారిని అడిగి ఉండాలి. తమరు అడగలేదని ఇప్పుడు 'ప్రజలు ' ఆ ప్రశ్నన్ని 'తమరిని'అడగాలి. వార్షిక సభల్లో మైకుల ముందు ప్రతిజ్ఞల ద్వారా నిజాయితీ నిరూపణ కాదు. వీధిన పడిన అసమర్థత, అలసత్వం, అశ్రద్ధ కూడా అవినీతే. ద్రోణుడిని చంపడంలో ధర్మరాజుకి అవినీతి వాటా ఉంది. ఉల్లి కుంభకోణంలో మన్మోహన్ సింగ్ గారికీ వాటా ఉంది. తిలా పాపం తలా పిడికెడు.

వెనకటికి ఓ సామెత ఉంది. మొగుడు కొట్టాడని కాక తోటికోడలు దెప్పిందని ఒకావిడ గింజుకుందట. నాలుగు వారాల కిందట 'వాగా ' సరిహద్దు ద్వారా కిలో పదిరూపాయలకి ఉల్లిపాయలు అమ్మిన భారతదేశం – ఇప్పుడు ఏడు రెట్లు ధరని చెల్లించి పాకిస్థాన్ నుంచి ఉల్లిపాయని దిగుమతి చేసుకుంటోంది. మనం తినే ప్రతి ఉల్లిపాయ – పాకిస్థాన్ అడ్రసుతో వెనక్కిరావడం మనల్ని వెక్కిరిస్తున్నట్టుంది. కనీసం పొరుగు దేశానికి నవ్వుతాలుగా నయినా ఉండి ఉంటుంది – మన నాయకుల నిర్వాకానికి. అంతరిక్షాన్ని జయిస్తున్నామని బోర విరుచుకునే భారతీయులు కనీసం ఉల్లిపాయని చెప్పుచేతల్లో ఉంచుకోలేకపోయారని పాకిస్థాన్ లో కొందరయినా కిసుక్కున నవ్వుకుంటూంటారు. ఉల్లిపాయ గురించి రకరకాలయిన జోక్స్ అప్పుడే ప్రచారంలోకి వచ్చాయి. వియ్యాలవారిని బరాత్ లో ఆహ్వానించి 'పాన్ పరాగ్ ' ఇస్తారా అని పలకరించే వ్యాపార ప్రకటన ఒకటుంది. ఇప్పుడు 'ప్యాజ్ 'తో (ఉల్లిపాయ) స్వాగతం చెపుతారా అని ప్రకటన రావాలని ఒకాయన చమత్కరించాడు. గురుదత్ ఇవాళ బతికుంటే 'ప్యాసా ' అనే చిత్రం సంగతి మరిచిపోయి 'ప్యాజా ' తీస్తాడన్నారు ఒకాయన. ప్రముఖ దర్శకులు శంకర్ గారు 'అన్నియన్ ' అనే సినిమా తీశారు. వారిక 'ఆనియన్ ' తీయడం అవసరమన్నారు ఒకాయన.

ఉల్లి కళ్ళ నీళ్ళు తెప్పిస్తుంది. సరే. ఉల్లిపాయ చేతికి రావడానికే కళ్ళ నీళ్ళు తిరుగుతున్నాయిప్పుడు.

ఆఖరుగా ఉల్లి ప్రియుడయిన ఒక కవి గోదు:

ఉల్లీ! దుంపను తెంచకు

తల్లీ! నా కొంప గూల్చ తగునా నీకున్?

మళ్ళీ భువిలో నూకలు

చెల్లీ చెడకుండ చూడు చేతులు మోడ్తున్.

(డిసెంబర్ 27, 2010)